అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
శుక్రవారం 15-9-2023
సమగ్ర తెలుగు దినపత్రిక

దశాబ్ద కాలంలో
నూతనంగా 21 ప్రభుత్వ
వైద్య కళాశాలలు ఏర్పాటు చేసిన
తెలంగాణ ప్రభుత్వం

సంపుటి : 9 | సంచిక : 256 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50

ఒకే రోజు 9 నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రారంభం

తెలంగాణలో వైద్యవిద్య విప్లవం




కరీంనగర్


కామారెడ్డి


ఖమ్మం


జయశంకర్
భూపాలపల్లి


కుమరంభీం
ఆసిఫాబాద్


నిర్మల్


రాజన్న సిరిసిల్ల


వికారాబాద్


జనగాం

రాష్ట్ర ప్రజలకు ఆరోగ్యభాగ్యాన్ని అందించే లక్ష్యంతో వైద్యవిద్యలో తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మక ప్రగతిని సాధించింది. రాష్ట్రంలో భారీగా పెరిగిన మెడికల్ సీట్లలో 85శాతం సీట్లను స్థానిక విద్యార్థులకే కేటాయించడంతో నిన్నటివరకు అందని ద్రాక్షగా భావించిన వైద్యవిద్య నేడు తెలంగాణ విద్యార్థులకు అతి చేరువలోకి వచ్చింది. ఇవాళ దేశంలోకెల్లా అత్యధికంగా మెడికల్ సీట్లు కలిగిన రాష్ట్రం తెలంగాణ. గౌరవ ముఖ్యమంత్రి **శ్రీ కె. చంద్రశేఖర్ రావు** గారి సారథ్యంలో **జిల్లాకో** ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కాలేజి ఏర్పాటు లక్ష్యంగా పురోగమిస్తున్నది. ఇందులో భాగంగా నేడు ఏకకాలంలో **9** ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో బోధనా తరగతులను ప్రారంభించుకునే అపురూప ఘట్టాన్ని ఆవిష్కరిస్తున్నది.

దేశంలోనే అత్యధిక మెడికల్ సీట్లు ప్రతి లక్ష మంది ప్రజలకు 22

4 రెట్లు పెరిగిన వైద్య సీట్లు

8 కొత్త కళాశాలలు 2024

10,000 ప్రతి ఏడాది కొత్త డాక్టర్స్

దశాబ్ద కాలంలో నూతనంగా 21 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వం


గౌరవనీయులైన
శ్రీ టి. హరీష్ రావు గారు
వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు ఆర్థికశాఖా మంత్రి, తెలంగాణ ప్రభుత్వం

తెలంగాణ వైద్య విద్యలో గణనీయమైన పురోగతి

2014	2850 సీట్లు
2023	8515 సీట్లు

ప్రారంభోత్సవం

గౌరవనీయ ముఖ్యమంత్రి వర్యులు **శ్రీ కె. చంద్రశేఖర్ రావు** గారు 15 సెప్టెంబరు 2023న 9 ప్రభుత్వ వైద్య కళాశాలలను జాతికి అంకితం చేస్తారు.

వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమశాఖ, తెలంగాణ ప్రభుత్వం.

జారీ చేయువారు స్పెషల్ కమీషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం.

కృష్ణానదిపై నాలుగు లైన్ల కేబుల్ బ్రిడ్జి నిర్మాణం

ప్రారంభమైన కల్వకుర్తి-కొల్లాపూర్ రోడ్డు పనులు

- హైదరాబాద్-తిరుపతి మధ్య తగ్గనున్న 50 కిలోమీటర్ల దూరం

నవతెలంగాణ-హైదరాబాద్

కల్వకుర్తి నుంచి కొల్లాపూర్ వరకు నిర్మించే రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. కృష్ణా నదిపై నాలుగు లైన్ల ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి నిర్మాణం ద్వారా ఏపీ లోని నంద్యాల వరకు సాగే ఈ రోడ్డుతో హైదరాబాద్-తిరుపతి మధ్య ప్రయాణ దూరం దాదాపు 50 కిలోమీటర్ల దూరం తగ్గనున్నది. దీంతో రాష్ట్ర ప్రజలకు మరో ప్రతిష్టాత్మక రోడ్డు అందుబాటులోకి రానున్నది. ప్రస్తుతం ఈ ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం టెండర్ల దశలో ఉన్నది. ఏపీలో భూసేకరణ సమస్యల వల్ల ఈ రోడ్డు నిర్మాణం నత్తనడకన సాగుతున్నప్పటికీ తెలంగాణలో టెండర్ల ప్రక్రియ పూర్తి కావడంతో పనులు చేపట్టారు. కల్వకుర్తి టౌన్‌లోని జంక్షన్ నుంచి ప్రారంభమై నాగర్ కర్నూల్, కొల్లాపూర్, సోమశిలతోపాటు ఏపీలోని సంగమేశ్వరం, ఆత్మకూర్, వెలుగోడు మీదుగా నంద్యాల వరకు సాగే ఈ రోడ్డును కేంద్ర ప్రభుత్వం ఎన్‌హెచ్ 167కేగా ప్రకటించింది. ఇది కల్వకుర్తి జంక్షన్ వద్ద ఎన్‌హెచ్ 765తో అనుసంధానమవుతుంది. మొత్తం మూడు ప్యాకేజీలుగా విభజించిన ఈ రోడ్డును రూ.3,382 కోట్లతో నిర్మించనున్నారు. దీనిలో భాగంగా తెలంగాణలో 87 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.887 కోట్లు వెచ్చించనున్నారు. రాష్ట్రంలో ఏడు మేజర్, 24 మైనర్ జంక్షన్ల గుండా సాగే ఈ రోడ్డపై రెండు మేజర్, 33 మైనర్ బ్రిడ్జీలతోపాటు 4 అండర్‌పాస్‌లను నిర్మించనున్నారు.

ఈ రోడ్డు ముఖ్యాంశాలు ఇవే

- మొత్తం రోడ్డు పొడవు 174 కిలోమీటర్లు.(తెలంగాణలో 87 కిలోమీటర్లు, ఏపీలో 87 కిలోమీటర్లు)
- ప్యాకేజీ-1లో భాగంగా కల్వకుర్తి-కొల్లాపూర్ సెక్షన్లో 79.3 కిలోమీటర్ల రోడ్డు నిర్మిస్తారు.
- ప్యాకేజీ-2లో కృష్ణా నదిపై నిర్మించే ఐకానిక్ కేబుల్ వంతెన ఉంది.
- తెలంగాణ వైపు నిర్మించే 8 కిలోమీటర్ల అప్రోచ్ రోడ్డుతోపాటు ఏపీ వైపు నిర్మించే 5.4 కిలోమీటర్ల అప్రోచ్ రోడ్డును కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీగా చేపడుతున్నది.
- ప్యాకేజీ-3లో భాగంగా ఏపీలోని సంగమేశ్వరం -నంద్యాల సెక్షన్లో 80.2 కి.మీ. రోడ్డు నిర్మిస్తారు.

ఐకానిక్ బ్రిడ్జి విశేషాలు

- మంజూరైన నిధులు రూ.875 కోట్లు.
- రోడ్డు పొడవు 80.2 కిలోమీటర్లు. భూసేకరణ ప్రక్రియ ఇంకా కొనసాగు తున్నది.
- సోమశిల, సిద్ధేశ్వర ఆలయాలు ఈ మార్గంలోనే ఉంటాయి.
- ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే హైద రాబాద్-తిరుపతి మధ్య ప్రయాణ దూరం 50 కిలోమీటర్లు తగ్గుతుంది.

ఉద్యోగాలూడగొట్టిన చరిత్ర బీజేపీది

- ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చి, ఉన్న ఉద్యోగాలూడగొట్టిన చరిత్ర బీజేపీదని బీఆర్‌ఎస్ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ విమర్శించారు. గురువారం హైదరాబాద్ బీఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దానికి సమాధానం చెప్పకుండా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దొంగ దీక్ష చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 1.40 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని స్పష్టం చేశారు.

19 నుంచి ఎడ్‌సెట్, పీఈసెట్ కౌన్సెలింగ్

- అదేరోజు నోటిఫికేషన్ జారీ
- షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఎడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్, డీపీఈడీ, బీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పీఈసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ ఈనెల 19 నుంచి ప్రారంభం కానుంది. అదేరోజు నోటిఫికేషన్‌ను విడుదల చేస్తారు. గురువారం హైదరాబాద్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, వైస్ చైర్మెన్ ప్రొఫెసర్ ఎస్‌కే మహమూద్, కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు, ఎడ్‌సెట్, పీఈసెట్ ప్రవేశాల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేశ్‌బాబు, ఎడ్‌సెట్ కన్వీనర్ ఎ రామకృష్ణ, పీఈసెట్ కన్వీనర్ రాజేష్‌కుమార్ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వాటి కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈనెల 19న ఎడ్‌సెట్, పీఈసెట్ కౌన్సెలింగ్‌కు సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేస్తామని తెలిపారు. ఎడ్‌సెట్ ప్రవేశాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్, పరిశీలన, ఫీజు చెల్లింపునకు సంబంధించిన వివరాలను ఈనెల 20 నుంచి 30 నమోదు చేయాలని పేర్కొన్నారు. ధ్రువపత్రాల పరిశీలనకు స్కాన్ చేసిన వాటిని వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని కోరారు. ఎన్‌సీసీ, సీఏపీ, వికలాంగులు, క్రీడల అభ్యర్థులకు సంబంధించి భౌతికంగా ధ్రువపత్రాల పరిశీలన 25 నుంచి 29 వరకు నిర్వహిస్తామని తెలిపారు. వచ్చేనెల మూడు నుంచి ఐదు వరకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేయాలని పేర్కొన్నారు. ఆరున వెబ్ ఆప్షన్ల సవరణకు అవకాశముందని వివరించారు. తొమ్మిదిన మొదటి విడత సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు. వచ్చేనెల పది నుంచి 13 వరకు కేటాయించిన కాలేజీల్లో రిపోర్టు చేయాలని సూచించారు. 30న తరగతులు ప్రారంభమవుతాయని వివరించారు. పీఈసెట్ ప్రవేశాలకు సంబంధించి 20 నుంచి 25 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్, పరిశీలన, ఫీజు చెల్లింపు ఉంటుందని తెలిపారు. 24, 25 తేదీల్లో ఎన్‌సీసీ, సీఏపీ, వికలాంగులు, క్రీడల అభ్యర్థులకు భౌతికంగా ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని పేర్కొన్నారు. 28, 29 తేదీల్లో వెబ్‌ఆప్షన్లను నమోదు చేయాలని సూచించారు. 30న ఆప్షన్ల సవరణకు అవకాశముందని తెలిపారు. వచ్చేనెల మూడున మొదటి విడత సీట్ల కేటాయింపు ఉంటుందని పేర్కొన్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు నాలుగు నుంచి ఏడు వరకు కేటాయించిన కాలేజీల్లో రిపోర్టు చేయాలని కోరారు. వచ్చేనెల 30 నుంచి డీపీఈడీ, బీపీఈడీ తరగతులు ప్రారంభమవుతాయని వివరించారు.



కేరళలో నిపా వైరస్‌తో ఇద్దరు మృతి

- మరో మూడు పాజిటివ్ కేసులు నమోదు
- నియంత్రణ చర్యలు పెంపు

తిరువనంతపురం : కేరళలో నిపా వైరస్ భయపెట్టిస్తున్నది. కోజికోడ్ జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులు నిపా వైరస్‌తో మరణించగా, మరో ముగ్గురికి పాజిటివ్‌గా తేలింది. పాజిటివ్‌గా తేలిన ఆ ముగ్గురు చికిత్స పొందుతున్నారు. నేషనల్ వైరాలజీ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌ఐవీ) పూణె నివేదికల ప్రకారం కోజికోడ్‌లోని ఒక ప్రయివేటు ఆస్పత్రిలో నిపా లక్షణాలను కలిగి ఉన్న ఇద్దరు ఆరోగ్య కార్యకర్తలలో ఒకరు ఇన్‌ఫెక్షన్ బారిన పడ్డారు. రాష్ట్రంలో మొత్తం క్రియాశీల కేసుల సంఖ్య ఐదుకి చేరుకున్నది. రోగులలో కనిపించే వైరస్ జాతిని బంగ్లాదేశ్ జాతిగా గుర్తించారు.

157 మంది ఆరోగ్య కార్యకర్తలు సహా 789 మంది వ్యాధి సోకిన వ్యక్తులతో కాంటాక్టులో ఉన్నట్టు ఆరోగ్య శాఖ గుర్తించింది. తొమ్మిది గ్రామ పంచాయతీల్లోని 58 వార్డులను కంటైన్‌మెంట్ జోన్‌లుగా ప్రకటించారు. ముందస్తు జాగ్రత్త చర్యగా ఈనెల 14, 15 తేదీల్లో జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు జిల్లా యంత్రాంగం సెలవులు ప్రకటించింది. ఈనెల 24 వరకు భారీ బహిరంగ సభలు నిర్వహించడం మానుకోవాలని ఆరోగ్య, స్త్రీ, శిశు అభివృద్ధి శాఖ మంత్రి వీణా జార్జ్ కోజికోడ్‌కు ప్రజలను కోరారు. జిల్లాలో రద్దీ నియంత్రణ నిబంధనలను ప్రకటించారు. ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్(ఐసీఎంఆర్) డోసేజీలను ఎయిర్‌లిఫ్ట్ చేసింది. దీంతో వైరస్ యాంటీబాడీలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి.

అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
శుక్రవారం 15-9-2023
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 256
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
16 పేజీలు వెల : 6.50

కాంగ్రెస్ కసరత్తు

రంగంలోకి ఎన్నికల కమిటీలు.. సమావేశాలతో బిజీబిజీ

- మ్యానిఫెస్టో, కమ్యూనికేషన్ కమిటీపై ప్రత్యేక దృష్టి
- ఆ 'ఐదు' హామీలపై స్పెషల్ ఫోకస్
- ప్రతిష్టాత్మకంగా సీడబ్ల్యూసీ సమావేశాలు
- విజయభేరికి భారీగా జనసమీకరణ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ ఇప్పటిదాకా సభలు, పాదయాత్రలు, ఇతర పార్టీ నేతల చేరికలపై దృష్టి సారించింది. వాటిని కొనసాగిస్తూనే...అంతర్గతంగా యావత్ పార్టీని ఎన్నికలకు సిద్ధం చేస్తున్నది. రాష్ట్రస్థాయి నేతలందరికీ వివిధ కమిటీల్లో బాధ్యతలు అప్పగిం చింది.ఎన్నికల ప్రక్రియతోపాటు సీడబ్ల్యూసీ సమావేశాలను ఆయా కమిటీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. అందులో భాగంగా గత రెండు రోజులుగా ఆయా కమిటీలు సమావేశమై ప్రాథమిక చర్చ ప్రారంభించాయి. దీంతో గాంధీభవన్ రద్దీగా మారింది.



అన్ని కమిటీల్లో కెల్ల మ్యానిఫెస్టో కమిటీకి, కమ్యూనికేషన్ అండ్ మీడియా కమిటీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ఇప్పటికే మ్యానిఫెస్టో కమిటీ సమావేశమై వివిధ వర్గాలతో చర్చలు ప్రారంభించింది. ఈనెల 17న విజయభేరి సభలో ఐదు హామీలపై ఇప్పటికే కసరత్తు పూర్తి చేసి అధిష్టానానికి పంపించినట్టు తెలిసింది. వాటిని పార్టీ అత్యంత గోప్యంగా ఉంచుతున్నది. దీనిపై మ్యానిఫెస్టో కమిటీ చైర్మెన్ శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తినబోతు రుచులు ఎందుకు? సోనియాగాంధీ ప్రకటించిన తర్వాత ఇంటింటికి చేర్చుతామని ఆయన నవతెలంగాణకు చెప్పారు. సీడబ్ల్యూసీ

...15లో

ప్రతి కార్యకర్త తరలిరావాలి

ఈ నెల17న తుక్కుగూడలో జరగబోయే విజయభేరి సభకు ప్రతి కార్యకర్త తరలిరావాలని ఎంపీ ఎన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. మొదటిసారి సీడబ్ల్యూసీ సమావేశాల ద్వారా హైదరాబాద్‌లో జరుగుతున్నాయని తెలిపారు. విజయ భేరి సభలో సోనియగాంధీ ఐదు హామీలను విడుదల చేస్తారని, ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీ హాజరవుతారని తెలిపారు.

- ఉత్తమ్ కుమార్‌రెడ్డి

బీఆర్ఎస్ డైలమా

'ఇండియా'నూ కావాలందామా.. 'భారత్'కే జై కొడదామా?

- ఎటూ తేల్చుకోలేని బీఆర్ఎస్
- నేటి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో స్పష్టత వచ్చే అవకాశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'ముందు నుయ్యి.. వెనుక గొయ్యి...' అన్నట్టుగా ఉంది అధికార బీఆర్ఎస్ పరిస్థితి. కేంద్రంలోని బీజేపీ సర్కారుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలన్నీ ఏకమై 'ఇండియా' కూటమిని ఏర్పాటు చేసిన దరిమిలా... కక్కలేక మింగలేక కుడితిలో పడ్డ మోడీ సర్కార్ 'భారత్' అనే కొంగొత్త ఎజెండాను ముందుకు తెచ్చింది. మన దేశం పేరును ఇండియాగా కాకుండా భారత్‌గా మారుస్తామంటూ జీ-20 సమావేశాల సందర్భంగా చెప్పకనే చెప్పింది. ఇది రేపు పార్లమెంటులో చర్చకొస్తే ఏం చేయాలి..? అన్నది బీఆర్ఎస్‌కు సమస్యగా ఉన్నది. దీనిపై ఇప్పటికే అన్ని పార్టీలూ తమ తమ వైఖరులను స్పష్టం చేశాయి. కేంద్ర వైఖరికి అనుకూలంగానో, వ్యతిరేకంగానో తమ తమ అభిప్రాయాలను వెల్లడించాయి. కానీ బీఆర్ఎస్ మాత్రం ఇప్పటికీ తన వైఖరిని స్పష్టం చేయకపోవటం గమనార్హం. ఇటీవల మారిన రాజకీయ పరిణామాల రీత్యా కమలానికి గులాబీ దగ్గరవుతోంది. మేం తటస్థం అని ఎంత చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో



లేరు. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్... ఇండియాకు కాకుండా భారత్‌కే జై కొడతారనే వాదనలు బలంగా వినబడుతున్నాయి. అయితే ఇక్కడ కారు పార్టీకి ఒక సమస్య ఎదురవుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

బీఆర్ఎస్ భారత్‌కు జై కొడితే... బీజేపీకి అది మరింత సాగిలబడిందనే సంకేతాలు వెలువడతాయి. అలాగాకుండా ఇండియా పేరే కొనసాగాలని కోరితే కమలం పార్టీతో కారు పార్టీకి మరిన్ని తలనొప్పులు తప్పవు. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఈడీ మరోసారి నోటీసులు జారీ చేసిన విషయం విదితమే. అయితే కేవలం బీజేపీ, బీఆర్ఎస్‌కు మధ్య ఎలాంటి

...15లో

జమిలితో అయోమయం

వివరాలు 15లో..

ఆవిరి యంత్రం టూ ఆధునిక కంప్యూటర్

కొత్త పుంతలు తొక్కుతున్న ఇంజినీరింగ్ రంగం

- మోక్షగుండం విశ్వేశ్వరయ్య విశిష్ట సేవలు
- పారిశ్రామిక విప్లవానికి నాంది ఆవిరి యంత్రం
- నేడు జాతీయ ఇంజినీర్స్ డే

వివరాలు 7లో..

తప్పనిసరిగా హాజరుకండి

- పార్లమెంట్ సభ్యులకు కాంగ్రెస్, బీజేపీ విప్‌లు జారీ



వివరాలు 15లో..

ఆర్టీసీ బిల్లుకు గవర్నర్ ఆమోదం

- ధన్యవాదాలు తెలిపిన కార్మిక సంఘాలు
- పెండింగ్‌లోనే ప్రయివేటు యూనివర్సిటీల బిల్లు

వివరాలు 7లో..

కవితకు మరోసారి ఈడీ నోటీసు

- నేడు విచారణకు రావాలని పిలుపు

వివరాలు 15లో..

కేంద్ర న్యాయశాఖ మంత్రి
నెం.1 అవినీతి పరుడు

- అర్జున్ రామ్ మేఘ్వాల్ పై బీజేపీ సీనియర్‌నేత కైలాష్ మేఘ్వాల్ ఆరోపణ
- సస్పెండ్ చేసిన బీజేపీ
- కేంద్ర మంత్రి అవినీతిపరుడని విమర్శించడమే నేరం

వివరాలు 15లో..



పుతిన్‌తో కిమ్ కీలక భేటీ!

న్యూఢిల్లీ జి-20 సమావేశంలో ఆశించిన విధంగా రష్యాను ఖండిస్తూ తీర్మానం చేయకపోవటంతో ఉక్రోషానికి గురైన ఉక్రెయిన్ నోరు పారవేసుకుంది. శిఖరాగ్ర సభ జరిగిన వెంటనే తీర్మానంలో గర్వపడాల్సిందేమీ లేదని వెంటనే విదేశాంగ మంత్రి ప్రకటించగా జెలెనెస్కీ సలహాదారు బుధవారంనాడు నోరు పారవేసుకున్నాడు. భారత్, చైనా దేశాలకు మేథోపరమైన సత్తాలేదని, తమ చర్యల పర్యవసానాలేమిటో విశ్లేషించుకోవటంలో విఫలమైనట్లు వ్యాఖ్యానించాడు. వారు శాస్త్రరంగంలో పెట్టుబడులు పెట్టవచ్చు, భారత్ చంద్రుడి మీదకు రోవర్‌ను పంపింది. అది ఇప్పుడు అక్కడ తిరుగుతోంది. అంతమాత్రాన ఆధునిక ప్రపంచం గురించి భారత్‌కు గ్రహింపు ఉందనేందుకు అది సూచిక కాదు అన్నాడు. నాటో కూటమి దేశాల పంజరంలో ఉక్రెయిన్ చిలకగా మారిన సంగతి తెలిసిందే. ఢిల్లీ సభలో తీర్మానం ఆమోదం పొందకపోతే నరేంద్రమోడీకి అవమానం, పశ్చిమ దేశాలు కోరుకున్నట్లుగా రష్యాను విమర్శిస్తూ తీర్మానంలో పొందుపరిస్తే ఏకీభావం ఉండదు, అసలు ప్రకటనలేకపోతే పరువు తక్కువ. అందువలన రష్యా పేరులేకుండా రాజీగా ఉక్రెయిన్ సంక్షోభంతో తలెత్తిన పరిస్థితి మీద ఆందోళన వెల్లడించారు. పశ్చిమ దేశాలు మింగా కక్కలేని పరిస్థితిలో తమ కూటమిలోకి భారత్‌ను లాక్కుపోవాలన్న ఎత్తుగడకు అనుగుణంగా రాజీపడి అంగీకరించాల్సి వచ్చింది.

ఉక్రెయిన్ మీద సైనిక చర్య అంశంలో తటస్థ వైఖరితో ఉన్నప్పటికీ చైనా నాయకత్వం ఇటీవలి కాలంలో రష్యాకు అనేక విధాలుగా దగ్గర అవుతున్న సంగతి తెలిసిందే. అందువలన చైనా మీద పట్టలేని ఆగ్రహం కలిగి ఉండటం అర్థం చేసుకోవచ్చు. కానీ భారత గడ్డమీద తీర్మానం ఆమోదించినందున మన దేశాన్ని కూడా తూలనాడారాన్నది వేరే చెప్పనవసరం లేదు. దీని మీద మనదేశం వెంటనే స్పందించలేదు గానీ సంజాయిషీ ఇవ్వాలని వెంటనే చైనా డిమాండ్ చేసింది. దాంతో 24 గంటలు గడవక ముందే గురువారంనాడు ఉక్రెయిన్ వివరణ ఇచ్చుకుంది. పోనీ దానిలోనైనా నిజాయితీ ఉందా అంటే అదీ లేదు. మరో రూపంలో నిందను సమర్థించుకుంది. తుర్కియే, భారత్, చైనా ఇతర ప్రాంతీయ శక్తులు ఆధునిక ప్రపంచంలో తమ ప్రపంచ పాత్ర గురించి అవి చెప్పుకుంటున్నది సమర్థనీయమే. ఈ పాత్ర రష్యా కంటే మరింత దీర్ఘ, విస్తృతమైనదే కావచ్చుగానీ ప్రాంతీయ జాతీయ ప్రయోజనాలకంటే ప్రపంచ ప్రయోజనాలు విశాలమైనవంటూ ముక్తాయించిన తీరు అంతకు ముందు చేసిన విమర్శను పునరుద్ఘాటించటం తప్ప మరొకటి కాదు. పశ్చిమ దేశాల పెంపుడు చిలక ఇలా నోరుపారవేసుకుందంటే దాని యజమానుల మద్దతు లేకుండా అలా మాట్లాడి ఉండదన్నది స్పష్టం.

ఉక్రెయిన్ సంక్షోభం మొదలై గురువారం నాటికి 568రోజులు నిండాయి. దాన్ని పరిష్కరించేందుకు పశ్చిమ దేశాలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నప్పటికీ అది అసాధ్యం కాదు. కానీ అవి అందచేస్తున్న ఆధునిక అస్త్రాలతో జెలెనెస్కీ సేనలు దాడులకు పాల్పడుతున్నాయి. 2014 నుంచి రష్యా ఆధీనంలోకి వచ్చిన క్రిమియా ద్వీప తీరంలోని నల్ల సముద్రంలో రష్యా నౌకా దళం మీద ఆధునిక డ్రోన్లతో దాడులకు పాల్పడటం, వాటికి ప్రతిగా రష్యా క్షిపణి ప్రయోగం జరుగుతున్నది. బుధవారంనాడు వ్లదిమిర్ పుతిన్, ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ అన్ రష్యాలోని తూర్పు అమూర్ ప్రాంతంలో ఉన్న వాస్టోచినీ కాస్మోడ్రోమ్ (అంతరిక్ష కేంద్రం) వద్ద నాలుగు గంటల పాటు భేటీ జరిపారు. నాలుగు సంవత్సరాల తరువాత ఈ ఇద్దరి నేతల మధ్య జరిగిన సమావేశం పశ్చిమ దేశాలకు ఒక హెచ్చరిక అని పరిశీలకులు చెబుతున్నారు. ఉక్రెయిన్ పేరు ప్రస్తావించకుండానే రష్యా జరుపుతున్న సామ్రాజ్యవాద వ్యతిరేక పోరుకు తాము ఎల్లవేళలా గట్టి మద్దతు ఇస్తున్నట్లు కిమ్ ప్రకటించాడు. ఈ భేటీ గురించి సహజంగానే అమెరికా, బ్రిటన్ గుండెలు బాదుకున్నాయి. రష్యాకు గనుక ఉత్తర కొరియా ఆయుధాలను విక్రయిస్తే తాము గట్టిగా వ్యవహరిస్తామని అమెరికా బెదిరించింది. సంక్షోభంలోకి బ్రిటన్ దిగుతోంది, దాని బదులు ఉక్రెయిన్‌కు ఆయుధాలను మరింత వేగంగా అందించాలని మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ అన్నాడు. వారు కోరుతున్నది ఆయుధాలు, మన కాళ్లకు బురద ఎందుకు అని ప్రశ్నించాడు. ఇవి ఉడుత ఊపులు తప్ప చేసేదేమీలేదని విశ్లేషకులు పేర్కొన్నారు. నిరంతరం ఉక్రెయిన్ ఆయుధాలు విక్రయిస్తున్న అమెరికాకు ఇతర దేశాలను తప్పు పట్టే నైతిక హక్కు ఎక్కడుంది? ఇప్పటికైనా మంటను ఎగదోయటం మానుకొని పరిష్కారానికి పూనుకోవాలని ప్రపంచ శాంతి శక్తులు ఒత్తిడి తేవాలి.

సంపాదకీయం

మహత్తర పోరాటానికి మతం రంగు - బీజేపీ వికృత విన్యాసం

దేశంలో మతద్వేషాన్ని రెచ్చగొట్టి, శవాల దిబ్బలమీద నడుచుకొంటూ ఢిల్లీ పీఠమెక్కిన బీజేపీ తన అధికారాన్ని నిలుపుకొనేందుకు సందర్భం వచ్చినప్పుడల్లా హిందూ,ముస్లింల మధ్య విభజన విద్వేషాన్ని సృష్టిస్తూనే ఉంది. పశువధ సాకుతో హత్యాకాండ, హిజాబ్ పేరుతో వివాదం, లవ్ జిహాద్ అంటూ ఒక అపోహ. మణిపూర్‌లో జాతి విద్వేషాలు, కనీవినీ ఎరుగని రీతిలో, సంఖ్యలో హత్యలు, మానవహక్కుల హననం. ముస్లింల భవనాలను పనిగట్టుకొని కూల్చే బుల్డోజర్ బాబా దుర్మార్గం. యూనిఫాం సివిల్ కోడ్, ముస్లిం జనాభా శాతం పెరిగిపోతుందన్న పుకార్లు. ఛత్రపతి శివాజీ, మహారాణా ప్రతాప్‌లు ముస్లిం ద్వేషులన్నట్లు ముద్ర వేయడం, వినాయకచవితి ఉత్సవాలని మతద్వేషానికి ఉపయోగించడం, అభ్యుదయానికి ఆటంకంగా నిలిచే సనాతనధర్మాన్ని ప్రశ్నించే వారి కండ్లు పీకేస్తామనే ప్రలాపాలు. ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపై ఏకంగా కేంద్రమంత్రి వర్గ సమావేశంలో చర్చించడం, విమర్శకులపైకి ఒంటికాలితో లేవమని ప్రధాని స్వయంగా తమ మంత్రులకు పిలుపునివ్వడం వగైరాలన్నీ మతం పేరుతో మెజారిటీ ప్రజలను బుట్టలో వేసుకోనే ఎత్తుగడలే. ఆ కోవలోనిదే నిజాంకు వ్యతిరేకంగా తెలంగాణలో జరిగిన మహత్తర సాయుధ రైతాంగ పోరాటానికి మతం రంగు పులిమే వికృత విన్యాసం కూడా.




ఎస్. వినయకుమార్

> నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడిన వారిలో ముస్లిం పాత్రికేయులు కూడా ఉన్నారు. సోవియట్ యూనియన్ స్ఫూర్తితో ముస్లిం పాత్రికేయులు ఉత్తర భారతదేశం నుండి వచ్చి ఇక్కడ ఉర్దూ పత్రికలు నెలకొల్పారు. బ్రిటిష్ పాలకులకు నిజాం ఇచ్చే మద్దతుపై, నిజాం విధానాలపై ప్రశ్నలు లేవనెత్తేవారు. 1891లో నిజాంకు వ్యతిరేకంగా ఏదీ రాయరాదని, ఆ మేరకు ఒక హామీ పత్రం రాసివ్వాలని సంపాదకులకు తాఖీదులు జారీ అయ్యాయి. షౌకతుల్ ఇస్లాం అనే సంపాదకుడు దానికి నిరాకరించాడు. ఫలితంగా ఆయన పత్రిక మూతబడింది. మరికొన్ని ఉర్దూ పత్రికలకు, దక్కన్ స్టాండర్డ్ అనే ఇంగ్లీషు పత్రికకూ అదే గతి పట్టింది.

నిజాం ఫ్యూడల్ పాలనకు, దొరల భూస్వామ్య పీడనకు వ్యతిరేకంగా ఐదేండ్ల పాటు అంకురిత త్యాగాలతో దీక్షా సాహసాలతో సాగింది సాయుధ పోరాటం. భూమి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటం. హైదరాబాద్‌లో సింహాసనం మీద కూర్చున్నది నిజాం ముస్లిమే కావచ్చు. కాని ఆయన పాలనను నిలబెట్టింది దొరలు, జాగీర్దార్లు, దేశ్‌ముఖ్‌లు, పటేల్ పట్వారీలే! వారంతా మెజారిటీగా హిందువులే. నిజాంతో పాటు వారు రైతులను, కూలీలను, వృత్తిదార్లను, చిన్న వ్యాపారులను నిర్దయంగా దోచుకొని పీల్చిపిప్పి చేసిన వారే. వారికి నిజాం మద్దతు ఇచ్చాడు. వారు నిజాంను మోశారు. ఆనాటి దోపిడీ, పీడనల నుండి బయటపడేందుకు ప్రజలు తమ స్థాయిల్లో చేసిన ఆ పోరాటాలను ఎక్కడికక్కడ అణిచి వేసేందుకు పూనుకొన్నది హిందూ జమీందార్లు, భూస్వాములే. ఆ దొరలను ఏనాడు పల్లెత్తు మాట ఆనని వారికి వారసులే నేటి ఈ బీజేపీ-ఆరెస్సెస్ నేతలు. ఆనాటి వాస్తవాలను కప్పిపుచ్చి తెలంగాణ సాయుధ పోరాటాన్ని ముస్లిం వ్యతిరేక పోరాటంగా చిత్రించడానికి ప్రయత్నిస్తున్నారు.

దొరలకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ చేసిన పోరాటాన్ని కించపర్చుతూ కొన్నాళ్ల క్రితం కాషాయ పార్టీ నాయకుడు ప్రకాశ్‌రెడ్డి చేసిన వ్యాఖ్య ఆ పూర్వ రంగం నుండి వచ్చిందే.

నిజాం పాలనను ముస్లిం పాలనగా చిత్రీకరించడంలోనే పెద్ద అబద్ధం దాగి ఉంది. ఆ మాటకొస్తే మధ్య యుగాల్లోనూ, ఆ తర్వాత కూడా పాలకుడు ముస్లిం అయినా హిందువు అయినా తన మతం వారిపై మాత్రమే ఆధారపడి పాలన చేయలేదు. తమ మతానికి చెందిన రైతులను, కూలీలను వారు దోపిడీ నుండి మినహాయించిందీ లేదు. గ్రామాల్లోని రైతులకు, కూలీలకు ఇతర గ్రామీణ జనానికి అక్కడి దొరనే నిజాం. అసమానతలు, అవమానాలకు ఆస్తులు కులం, ప్రాతిపదిక కావచ్చు గానీ మతం ఎప్పుడూ ప్రాతిపదికకాదు. ఏదొర, ఏ నవాబు, ఏ రాజు సహ మతస్తుల మానవ హక్కులను కూడా గౌరవించ లేదు.



హైదరాబాద్‌ను పాలించిన అసఫ్ జాహీలు (నిజాములు) వారికి ముందు కుతుబ్ షాహీలు మతం చేత ముస్లింలైనంత మాత్రాన పాలనలో హిందువులు భాగం కాకుండా పోలేదు. కుతుబ్‌షాహీల్లో అత్యంత ప్రముఖుడైన కులీ కుతుబ్ షా భాగమతి అనే హిందూ స్త్రీని పెండ్లాడాడు. అంటే 'లవ్ జిహాద్' చేశాడన్న మాట. వారు చివరి దాకా కలిసే జీవించారు. దాయాదుల వల్ల తన ప్రాణానికి ప్రమాదం ఎదురైనప్పుడు ఆయన పూర్వీకుడు ఇబ్రహీం విజయనగరం వెళ్లి హిందూ రాజు ఆశ్రయం పొందాడు. అదునుజూసి విజయనగరం రాజు సహాయంతో గొల్కొండ కోటలోకి దూసుకొచ్చి సింహాసనాన్ని ఆక్రమించాడు. కుతుబ్‌షాహీల్లో చివరివాడయిన అబ్దుల్లా (తానాషా) ఆస్థానంలో హిందువులైన అక్కన్న మాదన్నలు ఉన్నత పదవుల్లో ఉంటూ రాజ్యపాలనలో కీలక పాత్రలు పోషించారు. కుతుబ్ షాహీలు ముస్లింలే అయినా మొఘల్ చక్రవర్తులు షాజహాన్, ఆ తర్వాత ఔరంగజేబు గొల్కొండ రాజ్యం కబళించడానికి యుద్ధం చేయకుండా ఊరుకోలేదు. మొదట షాజహాన్ తన కుమారుడైన ఔరంగజేబు నాయకత్వం కింద సైన్యాన్ని పంపి గొల్కొండ స్వాధీనానికి విఫల ప్రయత్నం చేశాడు. తాను చక్రవర్తి అయ్యాక ఔరంగజేబు స్వయంగా భారీ సైన్యంతో వచ్చి నెలరోజులకు పైగా యుద్ధం సాగించి చివరికి గోల్కొండ కోటను స్వాధీనం చేసుకొన్నాడు. ఆ యుద్ధంలో అక్కన్న మాదన్నలు తమ ప్రాణాలర్పించారు.

6వ నిజాం మీర్ అక్బర్ అలీ ఖాన్ సికందర్ ఝా దగ్గర హిందువైన చందులాల్, దివాన్‌గా పనిచేశాడు. నిజాం ఇంగ్లీషు వారి అడుగులకు మడుగు లొత్తుతున్నాడని రొహిల్లా ముస్లింలు 1857లో తిరగబడ్డారు. మౌల్వీ అల్లా ఉద్దీన్, తుర్రెబాజ్ ఖాన్ నాయకత్వంలో హైదరాబాద్‌లోని బ్రిటిష్ ప్రతినిధి అధికార నివాసం రెసిడెన్సీ (ప్రస్తుతం కోఠీ, ఉమెన్స్ కళాశాల) మీద దాడి చేశారు. కాని బ్రిటిష్ నిజాం సైన్యాల దాటికి రోహిల్లాలు నిల్వలేకపోయారు. నిజాం సైన్యాలు నాయకులిద్దరిని అరెస్టు చేశాయి. తుర్రెబాజ్ ఖాన్ పారిపోబోయి నిజాం సైన్యం చేతుల్లో చనిపోయాడని చెప్తారు. మౌల్వీ అల్లా ఉద్దీన్‌కు యావజ్జీవ కారాగార శిక్ష విధించి అండమాన్ జైలుకు పంపారు. 1857 సిపాయిల తిరుగుబాటులో హిందూ ముస్లిం సైనికులు రాజులు, నవాబు కలిసి ఇంగ్లీషు పాలకుల మీద తిరగబడ్డారు. హైదరాబాద్‌లో ముస్లింలే బ్రిటిష్ మీద, ముస్లిం నిజాం మీద తిరుగుబాటు చేశారు.

> రాజు ఏ మతం వాడు అన్న దానితో ప్రజలకు నిమిత్తం లేదు. రాజు ఏ మతం వాడైనా వారికి ఒక్కటే. వారికి ఆ ఊరి దొరే నిజాం, ఆయన చెప్పిందే శాసనం. రాజు మారినా ఊళ్లో ఉండే దొరలు, పటేల్, పట్వారీలు మారరు. వారి దోపిడీ, పీడనలూ ఆగవు. రాజులు, నవాబులకేమో వారు పంపే శిస్తులు ముఖ్యంగానీ, ప్రజల బాగోగులు పట్టవు. కనుక "ఏ రాయి అయితేనేం పళ్లూడ కొట్టుకోవడానికి" అని ప్రజలు భావించే వారు. హైదరాబాద్‌లో నిజాం ఉన్నా గ్రామాల్లోని పీడకుల్లో హిందువులే ఎక్కువ. ఆ పీడనకు వ్యతిరేకంగా సాగిన పోరాటానికి ముస్లిం వ్యతిరేక పోరాటంగా చిత్రించడమంటే పరమత ద్వేషం నూరిపోయడమే.

నిజాం పాలనను నిలబెట్టడంలో హిందువులు అందించిన తోడ్పాటుకు మరో ఉదాహరణ 6వ నిజాం మహబూబ్ అలీ ఖాన్ తన ప్రధానిగా రాజా కిషన్ ప్రసాద్‌ను నియమించుకోవడం. ఆయన అంతకు పూర్వం నిజాం సంస్థానంలోనే పని చేసిన చందులాల్ మనువడికి మనవడు. చందులాల్ పూర్వీకుడు తోడర్ మల్. అతను చక్రవర్తి అక్బర్ దగ్గర రెవెన్యూ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహించాడు. అక్బర్ సామ్రాజ్యంలో మరో ముఖ్యమైన వ్యక్తి రాజా మాన్ సింగ్. అక్బర్ భార్య జోధాబాయికి సోదరుడు. అక్బర్ సేనాపతిగా ఆయన అనేక రాజులను ఓడించి అక్బర్ సామ్రాజాన్ని విస్తరించారు. ఆయన లాగే ఎందరో హిందూ సేనానులు అక్బర్ సైన్యంలో పని చేశారు.



నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడిన వారిలో ముస్లిం పాత్రికేయులు కూడా ఉన్నారు. సోవియట్ యూనియన్ స్ఫూర్తితో ముస్లిం పాత్రికేయులు ఉత్తర భారతదేశం నుండి వచ్చి ఇక్కడ ఉర్దూ పత్రికలు నెలకొల్పారు. బ్రిటిష్ పాలకులకు నిజాం ఇచ్చే మద్దతుపై, నిజాం విధానాలపై ప్రశ్నలు లేవనెత్తేవారు. 1891లో నిజాంకు వ్యతిరేకంగా ఏదీ రాయరాదని, ఆ మేరకు ఒక హామీ పత్రం రాసివ్వాలని సంపాదకులకు తాఖీదులు జారీ అయ్యాయి. షౌకతుల్ ఇస్లాం అనే సంపాదకుడు దానికి నిరాకరించాడు. ఫలితంగా ఆయన పత్రిక మూతబడింది. మరికొన్ని ఉర్దూ పత్రికలకు, దక్కన్ స్టాండర్డ్ అనే ఇంగ్లీషు పత్రికకూ అదే గతి పట్టింది. అంటే ఇప్పుడు "గోదీ" మీడియా చేస్తున్న పనిచేయడానికి ముస్లిం సంపాదకులు కూడా ఆనాడు నిరాకరించారన్నమాట. రజాకార్ల నాయకుడు కాశీం రజ్వీకి నిజాం మద్దతునివ్వడం చూసి ఎందరో ఉన్నత పదవుల్లోని ముస్లింలు పదవుల నుండి తప్పుకొన్నారు.

ఖాజీ మహ్మద్ అబ్దుల్ గఫార్ ఉత్తరప్రదేశ్ నుండి వచ్చి 'పయ్యాం' అనే పత్రికను స్థాపించాడు. నిజాం పాలనను ఆ పత్రిక వ్యతిరేకించేది. రజాకార్లకు వ్యతిరేకంగా చాలామంది ముస్లిం రిటైర్డ్ అధికార్లు చేసిన ప్రకటనను ఆయన తన పత్రికలో ప్రచురించారు. ఆ పత్రిక పాఠకులకు చేరేలోగా ఆయన రాజ్యం సరిహద్దులు దాటి ప్రాణాలు కాపాడుకొన్నాడు. ఆ పత్రిక మూతబడింది. రజాకార్ల ఆగడాలను ఎండగట్టి వారి చేతుల్లో బలైన సాహసోపేత జర్నలిస్టు షోయబ్-ఉల్లా-ఖాన్ గురించి మనకు తెలుసు. నిజాం వ్యతిరేక పోరాటంలో భాగంగా ఏర్పడిన హైదరాబాదు కామ్రేడ్స్ అసోషియేషన్‌లో మగ్దూం మొహియుద్దీన్, ప్రొ.ఆలం కుంద్‌మిరి, జావేద్ రజ్వీ లాంటి ముస్లింలున్నారు.

తమ రాబడి పెంచుకోవాడానికి ముస్లిం నవాబులు పరిసరాల్లోని ఇతర ముస్లిం నవాబులను ఓడించి ఆ రాజ్యాలను తమ రాజ్యంలో కలుపుకొన్నారు. హిందూ రాజులూ అదే పనిచేశారు. ఛత్రపతి శివాజీ కూడా ఎందరో హిందూ రాజులను దుర్గాధిపతులను జయించి తన సామ్రాజ్యాన్ని నిర్మించారు. ఆయన దగ్గర ఎంతో ముస్లింలు విశ్వాసపాత్రులైన అంగరక్షకులుగా, సైన్యాధ్యక్షులుగా పనిచేశారు. ఔరంగజేబు పంపిన అఫ్జల్ ఖాన్ దగ్గరికి సంధి ఆహ్వానంపై శివాజీ వెళుతుండగా తగిన ఆయుధాలు లేకుండా వెళ్లవద్దని శివాజీని కట్టడి చేసిన అంగరక్షకుడు ముస్లిమే. అతను ఊహించినట్లుగానే భారీకాయుడైన అఫ్జల్‌ఖాన్ అలింగనం సాకుతో శివాజీని ఊపిరాడకుండా చేసి చంపాలని ప్రయత్నించాడు. పదునైన ఇనుప గోళ్లను దుస్తుల్లో దాచుకొని వెళ్లిన శివాజీ ఆ గోళ్లతో అఫ్జల్ ఖాన్‌ను చీల్చి చంపేశాడు.

ఔరంగజేబు తరఫున ఒక హిందూ రాజు శివాజీపై దండెత్తి వచ్చాడు. శివాజీని ఓడించాలంటే చండియాగం చేయాలని అతనికి బ్రాహ్మణులు సలహా ఇచ్చారు. ఆ రోజుల్లోనే రూ. రెండు లక్షలు ఆయన యాగం కోసం కేటాయించాడు. శివాజీ హిందువే అయినా బ్రాహ్మణులు శివాజీ మరణం కోసం యాగం చేశారు. శివాజీని ఔరంగజేబు ఆగ్రాకోటలో ఖైదు చేసినప్పుడు ఆయన అంగరక్షకుడైన మదార్ సాబ్ అనే ముస్లిం తన ప్రాణాన్ని పణంగా పెట్టి శివాజీని ఖైదు నుండి తప్పించాడు. ఒక దశలో బీజాపూర్ (ప్రస్తుతం విజాపుర) రాజు ఆదిల్ షా దగ్గర పని చేసే వేయిమంది ముస్లిం పఠాన్ల సైన్యం ఆదిల్ షాను వదలి శివాజీ సైన్యంలో చేరారు. ఆ కాలంలో మతం ప్రాతిపదికగా పరిపాలన జరగలేదు కనుక అందులో విచిత్రం ఏమీలేదు. రాజా మహారాణా ప్రతాప్ దగ్గర కూడా ముస్లిం సేనాపతులు ఉండేవారు. వారు మొఘల్ సైన్యాలతో పోరాడి ప్రాణాలర్పించారు.

రాజు ఏ మతం వాడు అన్న దానితో ప్రజలకు నిమిత్తం లేదు. రాజు ఏ మతం వాడైనా వారికి ఒక్కటే. వారికి ఆ ఊరి దొరే నిజాం, ఆయన చెప్పిందే శాసనం. రాజు మారినా ఊళ్లో ఉండే దొరలు, పటేల్, పట్వారీలు మారరు. వారి దోపిడీ, పీడనలూ ఆగవు. రాజులు, నవాబులకేమో వారు పంపే శిస్తులు ముఖ్యంగానీ, ప్రజల బాగోగులు పట్టవు. కనుక "ఏ రాయి అయితేనేం పళ్లూడ కొట్టుకోవడానికి" అని ప్రజలు భావించే వారు. హైదరా బాద్‌లో నిజాం ఉన్నా గ్రామాల్లోని పీడకుల్లో హిందువులే ఎక్కువ. ఆ పీడనకు వ్యతిరేకంగా సాగిన పోరాటానికి ముస్లిం వ్యతిరేక పోరాటంగా చిత్రించడమంటే పరమత ద్వేషం నూరిపోయడమే.

సెల్:9989718311

భగవద్గీత, మనుస్మృతులలో సనాతన సారాంశం!



డాక్టర్ దేవరాజు మహారాజు

కుల వ్యవస్థను సమర్థించుకోవడానికి బ్రాహ్మణార్యులు భగవద్గీతను ప్రచారంలోకి తెచ్చారు. భగవద్గీత ఒకటవ అధ్యాయంలో అర్జునుడు ఒక సందేహం వెలిబుచ్చాడు. ఈ కురుక్షేత్ర యుద్ధంలో చనిపోయిన వారి భార్యలు చరిత్రహీనులవుతారు. ఎందుకంటే భర్తలు లేనందువల్ల వారు ఇతర కులాల వారితో సంబంధాలు పెట్టుకుంటారు. లేదా, వారిని వివాహం చేసుకుంటారు. వర్ణ సంక్రమణం జరుగుతుంది. సంకర జాతి పిల్లలు పుడతారు. ఇక ఈ కురుక్షేత్ర యుద్ధంలో చనిపోయిన మన వీరులకు పిండాలు పెట్టడానికి వారి పిల్లలు ఉండరు కదా? ఆ విధంగా కులం, ధర్మం, నీతి, నియమం అన్నీ నాశనమవుతాయి కదా? అన్నది అర్జునుడి సందేహం.


కృష్ణుడు దానికి నేరుగా సమాధానమివ్వాలి కదా? ఇవ్వడు. విషయాన్ని అటూ ఇటూ తిప్పుతాడు. రెండో అధ్యాయం మూడవ శ్లోకంలో కృష్ణుడు కోపంతో అర్జునుణ్ణి నపుంసకుడా! అని దూషించి, తన కోపాన్ని అదుపులో పెట్టుకుని, మళ్ళీ వెంటనే 'నీకు స్వర్గం ప్రాప్తిస్తుంద'ని ఆశ పెడతాడు (రెండవ శ్లోకం) రెండో అధ్యాయంలో 23, 24, 25 శ్లోకాలలో కృష్ణుడు ఆత్మగురించి మాట్లాడుతాడే గాని, సరైన వివరణ ఏమీ ఇవ్వడు. చనిపోయిన తర్వాత ఆత్మస్వర్గంలో ఎవరితో ఎలా సుఖపడుతుంది? అన్నదానికి జవాబులేదు. మళ్ళీ కొత్త శరీరం పొందడానికి కొత్త తల్లిదండ్రులు అవసరమవుతారు కదా? స్వర్గంలో పురుషులకు అప్సరసలుంటే మరి స్త్రీలకు ఏ ఏర్పాట్లున్నాయో కృష్ణుడు చెప్పలేదు.

భగవద్గీత రెండో అధ్యాయం 31, 38 శ్లోకాలలో వర్ణవ్యవస్థను తనే సృజించానని, దాన్ని నిలపడమే తన ధ్యేయమని కృష్ణుడు బలంగా చెపుతాడు. భగవద్గీతలోని 18వ అధ్యాయంలో తను సృజించిన వర్ణవ్యవస్థను అర్జునుడు అనుసరించాలని ప్రబోధిస్తాడు. కుల నాశనం జరిగితే సనాతన ధర్మం నశించిపోతుందని మనువాదుల భయం అందుకే అలా రాసిపెట్టుకున్నారు.

నేటి మన ఆధునిక ఆలోచనల ప్రకారం వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ ఎందుకూ పనికిరానివి. మానవత్వాన్ని, ఈ దేశ రాజ్యాంగాన్ని దృష్టిలో పెట్టుకుని మసలుకోవాల్సిందే తప్ప - ఏవో కల్పిత పాత్రలతో మనువాదులు చెప్పించిన వర్ణ వ్యవస్థ, వర్ణ సంకరం, జన్మ పునర్జన్మ దేవుడి మహిమ వంటి మాటలకు ఎలాంటి విలువా. అర్థమూ లేదు. వైదిక మత ప్రబోధకులు కుట్ర పూరితంగా అల్లుకున్న మతగ్రంథాలు ప్రామాణికం కావు. హిందూ మతమనే కాదు, ప్రపంచంలోని అన్ని మతాలూ అబద్ధాలే చెప్పాయి. కనుక, వాటినన్నింటినీ పక్కకు నెట్టేసి, మానవత్వం నిలుపుకునే దిశలో ఆధునికులమైన మనం, సంయమనంతో ప్రయాణించాల్సి ఉంది.

వర్ణ వ్యవస్థను, కుల వ్యవస్థను తనే సృజించానని కల్పిత పాత్ర అయిన ఓ కృష్ణుడితో చెప్పించి, మనువాదులు చేతులు దులుపుకున్నారు. మనుషుల్ని విడగొట్టే ప్రక్రియ భగవద్గీతతో ప్రారంభించి, దాన్ని స్థిరపరిచి, మనుస్మృతిలో వివక్షను తారాస్థాయికి తీసుకెళ్ళారు. వివరంగా విశ్లేషించుకుంటూ ఉంటే, అంతా కళ్ళ ముందే కదలాడుతుంది. అయితే ఇక్కడ దోషులెవరో స్పష్టంగా తెలుస్తూనే ఉంది. తెలిసినా తెలియనట్టే ఉండటం - దోషులను శిక్షించకుండా వదిలేయడం తెలివిగల పనులేం కావుగదా?

మనుస్మృతి రెండవ అధ్యాయం 30వ శ్లోకంలో పది, పన్నెండు రోజుల పిల్లలకు నామకరణం చేయాలని ఉంది. ఇంకా ముందుకు వెళ్ళి 31, 32 శ్లోకాలలో ఎవరికి ఎలాంటి పేరు పెట్టాలో సూచించడం జరిగింది. ఉదాహరణకు బ్రాహ్మణ పిల్లలకు ఉన్నతమైన పేర్లు పెట్టాలనీ - శూద్రులకు హీనమైన పేర్లు పెట్టాలనీ అందులో రాసి ఉంది. ఆ పేర్లతో వారు జీవితాంతం దీనుల్లాగా, దాసుల్లాగానే బతకాలి. మధ్యలో కొంత వ్యతిరేకత వచ్చినందువల్ల 'వర్ణం జన్మతో కాదు కర్మతో వస్తుంది' అని కొత్త పాట పాడారు. ఇదే నిజమైతే బ్రాహ్మణులు పెట్టుకునే పేర్లు, శూద్రులను పెట్టుకోనిచ్చారా? లేదు కదా? అలాగే దాసులాంటి శూద్రుల పేర్లు బ్రాహ్మణార్యులు ఎందుకు పెట్టుకోలేదూ? జన్మతో కాదు చేసే కర్మతో ఉచ్ఛం, నీచం ఏర్పడుతాయని ఇంకా కతలెందుకు చెప్తారూ? అంబేద్కర్ చదివినంత చదువు బ్రాహ్మణుల్లో ఎవరూ చదవలేదు. ఆయన చేసిన గొప్ప పనులు ఏ బ్రాహ్మణుడూ చేయలేదు. కర్మతో వర్ణం మారుతుందంటే, అంబేద్కర్ తన కర్మ ఫలితంతో ఉన్నతవర్ణం వాడు కావాలి కదా? కాలేదు ఎందుకూ? విసిగి వేసారి ఆయన హిందూ ధర్మమే వద్దనుకుని, ఆరులక్షల మందితో బౌద్ధం స్వీకరించాడు - మళ్ళీ అది వేరే విషయం.



మనుస్మృతి పదవ అధ్యాయంలో 5-6-66-67-68 శ్లోకాలలో వివక్షకు సంబంధించి మరిన్ని విషయాలున్నాయి. బ్రాహ్మణుడు శూద్రజాతికి చెందిన అమ్మాయిని పెండ్లి చేసుకుంటే, పుట్టిన పిల్లవాడు బ్రాహ్మణుడే అవుతాడు. ఒక శూద్రుడు గనక బ్రాహ్మణ స్త్రీని పెండ్లి చేసుకుంటే పుట్టిన పిల్లలు శూద్రులే అవుతారు - ఈ మాత్రం దానికి వర్ణం జన్మతో వస్తుందని ఓ సారి, కర్మతో వస్తుందని మరోసారి చెప్పడం ఎందుకూ? అయినా మహిళలందరినీ శూద్రులుగా పరిగణించిన మనుధర్మ శాస్త్రం చిన్న లాజిక్ మరిచిపోయింది. ప్రపంచ మానవులందరూ స్త్రీలకు పుట్టినవారే. అంటే శూద్రులకు పుట్టినవారే. శూద్రుల పిల్లలు శూద్రులే అవుతారు కదా? అలాంటప్పుడు అందరూ సమానమే. వారి శాస్త్ర ప్రకారం అందరూ శూద్రులే. ఏమైతేనేం? తేడాల్లేవ్. ఇక నిచ్చెన మెట్ల వర్ణ వ్యవస్థ ఎక్కడుంటుందీ? మరో విషయం మనుధర్మ శాస్త్రాన్ని వివిధ భాషల్లోకి అనువదించిన మహనీయులందరూ బ్రాహ్మణార్యులే - అన్నది మనం గమనించుకోవాలి! ఇంకా మరికొన్ని వివరాలు చూద్దాం! శూద్రుల పిల్లలకు ఉపనయనం చేసుకునే అర్హత ఉండదు. ఈ కాలంలో ఎవరైనా చేసుకుంటున్నారంటే వారు తమని తాము అగ్రవర్ణం స్థాయికి తీసుకుపోతున్నారని - పరాయీకరణ చెందుతున్నారనీ అర్థం.

మాంగల్య బ్రాహ్మణస్య సాక్షత్రియస్య బలావితమ్.
వైశ్యస్య ధనసూచంక్తు శూద్రస్యతో జుగుప్సితమ్ మంగళకరమైన పేరు బ్రాహ్మణుడికి, వీరత్వాన్ని సూచించే పేరు క్షత్రియుడికి, ధన సూచికతో వైశ్యుడికి పేర్లు ఉండాలి. శూద్రుడికి నిందా పూర్వకమైన జుగుప్సాకరమైన పేరుండాలి అని అర్థం.

శర్మ వద బ్రాహ్మణస్య స్థాయోద్రజో రక్ష సమవీతమ్
వైశ్యస్య పుష్టి సంయుక్త శూద్రస్య ప్రేశ్య సంయుతమ్

అంటే గోపీనాథ్ శర్మ వంటి పేరు బ్రాహ్మణుడికి, రఘువీర్ సింహ్ వంటి పేరు క్షత్రియుడికి, ఘన్‌శ్యామ్ గుప్త వంటి పేరు వైశ్యుడికీ ఉండాలి. శూద్రుడికి బలరామ్ దాసు వంటి పేరు పెట్టాలి. మొదటి పేరు బలరామ అని పెట్టుకున్నా చివరకు వాడు దాసుడని లేదా బంటు అని స్పష్టంగా తెలిసే విధంగా పేరుండాలి.

వర్ణ వ్యవస్థను రూపొందించడమే కాదు, శతాబ్దాలుగా దాన్ని పరిరక్షించుకునే పనిలో బ్రాహ్మణార్యులు పూర్తిగా నిమగ్నమై ఉన్నారు. అందుకే మనదేశంలో ఒక వ్యక్తి పేరును పూర్తిగా విశ్లేషించుకుంటే అతడి కులం, వర్ణం అన్నీ అర్థమవుతాయి. అలా అర్థమయ్యే విధంగా మనువాదులు డిజైన్ చేశారు.

ఉదాహరణకు ఉత్తర భారతదేశంలో వారి పేర్ల చివరి ద్వివేది, త్రివేది, చతుర్వేది అనేవి ఉంటుంటాయి. అంటే వారి గురించి వారు గొప్పగా, ఘనంగా ప్రకటించుకోవడమన్న మాట. ద్వివేది - రెండు వేదాలు చదివిన వాడు, త్రివేది - మూడు వేదాలు చదివినవాడు. చతుర్వేది - నాలుగు వేదాలు అవుపోసన పట్టినవాడు అని అర్థం. రోజుకు మూడుసార్లు పఠనం చేసేవారు 'త్రిపాఠి' అని పెట్టుకుంటారు. అలాగే యాగాలు, యజ్ఞాలు చేసినవారు 'సోమయాజి' అని పెట్టుకుంటారు. వాళ్ళ జీవితమంతా తమ అగ్రవర్ణ స్థానాన్ని ప్రకటించుకోవడంతోనే సరిపోతుంది. ఆ పరిధిలోనే గిరికీలు కొడుతూ కుంచించుకుపోయి ఉంటుంది.

ఆధునిక విజ్ఞాన శాస్త్రం, గణితం, చరిత్ర అందరికీ అందుబాటులోకి వచ్చిన తర్వాత పరిస్థితులు మారుతూ వచ్చాయి. వేదం, పురాణాలు సంస్కృత భాషా ప్రావీణ్యం, పంచాంగం, జ్యోతిషం, వాస్తు వంటి విషయాలు తెలిసిన వారికి గౌరవమిచ్చారు. కానీ, అది మాత్రమే జ్ఞానం కాదు. అనే విషయం సామాన్య పౌరులు గ్రహిస్తూ వచ్చారు. ఇంకా కొందరు గ్రహించే దశలో ఉన్నారు. గతాన్ని అధ్యయనం చేయడం వల్ల కుట్రలన్నీ వెల్లడయ్యాయి. కుతంత్రాలు బయటపడ్డాయి. మత మౌఢ్యంలోంచి బయటపడి స్వేచ్ఛాలోచనలో జనం విశ్వమానవులుగా ఎదుగుతున్నారు. తాము ఏ కులానికీ ఏ మతానికీ కట్టుబడి లేమని అధికారికంగా "నో కాస్ట్ - నో రిలిజియన్" సర్టిఫికేట్లు తీసుకుని మానవ జాతి అంతా ఒక్కటే అని చాటి చెపుతున్నారు. గతంలో జరిగిన పొరపాట్లను ఎత్తి చూపాలన్నదే - ఈ ప్రయత్నం! తప్పితే, ఒక వర్గం వారిని విమర్శించాలని కాదు. శతాబ్దాల క్రితం జరిగిన పొరపాట్లను సరి చేసుకుందామని చెప్పడం తప్ప, సమకాలీనంలో మన జనాభాలో భాగమైన బ్రాహ్మణవర్గం మీద ఉక్రోషం వెళ్ళగక్కడం కాదు. శతాబ్దాల క్రితం జరిగిన పొరపాట్లకు సమకాలీనంలోని వారు ఏ విధంగానూ బాధ్యులు కారు కదా? అయితే అవే పాత పద్ధతులు వర్ధిల్లాలని తాపత్రయ పడేవారు కొంచెం వారి 'మైండ్ సెట్' మార్చుకుంటే బావుంటుంది.

ఒక శూన్యానికి 'దైవం' అని పేరు పెట్టి, దాన్ని జనానికి మత్తు మందులాగా అలవాటు చేసి ఆ తర్వాత "ఈ భూమి మీద దైవ స్వరూపులు మరెవరో కాదు, బ్రాహ్మణులే" అని తమ గురించి తామే ప్రకటించుకున్నారు కదా? అంటే ఈ శూన్యంలో తమను తాము ప్రతిష్టించుకున్నారు. సామాన్య జనం నమ్మి పూజారిని అపర పరమాత్మ స్వరూపుడనుకున్నారు. దైవస్తుతిలో ఎవరైనా ఓ కీర్తన పాడితే ఇక ఏకంగా అతణ్ణి దైవ స్వరూపుడన్నారు. అతను చనిపోలేదు - దైవంలో ఐక్యమై పోయాడు అని అన్నారు. ఇన్నిన్ని అభూత కల్పనల మధ్య సామాన్య జనం ఆలోచించలేక, మెదడ్లు మొద్దుబారిపోయి, తరతరాలుగా వాస్తవాలు గ్రహించలేకపోయారు.

భ్రమలు తొలగాలంటే జీవ పరిణామం, జన్యుశాస్త్రం, ఖగోళశాస్త్రం గురించి కొంత ప్రాథమిక పరిజ్ఞానమైనా తెలుసుకోవాలి. తెలుసుకుంటే ఇంకా పెంచుకోవాలి. కొందరు గౌరవనీయులైన మూర్ఖులుంటారు. అశాస్త్రీయమైన విషయాలకు శాస్త్రీయ వివరణలివ్వాలని ప్రయత్నిస్తుంటారు. వారిని నిర్దాక్షిణ్యంగా పక్కకు తొలగించుకుంటూ - మానవ జాతి అంతా ఒక్కటే - అందరిదీ ఒకేస్థాయి అని ఎలుగెత్తి చాటుకుంటూ ప్రగతి పథంలోకి కదలాలి - మానవవాదులుగా గెలవాలి! మానవవాద ప్రపంచానికి రూపకల్పన చేయాలి!!

- వ్యాసకర్త: కేంద్ర సాహిత్య అకాడమీ విజేత, జీవశాస్త్రవేత్త.

మెయిల్ @ నవతెలంగాణ

దేశం గర్వించదగిన ఇంజనీర్ మోక్షగుండం

దేశం గర్వించదగిన గొప్ప ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య. ఇతను పండితుడు, రాజనీతిజ్ఞుడు. 1955లోనే భారతదేశపు అత్యున్నత పురస్కారమైన భారతరత్న లభించింది. చేసిన సేవలకుగాను బ్రిటిష్ ప్రభుత్వం 'నైట్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్' బిరుదునిచ్చి సత్కరించింది. పుట్టింది బెంగళూరులో అయినప్పటికీ వీరి పూర్వీకులు ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లాలోని మోక్షగుండం గ్రామానికి చెందినవారు. పుణెలో ఇంజనీరింగ్ చదివాడు. మైసూరులోని ఆనకట్ట కృష్ణరాజసాగర్‌కు చీఫ్ ఇంజనీర్‌గా పనిచేశాడు. తన 23వ యేటా బొంబాయి ప్రజా పనుల శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా చేరిన తరువాత, భారత నీటిపారుదల కమి షన్‌లో చేరవలసినదిగా ఆహ్వానం వచ్చింది. అతను దక్కన్ ప్రాంతంలో చక్కని నీటిపారుదల వ్యవస్థను రూపొందించాడు. నీటి ప్రవాహానికి తగినట్టుగా ఆనకట్టకు ఎటువంటి ప్రమాదం కలగకుండా నీటిని నిల్వచేయగలిగిన ఆటోమాటిక్ వరద గేట్ల వ్యవస్థను నిర్మిం చాడు. 1903లో మొదటిసారిగా దీనిని పూణె దగ్గరి ఖడక్‌వాస్లా వద్ద నెలకొల్పారు. వరద సమయంలో ఆనకట్ట భద్రతను దృష్టిలో ఉంచుకుంటూనే అత్యధిక నీటి నిల్వ చేసే విధానం ఇది. దీని తరువాత గ్వాలియర్ వద్ద అల తిగ్రా వద్ద, మైసూరు వద్ద గల కృష్ణరాజ సాగర్ ఆనకట్టలలోను దీనిని వాడారు. 1906-1907 మధ్య కాలంలో అతన్ని భారత ప్రభుత్వం యెమెన్‌లోని ఆడెన్‌కి పంపించి అక్కడి నీటి పారుదల వ్యవస్థనూ, మురుగు కాలువల వ్యవస్థను రూపకల్పన చేయమని కోరింది. అతను నిర్దేశించిన పథకం ప్రకారం అక్కడ మంచి ప్రాజెక్టు విజయవంతంగా పూర్తి చేయబడింది. హైదరాబాద్ నగరాన్ని మూసీ వరదల నుండి రక్షించడానికి ఒక వ్యవస్థను రూపొందించాడు. విశాఖపట్నం రేవును సముద్రపు కోత నుండి రక్షించే వ్యవస్థను రూపొందించడంలో కూడా అతని పాత్ర ఉంది. కావేరీ నదిపై నిర్మించిన కృష్ణరాజసాగర్ ఆనకట్ట ఆది నుంచి పూర్తివరకు అతని పర్యవేక్షణలోనే రూపు దిద్దుకుంది. అప్పట్లో కృష్ణరాజసాగర్ ఆనకట్ట ఆసియా ఖండంలోనే అతిపెద్దది. 1908లో స్వచ్ఛంద పదవీ విరమణ తరువాత మైసూరు సంస్థానంలో దివానుగా చేరి సంస్థాన అభివృద్ధికి కృషిచేశాడు. 1917లో బెంగళూరులో ప్రభుత్వ ఇంజనీరింగు కాలేజీని స్థాపించడంలో ముఖ్యపాత్ర వహించాడు. తరువాత ఈ కాలేజికి అతను పేరే పెట్టారు. ఎంతో మంది ఇంజనీర్లకు స్ఫూర్తిగా నిలిచిన విశ్వేశ్వరయ్య సెప్టెంబర్ 15 జయంతి సందర్భంగా ఆయన్ను స్మరించుకుందాం.

- కామిడి సతీష్ రెడ్డి, 9848445134

నవచిత్రం

జపాన్ డబ్బింగ్ షురూ


కార్తి


హీరో కార్తీ ప్రస్తుతం 'జోకర్' ఫేమ్ రాజు మురుగన్ దర్శకత్వంలో నటిస్తున్న అవుట్ అండ్ అవుట్ అడ్వెంచరస్ థ్రిల్లర్ చిత్రం 'జపాన్'.
డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకి సంబంధించి డబ్బింగ్ పనులు ప్రారంభం అయ్యాయి. కార్తి తన పాత్రకు డబ్బింగ్ చెబుతున్న వీడియోని మేకర్స్ విడుదల చేశారు. ఈ వీడియో చాలా ఆసక్తికరంగా ఉంది. కార్తి డబ్బింగ్ చెబుతుంటారు. కానీ టేక్ ఎంతకీ ఓకే అవ్వదు. చివరికి టైటిల్ రోల్ జపాన్ గెటప్‌తో వచ్చి చెప్పడంతో ఓకే అవుతుంది. ఈ వీడియో యూనిక్ కాన్సెప్ట్‌తో రూపొందిస్తున్న ఈ చిత్రంలో కార్తి డిఫరెంట్ లుక్స్‌లో కనిపించబోతున్నారు.
కార్తీ సరసన అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా నటిస్తోంది. సునీల్ కీలక పాత్రలో కనిపించనున్న ఈ చిత్రంలో సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ తొలిసారిగా నటిస్తున్నారు. దీపావళి కానుకగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.


కళ్యాణ్‌రామ్, సంయుక్త

మాయే చేసే..

నందమూరి కళ్యాణ్ రామ్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ స్పై థ్రిల్లర్ 'డెవిల్'. 'ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్' అనేది ట్యాగ్ లైన్. అభిషేక్ నామా ఈ మూవీని డైరెక్ట్ చేస్తూ నిర్మిస్తున్నారు.
లేటెస్ట్‌గా ఈ సినిమా నుంచి 'మాయే చేసే..' అనే పాటను ఈనెల 19న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. ఐకాన్ మ్యూజిక్ నుంచి ఈ సినిమాలోని పాటలను రిలీజ్ చేస్తున్నారు. 'ఈ చిత్రంలోని పాటలు ప్రేక్షకులను మంత్ర ముగ్దులను చేస్తాయి. 'మాయే చేసే..' పాటను సింగర్ సిద్ శ్రీరామ్ పాడగా, హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతాన్ని అందించారు. సత్య ఆర్.వి పాటను రాశారు. ఇది ప్రారంభం మాత్రమే. ప్రేక్షకులకు ఈ మూవీ మంచి అనుభూతినిచ్చే మ్యూజికల్ జర్నీని ఇవ్వనుంది. రీసెంట్‌గా విడుదలైన టీజర్‌తో ఈ సినిమాపై అప్పటికే ఉన్న అంచనాలు మరింతగా పెరిగాయి. నవంబర్ 24న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు' అని చిత్ర యూనిట్ తెలిపింది.

క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్


నాని

కథానాయకుడు నాని లేటెస్ట్‌గా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'హాయ్ నాన్న'. ఈ చిత్రానికి సంబంధించిన మ్యూజికల్ ప్రమోషన్స్ గ్రాండ్‌గా ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా మేకర్స్ గురువారం ఈ సినిమాలోని మొదటి పాట 'సమయమా..'ను విడుదల చేసే తేదీని అనౌన్స్ చేశారు. ఈ పాట ఈనెల 16న విడుదల కానుంది. ఈ పాటను అనౌన్స్ చేస్తూ తెలిపే పోస్టర్‌లో నాని చిరునవ్వుతో ఆనందంగా కనిపిస్తున్నారు. నూతన దర్శకుడు శౌర్యువ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వైర ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందించారు. మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటిస్తుండగా, బేబీ కియారా ఖన్నా ఈ కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో కీలక పాత్రలో కనిపించనుంది. 'గ్లింప్స్ సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. గతంలోని నాని సినిమాల మాదిరిగానే 'హాయ్ నాన్న' చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌గా ఉంటుంది. డిసెంబర్ 21న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది' అని చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రానికి డీఓపీ: సాను జాన్ వర్గీస్.


'మ్యాడ్' చిత్రంలోని ఒక దృశ్యం

మింగిల్ కన్నా సింగిల్ బెటర్

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి రాబోతున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'మ్యాడ్'. సూర్యదేవర నాగ వంశీ సమర్పిస్తున్న ఈ సినిమాతో సూర్యదేవర హారిక నిర్మాతగా, కళ్యాణ్ శంకర్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పై సాయి సౌజన్య ఈ చిత్రానికి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ వినోదాత్మక చిత్రంలో నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, శ్రీ గౌరీ ప్రియా రెడ్డి, అనంతిక సనీల్‌కుమార్, గోపికా ఉద్యాన్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.
గురువారం ఈ సినిమా నుంచి 'ప్రౌడ్సే బోలో ఐ యామ్ సింగిల్' అనే పాటను చిత్ర బృందం విడుదల చేసింది. జీవితంలో మింగిల్ కాకుండా.. సింగిల్‌గా సంతోషంగా, గర్వంగా ఎలా ఉండవచ్చో ప్రధాన పాత్రలకు వివరిస్తున్నట్లుగా ఈ పాట సాగింది. ఈ సాంగ్‌లోని మ్యూజిక్ ఎవరితోనైనా కాలు కదిపించేలా ఉంది. ఇక సాహిత్యం యువత మెచ్చేలా.. ముఖ్యంగా లింగభేదాలు లేకుండా ప్రతి ఒక్కరినీ అలరిస్తోంది. ఈ పాట ప్రేక్షకుల్లో, ముఖ్యంగా యువతలో సినిమా చూడాలనే ఆసక్తిని రెట్టింపు చేసేలా ఉంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి అని చిత్రయూనిట్ తెలిపింది.
ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, ఎడిటర్: నవీన్ నూలి, డీఓపీ: షామ్‌దత్ సైనుద్దీన్, దినేష్ కృష్ణన్ బి, ఆర్ట్: రామ్ అరసవిల్లి, అడిషనల్ స్క్రీన్ ప్లే: ప్రవీణ్ పట్టు, ప్రణయ్ రావు తక్కళ్లపల్లి, ఫైట్ మాస్టర్: కరుణాకర్.

ఆటలు

భారత్‌కు ఎదురుందా?

ఆసియా కప్ ఫైనల్లో టీమ్ ఇండియా ఇప్పటికే అడుగు పెట్టేసింది. సూపర్ 4 దశలో వరుసగా రెండు విజయాలు నమోదు చేసి టైటిల్ పోరుకు సిద్ధమైంది. తుది సమరం ముంగిట రోహిత్‌సేన.. చిన్ని రిహార్సల్ చేయనుంది. నేడు బంగ్లాదేశ్‌తో సూపర్4 పోరులో ఫామ్ అందుకోవాల్సిన, అవకాశం దక్కని ఆటగాళ్లను ప్రయోగించనుంది. గాయాల బెడద, వరుస ఓటముల నైరాశ్యంలో ఉన్న బంగ్లాదేశ్ నేడు బలమైన భారత్‌ను ఎదుర్కోగలదా?! చూడాలి.

- బంగ్లాదేశ్‌తో సూపర్ 4 ఢీ నేడు
- శ్రేయస్, అక్షర్ పటేల్‌పై ఫోకస్
- మధ్యాహ్నం 3 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..


భారత కెప్టెన్ రోహిత్ శర్మ

నవతెలంగాణ-కొలంబో

ఆసియా కప్ సూపర్4లో చివరి మ్యాచ్ భారత్, బంగ్లాదేశ్ పోరు. ఈ మ్యాచ్‌కు ఎటువంటి ప్రాధాన్యత లేదు. భారత్ ఫైనల్లోకి ప్రవేశించగా, బంగ్లాదేశ్ ఫైనల్ రేసులో లేదు. ఈ రెండు జట్ల ముఖాముఖి ఫలితం టోర్నీలో ఎటువంటి ప్రభావం చూపించలేదు. అయినా, 20 రోజుల్లోనే ప్రపంచ కప్ మహా సంగ్రామం షురూ కానుండటంతో.. ఇరు జట్లు ఈ అవకాశాన్ని వదులుకునేందుకు ఇష్టపడటం లేదు. కీలక ఆటగాళ్లు దూరమైన వేళ కుర్రాళ్లకు అవకాశం ఇవ్వాలని బంగ్లాదేశ్ భావిస్తుండగా.. ఇప్పటివరకు ఫామ్ చాటుకుని సత్తా చాటని ఆటగాళ్లకు అవకాశం కల్పించేందుకు టీమ్ ఇండియా రెడీ అవుతుంది. నామమాత్రపు భారత్, బంగ్లాదేశ్ సూపర్ 4 పోరు నేడు. కొలంబోలో ఈ మ్యాచ్‌కు సైతం వరుణుడు ఆటంకం కలిగించే ప్రమాదం మెండుగానే ఉంది.

ఆ ఇద్దరిపైనే ఫోకస్


శ్రేయస్ అయ్యర్

ప్రపంచ కప్ ముంగిట టీమ్ ఇండియా మెరుగ్గా కనిపిస్తుంది. ఇన్నాండ్లు లేవనెత్తిన సమస్యలు, ప్రశ్నలకు సమాధానం లభించింది. బ్యాటింగ్ లైనప్‌లో ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ సహా విరాట్ కోహ్లి, కెఎల్ రాహుల్‌లు ఫామ్‌లోకి వచ్చారు. ఇషాన్ కిషన్ మిడిల్ ఆర్డర్‌లో కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు. దీంతో బ్యాటింగ్ విభాగం కుదురుకున్నట్టే. గాయాల నుంచి కోలుకుని వచ్చిన కెఎల్ రాహుల్, పేస్ దళపతి జశ్‌ప్రీత్ బుమ్రా మ్యాచ్ ఫిట్‌నెస్‌తో పాటు సూపర్ ఫామ్ చాటుకున్నారు. పాకిస్థాన్‌తో గ్రూప్ దశ మ్యాచ్‌లో ఆడి విఫలమైన శ్రేయస్ అయ్యర్.. సూపర్4లో వరుస మ్యాచులకు దూరమయ్యాడు. బ్యాటింగ్ లైనప్‌లో శ్రేయస్ అయ్యర్ ఫిట్‌నెస్‌తో పాటు ఫామ్ నిరూపించుకోవాల్సి ఉంది. గురువారం జరిగిన ఆప్షనల్ ప్రాక్టీస్ సెషన్లో బ్యాటింగ్ సాధన చేసిన శ్రేయస్ అయ్యర్ ఫిట్‌నెస్ సాధించినట్టే కనిపించాడు. ఒకవేళ శ్రేయస్ అయ్యర్ తుది జట్టు ఎంపికకు అందుబాటులో ఉంటే.. ఇషాన్ కిషన్, కెఎల్ రాహుల్‌లలో ఎవరు బెంచ్‌కు పరిమితం అవుతారనేది ఆసక్తికరంగా మారింది. ఇక స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ సైతం కీలక ప్రశ్నలకు బదులు ఇవ్వాల్సి ఉంది. స్పిన్ పిచ్‌లపై శ్రీలంక మాయగాళ్లు పది వికెట్లు కూల్చగా.. కుల్దీప్, జడేజా ఆరు వికెట్లు పడగొట్టారు. ఐదు ఓవర్లు వేసినా అక్షర్ పటేల్ ఒక్క వికెట్ పడగొట్టలేదు. పైగా పరుగుల నియంత్రణ సైతం పాటించలేదు. దీంతో తుది జట్టులో అక్షర్ పటేల్ పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లెఫ్టార్మ్ స్పిన్నర్‌గా రవీంద్ర జడేజా జట్టులో ఉండగా.. మరో లెఫ్టార్మ్ స్పిన్నర్ అక్షర్ పటేల్ ఎందుకునే ప్రశ్నలు వస్తున్నాయి. ప్రపంచకప్ జట్టులోకి అక్షర్ పటేల్ స్థానంలో రవిచంద్రన్ అశ్విన్‌ను తీసుకుంటే బాగుంటుందని దిగ్గజ స్పిన్నర్ అనిల్ కుంబ్లే సైతం అభిప్రాయం వ్యక్తపరిచాడు. ఈ పరిస్థితుల్లో సత్తా చాటి, విమర్శలకు అక్షర్ పటేల్ సమాధానం ఇవ్వాలి. ఇక పేస్ దళపతి జశ్‌ప్రీత్ బుమ్రాకు నేడు విశ్రాంతి లభించే అవకాశం ఉంది. బుమ్రా స్థానంలో మహ్మద్ షమి తుది జట్టులోకి రానున్నాడు. మహ్మద్ సిరాజ్‌తో కలిసి షమి పేస్ బాధ్యతలు పంచుకోనున్నాడు. చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ మరోసారి భారత్‌కు కీలకం కానున్నాడు.

ఆసియా కప్‌లో బంగ్లాదేశ్

వరుస కష్టాలు చవిచూస్తుంది. టోర్నీకి ముందే ఎబాడట్, తమీమ్ ఇక్బాల్ టోర్నీకి ముందే దూరం కాగా.. లిటన్ దాస్ తొలి రౌండ్ పోటీలకు దూరంగా ఉన్నాడు. నజ్ముల్, ముష్ఫీకర్ ఇప్పుడు అందుబాటులో లేరు. దీంతో బంగ్లాదేశ్ పూర్తిగా కుర్ర క్రికెటర్లకు అవకాశం ఇవ్వనుంది. ఆ జట్టు ఓపెనర్ మహ్మద్ నయిం నిలకడగా అవకాశాలు దక్కినా.. ఆసియా కప్‌లో నాలుగు మ్యాచుల్లో 16, 28, 20, 21 పరుగులు చేశాడు. భారత్‌తో మ్యాచ్‌లో అతడిపై వేటు వేసే అవకాశం ఉంది. కెప్టెన్ షకిబ్ అల్ హసన్, మెహిది హసన్ మిరాజ్‌లు స్పిన్ మ్యాజిక్‌తో భారత్‌కు సవాల్ విసరాలని చూస్తున్నారు. వరుస ఓటములతో కుంగిన బంగ్లాదేశ్ నేడు భారత్‌కు గట్టి పోటీ ఇవ్వటం కష్టమే!.

పిచ్, వాతావరణం

కొలంబో పిచ్‌పై ఆరు రోజుల్లో నాలుగు మ్యాచులు జరిగాయి. భారత్, బంగ్లాదేశ్ మ్యాచ్‌కు పిచ్ మందగించనుంది. స్పిన్నర్లకు అనుకూలించే పిచ్‌పై స్వల్ప స్కోర్లకు అవకాశం కనిపిస్తుంది. ఇక ఈ మ్యాచ్‌కు సైతం వర్షం ముప్పు ఉంది. మ్యాచ్ సమయంలో తేలికపాటి చిరుజల్లులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.


బంగ్లా కెప్టెన్ షకిబ్ అల్ హసన్

తుది జట్లు (అంచనా)

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్/ ఇషాన్ కిషన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమి.

ఆసియాకు దక్షిణ కొరియా


- హాంగ్జౌ పోటీలకు 191 మంది అథ్లెట్లు


దక్షిణ కొరియా ఫుట్‌బాల్ జట్టు (ఫైల్)

బీజింగ్ : దక్షిణ కొరియా మూడేండ్ల స్పోర్ట్స్ ఐసోలేషన్‌కు తెరదించింది!. కరోనా మహమ్మారి కారణంగా గత మూడేండ్లుగా అంతర్జాతీయ సరిహద్దులను కనీవినీ ఎరుగని రీతిలో కట్టుదిట్టం చేసిన దక్షిణ కొరియా.. 2020 టోక్యో ఒలింపిక్స్, 2022 బీజింగ్ వింటర్ ఒలింపిక్స్‌కు దూరంగా నిలిచింది. ప్రస్తుతం కరోనా మహమ్మారి పరిస్థితులు సద్దుమణగటంతో దక్షిణ కొరియా తమ క్రీడాకారులను అంతర్జాతీయ పోటీలకు అనుమతిస్తోంది. అందులో భాగంగా, 191 మంది అథ్లెట్ల బృందం 2023 ఆసియా క్రీడల్లో పోటీపడనుంది. ఈ మేరకు ఆసియా క్రీడల నిర్వహణ కమిటీ వెల్లడించింది. అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, బాక్సింగ్ సహా వెయిట్‌లిఫ్టింగ్‌లో దక్షిణ కొరియా అథ్లెట్లు మెడల్ రేసులో నిలువనున్నారు. సుదీర్ఘ విరామం అనంతరం ఈ ఏడాది జూన్‌లో క్యూబా వేదికగా జరిగిన వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో దక్షిణ కొరియా వెయిట్ లిఫ్టర్లు పోటీపడినా ఆశించిన ప్రదర్శన చేయలేదు. 2018 జకర్తా ఆసియా క్రీడల్లో దక్షిణ కొరియా వెయిట్ లిఫ్టర్లు ఏకంగా ఎనిమిది పసిడి పతకాలు కొల్లగొట్టారు. దీంతో తాజా ఆసియా క్రీడల్లోనూ దక్షిణ కొరియా వెయిట్ లిఫ్టింగ్ సహా పలు క్రీడాంశాల్లో పతకాలు ఆశిస్తోంది. మినీ ఒలింపిక్స్‌గా పరిగణించే ఆసియా క్రీడల్లో ఈ సారి రికార్డు స్థాయిలో అథ్లెట్లు పోటీపడుతున్నారు. ఒలింపిక్స్‌ను తలదన్నె రీతిలో 12,200 మంది క్రీడాకారులు హాంగ్జౌ ఆసియా క్రీడల్లో పోటీపడనున్నట్టు నిర్వాహకులు వెల్లడించారు. సెప్టెంబర్ 23న ఆరంభం కానున్న ఆసియా క్రీడలు.. అక్టోబర్ 8న ముగియనున్నాయి. ఆరంభ వేడుకలకు నాలుగు రోజుల ముందే షురూ కానున్న ఫుట్‌బాల్ పోటీల్లో దక్షిణ కొరియా పోటీపడనుంది. సెప్టెంబర్ 19న తైవాన్‌తో జరిగే మెన్స్ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో దక్షిణ కొరియా జట్టు తలపడనుంది.

ట్రెసా, గాయత్రి జోడీ పరాజయం

- హాంగ్‌కాంగ్ ఓపెన్ బ్యాడ్మింటన్



న్యూఢిల్లీ : హాంగ్‌కాంగ్ ఓపెన్‌లో భారత బ్యాడ్మింటన్ క్రీడాకారులకు చుక్కెదురైంది. టైటిల్ లక్ష్యంగా బరిలోకి దిగిన భారత షట్లర్ల పోరాటానికి క్వార్టర్‌ఫైనల్లో తెరపడింది. మహిళల డబుల్స్‌లో యువ జోడీ ట్రెసా జాలి, పుల్లెల గాయత్రి జంట పోరాడి ఓడింది. ఏడో సీడ్ ఇండోనేషియా జంట అప్రియాని, ఫదియ సిల్వాలు 21-18, 21-14తో వరుస గేముల్లో భారత షట్లర్లపై విజయం సాధించారు. 36 నిమిషాల్లోనే ముగిసిన క్వార్టర్‌ఫైనల్లో ట్రెసా, గాయత్రిలు నిరాశపరిచారు. ఏడో సీడ్ ఇండోనేషియా షట్లర్లకు తగిన పోటీ ఇవ్వటంలో విఫలమయ్యారు. మహిళల డబుల్స్‌లోనే మరో జోడీ తనీశ క్రాస్టో, అశ్విని పొన్నప్పలు సైతం క్వార్టర్‌ఫైనల్లోనే నిష్క్రమించారు. అన్‌సీడెడ్ భారత జోడీ 18-21, 7-21తో జపాన్ షట్లర్లు నగహర్, మయుల చేతిలో పరాజయం పాలయ్యారు. అశ్విని, క్రాస్టోలు 38 నిమిషాల మ్యాచ్‌లో రెండు గేముల్లోనూ తేలిపోయారు. ట్రెసా, గాయత్రి సహా అశ్విని, క్రాస్టో జంట పరాజయంతో హాంగ్‌కాంగ్ ఓపెన్‌లో భారత షట్లర్ల పోరాటానికి తెరపడింది.



5,571 పీఎస్‌హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేయాలి

- ఎస్టీయూ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 5,571 ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు (పీఎస్‌హెచ్‌ఎం) పోస్టులను మంజూరు చేసి ప్రస్తుత పదోన్నతులతోపాటు భర్తీ చేయాలని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం (ఎస్జీటీయూ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. గురువారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఎస్జీటీయూ రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం ఒక ప్రకటన విడుదల చేశారు. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని కోరారు. పండితుల అప్‌గ్రేడేషన్‌కు సంబంధించి కోర్టు తీర్పును వెలువరించి అర్హత గల ఎస్జీటీలకు అవకాశం కల్పించాలని సూచించారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని పేర్కొన్నారు. 13 జిల్లాల ఎస్జీటీ స్పౌజ్‌లకు ఒకే జిల్లాలో పోస్టింగ్ ఇవ్వాలని తెలిపారు. పాఠశాలల్లో స్వచ్ఛ కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. పీఆర్సీలో ఎస్జీటీలకు, ఎస్‌ఏలకు మధ్య వేతన వ్యత్యాసాన్ని తగ్గించాలని పేర్కొన్నారు.

బీజేపీ బైకు ర్యాలీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్‌లో సెప్టెంబర్ 17న జరగనున్న విమోచన దినోత్సవాల్లో భాగంగా శుక్రవారం బైకు ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ నుంచి పరకాల సమీపంలోని అమరధామం వరకు చేపట్టనున్నట్టు ఆ పార్టీ నేతలు తెలిపారు. 17న జరిగే సభకు కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా హాజరవుతున్నట్టు పేర్కొన్నారు.

మహిళా బిల్లుపై ఉద్యమిస్తారనే భయంతోనే..

- కవితకు ఈడీ మళ్లీ నోటీసులు : తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్‌సాగర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పార్లమెంటులో మహిళా బిల్లు గురించి ఉద్యమిస్తారనే భయంతోనే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపైకి కేంద్ర ప్రభుత్వం ఈడీని ప్రయోగిస్తున్నదని తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్‌సాగర్ విమర్శించారు. ఇప్పటికే రెండు సార్లు క్లీన్ చిట్ వచ్చిన తర్వాత తిరిగి నోటీసులివ్వడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేక పార్లమెంటు సమావేశాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఇలాంటి ప్రయత్నాలని ఆయన దుయ్యబట్టారు. కోడి గుడ్డు మీద ఈకలు పీకినట్టు అనవసరమైన విషయంలో కవితను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన విమర్శించారు.

మహిళా రిజర్వేషన్‌పై కాంగ్రెస్ పార్టీ వైఖరేంటి?

మహిళా రిజర్వేషన్‌పై కాంగ్రెస్‌పార్టీ వైఖరి ఎంటో తెలుపాలని తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆ తర్వాతనే తెలంగాణలో సోనియా, రాహుల్‌గాంధీలు అడుగుపెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలకు ఆ పార్టీ ఇచ్చే దొంగ డిక్లరేషన్లు కాదని మహిళ రిజర్వేషన్‌పై క్లారిటీ కావాలని పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తీసుకు రావటం లేదని ప్రశ్నించారు.

విన్నవించినా పట్టించుకోవడం లేదు

- సమస్యలను పరిష్కరించడం లేదు
- సెప్టెంబర్ 21 నుంచి 27 వరకు
- రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు : టీవీవీపీ ఎంప్లాయీస్ జేఏసీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమస్యలను పరిష్కరించాలని ఎన్నిసార్లు విన్నవించుకున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఎంప్లాయీస్ జేఏసీ (టీవీవీపీ జేఏసీ) అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ మేరకు జేఏసీ ముఖ్య సలహాదారు డాక్టర్ టి.వినయ్ కుమార్, చైర్మెన్ డాక్టర్ ఎం.కె.రవూఫ్, కన్వీనర్ ఎస్.సోమమల్లయ్య, కో చైర్మెన్ సత్యనారాయణరెడ్డి (ఏఐటీయూసీ), బైరపాక శ్రీనివాస్ (సీఐటీయూ) తదితరులు వైద్యారోగ్యశాఖ వైద్యారోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీకి లేఖను అందజేశారు. తమ వద్ద ప్రత్యామ్నామేది లేదనీ, డిమాండ్ల పరిష్కారం కోసం తక్షణం పోరాటమార్గాన్ని ఎంచుకుంటున్నామని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 21 నుంచి 27 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని టీవీవీపీ ఆస్పత్రుల్లో నిరసన ప్రదర్శనలు చేస్తామనీ, అదే విధంగా అక్టోబర్ 10న హైదరాబాద్‌లోని టీవీవీపీ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. వైద్య విధాన పరిషత్‌ను వెంటనే రద్దు చేసి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్‌గా మార్చాలనీ, ఉద్యోగులకు 010 పద్దు కింద ట్రెజరీ ద్వారా జీతాలివ్వాలని డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసిన టీవీవీపీ వైద్యశాలల్లోని ప్రమోషన్ పోస్టులను యధావిధిగా ఉంచి ప్రమోషన్స్ ఇవ్వాలని కోరారు. అవసరమున్న పోస్టులను క్రియేట్ చేస్తూ స్టాఫ్ రిస్ట్రక్చర్ చేయాలి. కాంట్రాక్టు ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలి. టీవీవీపీ ఉద్యోగులు డీఎంఈలో అబ్సార్బ్ కావడానికి ఆప్షన్ ఇవ్వాలి. 317 జీవో అమలు చేసి వెంటనే ప్రమోషన్స్ ఇవ్వాలి. ప్రతి జిల్లాకు ఒక డీసీహెచ్‌ఎస్ పోస్టు చొప్పున 33 జిల్లాలకు క్రియేట్ చెయ్యాలి. వైద్య విధాన పరిషత్‌లో ప్రమోషన్స్ లేని కేటగిరి ఉద్యోగులకు పదోన్నతి వసతిని కల్పించాలి.10. వైద్య విధాన పరిషత్తులో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ప్రతి నెల మొదటి తేదీన జీతాలివ్వాలి. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు పీఆర్సీని అమలు చేయాలని ....వారు డిమాండ్ చేశారు.

కేటీఆర్‌కు కృతజ్ఞతలు : డాక్టర్ ఎన్.సుధాకర్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మెన్‌గా నియమితులైన నేపథ్యంలో డాక్టర్ ఎన్.సుధాకర్ రావు మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో కలిసి గురువారం హైదరాబాద్ ప్రగతి భవన్‌లో మంత్రి కేటీఆర్‌ను ఆయన కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ సుధాకర్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి తదితరులు ఉన్నారు.

బజరంగ్ పూనియాకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు

న్యూఢిల్లీ : క్రిమినల్ పరువునష్టం కేసులో రెజ్లర్ బజరంగ్ పూనియాకు వ్యక్తిగత హాజరు నుంచి ఢిల్లీ కోర్టు గురువారం మినహాయింపు ఇచ్చింది. బజరంగ్ పూనియాకు వ్యతిరేకంగా ఈ కేసును రెజ్లింగ్ కోచ్ నరేష్ దహియా దాఖలు చేశారు. ప్రాక్టీస్ సెషన్, త్వరలో జరిగే ఆసియా క్రీడల కోసం పూనియా కిర్గిజిస్థాన్ వెళ్లినట్లు అతని తరపు న్యాయవాది కోర్టు తెలిపారు. దీంతో మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ యశ్‌దీప్ చాహల్ పూనియాకు ఈ ఉపశమనం ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

భూస్వాములను తరిమికొట్టిన చరిత్ర ఎర్రజెండాది..

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ



నవతెలంగాణ-హయత్ నగర్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మూడు వేల గ్రామాల్లో భూస్వాములను తరిమికొట్టి సుమారు 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర ఎర్రజెండాకు ఉందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా గురువారం రంగారెడ్డి జిల్లా మన్సూరాబాద్ డివిజన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సాయుధ పోరాటంలో సుమారు నాలుగు వేల మంది ప్రాణం కోల్పోయారన్నారు. అప్పట్లో భూస్వాములు అన్ని రకాల కులస్తులతో వెట్టి చాకిరీ చేయించుకున్నారన్నారు. ఈ క్రమంలో వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా.. దున్నే వాడిదే భూమి అనే నినాదంతో ఎర్రజెండా ఆధ్వర్యంలో కమ్యూనిస్టులు పోరాటం చేసి భూస్వాముల భూములను పేదలకు పంచి పెట్టారని గుర్తు చేశారు. నిజాం సర్కారులాగా.. ఈనాడు తెలంగాణ ప్రభుత్వం ఉందని, పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పథకాలు సక్రమంగా అమలు కావట్లేదన్నారు. అందరికీ విద్యా, వైద్యం అందించాలని కోరారు. తల దాచుకోవడానికి 100 చదరపు గజాల భూమి కోసం వెళ్తే కేసులు పెట్టడం, మహిళలు అని చూడకుండా జైలుకు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం హిందూత్వం పేరుతో తెలంగాణలో ఓట్లు రాబట్టేందుకు యత్నిస్తోందన్నారు. మనకు రావాల్సిన హక్కుల కోసం పోరాటం చేయాలని, మన కోసం మన వాడికి ఓటు వేసుకోవాలని అప్పుడే రాజ్యాంగం పరిపాలన చేస్తామని చెప్పారు. కేంద్రం ఇష్టానుసారంగా ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్ముతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో సీపీఐ(ఎం) చేపట్టే పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఓటును నోట్ల కోసం, మందు, బీరు, బిర్యానీ కోసం అమ్ముకోవద్దని సూచించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చంద్రమోహన్, పగడాల యాదయ్య, నాయకులు ఏర్పుల నర్సింహ, హయత్‌నగర్ సర్కిల్ కార్యదర్శి కీసరి నర్సిరెడ్డి, సరూర్‌నగర్ సర్కిల్ కార్యదర్శి వెంకన్న, ఎల్‌బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఎల్లయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

విద్యాశాఖలో ఎస్ఎస్ఏలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాలనీ, అప్పటి వరకూ కనీస వేతన స్కేలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జె.వెంకటేశ్ డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఎస్ఎస్ఏలో వివిధ హోదాల్లో 20 ఏండ్ల నుంచి పనిచేస్తున్న 22 వేలకుపైగా కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను సీఎస్ దృష్టికి తీసుకెళ్లారు. వారు రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపికై ఉద్యోగ భద్రతకు అర్హత కలిగి ఉన్నారన్నారు.

వారిలో అత్యధిక మంది దళిత, గిరిజన, బలహీన తరగతుల, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారే ఉన్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో కాంట్రాక్ట్ లెక్చరర్స్, రెవెన్యూ తదితర శాఖల్లోని ఉద్యోగుల్లో కొందరిని రెగ్యులరైజ్ చేసినప్పటికీ ఎస్ఎస్ఎ కాంట్రాక్ట్ సిబ్బందిని క్రమబద్ధీకరించకపోవడం వివక్ష చూపడమేనన్నారు. ఎస్ఎస్ఏలో పనిచేసే ప్రతి కాంట్రాక్టు ఉద్యోగికి జీవిత బీమా రూ.10 లక్షలు, ఆరోగ్య బీమా రూ.5 లక్షల సౌకర్యం కల్పించాలని కోరారు. విద్యాశాఖ నియామకాల్లో 30 శాతం వెయిటేజ్ కల్పించాలని విన్నవించారు.

కొమ్రంభీం, మంచిర్యాల జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు

- నేడూ పలు జిల్లాలకు భారీ వర్షసూచన
- బంగాళాఖాతంలో బలపడ్డ అల్పపీడనం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో గురువారం రాత్రి 10 గంటల వరకు కొమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో పలు చోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు పడ్డాయి. ములుగు జిల్లాలో అక్కడక్కడా భారీ వర్షం పడింది. శుక్రవారం కూడా కొమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఎల్లో హెచ్చరికను కూడా జారీ చేసింది. హైదరాబాద్ నగరంలోనూ వచ్చే 24 గంటల పాటు ఆకాశం మేఘావృతమై తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే సూచనలున్నాయి. అక్కడక్కడా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశముంది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం మరింత బలపడింది. ఇది చురుగ్గా ముందుకు సాగుతున్నది. ఉత్తర ఒడిశా, పశ్చిమబెంగాల్ తీరాల్లో ఉంది. అది రాబోయే 48 గంటల్లో ఒడిశా, ఛత్తీస్‌గఢ్ మీదుగా కదిలే అవకాశముంది. గురువారం రాత్రి 10 గంటల వరకు రాష్ట్రంలో 252 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

- 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలి : వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారుల సమీక్షలో ఆదేశాలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ, 24 గంటల కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు ఆదేశించారు. రాష్ట్రంలో కొన్ని రోజులుగా ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పరిస్థితిపై గురువారం వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో వైద్యారోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీ, డీపీహెచ్ శ్రీనివాసరావు, డీఎంఈ రమేశ్‌రెడ్డి, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్, అన్ని జిల్లాల డీఎంహెచ్‌వోలు, డీసీహెచ్‌లు, టీచింగ్ హాస్పిటళ్లు, జిల్లా దవాఖానల సూపరింటెండెంట్లు, ప్రోగ్రాం ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు మాట్లాడుతూ డెంగీ కేసులు పెరుగుతున్నట్టు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదు. రాష్ట్రంలో ఫీవర్ కేసులు ఆందోళనకర స్థాయిలో లేవు. ఇప్పటివరకు ఒక్క మరణం కూడా నమోదు కాలేదని స్పష్టం చేశారు. ఎడతెరిపిలేని వర్షాల నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులు వచ్చినా తట్టుకునేలా దవాఖానలు సిద్ధంగా ఉండాలనీ, జ్వర బాధితుల వివరాలను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలి. ఆ డేటా ఆధారంగా డీఎంహెచ్‌వోలు హైరిస్క్ ఏరియాలను గుర్తించి జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జ్వరాలు నమోదయ్యే చోట పల్లె, బస్తీ దవాఖానలను అప్రమత్తం చేయాలనీ, ల్యాబ్ రిపోర్టులను కచ్చితంగా 24 గంటల్లోగా అందించాలనీ, ఒకవేళ రోగికి అనుమానిత లక్షణాలు ఉంటే రిపోర్టుల కోసం ఎదురుచూడకుండా వెంటనే చికిత్స ప్రారంభించాలని సూచించారు. అవసరమైతే జ్వరాల కోసం ప్రత్యేక ఓపీ కౌంటర్లు ఏర్పాటు చేయాలనీ, పిల్లలకు జ్వరాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని కోరారు. మలేరియా విభాగం అడిషనల్ డైరెక్టర్‌ను కొత్తగూడెం పంపి, అక్కడి పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు.

ములుగులో డెంగీ కేసులపై దుష్ప్రచారం

ములుగు జిల్లాలో డెంగీతో వారం రోజుల్లోనే 10 మంది మరణించారంటూ కొన్ని మీడియా సంస్థల్లో అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని జిల్లా అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్ నుంచి జిల్లాలో వైద్యారోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో క్యాంపుల నిర్వహణ, ఇంటింటి సర్వే, జ్వరాలపై అవగాహన చేపట్టినట్టు వారు తెలిపారు. ఇప్పటివరకు 398 క్యాంపులు నిర్వహించి 24,678 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్టు చెప్పారు. అందులో 1,392 మంది జ్వర బాధితులను, 28 మంది మలేరియా బాధితులను గుర్తించామన్నారు. ఈ నెలలో డెంగీతో నలుగురు మరణించారని చెప్పారు. అయితే వారు గుండె జబ్బులు, ఊపిరితిత్తుల సమస్యలు, జాండిస్, సికిల్‌సెల్ అనీమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నట్టు వివరించారు.

రాష్ట్రంలో డ్రగ్స్ కల్చర్ : బీఎస్పీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో డ్రగ్స్ కల్చర్ పెరుగుతున్నదనీ, దాన్ని అరికట్టడంలో సీఎం కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. గురువారం ముస్లీం యునైటెడ్ ఫెడరేషన్ (ఎంయూఎఫ్) అధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో డ్రగ్, మర్డర్ కల్చర్‌తోపాటు అధిక వడ్డీ వసూళ్లకు వ్యతిరేకంగా నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ నగరంలో మత్తు పదార్థాల సరఫరా వ్యాపారం రూ.కోట్లల్లో జరుగుతున్నదన్నారు. దీన్ని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. సెలబ్రేటీలు, రాజకీయ నాయకులు, విద్యార్థులు,యువత మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎంపీ రేవంత్ రెడ్డి ఐటీ మంత్రి కేటీఆర్ పై డ్రగ్స్ తీసుకుంటున్నారనే ఆరోపణలున్నాయని తెలిపారు. రాష్ట్రంలో మద్యం అమ్మకాలపై ఉన్న శ్రద్ధ, మత్తు పదార్థాలను కంట్రోల్ చేయడంలో లేదని ఆరోపించారు.

హైదరాబాద్‌లో డ్రగ్స్ ముఠా అరెస్ట్

నిందితుల్లో ముగ్గురు నైజీరియన్లు, వినియోగదారులు, సినీ నిర్మాత

- బేబీ సినిమాపై నగర పోలీస్ కమిషనర్ సీవీ సీరియస్
- సినిమా టీంకు నోటీసులిస్తాం..
- ఇక నుంచి ప్రతి సినిమాపై నిఘా



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలో డ్రగ్స్ విక్రయిస్తున్న.. కొనుగోలు చేసిన ఎనిమిది మందిని గురువారం నార్కోటిక్ విభాగం పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురు నైజీరియన్లు, మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్న ఐదుగురు, ఓ సినీ నిర్మాత ఉన్నారు. వీరి నుంచి 50 గ్రాముల ఎండీఎంఏ, 8 గ్రాముల కొకైన్, 24 ఎక్టసీ పిల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విలేకరుల సమావేశంలో హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ వివరాలు వెల్లడించారు.

గత నెల 11న నార్కోటిక్ విభాగం పోలీసులు గుడిమల్కాపూర్, మాదాపూర్లో దాడి చేసి ముగ్గురిని అరెస్టు చేశారు. ఈ కేసులో బాలాజీ, సినీ ఫైనాన్షియర్ వెంకట రత్నారెడ్డి, మురళిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. నిందితులిచ్చిన సమాచారంతో హైదరాబాద్ నార్కోటిక్ విభాగం ప్రత్యేక దృష్టి సారించింది. నైజీరియాకు చెందిన అమోబి చుక్వుడి మూనాగోలు, ఇగ్బావ్ మిచెల్, థామస్ అనఘాకాలు బిజినెస్ వీసా, మెడికల్ వీసాపై ఇండియాకు వచ్చారు. 2015లో ఒకరు, 2020 మరొకరు, 2022లో ఇంకొక్కరు ఇండియా వచ్చి ఢిల్లీ, బెంగళూర్‌లో మకాం వేశారు. సులువుగా డబ్బులు సంపాదించాలని నైజీరియా దేశానికి చెందిన వారి నుంచి డ్రగ్స్ కొనుగోలు చేస్తూ మన దేశవ్యాప్తంగా వారి కమ్యూనిటీ మెంబర్స్‌కు, విద్యార్థులకు (నైజీరియన్లకు) ఆన్‌లైన్‌లో డ్రగ్స్ విక్రయించడం మొదలుపెట్టారు. హైదరాబాద్‌పై దృష్టి సారించిన నిందితులు నగరంలోని యువకులను, విద్యార్థులను ఎంచుకుని డ్రగ్స్ కొకైన్, ఎండీఎంఏ తదితర డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నారు. ఈ క్రమంలో నగరానికి చెందిన దేవరకొండ సురేష్‌రావు, కొల్లి రాంచంద్, కూరపాటి సందీప్, పగళ్ల శ్రీకర్ కృష్ణప్రణీత్‌తోపాటు (డైరెక్టర్) అనుగు సుశాంత్ రెడ్డికి డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు. దీన్ని గుర్తించిన పోలీసులు 8 మందిని అరెస్టు చేశారు. విలేకరుల సమావేశంలో వెస్ట్‌జోన్ ఎస్పీ డి.సునితారెడ్డి, డీఎస్పీ నర్సింగ్‌రావు, ఇన్‌స్పెక్టర్ పి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బేబీ సినిమాపై సీరియస్

ఇటీవల విడుదలైన బేబీ సినిమాపై నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ సీరియస్ అయ్యారు. డ్రగ్స్ కల్చర్ ప్రోత్సహించేలా సన్నివేశాలతో సినిమా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆ సినిమాను చూసిన నిందితులు అలా పార్టీ చేసుకున్నారని చెప్పారు. సినిమాల్లో అలాంటి సన్నివేశాలను చిత్రీకరించినప్పుడు 'హెచ్చరిక కింద వేసే ప్రకటన' కూడా వెయ్యకుండా డైరెక్ట్‌గా ప్లే చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బేబీ సినిమా టీంకు నోటీసులు జారీ చేస్తామన్నారు. ఇక నుంచి ప్రతి సినిమాపై నిఘా వేస్తామన్నారు. అభ్యంతరకర సన్నివేశాలు ఉంటే ఊరుకునేది లేదని సీపీ హెచ్చరించారు.

భూస్వాములను రక్షించేందుకే భారత సైన్యాలు



- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జాగీర్దార్లు, జమీందార్లు, దొరలు, పటేల్, పట్వారీలు తదితర భూస్వాములకు అండగా నిలబడేందుకు భారత సైన్యాలు హైదరాబాద్ సంస్థానంలోకి వచ్చాయని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ స్పష్టం చేశారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో "తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్నదెవరు"? అనే అంశంపై ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అధ్యక్షతన గురువారం వెబినార్ జరిగింది. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ.. నైజాం సంస్థానం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చిన తర్వాత కూడా నిజాం నవాబునే గద్దెపై కూర్చోపెట్టారన్నారు. కేంద్ర బలగాలు నిజాం నవాబును గద్దె దించడానికి రాలేదని స్పష్టం అవుతున్నదని తెలిపారు. ఏ నాగరిక దేశం కూడా తన పౌరులపైకి సైన్యాలను పంపదన్నారు. భారత ప్రభుత్వం మాత్రం తెలంగాణ సంస్థానంలోని భూస్వాములకు అండగా నిలబడేందుకు సైన్యాన్ని గ్రామాల్లోకి పంపించిందని చెప్పారు. రూమీటోపీ, షేర్వాణీలతో పట్టణంలో ఉన్న దొరలు, భూస్వాములు, పటేల్, పట్వారీలు తెల్ల బట్టల ధరించి, నెత్తిపై ఖద్దరు టోపీ పెట్టి మిల్ట్రీ సహకారంతో గ్రామాల్లోకి వచ్చారన్నారు. ఆ తర్వాత బీభత్సకాండ ప్రారంభించారని చెప్పారు. భూస్వాములు మిలిటరీ, పోలీసుల సహకారంతో అత్యంత పాశవికంగా ప్రజలపై దాడులు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విలీనానికి ముందు ఆ తర్వాత మతోన్మాదం, భూస్వాములు ప్రజలపై తీవ్ర నిర్బంధాన్ని పెంచారన్నారు. నాటి పోరాటంతో ఎలాంటి సంబంధంలేని మతోన్మాదులు ఆ చారిత్రక పోరాటానికి మత రంగు పులమాలని కుయుక్తులు పన్నుతున్నదని చెప్పారు.

నేడు టెట్

- నిమిషం ఆలస్యమైతే నో ఎంట్రీ
- 4,78,055 మంది అభ్యర్థులు
- 2,052 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) రాతపరీక్ష జరగనుంది. ఇందుకోసం విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. టెట్‌కు 4,78,055 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. వారికోసం రాష్ట్రవ్యాప్తంగా 2,052 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో పేపర్-1కు 2,69,557 మంది దరఖాస్తు చేస్తే వారికోసం 1,139 పరీక్షా కేంద్రాలు, పేపర్-2కు 2,08,498 మంది దరఖాస్తు చేయగా, వారి కోసం 913 పరీక్షా కేంద్రాలున్నాయి. శుక్రవారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పేపర్-2 రాతపరీక్షలను రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లోనూ జరగనుంది. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఉండబోదని స్పష్టం చేశారు. టెట్‌లో వచ్చిన మార్కులకు ఉపాధ్యాయ నియామకాల్లో 20 శాతం వెయిటేజీ ఉన్న విషయం తెలిసిందే. అందుకే ఇందులో వచ్చే మార్కులకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. ఈ పరీక్షల నిర్వహణ కోసం 2,052 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 2,052 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 22,572 మంది ఇన్విజిలేటర్లు, 10,260 మంది హాల్ సూపరింటెండెంట్లను నియమించారు. పరీక్షా కేంద్రాల్లో ఫర్నీచర్, చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సీసీ కెమెరాల ఏర్పాటు, అసౌకర్యం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా వంటి చర్యలను అధికారులు తీసుకున్నారు. బ్లాక్ బాల్‌పాయింట్ పెన్నుతోనే ఓఎంఆర్ గడులను నింపాల్సి ఉంటుంది. అభ్యర్థులు హాల్‌టికెట్‌ను తప్పనిసరిగా తెచ్చుకోవాలి.

మహిళా లోకాన్ని చైతన్య పర్చండి

- సీఎం కేసీఆర్‌కు అండగా నిలవండి : మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'మహిళా లోకాన్ని చైతన్య పరచండి. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే సమాజం బాగుపడుతుంది. మహిళల్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారు. ఆయనకు అండగా నిలవండి' అని జిల్లా మహిళా సమాఖ్యల పదాధికారులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లోని టీఎస్‌ఐఆర్‌డీలో జిల్లాల మహిళా సమాఖ్యల పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వచ్చాకే రాష్ట్రంలో మహిళా సంఘాలు బలోపేతమయ్యాయనీ, మన మహిళలు దేశంలోనే ముందంజలో ఉన్నారని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటింటికీ నల్లాల ద్వారా తాగు నీరు అందిస్తున్న ఘనత మన రాష్ట్రానిదేనన్నారు. బహిరంగ మల విసర్జన రహిత రాష్ట్రంగా నిలవడం గర్వకారణమని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కమిషనర్ హనుమంతరావు, సెర్ప్ సీఈవో గౌతం, స్పెషల్ కమిషనర్ ప్రదీప్, ఎస్‌బీఎం డైరెక్టర్ సురేష్, డిప్యూటీ కమిషనర్లు రామారావు, రవీందర్, వివిధ జిల్లాల సమాఖ్యల పదాధికార మహిళలు తదితరులు పాల్గొన్నారు.

'సింజీన్' హైదరాబాద్‌లో ఉండటం గర్వకారణం

- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్
- సింజీన్ ఇంటెల్ రీసెర్చ్ లాబోరేటరీ విస్తరణకు శంకుస్థాపన
- క్యాన్సర్ చికిత్స మందుల కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-శామీర్‌పేట

ఫార్మా రంగంలో సింజీన్ కంపెనీ యాజమాన్యం అంకితభావంతో పనిచేస్తున్నదని, ప్రగతి పథంలో దూసుకుపోతున్న ఈ కంపెనీ హైదరాబాద్‌లో ఉండటం గర్వకారణమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట్ మండలం తుర్కపల్లిలోని జీనోమ్ వ్యాలీలో గురువారం కెమో ఇండియా ఫార్ములేషన్ ప్రయివేటు లిమిటెడ్ క్యాంపస్‌లో ఒలిగో న్యూక్లియోటైడ్స్ క్యాన్సర్ చికిత్స మందుల కేంద్రాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో కలిసి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం సింజీన్ ఇంటెల్ రీసెర్చ్ లాబోరేటరీ విస్తరణకు శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో కంపెనీ పెట్టేందుకు ముందుకొచ్చిన ప్రతినిధులను మంత్రులు అభినందించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. నగరం లైఫ్ సైన్సెస్‌కు హబ్‌గా మారిందన్నారు. త్వరలో లైఫ్ సైన్స్ యూనివర్సిటీని ప్రారంభిస్తామని తెలిపారు.

ఏడున్నర ఎకరాల్లో సింజీన్ సైంటిఫిక్ సొల్యూషన్స్ కంపెనీ విస్తరణ చేపడుతున్నట్టు చెప్పారు. ఈ కంపెనీ హైదరాబాద్‌లో రూ.788 కోట్ల పెట్టుబడులు పెడుతున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింజీన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్‌షా, తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ శాఖల ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వైస్ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి, తెలంగాణ లైఫ్ సైన్సెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శక్తి నాగప్పన్, సింజీన్ ఇంటర్నేషనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మహేష్ భల్గత్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బిల్లుకు గవర్నర్ ఆమోదం

- ధన్యవాదాలు తెలిపిన కార్మిక సంఘాలు
- పెండింగ్‌లోనే ప్రయివేటు యూనివర్సిటీల బిల్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్‌ఆర్టీసీ)ను ప్రభుత్వంలో విలీనం చేసే బిల్లుకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ గురువారం ఆమోద ముద్ర వేశారు. ఆమె చేసిన 10 సిఫార సుల విషయంలో ప్రభుత్వ స్పందనపై సంతృప్తి చెంది ఆ బిల్లును ఆమోదిస్తూ సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులకు ఆమె అభినందనలు తెలి పారు. దీంతో ఆర్టీసీ కార్మికులు ఇక ప్రభుత్వ ఉద్యోగులుగా మారనున్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ శాసన సభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును గవర్నర్ ఆమోదం కోసం రాజ్‌భవన్‌కు పంపిన విషయం తెలిసిందే. అయితే గవర్నర్ కొన్ని అంశాలపై అధికారులను, న్యాయ నిపుణులను వివరణ అడిగారు. అంతేకాకుండా 10 సిఫారసులు చేశారు. వీటిపై ప్రభుత్వ వివరణతో సంతృప్తి చెందిన తమిళిసై గురువారం బిల్లుకు ఆమోదం తెలిపారు. దీంతో తెలంగాణ ఆర్టీసిలో పనిచేస్తున్న మొత్తం 43,373 మంది కార్మికులు ప్రభుత్వోద్యోగులుగా మారనున్నారు.

ప్రజారవాణా వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు, సేవలను ఇంకా విస్తృత పరిచేందుకు సంస్థలో పనిచేస్తున్న వారందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఇటీవల మంత్రి మండలి నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఆర్టీసీ కార్మికులు గతంలో సమ్మె చేసిన అంశాన్ని పరిగణనలోకి తీసుకొని ఈ సానుకూల నిర్ణయం వెలువరించింది. దీనిపై విధివిధానాలు, నిబంధనలను రూపొందించేందుకు రాష్ట్ర ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఆర్అండ్ బీ, రవాణాశాఖ,జీఏడి శాఖ కార్యదర్శులు, కార్మికశాఖ ప్రత్యేక కార్యదర్శి సభ్యులుగా కమిటీని ఏర్పాటు చేసింది. దీనికి సంబంధించిన బిల్లును వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టి.. తుది ఆమోదం కోసం గవర్నర్‌కు పంపింది. తాజాగా ఈ బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలిపారు.

గవర్నర్ ఆర్టీసీ బిల్లుకు ఆమోదం తెలపడం పట్ల కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. టీఎస్‌ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వీఎస్ రావు, టీఎమ్‌యూ వ్యవస్థాపక అధ్యక్షులు అశ్వత్థామరెడ్డి, టీజేఎమ్‌యూ ప్రధాన కార్యదర్శి కే హన్మంతు, ఎన్‌ఎమ్‌యూ అధ్యక్షులు పీ కమాల్‌రెడ్డి, ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాబు, కే రాజిరెడ్డి, టీఎమ్‌యూ ప్రధాన కార్యదర్శి థామస్‌రెడ్డి తదితరులు వేర్వేరు ప్రకటనల్లో గవర్నర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంకంటే ముందు పలు సమస్యల్ని పరిష్కరించాల్సి ఉందనీ, వాటిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ప్రభుత్వం సాధ్యమైనంత త్వరగా గెజిట్ విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా టీఎస్‌ఆర్టీసీ ఛైర్మెన్ బాజిరెడ్డి గోవర్థన్ గవర్నర్‌కు కృతజ్ఞతలు, సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ప్రయివేటు వర్సిటీల బిల్లు ఏమైంది?

రాష్ట్రంలో ఐదు ప్రయివేటు విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు సంబంధించిన బిల్లును శాసనసభ, శాసనమండలి రెండోసారి ఆమోదించి గవర్నర్ ఆమోదం కోసం పంపించాయి. గతనెల ఐదో తేదీన ఆ బిల్లును పంపినా ఇంత వరకు గవర్నర్ ఆమోదముద్ర వేయలేదు. అయితే టీఎస్‌ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా మారుస్తూ అసెంబ్లీ ఆమోదించిన బిల్లును గవర్నర్ ఆమోదించడం గమనార్హం. ఈ నేపథ్యంలో గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న ప్రయివేటు విశ్వవిద్యాలయాల బిల్లు ఏమైందన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆ బిల్లు ఆమోదం కోసం వేలాది మంది విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో 2021-22 విద్యా సంవత్సరంలో మహీంద్రా, మల్లారెడ్డి, వాక్సన్, అనురాగ్, ఎస్‌ఆర్ విద్యా సంస్థలు ప్రయివేటు విశ్వవిద్యాలయాలను నెలకొల్పాయి.

గతేడాది సెప్టెం బర్ 13న రాష్ట్రంలో మరో ఐదు ప్రయివేటు విశ్వవిద్యాలయాలను నెల కొల్పుతూ ప్రవేశపెట్టిన బిల్లుకు శాసనసభ, శాసనమండలి ఆమోదం తెలి పాయి. అందులో శ్రీనిధి విశ్వవిద్యాలయం (ఘట్‌కేసర్), గురునానక్ విశ్వవిద్యాలయం (ఇబ్రహీంపట్నం), నిక్‌మర్ కన్‌స్ట్రక్షన్ విశ్వవిద్యాలయం (శామీర్‌పేట), ఎంఎన్‌ఆర్ విశ్వవిద్యాలయం (సంగారెడ్డి), కావేరి విశ్వవిద్యాలయం (గౌరారం) ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లును గవర్నర్ ఆమోదం కోసం పంపించింది. కానీ ఆమె ఆమోదించకుండా రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పంపించారు. అయితే గతనెల ఐదో తేదీన ఐదు ప్రయివేటు విశ్వవిద్యాలయాల బిల్లును రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ ప్రవేశపెట్టి శాసనసభ, శాసనమండలి ఆమోదం పొందింది. దాన్ని గవర్నర్ ఆమోదానికి తిరిగి పంపించింది. దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. అయితే రెండోసారి అసెంబ్లీ ఆమోదించిన బిల్లును గవర్నర్ తప్పనిసరిగా ఆమోదించాల్సి ఉంటుందని నిబంధనలు చెప్తున్నాయి. అయినా ఇంకా ఆ బిల్లును గవర్నర్ ఆమోదించకపోవడంతో వేలాది మంది విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు అనుమతి లేకుండానే అడ్మిషన్లు చేపట్టిన గురునానక్, శ్రీనిధి ప్రయివేటు విశ్వవిద్యాలయాల్లో 3,177 మంది విద్యార్థులు చేరిన విషయం తెలిసిందే. ఆ బిల్లును గవర్నర్ ఆమోదించకపోవడంతో వారి భవిష్యత్తు ఆగమ్యగోచరంగా మారింది. వారిని ఇతర విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లో సర్దుబాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినా ఇంతవరకు అందుకు సంబంధించిన ఉత్తర్వులు విడుదల కాలేదు.

కౌంటర్ వేసే తీరిక లేదా? : హైకోర్టు

నవతెలంగాణ -హైదరాబాద్

నోటరీ చేసిన ఇండ్ల స్థలాలను రెగ్యులరైజేషన్‌కు వీలుగా జులై 26న ఇచ్చిన జీవో 84ను సవాల్ చేసిన పిల్‌లో కౌంటర్ దాఖలు చేసే తీరిక కూడా లేదా అని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. గత ఆదేశాలకు అనుగుణంగా కౌంటర్ పిటిషన్ దాఖలు చేయకపోవడంపై అసంతృప్తిని వెలిబుచ్చింది. గత విచారణలో రెండు వారాల గడువు అడిగితే ఇచ్చామనీ, ఇప్పుడు మళ్లీ మూడు వారాల గడువు కోరడం ఏమిటని ప్రశ్నించింది. వారం రోజులే గడువు ఇస్తున్నట్టు చెప్పింది. జీవో 84ను సవాల్ చేస్తూ భాగ్యనగర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వేసిన పిల్‌ను చీఫ్ జస్టిస్ అలోక్ అరథే, జస్టిస్ శ్రవణ్‌కుమార్‌ల డివిజన్ బెంచ్ గురువారం మరోసారి విచారించింది. నోటరీ జాగాలను రెగ్యులరైజ్ చేస్తే భూదందాలు, కబ్జాదారుల ఆగడాలు పెరిగిపోతాయని పిటిషనర్ లాయర్ ఆందోళన వ్యక్తం చేశారు. 125 చదరపు గజాలు, అంతకంటే తక్కువ ఉన్న స్థలాలు, అందులో కట్టుకున్న ఇళ్లను రెగ్యులరైజ్ చేయాలన్న జీవోను కొట్టేయాలనీ, ఈలోగా జీవోపై స్టే ఇవ్వాలని కోరారు. విచారణ తిరిగి 21కి వాయిదా పడింది.

కాంగ్రెస్ తన్నుల పార్టీ.. బీఆర్‌ఎస్ టన్నుల పార్టీ

ధాన్యం, డాక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్

- పనిచేసేవాళ్లు కావాలా? పగోళ్లు కావాలా..?
- ఖమ్మంలో మెడికల్ కళాశాల ప్రారంభోత్సవంలో మంత్రి హరీశ్‌రావు
- మద్దులపల్లిలో నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన
- చంద్రబాబు అరెస్టును ఖండిస్తున్నా: మంత్రి పువ్వాడ



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

'కాంగ్రెస్ తన్నుల పార్టీ.. మాది టన్నుల పార్టీ' అని ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. 50 ఏండ్ల కాంగ్రెస్ పార్టీ హయాంలో నీళ్లు, ఎరువులు, కరెంట్ కోసం రైతులు తన్నుకున్నారని తెలిపారు. అధికారం కోసం ఇప్పుడా పార్టీ నేతలు పగటి కలలు కంటున్నారన్నారు. అప్పుడే పదవుల కోసం కుర్చీల కోట్లాటలు మొదలయ్యాయని తెలిపారు. ధాన్యం, డాక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందన్నారు. ప్రపంచం లోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం పాలమూరు రంగారెడ్డిని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రారంభిస్తుంటే...ఆ ప్రాజెక్టు రాకుండా రకరకాల అడ్డంకులు సృష్టించిన కాంగ్రెస్.. నేడు ఏకంగా ఆ ప్రాజెక్టే దండగ అనే రీతిలో మాట్లాడుతోందన్నారు. గురువారం ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి హరీశ్.. పాత కలెక్టరేట్, ఆర్అండ్‌బీ బిల్డింగ్స్ సముదాయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కళాశాలతో పాటు ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లిలో నర్సింగ్ కళాశాల కు శంకుస్థాపన, మమత మెడికల్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి హరీశ్‌రావు కాంగ్రెస్‌తో పాటు విపక్షాలపై మండిపడ్డారు.

చంద్రబాబు అరెస్టును ఖండిస్తున్నాం: మంత్రి పువ్వాడ

నేడు క్షణాల్లో మెడికల్ కళాశాలలకు అనుమతులిస్తుంటే.. నాడు లెటర్ ఆఫ్ ఇండెంట్ ఇస్తే.. లెటర్ ఆఫ్ పర్మిషన్ ఇవ్వకపోయేవారని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గుర్తు చేశారు. మమత మెడికల్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఆయన మాట్లా డారు. తన మమత మెడికల్ కళాశాలకు ఇలాంటి ఇబ్బందులే తలెత్తితే కేంద్ర మాజీ మంత్రి వెంకయ్య నాయుడి సహకారంతో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహాయం చేశారన్నారు. ఇప్పుడు ఈ కళాశాల నిలదొక్కుకోవడానికి కేసీఆర్ దోహదపడుతున్నారని తెలిపారు. ఏపీలో కక్ష పూరితంగా వ్యవహరిస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. చంద్రబాబు అరెస్టును ఖండిస్తున్నామన్నారు. విపక్ష నేతలు పిండం పెడతా మన్నా పెద్దాయన కేసీఆర్ ఎలాంటి కక్షపూరిత చర్యలకు దిగలేదన్నారు. ఏపీ, తెలంగాణ పాలనా వైరుధ్యానికి ఇది నిదర్శనమన్నారు. 85వ వసంతం లోకి అడుగిడిన మమత మెడికల్ కళాశాల ఫౌండర్ పువ్వాడ నాగేశ్వరరావుకు మంత్రి హరీశ్‌రావు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా మమత మెడికల్ కళాశాల ఛైర్మెన్ పువ్వాడ జయశ్రీ అతిథులను వేదిక మీదకు ఆహ్వానించారు. నర్సింగ్ కళాశాల శంకుస్థాపనకు వచ్చిన అతిథులకు పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఎంపీ నామ నాగేశ్వర రావు, బండి పార్థసారథిరెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, తాతా మధుసూదన్, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వర్లు, హరిప్రియ, సండ్ర వెంకటవీరయ్య, మెచ్చా నాగేశ్వరరావు, జడ్పీ ఛైర్మెన్ లింగాల కమల్‌రాజ్, మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ, డీసీఎంఎస్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ, సుడా ఛైర్మెన్లు కూరాకుల నాగభూషణం, రాయల శేషగిరిరావు, కొండబాల కోటేశ్వరరావు, బచ్చు విజయ్‌కుమార్, ఖమ్మం మార్కెట్ కమిటీ ఛైర్మెన్ దోరేపల్లి శ్వేత, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో నోబెల్స్.. గోబెల్స్ మధ్య పోటీ

రానున్న ఎన్నికల్లో చేసిన పనులు చెప్పుకునే బీఆర్‌ఎస్ నోబుల్స్‌కు, అబద్దాలు చెప్పే గోబెల్స్ కాంగ్రెస్‌కు మధ్య పోటీ అని వ్యాఖ్యానించారు. వంద అబద్దాలాడినా జనబలం కాంగ్రెస్‌కు లేదన్నా రు. బీఆర్‌ఎస్‌కు తెలంగాణ ప్రజలే హైకమాండైతే.. కాంగ్రెస్ బెంగళూరు, ఢిల్లీ చుట్టూ తిరుగుతుంద న్నారు. మత కల్లోహాలు సృష్టించయినా పదవుల్లోకి రావాలనే ఆకాంక్ష కాంగ్రెస్‌ది అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో దేశవ్యాప్తంగా 57శాతం ఎంబీబీఎస్ సీట్లు ప్రారంభమైతే ఒక్క తెలంగాణలోనే 43శాతం ప్రారంభమయ్యాయని తెలిపారు. తెలంగాణ రాకముందు 250 సీట్లు ఉంటే నేడు ఏటా పదివేల మంది వైద్య విద్యార్థులను తయారు చేస్తున్నామన్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు హైద రాబాద్ నుంచి ఖమ్మం మెడికల్ కళాశాలలో క్లాస్‌ల ను సీఎం కేసీఆర్ ప్రారంభిస్తారని తెలిపారు. వచ్చే వర్షాకాలం నాటికి సీతారామ పూర్తి చేసి పాలేరు నుంచి గోదావరి జలాలు అందిస్తామని, ఇక ఖమ్మం డిక్షనరీలో కరువు అనే పదం లేకుండా చేస్తామన్నా రు. ఆర్టీసీ బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలపడంతో కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారారన్నారు.

రబ్బరు రైతులను కాపాడాలి

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి

- కంపెనీలకు సీసీఐ విధించిన రూ.1,788 కోట్ల జరిమానాను రైతులకు చెల్లించాలి
- రబ్బర్‌ను వ్యవసాయ పంటగా మార్చాలి
- కిలోకు రూ. 300 ధరను వెంటనే ప్రకటించాలి
- ఏఐకేఎస్ ఆధ్వర్యంలో రైతుల పార్లమెంట్ మార్చ్

న్యూఢిల్లీ: రబ్బరు రైతులను, జాతీయ ప్రయోజనాలను కాపాడేందుకు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని ఏఐకేఎస్ నేతలు డిమాండ్ చేశారు. రబ్బరును వ్యవసాయ పంటగా మార్చాలని కోరారు. అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్)కు అనుబంధంగా ఉన్న కేరళ, త్రిపుర, తమిళనాడు, కర్నాటక నుంచి వందలాది మంది రబ్బరు రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం జంతర్ మంతర్ వద్ద గురువారం పార్లమెంట్ మార్చ్ చేపట్టారు. ధర్నాలో ఏఐకేఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ ధావలే, విజూ కృష్ణన్, ఉపాధ్యక్షులు ఇపి జయరాజన్, హన్నన్ మొల్లా, కోశాధికారి పి కృష్ణ ప్రసాద్, సంయుక్త కార్యదర్శులు వల్సన్ పనోలి, పబిత్రాకర్, ఎం.విజయకుమార్, రబ్బర్ సబ్ కమిటీ ఉపాధ్యక్షుడు జార్జి మాథ్యూ, కమిటీ సభ్యులు ఎన్ రవి, ఏఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, సంయుక్త కార్యదర్శి విక్రమ్ సింగ్ మాట్లాడారు.

విధానపరమైన సంక్షోభం రబ్బరు రైతులకు కష్టాలను తెచ్చిపెట్టిందని తెలిపారు. రబ్బరు రైతులు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులకు కారణమైన బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలను విమర్శించారు. ఆసియన్ దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి ప్రత్యేక సూచనలు చేయబడ్డాయనీ, దీనిని బీజేపీ ప్రభుత్వం ప్రారంభించగా.. చివరకు 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం సంతకం చేసిందని గుర్తుచేశారు. ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఫలితంగా థాయ్‌లాండ్, మలేషియా, వియత్నాం, ఇతర దేశాల నుంచి సుంకం లేని రబ్బరు దిగుమతులు విపరీతంగా పెరిగాయని అన్నారు. భారతదేశంలోకి సహజ రబ్బరు దిగుమతులు 2005-06లో 45 మెట్రిక్ టన్నుల నుంచి 2022-23 నాటికి 5.28 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగాయని తెలిపారు. దేశంలోనే అత్యధికంగా రబ్బరు ఉత్పత్తి చేసే రాష్ట్రమైన కేరళలోని రబ్బరు రైతులకు ఆసియాన్ ఒప్పందం వల్ల ఎంతో మేలు జరుగుతుందని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ ఎంఆర్ఎఫ్ వంటి టైర్ తయారీ దిగ్గజాలు మాత్రమే ఫ్రీ ట్రేడ్ నుంచి లాభపడ్డాయని తెలిపారు.

కనీసం కిలోకు రూ. 300 చొప్పున సరసమైన ధరను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. మోడీ పాలనలో కార్పొరేట్ అనుకూల విధానాలు ఉత్పత్తి వ్యయాన్ని గణనీయంగా పెంచుతున్నాయని, ప్రస్తుతం అతి తక్కువ ధరతో మనుగడ సాగించడం అసాధ్యమని అన్నారు. మరోవైపు రబ్బర్ బోర్డును నిర్వీర్యం చేసి తీవ్ర కార్పొరేట్ నియంత్రణకు బాటలు వేసే పనిలో మోడీ పాలన సాగుతున్నదని విమర్శించారు. రబ్బర్ (ప్రమోషన్ అండ్ డెవలప్‌మెంట్) బిల్లు-2023 బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానానికి స్పష్టమైన ఉదాహరణ అని స్పష్టంచేశారు.

దిగ్గజ టైర్ల బహుళ జాతి కంపెనీల నీచమైన డిజైన్‌లు రబ్బరు రైతుల జీవనోపాధిని దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. 2022లో మార్కెట్‌లో అవకతవకలకు పాల్పడినందుకు కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆయా కంపెనీలకు రూ.1,788 కోట్ల జరిమానా విధించినప్పుడు టైర్ కంపెనీల చెడు ఆట స్పష్టంగా కనిపించిందని పేర్కొన్నారు.

ఒకవైపు రబ్బరు రైతులు, కార్మికులు జీవనోపాధి కోసం పోరాడుతుండగా, మరోవైపు ఎంఆర్ఎఫ్, అపోలో, జెకె, సీఐఏటీ, బిర్లా వంటి ప్రముఖ టైర్ కంపెనీలు సంపదను పోగుచేసుకుంటున్నారని అన్నారు. ఏఐకేఎస్ గతంలో డిమాండ్ చేసిన విధంగా సీసీఐ జరిమానా మొత్తాన్ని రబ్బరు రైతులకు చెల్లించాలని ఏఐకేఎస్ నేతలు పునరుద్ఘాటించారు.

ఐసీడీఎస్ కార్యాలయాల ముట్టడి

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

- ఖమ్మంలో మంత్రుల పర్యటన సందర్భంగా అరెస్టులు
- నిరసనగా పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన
- పలు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల మద్దతు



నవతెలంగాణ- విలేకరులు

తమ సమస్యల పరిష్కారం.. ఉద్యోగ భద్రత, కనీస వేతనం కోసం అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా ఐసీడీఎస్ కార్యాలయాలను ముట్టడించారు. వీరికి పలు రాజకీయ పార్టీలు, సంఘాల నేతలు మద్దతు తెలిపారు. ఖమ్మంలో మంత్రుల పర్యటన నేపథ్యంలో యూనియన్ జిల్లా కార్యదర్శిని పోలీసులు అరెస్టు చేశారు. ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట సమ్మె నాలుగో రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా పొలాల అమావాస్య పండుగను పురస్కరించుకుని బోనాల జాతర చేపట్టారు. అంగన్‌వాడీలు నెత్తిన బోనాలు ఎత్తుకుని శోభాయాత్రగా తరలివెళ్లి అమ్మవారికి సమర్పించారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.సునీత మాట్లాడుతూ.. పండుగను కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించుకుంటామని, తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేపట్టడంతో ప్రస్తుతం అలా జరుపుకోలేకపోతున్నామని చెప్పారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

ఖమ్మం జిల్లాలో మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్ పర్యటన సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.కోటేశ్వరీని నేలకొండపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అక్రమ అరెస్టును నిరసిస్తూ నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ఎదుట సీఐటీయూ, అంగన్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. భద్రాచలం రూరల్‌లో పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో సమ్మె శిబిరాన్ని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి ప్రారంభించారు. బూర్గంపాడులో చెవిలో పూలు పెట్టుకుని అంగన్వాడీలు నిరసన తెలిపారు. అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో సమ్మెకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మద్దతు తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున నిరసన తెలిపారు. సీఐటీయూ, కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. షాద్‌నగర్‌లో సమ్మెకు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాజు మద్దతు తెలిపి మాట్లాడారు. రాజేంద్రనగర్ ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సీడీపీఓ అధికారులకు వినతి పత్రం అందజేశారు. వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట మండల కేంద్రంలో అంగన్‌వాడీలు మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. తాండూర్ ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అంగన్‌వాడీలను వేధింపులకు గురి చేయొద్దని సీడీపీఓకు వినతిపత్రం అందజేశారు. యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయాన్ని ముట్టడించారు. నల్లగొండ జిల్లా మునుగోడులోని సీడీపీఓ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మెనుద్దేశించి సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడారు. నల్లగొండ సీడీపీఓ కార్యాలయాన్ని ముట్టడించారు. రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్ సీడీపీఓ కార్యాలయాన్ని సీఐటీయూ ఆధ్వర్యంలో హయత్‌నగర్ ప్రాజెక్ట్ అంగన్వాడీ వర్కర్స్, ఆయాలు ముట్టడించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ మాట్లాడుతూ.. అంగన్వాడీలు అడుగుతున్నది గొంతెమ్మ కోరికలు కాదని.. వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బడంగ్‌పేట్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అల్వాల్‌లో సీడీపీఓ కార్యాలయం(యాప్రల్) ముందు నిరసన వ్యక్తం చేశారు.

తునికాకు బోనస్ పేరుతో.. పైసల వర్షం..?

నవతెలంగాణ -మహాముత్తారం

చాపల వర్షం లాగా పైసల వర్షం పడుతోంది. జయశంకర్-భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని రెడ్డిపల్లి, ప్రేమ్‌నగర్, ఎత్నరం, పెగడపల్లి వివిధ గ్రామాల్లో రైతుల ఎకౌంట్లలో తునికాకు బోనస్ అంటూ రూ.30 వేల రూ.60 వేల వరకు జమవుతున్నాయి. దాంతో గ్రామస్తులు ఉరుగులు, పరుగుల మీద ప్రయివేటు మినీ ఏటీఎంల వద్ద బారులు తీరుతున్నారు. డబ్బులు పడ్డవారు పెట్టుబడికి ఆసరావుతుందని అనుకుంటూ సంబరంతో వెళ్తున్నారు. పడని వారు మాత్రం ఎక్కడినుంచి ఎకౌంట్‌లో జమ అవుతున్నాయో అని ఆరా తీస్తున్నారు. కొంతమంది వేసవి సీజన్‌లో తునికాకు సేకరణ చేయకుండా వారికి ఎలా జమవుతున్నాయో అర్థం కావట్లేదని పేర్కొంటున్నారు. తునికాకు బోనస్ అయితే రూ.50వేల నుంచి రూ.60 వేలు ఎలా వస్తాయని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకుల్లో రోజూ లావాదేవీలు జరిపిన వారికి, పాన్ కార్డు ఉన్నవారికి ఎకౌంట్‌లో జమ కాకుండా, ఏరోజు లావాదేవీలు జరగకుండా అసలే పాన్ కార్డు లేకుండా ఉన్న వారి అకౌంట్‌లో మాత్రమే జమ అవుతుందని ప్రచారం జరుగుతోంది. ఇదే విషయమై పెగడపల్లి రేంజ్ ఎఫ్ఆర్ఓ జాడి స్వాతిని వివరణ కోరగా ఆ డబ్బులు రైతుల అకౌంట్‌లో ఎలా జమవుతున్నాయో తమకు అర్థం కావడం లేదని, తునికాకు బోనస్ రూ.60,000 రావని తెలపడం కొసమెరుపు.

గౌలిదొడ్డిలో కొత్త గ్లామ్ స్టూడియో ప్రారంభం

హైదరాబాద్ : ప్రముఖ సెలూన్ బ్రాండ్ అయిన గ్లామ్ స్టూడియోస్ హైదరాబాద్‌లోని గౌలిదొడ్డిలో తన కొత్త సెలూన్‌ను ప్రారంభించింది. తమ బ్రాండ్ ఇప్పటికే దేశంలో 250కి పైగా సెలూన్‌లను కలిగి ఉందని పేర్కొంది. రాబోయే మూడు ఏండ్లలో ప్రపంచ వ్యాప్తంగా సెలూన్‌లలో అతిపెద్ద బ్రాండ్‌గా అవతరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది. హైఎండ్, అత్యాధునిక సెలూన్ పరికరాలు, ఫిక్చర్‌లను కలిగి ఉన్న తన సెలూన్, వినియోగదారుల డబ్బుకు ఉత్తమమైన విలువను అందిస్తుందని సెలూన్ ఫ్రాంచైజీ యాజమాని కష్ణ కిషోర్ పేర్కొన్నారు.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 59,450	---
క్యారెట్లు	- 54,500	---
కిలో వెండి	- 77,000	---



చికెన్ ధరలు హైదరాబాద్


బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 134
రిటైల్ (లైవ్)	రూ. 156
స్కిన్‌తో	రూ. 226
స్కిన్‌లెస్	రూ. 257

ఆవిరి యంత్రం టూ ఆధునిక కంప్యూటర్

కొత్త పుంతలు తొక్కుతున్న ఇంజినీరింగ్ రంగం

- మోక్షగుండం విశ్వేశ్వరయ్య విశిష్ట సేవలు
- పారిశ్రామిక విప్లవానికి నాంది ఆవిరి యంత్రం
- నేడు జాతీయ ఇంజినీర్స్ డే



మేకల కృష్ణ

'ఇంజినీరింగ్ అంటే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని నిజజీవితంలో అవసరమైన నిర్మాణాలు, వ్యవస్థలు, యంత్రాలు, వస్తువులు, పదార్థాలను తయారు చేయడానికి ఉపయోగించే ఒక అధ్యయన శాస్త్రం. ఇంజినీరింగ్ పదం ఇంజన్ నుంచి వచ్చింది. పారిశ్రామిక విప్లవానికి నాంది పలికిన ఆవిరి యంత్రం మొదలుకొని నేటి ఆధునిక సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ద్వారా అందించే వస్తువులను ఆధునిక సమాజం తన దైనందిన జీవితంలో ఉపయోగిస్తుంది. యంత్రాలు, వంతెనలు, భవనాలు, వాహనాలు, ప్రాజెక్టులు, రహదారులు, కంప్యూటర్లు ఇలా అన్నీ ఇంజినీరింగ్ సృష్టించిన అద్భుతాలే. అందుకే ఇంజినీరింగ్ రంగం ఎంతో విశాలమైనదిగా చెప్పవచ్చు. ప్రాచీన కాలంలో మన పూర్వీకులు తయారు చేసిన చక్రం, పుల్లీ, లివరు మొదలు భవనాలు, గృహోపకరణాలు, రోడ్లు, రైళ్లు, అంతరిక్ష నౌకల వరకు ఇంజినీరింగ్ వినియోగం విస్తరిస్తూ వచ్చింది. మానవ జీవితంలో ఎంతో విశిష్టతను సంతరించుకున్న ఇంజినీరింగ్ రంగంలో విశిష్ట సేవలందించిన ప్రముఖ సివిల్ ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య పేరిట సెప్టెంబర్ 15న మన దేశంతో పాటు ఇతర దేశాల్లో ఇంజినీర్స్ డేగా జరుపుకుంటున్నాం.

ఇంజినీర్స్ డే..

మైసూర్ రాజ్యంలోని ముద్దెనహల్లిలో 1861 సెప్టెంబర్ 15న జన్మించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య బెంగుళూరులో ప్రాథమిక విద్యనభ్యసించారు. మద్రాస్ విశ్వవిద్యాలయం నుంచి బీఎస్సీ డిగ్రీ పొందారు. పూణేలో సివిల్ ఇంజినీరింగ్ చదివి డిప్లమా పొందారు. బ్రిటీష్ ఇండియా ప్రభుత్వంలో పనిచేశారు. 1899లో ఇండియన్ ఇరిగేషన్ కమిషన్‌లో చేర మని ఆహ్వానించబడ్డారు. అక్కడ దక్కన్ పీఠభూమిలో ఒక క్లిష్టమైన నీటిపారుదల వ్యవస్థను అమలు చేశారు. 1903 లో పూణే సమీపంలోని ఖడక్వాస్లా డ్యామ్ వద్ద మొదటి సారి ఆటోమేటిక్ వీర్ వాటర్ ఫ్లడ్‌గేట్‌ల వ్యవస్థను రూపొందిం చారు. ఆ గేట్లు రిజర్వాయర్‌లో నిల్వ స్థాయిని గరిష్ట స్థాయికి పెంచడంతో డ్యామ్‌కు ఎలాంటి నష్టం వాటిల్లలేదు. అదే వ్యవస్థను గ్వాలియర్‌లోని టిగ్రా డ్యామ్ వద్ద, తర్వాత కర్నాటకలోని మైసూర్ వద్ద ఉన్న కేఆర్ఎస్ డ్యామ్ వద్ద కూడా ఏర్పాటు చేశారు. ఆ తర్వాత కొల్హాపూర్ సమీపంలోని లక్ష్మీ తలవ్ డ్యామ్‌కి ఛీఫ్ ఇంజనీర్ అయ్యారు. 1909లో మైసూర్ రాష్ట్ర ఛీఫ్ ఇంజనీర్‌గా చేరారు. తుంగభద్ర డ్యామ్‌కు ఇంజనీర్ల బోర్డు ఛైర్మెన్‌గా కూడా పనిచేశారు. 1912లతో మైసూర్ దివాన్‌గా నియమించబడ్డారు. మైసూర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంలో విశ్వేశ్వరయ్య సృజనాత్మక ప్రతిభ దాగి ఉంది. పరిశ్రమల ఏర్పాటు, రోడ్ల నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అందుకే ఆయనకు 1955లో భారత అత్యున్నత పౌర పురస్కారమైన భారత రత్న ఇవ్వబడింది. లండన్ ఇతర దేశాల్లోనూ ఆయన అనేక పురస్కారాలను అందుకున్నారు.

ప్రాచీన కాలం నుంచి ఆధునిక సమాజం వరకు..

ప్రపంచ ప్రాచీన వింతలుగా పేర్కొనబడు తున్న పిరమిడ్లు, వేలాడే ఉద్యానవనాలు, ఫారోస్ లైట్ హౌస్, డయానా దేవాలయంతో పాటు అనేక కట్టడాలు అనాటి ఇంజినీరింగ్ విద్యకు తార్కాణాలుగా నిలుస్తాయి. నవీన వింతల్లో చెప్పబడే తాజ్ మహల్, చైనా వాల్, మాక్సిమస్ సర్కస్, బాసిలికా చర్చి, పిసా వాలుతున్న గోపురం వంటి అత్యద్భుతాలెన్నో ఇంజినీరింగ్ నిపుణుల సృజనశీలతకు నిదర్శనాలుగా నిలుస్తున్నాయి. 1698లో ఆవిరి యంత్రంతో పునాదులు పడిన పారిశ్రామిక విప్లవం అంతటితో ఆగిపోలేదు. మెకానికల్ ఇంజినీరింగ్ కొత్త పుంతలు తొక్కి అనేక ఆధునిక యంత్రాల తయారీకి నాంది పలికింది. ఆ తర్వాత రసాయనాల కోసం కెమికల్ ఇంజినీరింగ్, ఖనిజాల కోసం మెటలర్జికల్ ఇంజినీరింగ్ ప్రత్యేతలను సంతరించుకున్నాయి.

1800లో సాధించబడిన ఎలక్ట్రిసిటీ పరిశోధనలతో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ ఆ తర్వాత ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్ ఇంజినీరింగ్ ప్రత్యేకంగా చెప్పుకోదగినవి. అనేక ఆవిష్కరణలతో ముందుకు సాగుతూ కంప్యూటర్ ఇంజినీరింగ్‌తో సమాచార, సంచార, సాంకేతిక రంగాలు సృష్టించబడ్డాయి. తొలుత సాధారణ విద్యతో మొదలై ఐటీఐ, పాలిటెక్నిక్, ఉన్నత విద్యను దాటి 21వ శతాబ్దంలో ఇంజినీరింగ్‌లో ఉన్నత విద్య సామాన్య వృత్తి విద్యగా మారింది. సివిల్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, కెమికల్, ఏరోనాటికల్, ఆటోమొబైల్, సాఫ్ట్‌వేర్ ఇలా అనేక ఇంజినీరింగ్ కోర్సులు వచ్చాయి. ఆర్టిఫిషల్ ఇంజినీరింగ్‌తో ప్రపంచంలో అనేక అద్భుతాలు సృష్టించబడు తున్నాయి.

శరవేగంగా నిర్మాణాలు

ఇంజినీరింగ్‌లో వచ్చిన నూతన ఆవిష్కరణల ఫలితంగా నిర్మాణ రంగం శరవేగంగా అభివృద్ధి చెందింది. ముఖ్యంగా రాష్ట్ర సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం నమ్మశక్యం కాని కాలపరిమితుల్లో పూర్తి చేసిన అనుభవాలున్నాయి. మన రాష్ట్రంలో సుమారు రూ.లక్ష కోట్ల బడ్జెట్‌తో రూపొందించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ప్రపంచంలోనే అత్యద్భుతమైన సాగునీటి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌గా పేరొందింది. అంతటి ప్రాజెక్టు నిర్మాణాన్ని మూడేండ్ల కాలంలోనే పూర్తి చేయడం అంటే ఇంజినీరింగ్ రంగంలో వచ్చిన నూతన ఆవిష్కరణ ఫలితం పలు రిజర్వాయర్లు, లిఫ్టులు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం వంటివి సివిల్ ఇంజినీరింగ్ లో వచ్చిన ఆధునిక మార్పుల వల్లనే త్వరితగతిన పూర్తి చేయగలిగామని ఇంజినీరింగ్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

అదే విధంగా పారిశ్రామిక రంగం విస్తరిస్తోంది. అదే విధంగా భవన, రహదారులు, వంతెనల నిర్మాణాల్ని పరిశీలిస్తే కూడా ఎంతో వేగం పెరిగింది. అత్యాధునిక పద్ధతుల్లో వంతెనలు, డైవర్షన్స్, సర్వీస్ రోడ్లు, జంక్షన్లను నిర్మిస్తున్నారు. ఇతర రాష్ట్ర, జాతీయ రహదారుల నిర్మాణంలోనూ కొత్త దనం కనిపిస్తోంది. భవన నిర్మాణ రంగంలో ఎన్నో అద్భుతాలు సాధిస్తున్నారు. రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంది. ఆకాశాన్ని తాగేలా అపార్ట్‌మెంట్లు నిర్మిస్తున్నారు. సమాచార, కమ్యూనికేషన్ రంగంలోనూ కొత్త ఆవిష్కరణలు వచ్చాయి. ఇంజినీరింగ్ ప్రతిభావంతులకు మంచి ఉపాధి అవకాశాలు వస్తుండటంతో ఇంజినీరింగ్ వ్యవస్థలో వస్తున్న మార్పులే ప్రధానకారణం.

అప్పంపల్లి ఓ మానని గాయం

పోలీసులకు ఎదురొడ్డి నిలిచిన గ్రామం

నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి 11మంది వీరమరణం

- 76 ఏండ్లు దాటినా నేటికీ అందని సహాయం





నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అప్పంపల్లి పొలిమేరలోకి అడుగుపెట్టగానే మాయని గాయమేదో మనస్సుకు తాకుతున్నట్టు అనిపిస్తుంది. ఊరిలోకి పాదం మోపగానే వీరుల జ్ఞాపకాలు తట్టిలేపుతాయి. అమరుల త్యాగాలు యాదికొస్తాయి. నైజాం రజాకార్ల రాక్షస క్రీడకు సజీవ సాక్ష్యంగా రాగిచెట్టు నేటికీ ఉంది. దొరల గడీలో దొంగచాటుగా ఉండి కాల్పులు జరిగిన కిటికీ నేటికీ అద్దం పడుతోంది. నాటి నైజాం పోలీసుల రాక్షస క్రీడ గుర్తొస్తే రక్తం సలసల కాగుతుంది. ఈ రాక్షస క్రీడలో 11 మంది బలయ్యారు. తెలంగాణ విముక్తికోసం పోరాటం చేసి ప్రాణాలర్పించిన వారి స్ఫూర్తికి ప్రతీకగా నేటికీ అప్పంపల్లి వెగులు చిమ్ముతూనేవుంది.

మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం అప్పంపల్లి గ్రామంలో అక్టోబరు 7న 11 మందిని నైజాం పోలీసులు, రజాకార్లు పొట్టన పెట్టుకున్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా తెలంగాణ ప్రాంతం ఇంకా నైజాం నవాబుల చేతులో బందీగా ఉండటాన్ని నిరసిస్తూ.. వీరు ఆందోళనలు నిర్వహించారు. తెలంగాణకు స్వాతంత్ర్యం కావాలని కర్నూల్ జిల్లా కాల్వ బుగ్గ దగ్గర ఉద్యమకారులకు శిక్షణ ఇచ్చేవారు. అక్కడ శిక్షణ పొందిన వారు అప్పంపల్లి, చింతకుంట, వడ్డెమాను తదితర గ్రామాల్లో ప్రజలను సమీకరించి చైతన్యం చేసేవారు. ఇది పసిగట్టిన నైజాం సర్కార్ పోలీసులు ఉద్యమాలను అణచివేయడానికి అప్పంపల్లి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న ప్రజలు పోలీసులను ఎదుర్కోవడానికి కారం పొడి, దుడ్డు కర్రలతో సిద్ధం కాగా, పోలీసులు గడీలో నుండే గాలిలోకి కాల్పులు జరిపారు. ప్రతిగా అప్పంపల్లి గ్రామస్తులు రాగిచెట్టు దగ్గరకు వచ్చి గడీలో ఉన్న పోలీసులను గడ్డి వేసి కాల్చే ప్రయత్నం చేశారు. ఇది గమనించిన పోలీసులు 11మందిని కాల్చేశారు. చనిపోయిన వారిలో తంగెడి రాంరెడ్డి, లక్ష్మారెడ్డి, బాల్‌రెడ్డి, చాకలి కుర్మన్న, పోతురాజు ఈశ్వరయ్య, కటికె నాన్నెమ్మ, హరిజన తిమ్మన్న, గొల్ల గజ్జలన్న, వడ్డెమాను నర్సన్న, కుర్వసాయన్న ఉన్నారు. వీరితోపాటు 25 మందికి తీవ్ర గాయాలయ్యాయి. అయినా.. గ్రామస్థులు బెదరకుండా ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న బెల్లం నాగన్న, నెల్లికొండి కిష్టారెడ్డిని పోలీసులకు చిక్కకుండా ఇతర ప్రాంతానికి తరలించారు.

అప్పంపల్లి బాధితులను ఆదుకోవాలి



తెలంగాణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన వారిని [illegible] ప్రభుత్వాలు మరిచిపోతున్నాయి. ప్రాణ త్యాగాలు చేసిన [illegible] కుటుంబాలు వీధిన పడ్డాయి. తెలంగాణ సాయుధ [illegible] భాగస్వాములైన అమరుల కుటుంబాలను ఆదుకోవాలి. [illegible] నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరు చేసిన వారి [illegible] న్యాయం చేయాలి.

గుముడాల చక్రవర్తి గౌడ్, ఉపాధ్యాయ[illegible]

ఏ ప్రభుత్వమూ మాకు ఇచ్చిందేమీ లేదు.

ఉద్యమంలో మా కుటుంబం పాల్గొంది. ఆర్థికంగా చితికిపోయాం. మా నాన్న జైలుపాలు అయ్యాడు. మానాన్నను చంపాలని అనేక సార్లు ఊర్లో కాపలా పెట్టారు. గ్రామస్థులే ఆయన్న కాపాడుకున్నారు. ఉన్న భూమి మొత్తం అమ్మి కేసుల చుట్టూ తిరిగాడు. ఇప్పుడు మాకు కనీసం తిండికి కూడా ఇబ్బంది ఉంది. నాకు 65 ఏండ్లు దాటినా పింఛను లేదు. ఏ ప్రభుత్వమూ ఆదుకోలేదు.

బెల్లం ఆంజనేయులు, అప్పంపల్లి, సీసీ కుంట- మహబూబ్‌నగర్ జిల్లా

అవి మోడీ నోటీసులు

- రాజకీయ కక్షతోనే ఈడీ నోటీసులు
- టీవీ సీరియల్‌లా ఏడాది నుంచి సాగదీత : ఎమ్మెల్సీ కవిత



నవతెలంగాణ-కంఠేశ్వర్

తనకు వచ్చినవి ఈడీ నోటీసులు కాదని, మోడీ నోటీసులని, రాజకీయ కక్షతో పంపించిన నోటీసు కాబట్టి దానిపై పెద్దగా స్పందించాల్సిన అవసరం లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఈడీ నోటీసును తమ పార్టీ న్యాయ విభాగానికి ఇచ్చామని, ఆ విభాగం ఎలా చెబితే అలా ముందుకెళ్తామని తెలిపారు. గురువారం ఆమె నిజామాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ వ్యవహారంపై పెద్దగా ఆలోచించవద్దని, గతేడాది కాలంగా టీవీ సీరియల్ లాగా సాగదీస్తున్నారని, ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి మళ్లీ ఒక కొత్త ఎపిసోడ్ రిలీజ్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. 2జీ కేసు కూడా ఇంత కాలం సాగలేదని, కేవలం రాజకీయ దురుద్దేశాలతోనే ఈడీ నోటీసులు పంపించిందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు కూడా దీన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదన్నారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరగబోతున్నా ఇదే తీరుతో వ్యవహరించడం బీజేపీ విధానమని విమర్శించారు. సీఎం కేసీఆర్‌కు వస్తున్న ఆదరణను చూసి కాంగ్రెస్, బీజేపీ భయపడుతున్నాయని, తెలంగాణలో మరో సారి కేసీఆర్ సీఎం కాబోతున్నారని తెలిపారు. దేశ ప్రజలు కూడా కేసీఆర్ పట్ల సానుకూలంగా ఉన్నారని చెప్పారు. కాబట్టి రకరకాల ఆరోపణలు వస్తాయని, కానీ తాము ఏ పార్టీకీ బీ టీమ్ కాదని తేల్చిచెప్పారు.

28 నుంచి మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మె

- విద్యాశాఖకు సమ్మె నోటీసు ఇచ్చిన సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఈ నెల 28 నుంచి మధ్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళ్లనున్నారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో ఉన్నతాధికారులకు సమ్మె నోటీసును తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్(సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ.రమ, రాష్ట్ర కమిటీ సభ్యులు వై.సోమన్న అందజేశారు. ప్రధానంగా మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాల చెల్లింపునకు బడ్జెట్ విడుదల చేయాలనీ, కొత్త మెనూకు బడ్జెట్ కేటాయించి పాత బిల్లులను విడుదల చేయాలనీ, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ బాధ్యతను ఎన్జీఓ సంస్థలకు అప్పగించడాన్ని ఆపేయాలని డిమాండ్ చేస్తూ సమ్మెలోకి వెళ్లబోతున్నట్టు ఈ సందర్భంగా వారు ప్రకటించారు. గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు. కార్మికులను అక్రమంగా తొలగించడాన్ని ఆపడంతో పాటు రాజకీయ వేధింపులకు అడ్డుకట్ట వేయాలని విన్నవించారు. వారికి వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. వంట షెడ్లు, వంట పాత్రలు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. యూనిఫామ్‌లు ఇవ్వాలనీ, ప్రమాదబీమా, పీఎఫ్, ఈఎస్ఐ, షరతుల్లేని బ్యాంకు రుణ సదుపాయం వంటి సౌకర్యాలను కల్పించాలని కోరారు.

అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి.

- సమ్మెకు వ్యవసాయ మార్కెట్ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తమను పర్మినెంట్ చేయాలనీ, పెన్షన్, ఇఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించి రిటైర్డ్‌బెనిఫిట్స్, వేతనంలో సగం పెన్షన్, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లింపు, తదితర డిమాండ్లను నెరవేర్చాలని అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెలో న్యాయముందని వ్యవసాయ మార్కెట్ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల సాంబయ్య ప్రధాన కార్యదర్శి యాటల సోమన్న పేర్కొన్నారు. వారి కోర్కెలను నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమ్మెకు తమ యూనియన్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నదని తెలిపారు. మార్కెట్ యార్డుల్లో పనిచేసే సెక్యూరిటీ గార్డులందరూ అంగన్వాడీల పోరాటానికి సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీలను భయభ్రాంతులకు గురిచేసి సమ్మె విచ్ఛిన్నానికి ప్రభుత్వం కుట్ర చేయడాన్ని ఖండించారు. ఇప్పటికైనా ప్రభుత్వం భేషజాలకు పోకుండా సమ్మె చేస్తున్న యూనియన్లతో చర్చలు జరిపాలని సూచించారు. సమ్మెకు ఉద్యోగులు, ప్రజలు, ప్రజాతంత్రవాదులు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే


- బీజేపీ చరిత్రను వక్రీకరిస్తున్నది : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం డీ అబ్బాస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ అన్నారు. గురువారం హైదరాబాద్ సౌత్ జిల్లాలోని చార్మినార్ వద్ద తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. వెట్టి చాకిరికి వ్యతిరేకంగా, దున్నేవారికే భూమి కోసం సాగిన వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటాన్ని నడిపిన ఘన చరిత్ర కమ్యూనిస్టులదని చెప్పారు. దీనికి మతరంగు పులమడానికి బీజేపీ చేసే ప్రయత్నాలను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. 1946-51 మధ్య సాగిన వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రపంచ స్థాయి పోరాటాలలో ఒకటిగా గుర్తింపు వచ్చిందని తెలిపారు. హిందూ భూస్వాములు ముస్లిం రజాకార్లు ఒక్కటై పేద రైతుల్ని చిత్రహింసలు పెట్టారనీ, దీంతో అన్ని కులాలు, మతాల ప్రజలను సాయుధులుగా తీర్చిదిద్ది కమ్యూనిస్టులు పోరాటాన్ని నిర్వహించారని చెప్పారు. ఈ పోరాటం వల్ల 10లక్షల ఎకరాల భూములు పేదలు స్వాధీనం చేసుకున్నారన్నారు. సుదీర్ఘ పోరాటంలో 4 వేల మంది ప్రాణాలు త్యాగం చేశారని చెప్పారు. 10వేల గ్రామాలు విముక్తి అయ్యాయని తెలిపారు. ఆనాటి పోరాట ఘటనలకు, బీజేపీ,ఎంఐఎం పార్టీలు మతం రంగు వేయాలని చూస్తున్నాయని గుర్తుచేశారు. పాత బస్తీలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం, వారికి మౌలిక వసతులు కల్పించడంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికి సీపీఎం శక్తి మేరకు పోరాడుతున్నదని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎం. మీన, జీ.విఠల్, పి .నాగేశ్వర్, అబ్దుల్ సత్తార్, ఎం.లక్ష్మమ్మ, శ్రావణ్‌కుమార్, ఎం.బాలునాయక్, ఎ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నాడు మాట ఇచ్చాం...నేడు నిలబెట్టుకుంటున్నాం

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలతో జిల్లా సస్యశ్యామలం : మంత్రి నిరంజన్‌రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిర్మిస్తామంటూ 'నాడు మాట ఇచ్చాం...నేడు నిలబెట్టుకున్నాం' అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. జూరాల బ్యాక్ వాటర్ నుంచి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల అనే వాదన హాస్యాస్పదమని ఒక ప్రకటనలో తెలిపారు. జూరాల రిజర్వాయర్ సామర్థ్యం 9 టీఎంసీలు .. అందుబాటులో ఉండేది 6 టీఎంసీలేనని పేర్కొన్నారు. ఆ నీటిని ఎత్తిపోయడం సాధ్యమయ్యేపనేనా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమాన్ని పక్కదారి పట్టించడం, పాలమూరు ప్రజలను మోసం చేయడమే లక్ష్యంగా నాటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి హడావిడిగా దాన్ని ప్రకటించారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ ముందుచూపుతో 263 టీఎంసీల సామర్థ్యం గల శ్రీశైలం బ్యాక్ వాటర్ ప్రాంతం నుంచి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు నీళ్లు తీసుకుంటున్నారని వివరించారు. దశాబ్దాలపాటు జూరాలను నిర్మించిన వారు భీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు ఎత్తిపోతలను సాగదీసి పాలమూరును ఎండబెట్టి ప్రజలను వలసలపాలు చేసిన వారికి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం గురించి మాట్లాడే హక్కు లేదని విమర్శించారు. పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ నిధులతోనే ఆ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించినట్టు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం పాలమూరు రంగారెడ్డి అందుబాటులోకి వస్తోందని చెప్పారు. ప్రాజెక్టు పూర్తికాకుండా కేసులు వేసి అడ్డుకున్న వారే ఇప్పుడు పాలమూరు రంగారెడ్డి పూర్తవుతుండడాన్ని చూసి కన్నీళ్లు పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పాలమూరు ప్రజల గుండెల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. ఈనెల 16న నార్లాపూర్ పంప్ హౌస్ వెట్ రన్, కొల్లాపూర్‌లోని సీఎం బహిరంగసభకు పాలమూరు ప్రతి పల్లె నుంచి కదిలిరావాలని పిలుపునిచ్చారు.

చరిత్రను వక్రీకరిస్తే కాలగర్భంలో కలుస్తారు

ఇచ్చిన హామీలు అమలు చేయని పాలక పార్టీలను నిలదీయండి : జూలకంటి పిలుపు

- సీపీఐ(ఎం)లో పెద్దఎత్తున చేరిన యువకులు, మహిళలు



నవతెలంగాణ- అడవిదేవులపల్లి

చరిత్రను వక్రీకరిస్తే కాలగర్భంలో కలిసిపోతారని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల్లో ప్రజా సమస్యల అధ్యయనం కోసం ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి నాయకత్వంలో మహిళలు, యువకులు పెద్దఎత్తున సీపీఐ(ఎం)లో చేరారు. అనంతరం జూలకంటి మాట్లాడుతూ.. పాలక పార్టీలు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ఆ పార్టీల నేతలను ఎక్కడికక్కడ నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదేండ్లు పూర్తయినా ఇప్పటికీ అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు, ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అణగదొక్కపడుతున్న వారి గొంతుక అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా, దున్నేవాడికే భూమి కావాలని నిజాంకు, దొరలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన పోరాటాన్ని బీజేపీ వక్రీకరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహత్తర పోరాటాన్ని హిందూ ముస్లిం గొడవలుగా చూపెట్టాలని కుట్ర పన్నుతున్నదన్నారు. ఆ కుట్రను ప్రజానీకం మొత్తం తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఏనాటికైనా సమ సమాజ స్థాపన ఎర్రజెండా నాయకత్వంలో జరుగుతుందని, అందరికీ అన్ని రకాల హక్కులు సిద్ధిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, సీతారాములు, రెమడాల పరశురాములు, వినోద్‌నాయక్, జిట్టంగి సైదులు, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుర్ర శంకర్ నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు నరేష్, ఖమ్మంపాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్టులో 1,218 గ్రాముల బంగారం పట్టివేత

ఇద్దరు ప్రయాణికుల అరెస్టు



నవతెలంగాణ-శంషాబాద్

విదేశాల నుంచి అక్రమంగా తరలిస్తున్న 1,218 గ్రాముల బంగారాన్ని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు గురువారం పట్టుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరు ప్రయాణికులను అదుపులోకి తీసుకున్నారు. కస్టమ్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కౌలాలంపూర్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఒక ప్రయాణికుడిని అనుమానంతో అధికారులు తనిఖీ చేయగా.. రూ.38.62 లక్షల విలువైన 636 గ్రాముల బంగారం లభించింది. నిందితుడు ఫ్యాన్‌లో దాచుకొని బంగారాన్ని తరలిస్తుండగా పట్టుకున్నారు. మరో ఘటనలో రియాద్ నుంచి వస్తున్న మరో ప్రయాణికుడిని కస్టమ్స్ అధికారులు తనిఖీ చేశారు. 5 బంగారు బిస్కెటను ప్యాంట్‌లో దాచుకొని వస్తుండగా పట్టుకున్నారు. 582 గ్రాముల బంగారం.. దాని విలువ సుమా రు రూ. 35.35లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు.నిందితుల్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెతో.. మధ్యాహ్నం ఇంటి భోజనమే..

- హాస్టల్ విద్యార్థులు 1.5కి.మీ నడిచి హాస్టల్‌కు..
- మీడియా రాకుండా ఆంక్షలు



నవతెలంగాణ-రామారెడ్డి

పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని, మెస్ చార్జీలు పెంచాలని తమ డిమాండ్ల కోసం మధ్యాహ్న భోజన నిర్వాహకులు సమ్మెకు వెళ్లగా, విద్యార్థులు ఇంటి నుంచే మధ్యాహ్నం భోజనం తీసుకెళ్లి భోజనం చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని పాఠశాలలో మధాహ్న భోజన కార్మికులు సమ్మెలో ఉండటంతో విద్యార్థులు ఇంటినుంచే భోజనం తెచ్చుకొని తింటున్నారు. సమ్మెను దృష్టిలో ఉంచుకొని పాఠశాలలో విద్యార్థుల భోజన దృశ్యాలను తీయకుండా ప్రభుత్వం.. ప్రధానోపాధ్యాయులకు సూచించినట్టు రామారెడ్డి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజులు తెలిపారు. కాగా, మండలకేంద్రంలోని షెడ్యూల్ కులాల వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులు ఇదే పాఠశాలలో చదువుతున్నారు. కాగా, వసతి గృహము నుంచి పాఠశాలకు దాదాపు 1.5 కిలోమీటర్ దూరం ఉండటం, మధ్యాహ్నం ఒక గంట లోపల నడుచుకుంటూ వెళ్లి, భోజనం చేసి మళ్లీ తిరిగి రావాలంటే ఇబ్బందిగా ఉందని, సమయం సరిపోవటం లేదని విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. వసతి గృహం విద్యార్థులకు భోజనం పాఠశాలలోనే అందించాలని విద్యార్థులు కోరుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మధ్యాహ్న భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థులు కోరుతున్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండే మీడియాను దూరం ఉంచడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

లోన్‌యాప్ నిర్వాహకుల వేధింపులు

- సింగరేణి ఉద్యోగి ఆత్మహత్య



నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్

లోన్‌యాప్ నిర్వాహకుల వేధింపులు భరించలేక సింగరేణి ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొల్లూరు గ్రామానికి చెందిన వంశీకృష్ణ(23) సింగరేణిలో ఉద్యోగం చేస్తూ తల్లిదండ్రులతో కలిసి పెద్దపల్లిలో నివాసం ఉంటున్నాడు. ఆర్థిక అవసరాల నేపథ్యంలో ఆన్‌లైన్ యాప్ ద్వారా రుణం తీసుకొని ఇప్పటికే రూ.రెండున్నర లక్షలు చెల్లించాడు. అయినా లోన్‌యాప్ నిర్వాహకుల వేధింపులు తీవ్రమయ్యాయి. దీంతో మనస్తాపానికి గురైన వంశీకృష్ణ గురువారం ఆత్మహత్య చేసుకున్నాడు. లోన్‌యాప్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబీకులు డిమాండ్ చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పెద్దపల్లి పోలీసులు తెలిపారు.

కేటీఆర్ X రేవంత్‌రెడ్డి





కొడంగల్‌లో గెలుపే లక్ష్యంగా ప్రయత్నాలు

ఆ రెండు పార్టీల రాష్ట్ర నాయకత్వాలకు అగ్ని పరీక్ష

- రేవంత్‌రెడ్డికి ఉచ్చుబిగించేందుకు బీఆర్ఎస్ వ్యూహం
- గెలుపు బాధ్యతలు హరీశ్ నుంచి కేటీఆర్‌కు..!

అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గాన్ని కైవసం చేసుకోవడం బీఆర్ఎస్, కాంగ్రెస్ అగ్రనాయకత్వానికి సవాల్‌గా మారింది. కొడంగల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి బరిలో నిలిచేందుకు సిద్ధమయ్యారు. ఈ ప్రాంతంలో రేవంత్‌ను ఓడించాలన్నదే లక్ష్యంగా బీఆర్ఎస్ పావులు కదుపుతోంది. కొడంగల్‌ను మరోసారి కైవసం చేసుకోవడానికి బీఆర్ఎస్ కేటీఆర్‌ను రంగంలోకి దించేందుకు రెడీ అయినట్టు ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. దాంతో కొడంగల్ రాజకీయం రేవంత్ వర్సెస్ కేటీఆర్ అన్న చందంగా ఉత్కంఠ భరితంగా మారింది.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది రాజకీయాల్లో రోజుకో పరిణామం చోటు చేసుకుంటుంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నయంగా కాంగ్రెస్ ఊహించని వేగంతో పుంజుకున్నది. ఎదురేలేదనుకున్న అధికారపక్షానికి గుబులు పుట్టిస్తున్నది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధాన నాయకులు బరిలో నిలిచే నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఇప్పటి నుంచే ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రత్యేకించి రేవంత్‌రెడ్డి టార్గెట్‌గా కొడంగల్‌పై కేంద్రీకరించింది. కొడంగల్ నియోజవకవర్గం నుంచి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తప్ప మరో దరఖాస్తు రాలేదు. దాంతో అప్పటి దాకా రేవంత్‌రెడ్డి మల్కాజిగిరి, ఎల్బీనగర్ ప్రాంతాల నుంచి పోటీ చేస్తారన్న వార్తలకు చెక్ పెట్టినట్టయింది. దీనికి తోడు రేవంత్‌రెడ్డి కచ్చితంగా కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచే బరిలో నిలుస్తానని కార్యకర్తల సమావేశంలో స్పష్టం చేశారు. దాంతో రేవంత్‌రెడ్డికి చెక్‌పెట్టడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పావులు కదుపుతోంది.

గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా రేవంత్‌రెడ్డి ఓటమిని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కేసీఆర్ బీఆర్ఎస్‌కు ట్రబుల్ షూటర్‌గా ఉన్న హరీశ్‌రావుకు తోడు తన ప్రత్యేక బలగాలను రంగంలోకి దింపిన విషయం తెలిసిందే. హరీశ్‌రావు తమ రాజకీయ వ్యూహాలతో పాటు అంగబలం, అర్థబలం, అధికార బలం ప్రయోగించి స్వల్ప మెజార్టీతో ప్రస్తుత ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని గట్టెక్కించారు. అయితే ప్రస్తుతం కొడంగల్ నుంచి రేవంత్‌రెడ్డిని ఓడించే బాధ్యతను కేటీఆర్‌కు అప్పగించనున్నట్టు ఆ పార్టీ శ్రేణులు తెలుపుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంతో పాటు కొడంగల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ వేవ్ కొనసాగుతున్న పరిస్థితులను గమనించిన కేటీఆర్ ఇప్పటికే అండర్ గ్రౌండ్ వర్క్ మొదలు పెట్టినట్టు తెలుస్తోంది. రాబోయే కాలంలో కాబోయే సీఎం అన్న మార్కును చాటుకున్న కేటీఆర్‌కు ఇప్పుడు కొడంగల్ గెలుపు అగ్నిపరీక్ష కానుంది.

కొడంగల్ గెలుపు కాంగ్రెస్ కీలకం

రాష్ట్రంలో కాంగ్రెస్ గట్టెక్కించేందుకు టీపీసీసీ అధ్యక్షుని గెలుపు కాంగ్రెస్‌కు కీలకం. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి తేవడంతో పాటు రేవంత్‌రెడ్డికి తన గెలుపు కూడా కీలకం. అందుకే కొడంగల్‌పై ఫోకస్ పెట్టి రేవంత్‌ను నియోజకవర్గానికే పరిమితం చేయడం ద్వారా అతన్ని రాష్ట్రవ్యాపిత ప్రచారాన్ని, ప్రభావాన్ని అడ్డుకోవాలన్నది బీఆర్ఎస్ వ్యూహం. అయితే ఈ సవాల్‌ను ఎదుర్కోవడానికి రేవంత్ సైతం సిద్ధమైనట్టు తెలుస్తోంది. నియోజకవర్గంలో కాంగ్రెస్‌కున్న బలమైన ఓటు బ్యాంకును కాపాడుకోవడంతోపాటు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులను పార్టీలోకి చేర్చుకోవడం, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు టచ్‌లోకి వెళ్లి వారిని మచ్చిక చేసుకోవడంలో రేవంత్‌రెడ్డి తీవ్ర కృషి చేస్తున్నారు. ఎవరి ప్రయత్నాలు ఫలిస్తాయో.. ఎవరి పంతం నెగ్గుతుందో చూడాలి మరి.

'ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి'



నవతెలంగాణ- నాగోల్

రోజు రోజుకూ పెరిగిపోతున్న వాతావరణ కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఉప్పల ఫౌండేషన్ చైర్మన్, ఐవీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్త చిన్న కుమారుడు ఉప్పల సాయి తేజ పిలుపునిచ్చారు. గురువారం తన పుట్టినరోజు సందర్భంగా రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ స్ఫూర్తితో నాగోలులోని ఆయన నివాస ప్రాంగణంలో కుటుంబ సభ్యులతో కలిసి ఉప్పల సాయి తేజ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సాయి తేజ మాట్లాడుతూ తన పుట్టిన రోజున మొక్కలు నాటడం చాలా సంతోషంగా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ మనందరీ బాధ్యత అని అన్నారు.

సీఐ రాఘవేంద్రకు ఘన సన్మానం



నవతెలంగాణ-సంతోష్ నగర్

విజయవంతంగా పూర్తైన తీజ్ పండుగకు సహకరించిన ఫలక నూమ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్రను రవీందర్ నాయిక నగర్ కాలనీ తీజ్ నిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తీజ్ నిర్వహణ కమిటీ నాయకులు కృష్ణా నాయక్, రామ్ సింగ్ నాయక్, రంజిత్ నాయక్, గిరిధర్ గోపాల్ నాయక్, లచ్చిరాం నాయక్, రెడ్డియ, శంకర్ నాయక్, గోపాల్ నాయక్, రాజేష్ నాయక్, అజయ్, శ్రీను, రాజేష్, సంతోష్, మురారి, శివ రామ్ కుమార్ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పోరాట వారసత్వాన్ని లూటీ చేసే ప్రయత్నాలు చేస్తున్న బీజేపీ



- సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ

నవతెలంగాణ- సంతోష్ నగర్

వేలాదిమంది ప్రాణ త్యాగాలు చేసి నిరంకుశ నిజాంను తరిమికొట్టిన కమ్యూనిస్టుల తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని బీజేపీ లూటీ చేసే ప్రయత్నాలు చేస్తుందని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 75 వసంతాల వజ్రోత్సవాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రజలందరికీ తెలిసిన కమ్యూనిస్టుల తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను కూడా బీజేపీ దోచుకుని, హైదరాబాద్ విమోచన దినోత్సవం నిర్వహించడం దుర్మార్గమన్నారు. నిజాం వ్యతిరేక పోరాటానికి, హైదరాబాద్ విమోచనానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లకు ఏమైనా సంబంధం ఉందా అని ప్రశ్నించారు. కేవలం బీజేపీ తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని లాక్కునే ప్రయత్నాలు చేస్తే.. తెలంగాణ ప్రజలు తరమితరమికొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడే ఉపాధ్యాయ అర్హత పరీక్ష



ఏర్పాట్లు పూర్తి చేసిన విద్యాశాఖ అధికారులు

హైదరాబాద్ జిల్లాలో 99 పరీక్ష కేంద్రాల ఏర్పాటు

హాజరుకానున్న 45,561 మంది అభ్యర్థులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) పకడ్బందీగా నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు అంతా సిద్ధం చేశారు. నేడు జరిగే టెట్ పరీక్ష నిర్వహణలో ఎక్కడా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా, ప్రశాంతంగా కొనసాగేలా తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ మధుసుదన్, డీఆర్వో వెంకటాచారి, డీఈవో ఆర్.రోహిణిలతో కలిసి సమీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. టెట్-1, 2 పరీక్షల కోసం జిల్లా నుంచి 45,561 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో పేపర్-1 పరీక్షకు 21,801 మంది అభ్యర్థులు, పేపర్-2 పరీక్షకు 23,760 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. జిల్లాలో మొత్తం 99 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహించనున్నారు. ఒక్కో పరీక్ష కేంద్రానికి 240 మంది అభ్యర్థులను కేటాయించగా, ఒక్కో గదిలో 24 మంది అభ్యర్థులు పరీక్ష రాసేలా ఏర్పాట్లు చేశారు. ఇక పరీక్ష నిర్వహణ సందర్భంగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయమై కేంద్రాల నిర్వాహకులు ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇచ్చారు. ఇదిలావుంటే టెట్ పరీక్ష నిర్వహణ ప్రక్రియ అంతా సీసీ కెమెరాల నిఘా నీడలో కొనసాగనుంది. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ గదుల్లో ఉండే సీసీ కెమెరాల నిఘా నీడలోనే ప్రశ్న పత్రాల కవర్ల సీల్ తీయడం నుంచి ప్రశ్నపత్రాల పంపిణీ, పరీక్ష అనంతరం పేపర్ల కవర్లకు సీల్ వేసే ప్రక్రియ అంతా జరగనుంది.

పరీక్ష నిర్వహణకు పకడ్బందీ చర్యలు

టెట్ పరీక్షలో ఎలాంటి తప్పిదాలకు చోటు కల్పించకుండా విద్యాశాఖ అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. పరీక్ష నిర్వహణలో 1200 మంది వరకు అధికారులు, సిబ్బంది పాలుపంచుకోనున్నారు. మొత్తం 99 కేంద్రాల్లో 99 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 99మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 21 రూట్లలో 21 రూట్ అధికారులు, 327 మంది హాల్ సూపరింటెండెంట్లు, 1100 మంది ఇన్విజిలేటర్ల విధుల్లో ఉండనున్నారు. వీరితో పాటు అత్యవసర పరిస్థితుల్లో సేవలు తీసుకునేందుకు రిజర్వు సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచారు. పరీక్ష కేంద్రాల వద్ద ముందు జాగ్రత్త చర్యగా 144 సెక్షన్ అమలు చేయనున్నారు. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టారు.

నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ

అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రానికి గంట ముందుగానే చేరుకోవాలి. ఒక్క నిమిషం ఆలస్యమైనా కేంద్రంలోకి అనుమతించరు. అభ్యర్థులు ఓఎంఆర్ షీట్ మడత పెట్టడం, ముడుతలు పడేలా చేయడం, బార్ కోడ్ జోలికి వెళ్లడం వంటివి చేయకూడదు. టెట్‌కు హాజరయ్యే అభ్యర్థులు తమ వెంట సెల్‌ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు.

మలక్ పేట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా



- ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

నవతెలంగాణ - సంతోష్ నగర్

మలక్‌పేట్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా అని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి కాలనీ పరిశ్రమల ప్రాంతాలను గురువారం పరిశీలించారు. తర్వాత స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ డివిజన్ పరిసరాల ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రయినేజీ, తాగునీటి సరఫరా, స్థానిక సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత జీహెచ్ఎంసీ అధికారులదే అని అన్నారు. వర్షాకాలం ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, స్థానిక సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పాఠశాల విద్యార్థులకు రోడ్డుపై ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని గుర్తు చేశారు. అధికారులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది, కార్పొరేటర్లు, వాటర్ వర్కర్స్, డ్రైనేజీ, ఈఈ లు, డీ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

'భద్రతతో కూడిన ప్రయాణాలే సురక్షితం'





నవతెలంగాణ - సంతోష్ నగర్

వాహనాల రాకపోకలు సాగించే మార్గాల్లో నిర్లక్ష్యంగా ఉండకూడదని, జాగ్రత, భద్రతతో కూడిన ప్రయాణాలే సురక్షితమని బేగంపేట టీటీఐ ఏసీపీ జి. శంకర్ రాజు, సౌత్ ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ కే. సత్యనారాయణ అన్నారు. మలక్ పేట్ నియోజకవర్గం సైదాబాద్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమంతరావు ఆధ్వర్యంలో యాకుత్‌పురా నియోజకవర్గ సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్రాఫిక్ సీఐ ఈ. నరసింహ ఆధ్వర్యంలో ఎస్ఐ వి. సత్యనారాయణ, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (టీటీఐ) శ్రీధర్, కృష్ణ తో కలిసి గురువారం 'రోడ్డు భద్రత..ట్రాఫిక్ నిబంధనలుపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాటలు వింటూ రోడ్లపై నడవడం చాలా ప్రమాదకరమని అన్నారు. త్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేని ప్రయాణం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, ఆరోగ్య ప్రాణ ఆస్తి నష్టాలు కలగకుండా, రోడ్డు భద్రత స్టాఫ్ లైన్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ వలన కలిగే దుష్పరిమాణాలను వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాతనే వాహనాలు నడపాలని సూచించారు. వాహనాలకు ఫిట్నెస్, ఇన్సూరెన్స్ పొల్యూషన్స్ సర్టిఫికెట్ అవసరమని అన్నారు. కళాశాల సిబ్బంది రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహ కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో హెచ్ఓడీ డాక్టర్ టి. శేఖరం, డాక్టర్ కె. శరత్ బాబు, డాక్టర్ ఎమ్. యువరాజు, డాక్టర్ ఉమామహేశ్వరి, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాలను వెలికి తీయడానికే సైన్స్ ఫెయిర్



నవతెలంగాణ - బడంగ్ పేట్

నేటి సమాజంలో విద్యార్థులలో దాగి ఉన్న సృనాత్మకత, నైపుణ్యాలను వెలికి తీయడానికే సైన్స్ ఫెయిర్‌లను నిర్వహించడం జరుగుతుందని డీ.ఎస్.ఓ.శ్రీనివాస్ రావు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో గురువారం రంగారెడ్డి జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. మానవాళి మనుగడకు శాస్త్ర సాంకేతికత కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరు ధాన్యాలు అద్భుత ఆహారం, ఆహార రక్షణ, నిత్య జీవితం, నవీన సాంకేతికత,ఆ రోగ్య సంరక్షణలో ముందడుగు, సమాజంలోని మూఢ నమ్మకాలపై విద్యార్థులు నాటక ప్రదర్శన నిర్వహించినట్టు తెలిపారు. విజేతలుగా లోటస్ ల్యాబ్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. న్యాయ నిర్ణేత ఆచార్య జయ శంకర్ విశ్వ విద్యాలయం సహా చార్యులు జానకి శ్రీధర్.. మిలెట్లు ఎందుకు మంచిదో, అందులోని పోషకాలు, ప్రోటీన్, పైబర్, క్యాల్షియం మొదలగు వాటిని వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా జాతియ పోషకాహార సంస్థ శాస్త్ర వేత్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజీరెడ్డి, ఉపాధ్యాయులు మురళీ మోహన్ చారి, మురళీధర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



నవతెలంగాణ - సంతోష్ నగర్

సైదాబాద్ మండలంలోని నియోజకవర్గం ఐఎస్ సదన్, సంతోష్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు చెందిన లబ్దిదారులకు గురువారం కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. యాకూత్ పూర ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ, ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి, సంతోష్ నగర్ కార్పొరేటర్ మహమ్మద్ ముజాఫర్ హుస్సేన్, సైదాబాద్ మండల తహసీల్దార్ జయశ్రీలు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని మతాల వారికి ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుతుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

ఉత్సవాల నిర్వహణకు సహకరించాలి



సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చెన్నూర్ రూపేశ్

నవతెలంగాణ-సంతోష్ నగర్

మిలాద్-ఉన్-నబీ, వినాయక చవితి ఉత్సవాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చెన్నూర్ రూపేశ్ కోరారు. సైదాబాద్-సరూర్ నగర్ రహదారిపై ఉన్న ఓ వేడుకల మందిరంలో గురువారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీస్ కమిటీ సభ్యులు మహమ్మద్ జాకీర్ డీసీపీకి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వివాదాస్పద, విద్వేష ఘటనలను గుర్తించి పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ మనోహర్, సైదాబాద్, మలక్ పేట, సంతోష్ నగర్, చాంద్రాయణగుట్ట ఏసీపీలు వెంకన్న నాయక్, శ్యాంసుందర్, మహమ్మద్ గౌస్, మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

రాగన్నగూడలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం



నవతెలంగాణ - తుర్కయంజాల్

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన కంప్యూటర్ విద్యను అందించాలనే లక్ష్యంతో షైన్ ఎన్‌జీఓ, స్టార్ట్స్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యం జడ్పీహెచ్ఎస్ రాగన్నగూడలో గురువారం కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా షైన్ ఫౌండర్ పరమేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన కంప్యూటర్ విద్యను అందించాలనే లక్ష్యంతో పైలెట్ ప్రాజెక్ట్ గా రాగన్న గూడ స్కూల్‌ను తీసుకొని కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించినట్టు తెలిపారు. త్వరలోనే మిగతా పాఠశాలలకు విస్తరిస్తాం అని అన్నారు. ఈ ప్రారంభంలో స్ట్రాటస్ గ్లోబల్ ఇంటర్నేషనల్ టీం బెట్టీ, రఫేల్, విజయ్ యాదవ్, విజయ కుమార్, కల్పన, కౌన్సిలర్ మేతరి అనురాధ దర్శన్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సామ భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'అంగన్ వాడీలకు న్యాయం చేయాలి'



నవతెలంగాణ - ఎల్బీనగర్

అంగన్ వాడీలకు న్యాయం చేయాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ అన్నారు. హయత్ నగర్ ప్రాజెక్ట్ అంగన్ వాడీ వర్కర్స్, ఆయాలు కలిసి సరూర్ నగర్ సీడీపీఓ కార్యాలయం ఎదుట గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నాలుగు రోజులుగా అంగన్ వాడీలు నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం మాత్రం స్పందించడం లేదని విమర్శించారు. అంగన్‌వాడీలు అడుగుతున్నది గొంతెమ్మ కోరికలు కాదని, తమకు ఉద్యోగ భద్రత, పర్మినెంట్, రిటైర్మెంట్, బెనిఫిట్స్, ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యం, కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నారని తెలిపారు. వారికి వెంటనే న్యాయం చేయాలని కోరారు. దీనికి బడంగ్ పేట్ మేయర్ పారిజాత నర్సింహా రెడ్డి, కార్పొరేటర్లు సుదర్శన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త మనోహర్ రెడ్డి, రంగారెడ్డి అంగన్ వాడీల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అంతేకాదు సమస్యలు పరిష్కరించేంత వరకూ అండగా ఉంటామని హామీ కూడా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ, సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీలు, రబియా సుల్తాన్, జానకమ్మ, కవిత, సరోజ, సుకన్య చంద్రకళ, సుజాత, రేణుక, సత్యమ్మ ,సరస్వతి, గంగమ్మ పాల్గొన్నారు.

'ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం'

నవతెలంగాణ- సంతోష్ నగర్

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం అని కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి అన్నారు. ఫిష్ మార్కెట్ పరిధిలోని సీసీ రోడ్‌ను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, రాజు, కే. రాజు, అఖిల్, మహేందర్ పాల్గొన్నారు.



పలు ప్రాంతాలల్లో అభివృద్ధి పనుల పరిశీలన

- భవన నిర్మాణ వ్యర్థాలను అక్రమంగా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు
- కమిషనర్ రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

భవన నిర్మాణ వ్యర్థాలను అక్రమంగా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. గురువారం కూకట్‌పల్లి సర్కిల్‌లో చేపడుతున్న పలు అభివద్ధి పనులను కమిషనర్ పరిశీలించారు. జీడిమెట్ల డివిజన్ అల్లం చెరువు, ఫాక్స్ సాగర్ చెరువు, హెచ్.ఎం.టీ షాపూర్ నగర్‌లో సీ అండ్ డీ వ్యర్థాల సేకరణ కోసం ఖాళీ స్థలాన్ని, ఐ.డీ.పీ.ఎల్ జంక్షన్ అభివద్ధి పనులను కమిషనర్ పరిశీలించారు. అలాగే జీడిమెట్ల డివిజన్‌లో అల్లం చెరువు అభివద్ధి పనులు పరిశీలించారు. చెరువు కట్టపై ఉన్న కొన్ని ప్రయివేటు బోర్డులను తొలగించాలని అధికారులను ఆదేశించారు. హెచ్.ఎం.టీ కాలనీ సీ అండ్ డీ వ్యర్థాల కోసం సేకరించిన స్థలం నుండే ఇక నుండి వ్యర్థాలను సీ అండ్ డీ ప్లాంట్ తీసుకొని వెళ్లాలన్నారు. ఫాక్స్ సాగర్ చెరువు తూము ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. చెరువులో నీరు కింది ప్రాంతానికి పంపిస్తున్న కారణాలను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల సందర్భంగా ఆ సమయంలో చెరువు నుంచి నీరు విడుదల చేస్తే కింది ప్రాంతాలలో ఉన్న లోతట్టు కాలనీలలో వరద ముంపు ఏర్పడుతున్న నేపథ్యంలో చెరువులో నీటి మట్టంను బ్యాలెన్స్ చేయడం కోసం ఇప్పటి నుంచే విడుదల చేస్తున్నట్లు జోనల్ కమిషనర్ వివరించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ మమత, డిప్యూటీ కమిషనర్ నాగమణి, ఎస్.ఈ చిన్నారెడ్డి, ఈ.ఈ కష్ణ చైతన్య, టౌన్ ప్లానింగ్ ఏ.సీ.పీ సాయి బాబా, ఏ.ఎం.ఓ.హెచ్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రాకెట్స్‌తో చేతులు.. పోలీసులకు చిక్కిన ఇద్దరు



- అంతరాష్ట్ర డ్రగ్స్ రాకెట్‌ను ఛేదించిన రాచకొండ పోలీసులు
- ఇద్దరు నిందితులు రిమాండ్
- రూ.25లక్షల విలువ గల డ్రగ్స్, ఒక ద్విచక్ర వాహనం, రెండు వేల నగదు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం





నవతెలంగాణ - వనస్థలిపురం

ఆర్థిక సమస్యల కారణంగా నార్కోటిక్స్ (డ్రగ్స్) విక్రయించి సులభంగా డబ్బులు సంపాదించాలని నిర్ణయం తీసుకున్న నిందితులు.. అంతర్రాష్ట్ర డ్రగ్స్ రాకెట్స్‌తో చేతులు కలిపి చివరికి పోలీసుల వలలో చిక్కి అరెస్ట్ అయ్యారు. ఈ ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్ జోధ్పూర్ కు చెందిన చైనా రామ్ మూడేళ్ల కిందట వలసజీవిగా హైదరాబాద్ నగరంలో హఫీజ్ పేటలో ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆర్థిక సమస్యల కారణంగా నార్కోటిక్స్ (డ్రగ్స్) విక్రయించి సులభంగా డబ్బులు సంపాదించాలని నిర్ణయం తీసుకున్నాడు. ఈ క్రమంలో కొన్ని నెలల కిందట మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఉర్ సింగ్‌తో పరిచయం ఏర్పడింది. పూర్ సింగ్ రాజ్ పుత్ నుండి గసగసాల మందు, నల్ల మందును కొనుగోలు చేయడం, డ్రగ్స్ సరఫరా దారుడిగా వ్యవహరిస్తున్నాడు. ఊర్ సింగ్ నగరంలో ఉన్న చుట్టుపక్కల అవసరమైన వినియోగదారులకు విక్రయించడం మొదలుపెట్టాడు. చైనా రామ్ ఊరు సింగ్ నుంచి నిర్దిష్ట మాదక ద్రవ్యాన్ని కిలో గ్రాముకు రూ.50,000 కొనుగోలు చేసి, రూ.40లక్షలకు విక్రయిస్తూ ఉండేవాడు. తన ఇంట్లో గసగసాల పొడిని తయారుచేసి బైక్ పై తరలిస్తూ అవసరమైన వినియోగదారులకు విక్రయించేవాడు. ఈ నిందితులను డ్రగ్స్ రాకెట్‌తో సంబంధాలు ఉండి, నగరంలో వివిధ ప్రాంతాలకు డ్రగ్స్ సప్లై చేస్తున్నారని పక్కా సమాచారంతో ఎల్బీనగర్ ఎస్వోటీ పోలీసులు, వనస్థలిపురం పోలీసులు వలపన్ని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని సుష్మ చౌరస్తా వద్ద ఇద్దరి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. చైనా రామ్ పై ఇదే తరహాలో చైతన్ పూరి పోలీస్ స్టేషన్ లో నిందితుడుగా ఉండి పరారీలో ఉన్నట్లు సమాచారం. వారి వద్ద నుంచి రూ.25లక్షల రూపాయలు విలువగల గసగసాల గడ్డి ఏడు కేజీలు, నల్ల ముందు 70గ్రాములు, ద్విచక్ర వాహనం, మూడు సెల్ ఫోన్లు, రెండు వేల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరి నిందితులను రిమాండ్ కు తరలించారు. అంతర్రాష్ట్ర డ్రగ్స్ రాకెట్ కు సంబంధించిన నిందితులను అరెస్టు చేయడంలో రాచకొండ పోలీస్ కమిషనర్ చౌహాన్, డీసీపీ సాయి శ్రీ, ఎస్ ఓటీడీ సీపీ కే.మురళీధర్, వనస్థలిపురం ఏసీపీ భీమ్ రెడ్డి, ఎస్ వోటీ ఇన్ స్పెక్టర్ ఏ.సుధాకర్, ఎస్ వోటీ ఎస్ఐ ప్రతాపరెడ్డి, వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డిలతోపాటు వనస్థలిపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎంతో శ్రమ పడినట్టు తెలిపారు.

ఘనంగా చల్లా నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - మీర్ పేట్

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలను గురువారం మీర్‌పేట్‌లోని ఓ కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు, మహేశ్వరం మండలాలు, తుక్కుగూడ, జల్‌పల్లి మున్సిపాలిటీలు, మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్లు, ఆర్కే పురం సరూర్నగర్ డివిజన్ల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వేలాదిగా తరలివచ్చి నర్సింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తర్వాత గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చల్లా కవిత బాలరెడ్డి, సిద్దాల మౌనిక శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, మీర్ పేట్ అధ్యక్షుడు సామిడి గోపాల్ రెడ్డి, ఎరుకల వెంకటేష్ గౌడ్ జిల్లా జనరల్ సెక్రెటరీ, మాజీ ఎంపీటీసీ నిమ్మల వెంకటేష్ గౌడ్, మాజీ వార్డు మెంబర్ కీసరి యాదిరెడ్డి, సురేందర్ రెడ్డి యువజన నాయకుడు, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ నాయకులు అలా శ్రీనివాస్ రెడ్డి, విజయవర్ధన్ రెడ్డి, చల్ల ప్రభాకర్ రెడ్డి, చల్ల శ్రీనివాస్ రెడ్డి, గెల్ల సుభాష్ రెడ్డి, ఐతారాజు భాస్కర్ రంగారెడ్డి సోషల్ మీడియా ఇన్‌చార్జి, మురళి గౌడ్, శేఖర్ రెడ్డి, పరుశరామ్, మన్నెం, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
శుక్రవారం | సెప్టెంబర్ 15, 2023 | www.navatelangana.com

హైదరాబాద్ మేయర్‌ను కలిసిన బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా-ఉప్పల్

ఉప్పల్ నియోజకపరిధిలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనుల కోసం అధికనిధులు కేటా యించాలని హైద్రాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు గీత, శాంతి, మాజీ ఎంబీసీ చైర్మెన్, మాజీ కార్పొరేటర్లు గంధం జోత్స్న లతో కలిసి విజ్ఞప్తి చేశారు. డివిజన్స్‌లో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసేందుకు సహకరించాలని కోరారు. మేయర్ సానుకూలంగా స్పందించి జోనల్ కమిషన్ పంకజతో మాట్లాడి తక్షణమే ఉప్పల్ నియోజకవర్గానికి నిధులు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయించాలని ఆదేశించారు.

మెప్మా ఆర్పీల వేతనం పెంచాలని మంత్రికి వినతి



నవతెలంగాణ-మేడ్చల్

మెప్మా ఆర్పీలకు ప్రభుత్వం కనీస వేతనం రూ.18వేలు పెంచేలా చర్యలు తీసుకోవాలని మెప్మా ఆర్పీలు గురువారం మంత్రి చామకూర మల్లారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మెప్మా ఆర్పీలు మాట్లాడుతూ.18 ఏండ్ల నుండి మహిళలకు వివిధ రకాల సేవలు అందిస్తున్నామని తెలిపారు. తమకు వచ్చే రూ.4వేల జీతం దేనికీ సరిపోవడం లేదన్నారు. వేతనాలు పెంచి హెల్త్ కార్డులు, డ్రెస్ కోడ్, ఉద్యోగ భద్రత, మెప్మా ప్రాజెక్టు నుంచి అందరికీ గుర్తింపు ఐడీ కార్డులు ఇప్పించాలని మంత్రికి విన్నవించామన్నారు. కార్యక్రమంలో బీఆర్‌టీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ మధుకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ భాస్కర్, మాజీ ఛైర్మెన్ సత్యనారాయణ, మేడ్చల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దయానంద్, మెప్మా ఆర్పీలు మంగాదేవి, లోకాక్షి,స్నేహ, రజియా, శోభ, లావణ్య, పుజ్యకుమారి, మంజూల, సుకన్య, జ్యోతి, హజ్ర, బాలమణి, శిరీష, రోజా తదితరులు పాల్గొన్నారు.

మెడిసిన్ విద్యార్థికి బండారి లక్ష్మారెడ్డి ఆర్థిక సాయం



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ కైలాసగిరికి చెందిన బొడ్డు అశ్వినీ నల్గొండ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఫీజు కట్టలేని స్థితిలో ఉన్న విద్యార్థి కుటుంబానికి బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి బుధవారం ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ఎంబీబీఎస్ సీటు ఎవరు సాధించినా వారికి అండగా ఉంటానన్నారు. వారి చదువుకు ఐదేండ్ల ఫీజు కట్టేందుకు బీఎల్ఆర్ ట్రస్టు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని అశ్విని బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్ రెడ్డి, గొల్లూరి అంజయ్య, వంజరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం చేయాలని కార్పొరేటర్‌కు వినతి



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ వీఎస్ రెడ్డి కాలనీలో (డీమార్ట్) అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణం పూర్తి కావడంతో శాశ్వత రోడ్డు నిర్మాణం చేసే వరకు ప్రస్తుతం తాత్కాలిక రోడ్డు వేయాలని వీఎస్‌రెడ్డి కాలనీ వాసులు కార్పొరేటర్ బొంతు శ్రీదేవిని కోరారు. గురువారం అండర్ గ్రౌండ్ డ్రయినేజీని పరిశీలించి త్వరితగతిన రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని జీహెచ్ఎంసీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీనారాయణ, బాల్‌రెడ్డి, రాంరెడ్డి, శ్యామ్ నాయకులు కనకరాజ్‌గౌడ్, శ్రీకాంత్ యాదవ్, విశ్వనాథ్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ సభను విజయవంతం చేద్దాం'



నవతెలంగాణ-కీసర

సెప్టెంబర్ 17న తుక్కుగూడలో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న విజయభేరి సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని నాగారం మున్సిపల్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు గండి ఓం ప్రకాష్‌గౌడ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ..ప్రత్యేక రాష్ట్రం వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని ఆశించిన యువత తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో మోసానికే గురయ్యారే తప్పా ఏ ఒక్కరికీ ఉద్యోగం ఇవ్వలేదన్నారు. విజయభేరి సభకు వస్తున్న సోనియాగాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు తెలంగాణలో కాంగ్రెస్ బలం చూపించాలన్నారు.

సమిష్టి కృషితోనే ఆర్టీసీకి ఉజ్వల భవిష్యత్



ఆర్టీసీ గ్రేటర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-బోడుప్పల్

ప్రతీ ఉద్యోగి కష్టపడి పని చేసినప్పుడే ఆర్టీసీ సంస్థకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆర్టీసీ గ్రేటర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. వెంకటేశ్వర్లు తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోను బుధవారం రాత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. బస్సుల పరిశుభ్రత, వాషింగ్, స్వీపింగ్ పనితీరును పరిశీలించారు. ఆర్టీసీ ప్రగతి బాటలో పయనించాలంటే ప్రతీ ఉద్యోగి ప్రయాణికుల మన్ననలను పొందాలని సూచించారు. డిపో నుంచి బస్సు బయలుదేరే ముందు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రయాణికులను మర్యాదతో ఆహ్వానించి నిర్దేశిత సమయంలో గమ్యం చేరేలా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఆర్టీసీ అభివృద్ధి చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, ఎండీ సజ్జనారు వల్లనే సాధ్యమైందన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంతో ఉద్యోగుల సమస్యలు తీరనున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా టార్గెట్‌కు మించి ఆదాయం తీసుకొచ్చిన కృష్ణ అనే కండక్టర్‌కు నగదు బహుమతిని అందజేసి అభినందించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ కే. కవిత, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఆనందరావు, అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్) సాయి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ సూపరిండెంట్ (పర్సనల్) సత్యన్, డిప్యూటీ సూపరిండెంట్ (ఫైనాన్స్) అశోక్ కుమార్, సిబ్బంది కుబేరుడు, వేణుగోపాల్, సాయికిరణ్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

వంశరాజుల సంక్షేమానికి కృషి చేస్తా : బండారి



నవతెలంగాణ-కాప్రా

వంశ రాజుల సంక్షేమానికి కృషి చేస్తానని బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. రామంతాపూర్ వంశ రాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, వంశరాజ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంశరాజ్ మల్లేశ్, రామంతపూర్ వంశరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిటికల కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి పాయసం గోపాల్ , సభ్యులు బాలస్వామి తిరుపతయ్య నరసింహ, కృష్ణ వెంకటయ్య, చందు, శ్రీనివాస్, ముత్తయ్య ,కాశయ్య, రేణయ్య తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ సేవలు కీలకం

- డాక్టర్. భాస్కర్ రావు
- కిమ్స్ హాస్పిటల్‌లో గ్రాడ్యుయేషన్
- ముఖ్య అతిథిగా శాస్త్రవేత్త వెల్మురగన్



నవతెలంగాన-సిటీబ్యూరో

వైద్య విభాగంలో నర్సింగ్ సేవలు చాలా కీలకమని కిమ్స్ గ్రూప్స్ హాస్పిటల్స్ ఛైర్మన్, ఎండి బి.భాస్కర్‌రావు అన్నారు. గురువారం కిమ్స్ హాస్పిటల్ ఏర్పాటు చేసిన 14వ బ్యాచ్ గ్రాడ్యుయేషన్ కు ఆయన విశిష్ఠ అతిథిగా పాల్గొని మాట్లాడారు. రోగి హాస్పిటల్‌కి వచ్చినప్పుడు కోలుకోవడానికి వైద్యం చేస్తారు. అయితే వారు కోలుకోవడానికి అనేక రకాలైన సేవలను మాత్రం నర్సింగ్ సిబ్బంది మాత్రమే చేస్తారని వ్యాఖ్యానించారు. డాక్టర్‌తో పాటు నర్సింగ్ సేవలు వైద్యంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. 14వ బ్యాచ్‌లో విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థినిలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న శాస్త్రవేత వెల్మురగన్ మాట్లాడుతూ వైద్య వృత్తి చాలా గొప్పది. అందులో నర్సింగ్ సేవలు చేయడానికి గొప్ప మనసు కావాలి. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థినిలు నర్సింగ్ విద్యలో మెలుకువలు నేర్చుకొని ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారని అన్నారు. కిమ్స్ విజయవంతంగా 14 బ్యాచ్‌లు పూర్తి కావడం గర్వించదగిన విషయమని వ్యాఖ్యానించారు. అలాగే 18వ బ్యాచ్ ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్స్ సీఇఓ డా.అభినయ్, ప్రొఫెసర్ మణిమాలా రావు, కిమ్స్ డిఎంఈ పి. రాజగోపాల్, కిమ్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ డా. హరిణి చేబ్రోలు, కిమ్స్ మెడికల్ డైరెక్టర్ డా.సంబిత్ సాహు, సీఓఓ భరత్ కాంత్ రెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ ఎస్. షీలా, కళాశాల సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ దినోత్సవ వేడుకలు



నవతెలంగాన-సిటీబ్యూరో

మల్కాజిగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళా శాలో గురువారం హిందీ అధ్యాపకులు డాక్టర్. గోపి ఆధ్వర్యంలో హిందీ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం గోపి మాట్లాడుతూ హిందీ భాష గొప్పతనాన్ని తెలిపారు. హిందీ మాట్లాడేవారి సంఖ్య విశ్వభరితంగా రోజురోజుకు పెరుగుతుందన్నారు. దేశ భాషగా హిందీ ఔన్నత్యాన్ని గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితోపాటు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాక్స్ డ్రైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లోని బ్యాంక్ కాలనీలో ఒక కోటి 20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పనులను కార్పొరేటర్ బన్నాల గీత జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. బ్యాంక్ కాలనీ నుండి జహీర్ నగర్ వరకు నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్‌తో బీరప్ప గడ్డ నుంచి వచ్చే వర్షం నీటి నుంచి ఉపశమనం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఈ రాజ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్, ఎద్దుల కొండల్ రెడ్డి, రామాంజనేయులు, ముద్దం శ్రీనివాస్ యాదవ్, సరిత, శైనాజ్, బాలు, శ్యామ్ తదితరలు పాల్గొన్నారు.

వినాయక చవితి ఏర్పాట్లపై సమావేశం



నవతెలంగాణ-కాప్రా

కాప్రా మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో వినాయక చవితి ఏర్పాట్లపై మున్సిపల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుందారెడ్డి ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బేతీ సుభాష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ముకుందారెడ్డిలు మాట్లాడుతూ.. అధికారులు ప్రజలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భాగ్యనగర్ ఉత్సవ కమిటీ సభ్యులు సూచించిన విషయాలను పరిగణలోకి తీసుకొని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ పావనీమణిపాల్ రెడ్డి, కుషాయిగూడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం, జలమండలి, శానిటేషన్, ఎలక్ట్రికల్, హార్టికల్చర్, ఎంటమాలజీ, పోలీస్, ట్రాఫిక్ అధికారులు, భాగ్యనగర్ ఉత్సవ కమిటీ సభ్యులు, రేవల్లి రాజు చల్ల ప్రభాకర్, శివరామకృష్ణ, కమల్, బీఆర్ఎస్ నాయకులు సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి,సతీష్‌రెడ్డి, పాండు, ప్రసాద్‌గౌడ్, గిరిబాబు, కుమారస్వామి, రాజు, బాలనర్సింహ పాల్గొన్నారు.

'సమగ్ర శిక్ష అభియాన్' ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో సమగ్ర శిక్ష అభియాన్‌లో పని చేస్తున్న ఉద్యోగస్తులందరినీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. విద్యాశాఖలో సమగ్ర శిక్ష అభియాన్‌లో కాంట్రాక్టు ఉద్యోగులుగా పని చేస్తున్న ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించకపోతే ఉద్యోగులతో కలిసి ప్రగతి భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు ప్రజా పార్టీ అండగా ఉంటుందన్నారు.

గ్రంథాలయాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతా



- గ్రంథాలయ చైర్మెన్ దర్గా దయాకర్‌రెడ్డి

నవతెలంగాణ-ఘట్కేసర్

మేడ్చల్ జిల్లాలోని గ్రంథాలయ కార్యాలయాలను కార్పొరేట్ కార్యాలయాలుగా అభివృద్ధి చేస్తానని మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ దర్గా దయాకర్‌రెడ్డి అన్నారు. ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ గ్రంథాలయానికి రూ.50లక్షలతో చేపట్టిన ఆధునీకరణ పనులను గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. మేడ్చల్ జిల్లాలోని అన్ని గ్రంథాలయాలను కార్పొరేట్ కార్యాలయాలుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. అలియాబాద్ గ్రంథాలయానికి రూ.53లక్షలు, తూంకుంట గ్రంథాలయానికి కోటి, కీసర గ్రంథాలయానికి కోటీ.పదిలక్షలు, షామీర్‌పేట్ గ్రంథాలయానికి రూ.30లక్షలు, మేడ్చల్లో గ్రంథాలయానికి రూ.70లక్షలు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. అంతేకాకుండా ఘట్కేసర్ గ్రంథాలయంలో కంప్యూటర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వికలాంగులకు ఓటు వినియోగంపై అవగహన సదస్సు



నవతెలంగాణ-జవహర్‌నగర్

వికలాంగులకు ఓటు హక్కు వినియోగంపై జవహర్ నగర్‌లోని డ్వాక్రా భవన్‌లో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్క వికలాంగుడు ఓటు వినియోగించుకోవాలని కోరారు. అందుకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేశామన్నారు. 18ఏండ్లు నిండిన ప్రతి ఒక్క ఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాని సూచించారు. వికలాంగులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ అధికారి యాదయ్య, జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డీఈ మాధవాచారి, తెలంగాణ వికలాంగుల రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గాప్రసాద్, అంగన్వాడీ సూపర్‌వైజర్ ధనలక్ష్మి, మెడ శీను, ప్రియాంక, శోభ, ధనరాజ్ తదితులున్నారు.

మునీరాబాద్‌కు ఉత్తమ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ అవార్డు



అవార్డు అందుకుంటున్న సర్పంచ్ గణేష్

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని మునీరాబాద్ గ్రామానికి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్-2023 అవార్డు రావడం సంతోషంగా ఉందని సర్పంచ్ గణేష్ నేత చిట్టిమిల్ల అన్నారు. గురువారం నగరంలోని రాజేంద్రనగర్ టీఎస్ ఐఆర్‌డీ శిక్షణ కేంద్రంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్, సుల్తానీయా చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా గణేష్ నేత మాట్లాడు తూ.. గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజల సహకారంతో అవార్డు సాధ్యమైం దన్నారు. జిల్లా, మండల, పంచాయతీ అధికారుల పర్యవేక్షణలో వారి సలహాలు, సూచనలతో గ్రామాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డైరెక్టర్ హన్మంత్ రావు, జిల్లా పరిషత్ సీఈవో దేవ సహాయం, డీఆర్‌డీవో పద్మజారాణి, డీపీవో రమణామూర్తి, ఎంపీడీవో పద్మావతి, ఎంపీవో రవి నాయక్, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, ఎస్‌బీఎమ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రధాన లక్ష్యం

- ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని తన నివాసం వద్ద కార్యాలయంలో కలిశారు. రోడ్డు, డ్రయినేజీ, మంచి నీటి పైపు లైన్లు, కరెంటు స్తంభాలు, మంచి నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ...ఎమ్మెల్యేకి పలు సమస్యలపై వినతి పత్రాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



దుండిగల్ మున్సిపాల్టీ మల్లంపెట్ 26వ వార్డు కేపీఆర్ వ్యాలీ 10వ రోడ్డులో గురువారం రూ.28 లక్షలతో వ్యయంతో నూతన సి.సి.రోడ్డు నిర్మాణ పనులకు ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తానన్నారు. మంజూరైన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకువస్తానని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య, సంగొల్ల తిరుమలేష్, సుంకరి శ్యామ్ రావు, కాలనీ ప్రెసిడెంట్ చంద్ర శేఖర్ , కాలనీ సభ్యులు లక్ష్మా రెడ్డి, ధర్మా రావు, శ్రీనాథ్, శ్రీధర్, నాగేశ్వర కాలనీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్

ప్రజలను తప్పుదారి పట్టిస్తున్న ప్రభుత్వం

- సీఐటీయూ జిల్లా కోశాధికారి ఉన్ని కృష్ణాన్

నవతెలంగాన-సిటీబ్యూరో

అంగన్వాడి ఉద్యోగుల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్న అధికారుల చర్యలను నిరసిస్తూ అల్వాల్ సీడీపీఓ కార్యాలయం(యప్రల్)ముందు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయు, ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కోశాధికారి .కెఉన్నికృష్ణాన్ మాట్లాడుతూ అంగన్వాడీలకు తీపి కబురు అంటూ మంత్రి సత్యవతి రాథోడ్ గతంలోనే ఒప్పుకున్న హామీలు ఇప్పుడు జీవోలు ఇచ్చి ఏదో చేశామని ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారన్నారు. అంగన్వాడీలను అప్ గ్రేడ్ చేశామని, మినీ అంగన్వాడీలను మేన్ అంగన్వాడీలుగా చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం, ఇది ఆల్రెడీ ఇంతకు ముందే చేసినవే కదా అన్నారు. సమ్మె తర్వాత తాము ప్రభుత్వం ముందు ఉంచిన డిమాండ్లు ఒకటి కూడా కొత్తది నెరవేర్చారా అని ప్రశ్నించారు. అంగన్వాడి సెంటర్లలో మౌలిక వసతులు అంటే విద్యుత్ సౌకర్యం, బాత్రూం సౌకర్యం, పక్క భవనం కావాలని తమ డిమాండులో పెట్టామని, దీనివలన సెంటర్కు వచ్చే బాలింతలు, గర్భిణీలు, పిల్లలకు మేలు జరుగుతుందనే విషయం ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నామన్నారు. పేద ప్రజలకు మేలు చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి చూయించదా..? ప్రశ్నించారు. రాష్ట్రాల హామీలు నెరవేర్చాం కేంద్రం ఇవ్వవలసి ఉంది అని మంత్రి చెబుతున్నారు కానీ తమ డిమాండ్లన్నీ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అనే విషయాన్ని ప్రజలు గమనించాలనీ, కన్ఫ్యూజ్ చేయడానికి మంత్రి ఇలా మాట్లాడుతున్నారని విమర్శించారు. దేశంలో అన్నిట్లో మనమే



ప్రథమ స్థానంలో ఉన్నాం అని చెప్పుకునే ప్రభుత్వం పక్క రాష్ట్రంలో ఇచ్చినట్లుగా వేతనాలు ఇవ్వమని కోరుతున్నామని, వేతనాలు తక్కువగా ఉన్నాయని, పెంచుతామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తమ సేవలను పూర్తిగా అంగన్వాడీ పనులకు ఉపయోగించి అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి ప్రోత్సహించాల్సింది పోయి, తమకు, ఐసిడిఎస్ కు సంబంధం లేని పనులు చెప్పి అంగన్వాడి స్కూల్ లను గాలికి వదిలి వేస్తున్నారనీ అన్నారు. ఇలాంటి డిమాండ్లు కోరడం అన్యాయం ఎలా అవుతుందో, ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంటాయనే విషయాన్ని ప్రజాప్రతినిధులు, ప్రజలు గమనించాలని కోరారు. తమ డిమాండ్లన్నీ తీర్చే వరకు సమ్మె విరమించేది లేదనీ తేల్చి చెప్పారు. అంగన్వాడీ యూనియన్ సీఐటీయూ, ఏ ఐ టి యూసీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శులు బి. శోభారాణి, ప్యారి జాన్ మాట్లాడుతూ 40 సంవత్సరాలకు పైగా అంగన్వాడీ కేంద్రాలలో పని చేస్తున్న టీచర్స్, హెల్పర్స్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. పని భారాన్ని పెంచుతూ, సంబంధం లేని పనులను కూడా అప్పగిస్తున్నదని అన్నారు.కనీస వేతనం, ఈ ఎస్ ఐ, పి ఏఫ్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని పదే పదే ప్రభుత్వాన్ని కోరుతూ అనేక సార్లు వినతిపత్రాలు ఇచ్చినా, దశల వారీ ఆందోళనలు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పశ్చిమ బెంగాల్,అస్సాం, కర్ణాటక రాష్ట్రాలలో పై సౌకర్యాలు అమలు చేస్తున్నారని అన్నారు. గుజరాత్ రాష్ట్రం లో సుప్రీం కోర్టు చెప్పినట్లు గ్రాట్యుటీ చట్టం అమలు జరుగుతున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పై రాష్ట్రాలలో అమలు జరుగుతున్న ఏ సౌకర్యాలు తెలంగాణలో అమలు చేయడం లేదని అన్నారు. అంగన్వాడి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పది రోజుల క్రితం అంగ న్వాడీ యునియన్లతో జరిగిన సమావేశంలో ఇచ్చిన హామీలకు భిన్నంగా ప్రకటనలను చేశారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అంగన్వాడీ వర్కర్ పేరుని టీచర్‌గా మార్పు చేశారని, కానీ అంగ న్వాడీ జీవితాల్లో ఏ మార్పు రాలేదని అన్నారు. తమిళనా డు,పాండిచ్చేరి, అస్సాం, కర్ణాటక రాష్ట్రాలలో అంగన్వాడీలని ప్రభు త్వ ఉద్యోగులుగా గుర్తించి,హెల్త్ కార్డ్‌లను ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షు రాలు పి.శివరాణి, అంజమ్మ, భాగ్యరేఖ, ఆశలతో బాలమణి భాగ్య అనురాధ మంజుల అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

హమాలి కార్మికులకు అడ్డా స్థలం కేటాయించాలి



- ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు ఉమా మహేష్, కీలుకాని లక్ష్మణ్
- ఎమ్మెల్యే వివేకానంద్ ఇంటి ముందు హమాలి కార్మికుల బైఠాయింపు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో షాపూర్ నగర్ మెయిన్ రోడ్డు పక్కన గత 30 సంవత్సరాలుగా అడ్డాను ఏర్పరచుకొని జీడిమెట్ల, పారిశ్రామిక ప్రాంతంలో లోడింగ్ అన్లోడింగ్ హమాలి పనులు నిర్వహిస్తున్న 400 మంది కార్మికులకు శాశ్వత అడ్డా కేటాయించాలని ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు ఉమా మహేష్, కీలుకాని లక్ష్మణ్ అన్నారు. శాశ్వత అడ్డా లేనందు వల్ల కనీస సౌకర్యాలు మూత్రశాలలు, మరుగుదొడ్లు, స్నానాల గదులు లేకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నరని తెలిపారు. గురువారం హమాలి కార్మికులు దండమూడి ఎంక్లేవ్‌లోని ఎమ్మెల్యే వివేకానంద్ ఇంటి ముందు బైఠాయించారు. నాలుగు సంవత్సరాల క్రితం శాసనసభ్యులు వివేకానందని కలిసి హమాలీ అడ్డాకు స్థలం కేటాయించి హమాలీ భవన్ నిర్మించాలని హమాలీల యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత మంత్రి మల్లారెడ్డి దృష్టికి కూడా తీసుకు వెళ్లారని... వెంటనే మంత్రి స్పందించి హమాలీలకు జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో పర్మినెంట్ స్థలం కేటాయిస్తామని వారి సొంత డబ్బులతో హమాలీ భవన్ నిర్మిస్తానని హామీ ఇచ్చారన్నారు. హామీ ఇచ్చి, నాలుగు సంవత్స రాలు అయినా ఇంతవరకు కార్యరూపం దాల్చని పక్షంలో ఇప్పటికైనా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యేకి వినతిపత్రం ఇవ్వగా వచ్చే వారంలోగా కచ్చితంగా స్థలం కేటాయించేలా పనులు చేస్తానని హామీ ఇవ్వడంతో కార్మికులు ఆందోళన విరమించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ ఆందోళనలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు స్వామి, సీఐటీయూ నాయకులు దేవదానం, ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు రాము,శ్రీనివాస్, మలారెడ్డి కరుణాకర్ అంజన్న, సత్తిరెడ్డిలతో పాటు సుమారు 200 మంది పాల్గొన్నారు.

మైలురాయి దాటిన నారాయణ మల్టి స్పెషాలిటీ హాస్పిటల్



నవతెలంగాన-సిటీబ్యూరో

ప్రపంచ స్థాయి అత్యుత్తమ ఆరోగ్య సేవలను అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతూ మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హస్పటల్ చరిత్రలో మరో మైలు రాయిని దాటింది. ఉత్తర హైదరాబాదులో మొట్ట మొదటి లైవ్ డోర్ కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్‌తో రోగికి పునర్జన్మను ఇచ్చింది. నిపుణులైన డాక్టర్స్ బృందం అంకితభావంతో మూత్రపిండ మార్పిడి, శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి చేసారు. బైరంపేట్‌కు చెందిన నవీన్ కుమార్‌కి రెండు కిడ్నీలు చెడిపోకుండా భార్య నీరజ డోర్‌గా ముందుకు రావడంతో డాక్టర్స్ బృందం నవీన్ కుమార్‌కు విజయవంతంగా డోర్ కిడ్నీని అమర్‌కు మార్చారు. ఈ ఆపరేషన్ విజయవంతమైన సందర్భంగా హాస్పటల్ యాజమాన్యం మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. 'మా హాస్పటల్‌లో సంక్లిష్టమైన శస్త్ర చికిత్సలు అంకితభావంతో చేసే డాక్టర్స్ ఉన్నారని లివర్స్, కిడ్నీలను విజయవంతంగా మార్పిడి చేసి ప్రాణాలను కాపాడే విధంగా ముందుకు వెల్తున్నామని హాస్పటల్ యాజమాన్యం తెలిపింది. యాక్సిడెంట్ కేసుల్లో అవయవ దానాలు చేసే విధంగా అవగాహన పెంచడంలో మల్లారెడ్డి హాస్పటల్ చేస్తున్న కృషి అభినందనీయమని, జీవులను కాడవర్ ట్రాన్స్ ప్లాంటేషన్ ప్రోగ్రాం ఇన్‌చార్జ్ డాక్టర్ స్వర్ణ లత అన్నారు. ఈ అవయవట్రాన్స్ ప్లాంటేషన్‌తో హాస్పటల్ విజయపరంపరల జాబితాలో చేరిందని యాజమాన్యం తెలిపింది.

అన్నదానం చేయడం అభినందనీయం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అన్ని దానాల్లోకెల్లా అన్నదానమే మిన్న అని శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రతినెల అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమాన్ని చేయడం అభినందనీయమని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్య గాంధీనగర్ అధ్యక్షులు, పారిశ్రామికవేత్త, లయన్ డాక్టర్.చిల్లా రాజశేఖర్ రెడ్డిలు అన్నారు. గురువారం అమావాస్య పురస్కరించుకుని శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డినగర్ డివిజన్, పంచశీల కాలనీలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిన శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలని అందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఉత్సవ కమిటీ చైర్మెన్ మోతే రాజేశ్వర్, అధ్యక్షులు జింకల వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ సామాజిక సేవే లక్ష్యంగా గత కొన్నేండ్ల క్రితం శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ సంస్థను స్థాపించి పేదలకు, పేద విద్యార్థులకు, పేద కార్మికులకు, కర్షకులకు, తోచినంతలో కమిటీ నేతృత్వంలో తమ వంతు పలు విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి పారిశ్రామికవేత్త వాకిటి రామిరెడ్డి, చెన్నారెడ్డి నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్పనా రెడ్డి, కమిటీ సభ్యులు భాషయ్య, సూర్యనారాయణ, రాములు, సంజీవ్ కుమార్, కండేరావు, స్థానికులు పాల్గొన్నారు.

మేయర్‌కు వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్



నవతెలంగాణ-బాలానగర్

ఫతేనగర్ ఫ్లైఓవర్ బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని మేయర్‌కు వినతి పత్రం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అదంజేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బాలానగర్‌లో ట్రాఫిక్ ఇబ్బందులపై దృష్టి సారించిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక చొరవ చూపించి ఫ్లైఓవర్ నిర్మించేందుకు ప్రభుత్వాన్ని ఒప్పించి బాలానగర్, ఫతేనగర్‌లో నెలకొన్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపారని తెలిపారు. దశాబ్దాల కాలం నుంచి ఎన్నో ప్రభుత్వాలు వచ్చిపోయాయని ఏ ప్రభుత్వం కూడా ఫతేనగర్ ఫ్లైఓవర్ విస్తరణ పనులు, నెలకొన్న ట్రాఫిక్ ఇబ్బందులను నివారించడానికి ముందుకు రాకపోవడం గమనార్హమన్నారు. ఎట్టకేలకు స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఈ సమస్యను కూడా మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి ఫ్లైఓవర్ విస్తరణ పనులకు ఆమోదానికి ఒప్పించారని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడిన తరువాత నిర్మాణ పనులు చేపట్టడానికై దుకాణాల సముదాయాల్లో వ్యాపారాలు చేస్తున్నవారి స్థానికుల నివాసాలకు నోటీసులు ఇచ్చారని తెలిపారు. ఆ నోటీసులో భవన యాజమానుల స్థలంలో పాత రికార్డ్ ప్రకారం రోడ్డు ఉందని, నోటీసులు ఇవ్వడంతో వారి అనుమానాలను మేయర్ వద్ద కార్పొరేటర్ చర్చించి క్షుణ్ణంగా వివరించగా, సమస్యపై సానుకూలంగా స్పందించిన మేయర్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

జీడీ శ్రీనివాస్ సేవలు మారువలేనివి



- ఆయన మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నందికంటి శ్రీధర్

నవతెలంగాణ-మల్కాజిగిరి

కాంగ్రెస్ సీనియర్ నేత అమరుడు జీడీ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మారువలేనివాని, ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని, ఆయన ఆశయాలు కొనసాగించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళ్ళు అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందికంటి శ్రీదర్ అన్నారు. గురువారం మల్కాజిగిరి గాంధీ పార్క్‌లో దిగవంత కాంగ్రెస్ నేత జీడీ శ్రీనివాస్ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పులామాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీనన్న పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయం ఆయన మరణం పార్టీకి తీరని నష్టం ముఖ్యంగా ఆ కుటుంబానికి తీరని లోటు, ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు వాసవోని శ్రీనివాస్ గౌడ్, మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ , మండల రాధాకృష్ణ, పిట్టల శ్రీనివాస్, ఉమేష్ సింగ్, గుత్తి రామచందర్, వినోద్ యాదవ్, సానాది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రానికి శెట్టిబలిజ సంఘం చేయూత అభినందనీయం



- రాష్ట్ర నాయకులు గుత్తుల మీరాకుమార్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అంగన్వాడి కేంద్రాలలో చదివే చిన్నారులకు సేవలందించాలనే లక్ష్యంతో రంగారెడ్డి నగర్ ప్రాంత శెట్టిబలిజ సంక్షేమ సంఘం సభ్యులు చేయూతనందించడం అభినందనీయమని శెట్టిబలిజ సంఘం రాష్ట్ర నాయకులు గుత్తుల మీరాకుమార్ అన్నారు. గురువారం రంగారెడ్డి నగర్ డివిజన్ స్థానిక శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో రంగారెడ్డి నగర్ ప్రాంతంలోని అంగన్వాడీ కేంద్రం 1 లో చిన్నారుల సౌకర్యార్థం కుర్చీలను ఆయన చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత శెట్టిబలిజ సంఘ సభ్యులు సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలని అందుకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కన్వీనర్ వాసంశెట్టి, దుర్గాప్రసాద్, సలహాదారులు చలపతిరావు, ఇల్ల రాంబాబు, అధ్యక్షులు దొమ్మేటి సూర్య ప్రకాష్ , ప్రధాన కార్యదర్శి విత్తనాల భాస్కర రావు, కోశాధికారి వాసంశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన యాదవ సంఘం కమిటీ సభ్యులు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాల్టీ పరిధిలోని నూతనంగా ఏర్పడిన యాదవ సంఘం కమిటీ సభ్యులు గురువారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని వారి నివాసం వద్ద కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... యాదవులంత సంఘటితంగా ఉండాలని, ప్రభుత్వ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. సంఘ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. తమకు ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోపాల్ యాదవ్, ఉపాధ్యక్షుడు సన్న రాజు యాదవ్, ప్యాక్స్ డైరెక్టర్లు శ్రీనివాస్ యాదవ్, కృష్ణ యాదవ్, మధుసూదన్, సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దంత సంరక్షణ పై విద్యార్థులకు అవగాహన



- మాక్స్ కేర్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మల్కాజిగిరి ఆధ్వర్యంలో నిర్వహణ

నవతెలంగాణ-మల్కాజిగిరి

విద్యార్థుల కోసం డెంటల్ అవేర్‌నెస్ అండ్ చెకప్ క్యాంప్‌ను లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మల్కాజిగిరి మాక్స్‌కేర్ డెంటల్ క్లినిక్ వారు గురువారం మల్కాజిగిరిలోని న్యూ లిల్లీ మోడల్ హైస్కూల్, లో నిర్వహించారు. జ్యోతి నగర్‌లో పాఠశాల పిల్లల కోసం మెగా ఉచిత డెంటల్ చెక్ అప్ అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ గౌతమ్ నగర్ కూడా ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఈ శిబిరాన్ని తార్నాకలోని మాక్స్‌కేర్ డెంటల్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అలియా అఫ్రీన్ నేతృత్వంలో నిర్వహించారు. 300 మందికి పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను తనిఖీ చేసి వారి దంత అవసరాలపై సలహా ఇచ్చారు. పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మల్కాజిగిరి అధ్యక్షుడు లయన్ దొంతి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం క్లబ్ చేస్తున్న సేవలను వివరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన లయన్ జి. మనోహర్‌రెడ్డి చెకప్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు విద్యార్థులను ఉద్దేశించి హైదరాబాద్‌లోని పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మెన్ లయన్ షకీల్ అహ్మద్ మాట్లాడుతూ మంచి వ్యక్తిగత సంభాషణ, ఆత్మవిశ్వాసం కోసం దంత పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. లయన్ పబ్బా రవీంద్రనాథ్ గుప్తా, గత జిల్లా గవర్నర్‌బీ లయన్ సాంబశివరావు, కార్యదర్శిబీ లయన్ శ్రీనివాస్ గుప్తాబీ సింహం రాములు బీ లయన్ పబ్బా అభిజీత్ గుప్తా పాల్గొన్నారు. న్యూ లిల్లీ మోడల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ లయన్ సయీద్ అహ్మద్ వైద్యులు, లయన్స్ క్లబ్‌ల సభ్యుల బృందానికి స్వాగతం పలికారు. విద్యార్థి సంఘం కోసం వారు చేస్తున్న సేవలను అభినందించారు.



పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి



- జాతీయ దళిత సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బూదాల బాబూరావు

నవతెలంగాణ-బాలానగర్

కేంద్ర ప్రభుత్వం అత్యవసరంగా జరుపుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి , ఆమోదించాలని జాతీయ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బూదాల బాబూరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించకపోతే బీజేపీ మాదిగల ద్రోహిగా మిగిలిపోతుందన్నారు. సీడబ్ల్యూసీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ పార్టీ తీర్మాన చేయాలన్నారు. ముప్పై ఏండ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం కాంగ్రెస్, బీజేపీ నేతలు హామీలివ్వడం తప్ప కార్యాచరణ చేపట్టడం లేదన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నరేంద్రమోడీ 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని తిరుపతి నిండు సభలో హామీఇచ్చారని, కేంద్రంలో అధికారంలోకి వచ్చి తొమ్మిదేండ్లు గడచినా ఇప్పటి వరకు చేయకుండా మందకృష్ణను మోసం చేస్తున్నారని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీని నమ్మే స్థితిలో లేరన్నారు. మరోవైపు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చారని, ముందుగా ఏపార్టీ ఎస్సీ వర్గీకరణ చేస్తుందో వారికి జాతీయ దళిత సంక్షేమ సంఘం మద్దతు ఇస్తుందని బాబూరావు తెలిపారు.



ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు.

నవతెలంగాణ-దుండిగల్



ప్రగతి భవన్‌లో హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ఆవిష్కరించిన ఐటీ, పురపాలక శాఖమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మెన్ బి. వినోద్ , ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు. ఈ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ, మెట్రో పొలిటన్ కమిషనర్ అరవింద్ కుమార్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం | సెప్టెంబర్ 15, 2023 | www.navatelangana.com

పద్నాలుగేండ్లుగా అన్నదానం : జంపన ప్రతాప్



నవతెలంగాణ-కంటోన్మెంట్

అమావాస్యను పురస్కరి ంచుకొని న్యూ బోయినపల్లి బాపూ జీనగర్‌లో శ్రీదేవి నల్ల పోచమ్మ ఆలయంలో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమాన్ని ఆలయ ఛైర్మెన్ బోర్డు మాజీ ఉపా ధ్యక్షులు జంపన ప్రతాప్ హాజరై కార్యక్రమం ప్రారంభించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ గత పద్నా లుగేళ్లుగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి అమావాస్యకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు, ఈకార్యక్రమం దాతల సాయంతో విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ ముదిరాజ్, దుర్గయ్య, జాహంగీర్, శ్రీకాంత్, అజిత్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతీ యువకులకు శ్రీశక్తిస్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్



నవతెలంగాణ-బేగంపేట

రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సంద ర్భం గా గురువారం టీపీసీసీ సభ్యులు మర్రి ఆది త్య రెడ్డి ఆదేశాలతో డివిజన్ సీనియర్ నాయ కుల ఆధ్వర్యంలోమహిళలకు నిరుద్యోగ యు వతీ యువకులకు శ్రీ శక్తి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఎన్రోల్మెంట్ కార్యక్రమం రాంగోపాల్ పేట్ డివిజన్ పరిధిలోని రాణిగంజ వద్ద నిర్వహించారు. ఈ స్కిల్ డెవలప్మెంట్ ఎన్రోల్మెంట్ కార్యక్ర మంలో అధిక సంఖ్యలో మహిళలు యువత స్థానికులు పాల్గొని వారి పేరు నమోదు చేసుకున్నారు. త్వరలో ఈ కార్యక్రమాన్ని మర్రి ఆదిత్య రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు త్రికాల మనోజ్ కుమార్, చందు, చక్రం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నవరాత్రులపై అధికారులతో సమీక్ష

- పాల్గొన్న గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం తార్నాకలోని క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికా రులు, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతెశోభన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా డిప్యూటీ మేయర్ అధికా రులతో మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద తగిన ఏర్పా ట్లు చేయాలని, రహదారుల మీద చెట్ల కొమ్మలు తొల గించాలని, రోడ్ల గుంతలను మర మ్మతులు చేయాలని, మండపాల వద్ద శానిటేషన్ పనులను, డ్రయినేజ్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు మండపాల వద్ద ఎటువంటి ప్రమాదం జరగ కుండా తగ్గిన జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పి ంచాలన్నారు, జీహెచ్ఎంసీ పరిధిలో ఏర్పాటు చేసిన తాత్కాలిక కొలనులలో గణేష్ ప్రతిమ లను నిమజ్జనం చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని భక్తులకు తగిన ఏర్పాట్లు చేయాలని ఎప్పటి కప్పుడు నిమజ్జన వ్యర్థాలను తొలగిస్తూ శానిటేషన్ చేయాలని అధికారులను డిప్యూటీ మేయర్ ఆదేశించారు.

నేడు రెండో విడుత 'డబుల్' ఇండ్ల పంపిణీ

- ముమ్మర ఏర్పాట్లు చేసిన అధికారులు
- 13,300 ఇండ్ల పంపిణీకి లబ్దిదారుల ఎంపిక
- మంత్రులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ఆన్‌లైన్ డ్రా
- 21న మంత్రి కేటీఆర్, మంత్రుల చేతుల మీదుగా అందజేసే కార్యక్రమం



నవతెలంగాణ-సిటీబ్యూరో

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు 2వ విడత పంపిణీకి సంబం ధించి అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేశారు. 2వ విడతలో 13,300 ఇండ్ల పంపిణీకి సంబంధించి లబ్దిదారుల ఎంపిక మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరుగనుంది. లబ్దిదారులను ఎంతో పార దర్శకంగా ఎన్ఐసీ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ర్యాండమైజెషన్ పద్ధతిలో ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో ఆన్‌లైన్ డ్రా నిర్వహించి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలకు చెందిన లబ్దిదారులను ఎంపిక చేయనున్నారు. ఈ డ్రా కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, మం త్రులు మహమూద్ అలీ, హరీశ్‌రావు, సబిత ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, మహేందర్ రెడ్డి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతరెడ్డి,ఎంపీలు,ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ కమిషనర్, మూడు జిల్లాల కలెక్టర్‌లు పాల్గొను న్నారు.గత నెల24న మొదటి విడతలో 11,700 మంది లబ్దిదా రులను ఇదే పద్ధతిలో ఎంపిక చేయగా.. 2వ తేదీన 8 ప్రాంతా లలో ఇండ్లను మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ నెల 15వ తేదీన నిర్వహించే ఆన్‌లైన్ డ్రాలో ఎంపికైన లబ్దిదారులకు 21వ తేదీన మున్సిపల్ శాఖ మంత్రి, ఇతరమంత్రుల చేతుల మీదుగా ఇండ్లను పంపిణీ చేయనున్నారు.

డ్రై రన్ విజయవంతం

జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం జరగనున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపికకు జీహెచ్ఎంసీ పరిధిలోని మొత్తం 24 నియోజకవర్గాలకు ర్యాండమైజెషన్ ప్రక్రియకు సంబంధించిన డ్రై రన్ విజయవంతంగా నిర్వహించినట్టు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో జరిగిన డ్రై రన్ కార్యక్రమంలో ఎన్ఐసి వారు రూపొం దించిన సాఫ్ట్‌వేర్‌ను పరిశీలించి ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా రూపొందించారన్నారు. ఈ ర్యాండమైజెషన్ ప్రక్రియ ద్వారానే ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు ఎస్సీ, ఎస్టీ, విక లాంగులు, ఇతరులకు ఇండ్లు కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్, డీఆర్వో వెంకటాచారి, ఎన్ఐసి అధికారులు పాల్గొన్నారు.

నాలెడ్జ్ సిటీలో సాఫ్ట్‌వేర్ సంస్థను సందర్శించిన డచ్ దేశస్తులు



నవతెలంగాణ-బంజారాహిల్స్

నాలెడ్జ్ సిటీలోని గ్లిబియా, ప్లానన్ సంస్థలను నెదర్లాండ్స్ కాన్సుల్ జనరల్ (సౌత్ ఇండియా) ఈవాట్ డివైట్, ఇండస్ట్రియల్ పాలసీ టాప్ సెక్టార్స్ డైరెక్టర్ మార్టిన్ స్కిడ్స్ గురువారం సందర్శించారు. న్యూఢిల్లీలో తాజాగా జరిగిన జీ-20 సదస్సు అనంతరం వారు ఇక్కడికి విచ్చేసిన సందర్భంగా గ్లిబియా ప్రొడక్ట్ ఇంజనీరింగ్ కోమేక్ ఐటీ సాఫ్ట్‌వేర్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ భార్గవ్, డొమైన్ హెడ్ ఐజి రెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ అత్యాధునిక సదుపాయాలతో 16కంటే ఎక్కువ సంస్థలకు చెందిన ప్రతినిధులతో తీర్చిదిద్దబడిందని, విభిన్న రంగాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న తాము సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్ డెవలప్మెంట్ సంస్థలకు సాంకేతిక పురోగతితోపాటు కీలకమైన సాంకేతికను అందిస్తున్నామని ప్రతినిధులకు వివరించారు. భారత్-నెదర్లాండ్స్ మధ్య ఆలోచనలను పంచుకోవడంతోపాటు,ఆయారంగాల్లో అవసరమైన జ్ఞానాన్ని పెంచుకోవడం, సంస్కృతి సంప్రదాయ అవగాహనను పెంచుకోవడానికి ఈ పర్యటన అనుభ వాలు ఉపయోగపడుతుందని, గత 16 ఏళ్లుగా గ్లిబియా ప్రొడక్ట్ ఇంజనీరింగ్ సంస్థ సాఫ్ట్‌వేర్ ఉత్పత్తి అభివృద్ధి సంస్థల కోసం అవసరమైన ఉత్పత్తులను అందించడంతో పాటు నైపుణ్యాన్ని పెంచేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ పర్యటన అనంతరం నూతన ఆవి ష్కరణలు, సాఫ్ట్‌వేర్ ఎగుమతులు పెరుగుతాయని, దక్షిణ భారత దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో హైదరబాద్‌కు ప్రత్యేక స్థానం ఉందని, ఈ కారణం గానే డచ్‌సంస్థ ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి ఎంచుకున్నాయన్నారు.

జీహెచ్‌ఎంసీలో నకిలీ వేలిముద్రలు

- ఇద్దరు సూపర్‌వైజర్ల అరెస్టు



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీలో నకిలీ వేలిముద్రల స్కామ్‌లో ఇద్దరు సూపర్‌వైజర్లను పోలీసు లు అరెస్టు చేశారు. జీహెచ్ఎంసీలో మరో సారీ నకిలీ వేలి ముద్రల స్కామ్ వెలుగులోకి రావడంతో పోలీ సులు అన్నికోణాల్లో దర్యాప్తు చేపట్టారు. కాంట్రాక్టు ఉద్యోగులకు చెందిన 31నకిలీ వేలిముద్రలను సూపర్‌వైజర్లు తయారు చేశారని పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ క్రమంలో గోషామహల్ సర్కిల్ 14లో సూపర్‌వైజర్లుగా పనిచేస్తున్న ఏ. సాయినాథ్, నాగరాజులను అరెస్టు చేసినట్టు టాస్క్‌ఫోర్సు అదనపు డీసీపీ ఏ.వీ.ఆర్ నర్సింహారావు గురువారం తెలిపారు. విధులకు గైర్హాజరు అయిన ఉద్యోగుల పేరుతో సూపర్‌వైజర్లు నకిలీ వేలిముద్రల ద్వారా నగదు కాజేస్తున్నారని తెలిపారు. పరారీలో ఉన్న మరో సూపర్‌వైజర్ వీ.విజయ్ కుమార్ కోసం గాలిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, ఎస్ఐలు సీ.వెంకటేష్, బీ.ఆరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఈడీ నోటీసులను..మోడీ నోటీసులు అనడం కవిత అధికార మదానికి నిదర్శనం

డా.వై.రాజ్ కుమార్ ఆగ్రహం



నవతెలంగాణ-హైదరాబాద్

నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన క్యాంపు కార్యాలయంలో మీడి యాతో మా ట్లాడుతూ ఈడీ నోటీసులను మోడీ నోటీసులు అనడం అధికార మదా నికి నిదర్శనమని బీజేపీ నగర కార్యవర్గ స భ్యులు డా.వై.రాజ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్వకుంట్ల కుటుంబానికి రాజ్యా ంగంపై, న్యాయస్థానాలపై, ప్రభుత్వం సంస్థలైన ఐటి, ఈడీ, సీబీఐపై చుల కనగా మాట్లాడడం పరిపాటి అయిందని, వాటిపై నోరు పారేసుకుంటే ఎంతటివారైనాకఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభు త్వాన్ని విజ్ఞప్తి చేశారు.

కొనసాగుతున్న కాంట్రాక్టు అధ్యాపకుల ఆందోళన



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం కాంట్రాక్టు అధ్యాప కులు రెగ్యులరైజ్ కోసం నిర్వ హిస్తున్న చాక్ అండ్‌పెన్ డౌన్ కార్యాక్రమం గురువారం నాటికి 10వ,రోజుకు చేరు కుందని కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ అధ్యక్షుడు డా.ధర్మతేజ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల బస్టాండ్ ఎదుట దీక్ష నిర్వహించి మానవహారంతో సత్తాచాటారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు అన్ని అర్హతలు ఉన్న తమను రెగ్యులరైజ్ చేయాలని, లేని యెడల ఉద్యోగులు, విద్యార్థులను కలు పుకుని ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. రాష్ట్ర వ్యా ప్తంగా అన్ని యూనివర్సిటీ ల్లో తమ ఉద్య మం ఉవ్వెత్తున జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డా.వేల్పుల, కుమా ర్, రేష్మారెడ్డి, సీమర్ల విజయేందర్ రెడ్డి, రామేశ్వర్ రావు, కృష్ణయ్య, స్రవంతి రెడ్డి, సత్యం, వెంకటేశ్వర్లు, సి.హెచ్. వెంకట్, రమేష్, కిరణ్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రీశైలం దేవస్థానం బోర్డు మెంబర్ విజయలక్ష్మికి ఘన సన్మానం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

శ్రీశైలం శ్రీభ్రమరాంబమల్లిఖార్జున స్వామి దేవస్థాన సభ్యురాలు మల్లుగల్ల విజయలక్ష్మిసుబ్బారాయుడును నాయీ బ్రాహ్మణ మహిళా నాయకురాలు ఎం అన సూయ, నాగమణిలు గురువారం పూల బొకే అందించి శాలువాతో ఘనంగా సన్మా నించారు.

తుక్కుగూడ విజయభేరి సభను వియవంతం చేయాలి

- మర్రి ఆదిత్య రెడ్డి



నవతెలంగాణ-బేగంపేట

తుక్కుగూడలో ఈనెల 17న జరగనున్న కాంగ్రెస్ విజయభేరి సభను విజయ వంతం చేయాలని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ మెంబర్ మర్రి ఆది త్యరెడ్డి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కోరారు. గురువారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ అధ్యక్షతన, సికింద్రాబాద్ పార్లమెంటరీ అబ్జ ర్వర్ రూబీ ఆర్ మనోహరన్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి ముఖ్య అతిధులుగా హాజరైన కాంగ్రెస్ విజయభేరి సభ సన్నద్ధతా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సోనియా గాంధీ వల్లే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిందని గుర్తు చేశారు. విజయభేరి సభకు విచ్చేస్తున్న సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేలకు ఘన స్వాగతం పలకాలని, సనత్ నగర్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున హాజరై సభ విజ యవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎన్.విఠల్ (టీపీసీసీ సెక్రటరీ), డాక్టర్ శివకు మార్ లాల్, శైలేష్‌గౌడ్, కృష్ణ యాదవ్, సత్యనారాయణ, నజీర్ (అడ్డు). వేద ప్రకాశ్ యాదవ్, కృష్ణ ముదిరాజ్, త్రికాల మనోజ్ కుమార్, చక్రం ప్రభాస్, రమేష్, చందు, శ్రీను సురేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు సకాలంలో చెల్లించని కాంట్రాక్టర్స్‌పై చర్యలు తీసుకోవాలి

- ఓయూ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు టి.మహేందర్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీలో ఔట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలు సకాలంలో చెల్లించాలని ఉస్మానియా యూని వర్సిటీ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్ యూనియన్ అధ్వర్యంలో లేడీస్ హాస్టల్ డైరెక్టర్ డా.కళ్యాణ్ లక్ష్మి దృష్టికి, రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకె ళ్లగా సానుకూలంగా స్పందించి సమయానికి జీతాలు ఇవ్వాలని, లేకుంటే కాంట్రాక్ట్ రద్దు చేస్తామని మందలిం చినట్లు యూనియన్ అధ్యక్షులు టి.మహేందర్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓయూలో లేడీస్ మెస్, హాస్టల్‌లలో దాదాపుగా 111 మంది ఉద్యోగులు సైబిక్సు వెంకటేశ్వర, శంకరన్ సంస్థ కాంట్రాక్టర్‌ల పరిధి లో పని చేస్తున్నారని, వీరికి దాదాపుగా 9 నెలల నుండి సమయానికి జీతాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు.ఈ నెల 14 తేదీ దాటిన నేటికీ జీతాలు పడలే దని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్‌లు వీరి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కాంట్రాక్టర్లతో మాట్లాడి సరైన సమ యంలో జీతాలు వచ్చే విధంగా చర్యలు తీసుకొవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జన రల్ సెక్రటరీ ఆర్.సీతారాం, ఉపాధ్యక్షులు అనసూయ, శ్యా మల, స్వప్న, నాయకులు, స్వప్నవాని, మల్లికార్జున, అనిత, సుజాత, కవిత, కృపమని, శంకర్ పాల్గొన్నారు.

శాంతిభద్రతలపై ఏసీపీకి వినతి



నవతెలంగాణ-ఓయూ

వినాయక చవిత సందర్భంగా గణేశ్ మండపాల వద్ద శాంతి భద్రతాలకు విఘాతం కలగకుండా చూడాలని చిలకలగూడా డివిజన్ ఏసీపీ జైపాల్‌రెడ్డి ని దళిత సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కలిసి వినతి పత్రం అందజే శారు.ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల వెంకటేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరు డుకృష్ణ, చాకలినాగేష్,పి.రవిశంకర్,పి.అనిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీలో పలువురు చేరిక



నవతెలంగాణ-బంజారాహిల్స్

జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్‌లో పలువురు బీజేపీ పార్టీకి చెందిన మహిళలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గురువారం ఎమ్మెల్యే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వారికి కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వా నించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరు తున్నట్లు తెలిపారు. కొంతమంది ఎమ్మెల్యేను ప్రశ్నిస్తున్న వారిలో కొందరు గత కొన్ని రోజులుగా కార్పొరేటర్ ఎమ్మెల్యే మధ్య సఖ్యత లేకపోవడం వలన అనేక కార్యకలాపాలు విడివిడిగా చేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో జూ బ్లీహిల్స్ డివిజన్ ఖైరతాబాద్ నియోజకవర్గానికి కీలకం అని ఈ ఓట్లు చీలితే గెలుపులో ప్రమో హం పడవచ్చని ఎమ్మె ల్యే వర్గం సన్నిహితులు చెబుతున్న సమాచారం. మరోపక్క మాజీ మంత్రి, సీఎల్పీ నేత పిజేఆర్ తనయ విజయరెడ్డి ప్రచారంలో దూసుకు పోతూ తన మార్కును నియోజక వర్గంలో ప్రత్యేకంగా చూపిస్తుంది. ఈ తరుణంలో ఎమ్మెల్యే ప్రభు త్వ పథకాలు ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ కార్యక్ర మాలపై ఆశలు పెట్టుకొని ముందుకు వెళుతున్న కొన్ని డివిజన్లో పరిధిలో ఆయనకు సొంత పార్టీ వారే మద్దతు ఇవ్వకపోవడం చర్చనీయాంశంగా మారింది.

నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

ఆల్ ఇండియా స్టూడెంట్స్



నవతెలంగాణ-బంజారాహిల్స్

విద్యారంగానికి చేటు తెచ్చే నూతన విద్యా విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఉస్మానియా యూనివ ర్సిటీ స్కాలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆజాద్ డిమాండ్ చేశారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్య కాషాయికరణలో భాగంగానే ఈ ఎన్ఎస్ఈపీ-20 20ని రూపొందించారని విమర్శించారు. డార్విన్ సిద్ధాం తాన్ని పక్కకు నెడుతూ అశాస్త్రీయమైన ఆస్ట్రాలజీ, పామిస్ట్రీ, న్యూ మ రాలజీ లాంటివి ప్రవేశపెడుతున్నారని ఆరోపిస్తు ఎన్సీఈ ఆర్టీ పుస్తకాలను సిలబస్సు మార్చడంతో పాటు గాంధీ, టిప్పు సుల్తాన్ లాంటి వారి చరిత్రను కానరాకుండా చేసే కుట్రలో భాగంలోనే ఈ పాలసీని తీసుకువచ్చార న్నారు. విద్యను కాషాయికరణ చేస్తూ విదేశీ విద్యార్థులకు మరిన్ని అవకాశాలు కల్పిస్తూ,స్వదేశీ వారికి విద్యకు ఇక్కడి విద్యా ర్థులను దూరం చేస్తున్నారని విమర్శించారు. దేశ వ్యాప్తంగా నూతన విద్యావిధానం రద్దు కోసం ఉద్యమాలు చేపడుతా మన్నారు. కేంద్ర నూతన విద్య విధానం వల్ల జరిగే నష్టాలను సమాజానికి అవగా హన కల్పించేందుకు నవంబర్ 18, 19 తేదీల్లో దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని విశ్వవిద్యాల యాల విద్యార్థులతో జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు ప్రకటిస్తూ పోస్టరిని ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో శాతవాహన యూనివర్సిటీ నుంచి మహేష్, ఓయు నిఖిల్,యాదగరి,పశ్చిమబెంగాల్, కేరళా, మహారాష్ట్ర, జార్ఖండ్, రాజస్థాన్ విద్యార్థి సంఘాల నాయకులు తథాగత్ రాయ్ చౌదరి, రేజాజ్ ఎం. సిద్దిక్ సంజీవ్ దుర్గం, దీపాంకర్ తురి, నీలేశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అందించే విషయంలో అలసత్వం వద్దు



నవతెలంగాణ-బంజారాహిల్స్

లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందించే విషయంలో అలసత్వం వహిం చకుండా చూడాలని జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ తెలి పారు. గురువారం ఆయన కార్యాలయంలో జీహెచ్ఎంసీ, ఆర్పీలు, బీఎల్‌ఓలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అం దిస్తున్న గృహలక్ష్మి పథకం లబ్దిదారులను, అలాగే 8 నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఓటర్ ఐడి కార్డులు, త్వరగతిన ధ్రువీకరణ చేయాలని సూచించారు.

చిన్నపాటి వర్షానికి రహదారులన్ని జలమయం

- పొంగిపొర్లుతున్న డ్రయినేజీలు
- మాకు సంబంధం లేదంటే మాకు సంబంధం లేదు..



నవతెలంగాణ-బంజారా హిల్స్

చిన్నపాటి వర్షానికి డ్రయినేజీలు మురుగు రహదా రులపై పొంగిపొర్లుతున్నాయని దీని వల్లలోతట్టు ప్రాం తాలన్ని జలమయ మయ్యాయి స్థానికులు తెలిపారు. బంజారాహిల్స్ పంజాగుట్ట సోమాజిగూడ ప్రాంతాల్లో నిలువ నీడలేని బస్టాపులు ఉన్నాయని, వర్షం వచ్చినా ఎండ వచ్చిన చేతులే గొడుగులు చేతిలో ఉన్న వస్తువులే నీడల మార్చుకుని గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమా జిగూడ ప్రధాన రహదారి ఎర్ర మంజుల వద్ద బస్టాప్ కూల్చివేసి ఓ ప్రయివేటు సంస్థ భారీ భావంతో నిర్మాణం చేపడుతున్న తరు ణంలో వలన బస్ స్టాప్ లేకుండా ఎండలో వానలో నిలిచింటున్న ప్రయాణికులు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ వన్ వద్ద ఇదే పరిస్థితి నెల కొందని, ప్రయాణికులు ఎండలో వానలో పడిగా పులు కాయాల్సి వస్తుందన్నారు. ఖైరతాబాద్ నియోజక వర్గంలోని దాదాపుగా 34 బస్తీలు ఉన్నాయని, వాటిలో 18 బస్తీలు, ఇందిరానగర్, జవహర్ నగర్, సోమాజిగూడ బిఎస్, ఎంఎస్ మక్తలు, హరిగెట్, ఖైరతాబాద్ చింతల్ బస్తీ, ఓల్డ్‌సిబిడి, అలీబాల్, తుమ్మలబస్తీ, నిమ్స్ ఆస్పత్రి ప్రాంతాల్లో వారాలపాటు మురు గనీరు నిలిచి పోయి బస్తీవాసులు అనేక ఇక్కట్లు పడుతున్నా రన్నారు. సకాలంలో అధికారులు సిబ్బంది పాలకులు పట్టించుకో పోవడం వలన అనారోగ్యాలకు గురయ్యే పరిస్థితి నెలకొంటుం ద ని, బయటికి వెళ్లే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. రోడ్డుపైన పారుతున్న మురుగునీటితో నానా ఇబ్బందులు పడుతు న్నామని ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి ఈ సమస్యను త్వరి తగతిన పరిష్కరించాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

జీవో నెం-8ని తక్షణమే అమలు చేయాలి

- తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలా మధ్యాహ్న భోజనం వంట కార్మికుల సంఘం



నవతెలంగాణ-బంజారా హిల్స్

గత సంవత్సరం మార్చి 15వ తేదీ, 2022 న జీవో నెం.8 అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటన చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ తక్షణం అమలు చేయాలని వడ్ల హన్మండ్లు,ప్రధాన కార్య దర్శి బాబయిలు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సోమా జిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అత్యంత హీనమైన వృత్తి కార్మికులం సమాజంలో మేమే ఉన్నామని ఆవేదన వెళ్లబుచ్చారు. దేశంలో ప్రపంచంలో వేయి రూపాయల వేతనంతో ఏ ఒక్కరూ పనిచేయరని ఏదైనా స్టార్ హెూటల్లో పని చేస్తే ఓ మారు ఇచ్చే టిప్పు నెలసరి వేతనంగా ఉందని ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తక్షణం 3 వేల కనీస వేతనం అమలు చేసి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ వారి హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తే 54,201 మంది ఒక్కసారిగా సమ్మెకు దిగుతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు జి.సంతోష, వర్కింగ్ ప్రెసిడెంట్ బి మంజుల, కార్యదర్శి అబ్దుల్ హమీద్‌ఖాన్,రజిత, వరలక్ష్మి, భూలక్ష్మి, రాజవ్వ, నాగమ్మ, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
హైదరాబాద్
HMDA
శుక్రవారం | సెప్టెంబర్ 15 , 2023 | www.navatelangana.com

గురుకుల పాఠశాలలో ఎస్సీ విద్యార్థుల ప్రవేశాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-కల్చరల్

రంగా రెడ్డి జిల్లా హైదరాబాద్ ఈస్ట్ ప్రభుత్వ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి నుంచి తొమ్మిది వ తరగతి వరకు మిగిలి పోయిన సీట్లకు ఆర్ఫన్ మరియు సెమీ ఆర్ఫన్ఎస్ సీ విద్యార్థులు నుండి దరఖాస్తు చేసుకోవాలని హెచ్. అర్..అర్. ఈస్ట్ రీజనల్ కో ఆర్డినేటర్ నాగ కల్యాణి కోరారు. సరూర్ నగర్‌లోని రీజనల్ కో ఆర్డినేటర్ హెచ్.అర్.అర్.ఈస్ట్ కార్యాలయంలో ఈ నెల 23 ఉదయం ఇంటర్వ్యూ ఉంటుందని తెలిపారు

నేడు 'మిరాబ్' కవిత్వ సంపుటి ఆవిష్కరణ

నవతెలంగాణ-కల్చరల్

ఖాజా అఫ్రిది కవిత్వ సంపుటి 'మిరాబ్' ఆవిష్కరణ సభ సారంగి ఫౌండేషన్ నిర్వహణ లోసెప్టెంబరు 15(నేడు) సాయంత్రం రవీంద్ర భారతి పైడి జైరాజ్ ప్రివ్యూ థియేటర్ లో జరుగుతుంది. ఈ సభలో కె. శ్రీనివాస్, కేవి. రమణాచారి, మామిడి హరికృష్ణ, కవి యాకూబ్, స్కైబాబ, వేణు ఉడుగుల, మెర్సీ మార్గరెట్, అన్వర్ తదితరులు పాల్గొంటారు.

అచ్చంపేట నియోజకర్గం ఇన్‌చార్జ్‌గా రాముడు

నవతెలంగాణ- సిటీబ్యూరో



ప్రజాపార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ పాల్గొని ప్రసంగించారు. రానున్న ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో ప్రజాపార్టీ ప్రత్యా మ్నాయ రాజకీయ శక్తిగా అవతరిస్తుందని బి.సిల నాయకత్వంలో నిజాయితీ, నిబద్ధత, డబ్బు ప్రమేయం లేని రాజకీవ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. బలమైన ఆకాంక్షతో, రాజ్యాంగ దామాషా ప్రకారం జనాభా పరంగా ఎక్కువ సంఖ్యాకులు అయిన బీసీలు, అభివృద్ధికి దూరం గా ఉండడానికి ప్రధాన కారణం రాజ్యాధికారం బీసీల చేతుల్లో లేకపోవడమే అన్నారు. అన్నివర్గాలకు వారీ జనాభా దామాషాప్రకారం రాజకీయ స్థానాన్ని కల్పించడమే ప్రజాపార్టీ లక్ష్యం అని రానున్న ఎన్నికల్లో అగ్రవర్ణ పార్టీల గెలుపోటములను నిర్ణయించే స్థాయిలో ప్రజాపార్టీ నిలుస్తుందని తెలిపారు. పార్టీ అచ్చంపేట నియోజకవర్గం నుంచి రాముడు చేరారు. కొండ పల్లి రాముడు సామాజ సేవను గుర్తించి ప్రజాపార్టీ అచ్చంపేట నియోజకర్గం ఇన్‌చార్జ్‌గా నియమించారు.

CHANGE OF NAME & D O B

I, VENKATA LAKSHMAMMA Wife of Ex No.1362862W, Ex TS/NK, NAKKA CHANNAIAH , presently residing at Papaya Palli - vill, post, Bestavaripeta-Mdl, Prakasam - Dt (A.P) - 523334 have changed my Name & D O B from VENKATA LAKSHMAMMA to NAKKA VENKATA LAKSHAMMA and D O B from 28Years to 01-06-1962 vide affidavit sworn before public notary dated. 13-09-2023.

The Hon'ble III ADD, Dist and SC Judge – Cum ADD, MSJ – Cum – Pri Family Court Medchal-Malkajgiri Dist at KUKATPALLY.
O.S. No. 46 of 2023

Between:-
Vakkalagadda Radhavani and 2 others
... Plaintiffs.
And
The Tahsildar Kukatpally Mandal And ALL CONCERNED
... Defendants / Respondents

NOTICE

Please take notice that my clients have filed Suit for Declaration to Declare the Plaintiffs are the Legal heirs of the Late VAKKALAGADDA SREE RAMA CHANDRA MURTHY. filed under order –VII, Rule-1&2 of CPC. R/W. U/s. 26. of against Defendants/ Respondents and the above case is posted to 20-09-2023 for your appearance before The Hon'ble III ADD, Dist and SC Judge – Cum ADD, MSJ –Cum – Pri Family Court Medchal-Malkajgiri Dist at KUKATPALLY. in the above case either in person through an advocate on the above date at 10.30 a.m. if you fail to appear on the said date and time before the said court the case will be decided as per law.

// **BY ORDER OF THE COURT** //
CH. SRINIVAS
Advocates
Beeramguda, Ameenpur, Sangareddy Dist.
Cell: 9912340012
Cell:9912340012
Cell:6303366114.
Kukatpally

IN THE COURT OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: SECUNDERABAD
IN
OS NO. 110 OF 2022

Between:-
Raseela N.Patel
...Plaintiff
And
Smt. Jabeenunissa Begum & 7 others
...Defendants

NOTICE

To,
Mohd. Iqbal, son of Late Shaik Ahmed, R/o: 1-8-208, P.G.Road, Secunderabad (Defendant No. 2)
Mohd. Ayub, son of Late Shaik Ahmed, R/o: Ahmed Manzil, P.G.Road, Secunderabad. (Defendant No. 3)
Mohd. Mohsin Ali Khan, son of Mansoor Ali Khan, R/o: H.No. 17-1-211/2, Saidabad. (Defendant No. 8)

Please take Notice that the Plaintiff herein has filed a suit for executing the Sale Deed in respect of flat No. 307 admeasuring 850 Sft. In the 3rd Floor in Metro Salona Apartments, forming part of premises bearing no. 1-8-201 to 205 and 205/1 situated at P.G.Road, Secunderabad. The said matter is posted for your appearance on 22/09/2023.
You should be present in person or through an Advocate on the said date at 10.30 a.m. failing which the matter would be decided as per law
Muneer Jahan

// **By Court Order** //
Imran Mahmood
Devashree Chakraborty
S.Q Ali Khan
Mahmood & Co. Advocates

IN THE COURT OF THE HON'BLE MACT CUM CHIEF JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
O.P.NO.252 OF 2023

Between:
Bontha Anjan Kumar
.....Petitioner
AND
Janga Reddy Sama and others
.....Respondents

To,
R1
R1..KV TRADERS C/o.Kavita Camakura Age:major, Occ:Owner of Auto Br.No.TS 07UK3915 R/o.H.No.7-2-74/4, Sai Prakash Nagar, Bairmalguda, Kharmanghat, Saroornagar, Ranga Reddy District

Whereas the above named petitioner filed the above O.P. for Compensation U/s,166 MV ACT against you and another and the matter is posted for appearance and counter, If any Hence you are hereby required to appear before this Hon'ble Court on **06-10-2023** at **10:30 A.M.** either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits,by setting you exparte.

//**BY ORDER OF THE COURT**//
M/s.S.RAVI KUMAR
ADVOCATE
Bhavani Nilayam, IIIrd Floor, Flat no.302, Plot.No.01, H.No.17-1-382/N/1, Nagarjuna Colony, Opp.Focus Hospital, Champapet, Hyd-500079

LOST OF DOCUMENT

నేను పాపయ్యగారి కవిత భర్త పాపయ్యగారి నరేందర్ రెడ్డి మాకు సంబంధించిన నాగారం స్థలం పత్రాలు పోయాయి.అందుకు సంబంధించిన డాక్యుమెంట్ నెంబర్ 7466 - 1990 మరియు డాక్యుమెంట్ నెంబర్ 19054 - 2006.గల పత్రాలు 6-09-2023 తేదీన మా ఇల్లు బోల్లారం నుండి మెడ్చల్ ఆర్టీసీ బస్సులో వస్తున్న క్రమంలో మా స్థల పత్రాలు గల్లంతయ్యాయి ఈ పత్రాలు ఎవరికైనా దొరికితే మాకు సమాచారం ఇవ్వగలరని మనవి. మా నెంబర్: 9849417378

IN THE COURT OF THE HON'BLE IVTH. ADDL. DISTRICT CIVIL JUDGE AT: SANGAREDDY
I.A. No. 700 of 2021
In
I.A. No. 742 of 2016
In
O.S. No. 73 OF 2014

BETWEEN:
Sri. P.Satyanarayana Reddy
...Petitioner/Petitioner/ Defendant No.1
AND
Smt. Aruna Devi and another
....Respondents/Respondents/ Plaintiff/Defendant No.2

To,
M/s Pardha Real Estate Pvt. Ltd Rep by Its Managing director, Office at 5 SRT, Jawahar nagar, Hyderabad

NOTICE

Take notice that the above named Petitioner filed restoration petition to restore the IA No.742 of 2016 dated 30-04-2019 vide in IA NO.700 of 2021 in IA NO.742 of 2016 in OS No.73 of 2014 along with section 5 of limitation act petition vide in IA NO.699 of 2021 in IA No.742 2016 in OS No.73 of 2014 against you and another on the file of Hon'ble IVTH ADDL. DISTRICT JUDGE AT SANGAREDDY, The said case is posted to 25-09-2023 at 10-30 A.M for your appearance by person or through an advocate, failing which the case will be decided in your absence on merits against you.

// **BY ORDER OF COURT** //
M.GIRIDHAR,
G.VISHNU VARDHAN,
Advocates-Sangareddy.

IN THE COURT OF THE HON'BLE II ND ADDL DISTRICT CIVIL JUDGE AT: SANGAREDDY
O.S. No. 183 OF 2018

BETWEEN:
Vijayalaxmi and others
....Plaintiffs
AND
Muthyam reddy and others
....Defendants

To,
1.K.Malla Reddy S/o Late Venkat reddy Aged about 77 years, Occ:Agriculture R/o Narsing village, Rajendra Nagar mandal, Ranga Reddy district.
2. M/s Sunshine developoers Its managing Partner M. Sathish reddy S/o Not Know 0/0 MIG 214, Balaji Nagar, Kukatpally, Hyd, Telanagana 500007
...Defendants

NOTICE

Take notice that the above named Petitioner filed the SUIT FOR Parition and separate possession with Mets and bonds in respect of suit schedule property against you and others on the file of Hon'ble IInd ADDL DISTRICT JUDGE AT SANGAREDDY. The said case is posted to 16-10-2023 at 10-30 A.M for your appearance by person or through an advocate, failing which the case will be decided in your absence on merits against you.

// **BY ORDER OF COURT** //
N.KRISHNA
Advocate-Sangareddy.

IN THE COURT OF THE HON'BLE I PRL. JUNIOR CIVIL JUDGE R.R.DIST AT : IBRAHIMPATAN
O.S.NO.147 OF 2021

BETWEEN:
Jatoth Sakri
.....Plaintiff
AND
S.Sakru
.....Defendant

To
Sabavath.Sakru S/o.Tariyi, aged 51 years., Occ:Business., R/o Block No.42, Singareni Colony, Champapet, Hyderabad.
.....Defendant

Whereas the above named Plaintiff has instituted the above suit for Recovery of amount of **Rs.1,65,000/-** in respect of the above said amount against you. You are hereby summoned to appear in person or through an Advocate duly instructed and able to answer all material questions relating to the suit on the **18-10-2023,** at **10-30 A.M**. Take notice in default of your appearance and to file written statement the suit will be heard and determined in your absence.

(BY ORDER OF THE COURT)
D.RAVINDER REDDY
Advocate,
Ibrahimpatan, R.R.District,
Cell: 98491 93422

IN THE COURT OF THE HON'BLE ADDL., SENIOR CIVIL JUDGE AT: BHONGIR
I.A.NO. 1 OF 2022
IN
O.S.NO. 165 OF 2022

Between:
Ch. Devender Reddy
....Petitioner/Plaintiff
AND
Peseru Sridhar Reddy and another
....Respondents/defendants

To
(R-1) Peseru Sridhar Reddy, S/o. Darma Reddy, aged 42 years, Occ: Business, R/o. Plot No.149, H.No. 18-149, MKR Residency, Pragathi nagar, Ramanthapur, Hyderabad.
(R-2) K. Swetha, W/o. P. Sridhar Reddy, aged about 32 years, Occ: Business, R/o. Plot No.149, H.No. 3-18-149, MKR Residency, Praga thinagar, Ramanthapur, Hydera bad.

NOTICE

Please take Notices that the above named petitioner/plaintiff has filed the above I.A. and suit against you the respondents/defe ndants No.1 and 2 for granting ad-interim injun ction in respect of Open plots in schedule Block-A, Block-B and Block-C in Sy.No.185, 186 and 187 is situated at Ramaji peta Village, Yadagirigutta Mandal, Yadadri Bhuvanagiri district and the above case is posted to 21-09-2023 for your appearance. There fore you may appear in person or through an Advocate by 10-30 A.M. on 21-09-2023. In case of your absence on the said date and time before the said court, the matter will be decided in ex-parte.

// BY ORDERS OF THE HON'BLE COURT//
PAILLA LINGA REDDY
Advocate, Bhongir,
Cell: 98480 26024
Tel: (08685) 243400.
Place: Bhongir,
Date:14-09-2023.

IN THE COURT OF THE HON'BLE ADDL., SENIOR CIVIL JUDGE AT: BHONGIR
O.S.NO. 165 OF 2022

Between :
Ch.Devender Reddy ...Plaintiff
AND
Peseru Sridhar Reddy and another
...Defendants

To
(D-1) Peseru Sridhar Reddy, S/o. Darma Reddy, aged 42 years, Occ: Business, R/o. Plot No.149, H.No. 18-149, MKR Residency, Pragathi nagar, Ramanthapur, Hyderabad.
(D-2) K.Swetha, W/o. P. Sridhar Reddy, aged about 32 years, Occ: Business, R/o. Plot No.149, H.No. 3-18-149, MKR Residency, Praga thinagar,Ramanthapur,Hyderabad.

NOTICE

Please take Summons that the above named plaintiff is filed the above suit against you the defe ndants No.1 and 2 for Perpetual injunction in respect of Open plots schedule Block-A, Block-B and Block-C in Sy.No.185, 186 and 187 is situated at Ramajipeta Village, Yadagirigutta Mandal, Yadadri Bhuvanagiri district and the above case is posted to 21-09-2023 for your appearance. Therefore you may appear in person or through an Advocate by 10-30 A.M. on 21-09-2023. In case of your absence on the said date and time before the said court, the matter will be decided in ex-parte.

// BY ORDERS OF THE HON'BLE COURT//
PAILLA LINGA REDDY
Advocate, Bhongir,
Cell: 98480 26024
Tel: (08685) 243400.
Place: Bhongir,
Date:14-09-2023.

IN THE COURT OF THE HON'BLE IVTH. ADDL. DISTRICT CIVIL JUDGE AT: SANGAREDDY
I.A. No. 699 of 2021
In
I.A. No. 742 of 2016
In
O.S. No. 73 OF 2014

BETWEEN:
Sri. P.Satyanarayana Reddy
......Petitioner/Petitioner/ Defendant No. 1
AND
Smt. Aruna Devi and another
....Respondents/Respondents/ Plaintiff/Defendant No.2

To,
M/s Pardha Real Estate Pvt.Ltd Rep by Its Managing director, Office at 5 SRT, Jawahar nagar, Hyderabad

NOTICE

Take notice that the above named Petitioner filed restoration petition to restore the IA No.742 of 2016 dated 30-04-2019 vide in IA NO.700 of 2021 in IA NO.742 of 2016 in OS No.73 of 2014 along with section 5 of limitation act petition vide in IA NO.699 of 2021 in IA No.742 of 2016 in OS No.73 of 2014 against you and another on the file of Hon'ble IVTH ADDL. DISTRICT JUDGE AT SANGAREDDY, The said case is posted to 25-09-2023 at 10-30 A.M for your appearance by person or through an advocate, failing which the case will be decided in your absence on merits against you.

// **BY ORDER OF COURT** //
M.GIRIDHAR,
G.VISHNU VARDHAN,
Advocates-Sangareddy.

IN THE COURT OF THE HON'BLE III ADDL CHIEF JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD
A.S. NO 259 OF 2016

BETWEEN :-
B.Brahmaiah
.....Appellant
AND
Canara Bank, through its Manager, Ahmed Nagar Branch, Hyderabad & 2 others
.....Respondents

TO,
1. Kakkireni Sandhya Rani, W/o. Somaiah, Aged 44 years, Occ: Business, R/o. Plot No. 90, Vaidehi Nagar, Vanastalipuram, Hyderabad -70 (R2)
2. Avula Somaiah, S/o. Narayana, Post Assistant (TBOP), Aged 53 years, Occ: Retired, Post Office, Khairatabad, Hyderabad. (R3)

NOTICE

Please take the notice, that the above named Appellant has filed the above Appeal Suit against you and others the said Appeal Suit is posted to 04-10-2023 for your appearance. Therefore you may appear in person or through an advocate by 10:30. A.M. ON **04-10-2023**. In case of your absence on the said date and atime before the said court, the matter will be decided by the court.

(BY THE ORDERS OF THE HON'BLE COURT)
B. Srinivasulu
JamunaTiwari
Advocate
Flat No. 211, Santosh Plaza, N.S. Road, Santosh Nagar 'X' Road, Hyderabad - 500 059.
Mobile: 98490 97394
Phone No.: 24530015

IN THE COURT OF THE M.A.C.T. (HON'BLE PRL. DISTRICT JUDGE) AT NIZAMABAD.
O.P. No. 533 / 2022

Between:-
Guvva Sailoo and (3) Others.
....Petitioners
AND
1. Natakari Venkatesh.
2. Chola MS General Insurance Co. Ltd.
....Respondents

To,
R-1. Natakari Venkatesh S/o. Sangameshwar,aged 30 years, Caste: Hindu, Occ: Owner of Bajaj Pulsar Motor Cycle bearing no. **TS-10-BK-TR 8673,** R/o. H.No.1-27/6, Nagalaxmi nagar, Mallapur, Snehapuri colony, Hyderabad 500076.

That the petitioners have filed the above O.P. u/s 163-A of M.V. Act for grant of compensation on account of death of the deceased **Guvva Sailoo** who died in a motor vehicle accident, which occurred on 21-12-2021 under the limits of P.S. Shankarampet(A), Dist. Medak.

Take notice that the above case is posted on **10-10-2023** for your appearance. You being the Respondent no.1 shall appear in the Court on **10-10-2023** at 10:30 a.m. either in person or through an advocate,... failing which the matter will be heard and decided by setting you exparte.

// By order of the Court //
S.SRINIVAS,
B.A.LL.B.
Advocate-Nizamabad

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT: AT: RAJENDRANAGAR
O.S. NO. 230 OF 2023

BETWEEN:-
Sanvelly vinoda Reddy
... PLAINTIFF
A N D
The Tahasildar, rajendranagar Mandal, Ranga Reddy District, T.S and another
... DEFENDANTS

To,
All Concerned,

Sir,
Please take notice that the plaintiff has filed the above suit for Declaration to declare her as the legal heir of her deceased son S.Vijayender Reddy.
Therefore, the General Public are hereby informed that if any person or persons have got any objection can file such objection, either in person or through counsel duly instructed, at 10.30 AM on 29-09-2023 before the above said Honble Court, failing which the matter will be proceeded further on merits.

SCHEDULE OF PROPERTY

All that 1/8 undivided share of land i.e 128.5sq.yds., in survey no.178 to 182 out of total extent of 1028 sq.yards (8 share holders) situated at Upperpally village, Rajendranagar Mandal, Ranga Reddy District, bounded by:
NORTH : 40 feet wide road and boundary of Sirimalle Gareden phase-III
SOUTH : Neighbors land
EAST : Boundary of Hyderguda village
WEST : Land belonging to Malla Reddy Sons and Others

(By order of the court)
I. RAMESH,
Advocate
CHAMBERS AT:
"Sri Sai Nilayam", 9-1-19/48 Vinayak Nagar, Langer House HYDERABAD-500008
Mobile: 9246546715

IN THE COURT OF THE HON'BLE PRL., SENIOR CIVIL JUDGE: AT BHONGIR
I.A.NO. 102 OF 2017
IN
O.S. NO.194 OF 2016

Between :
Kurella Bhagyamma & others
....Petitioners/Plaintiffs
AND
Kurella @ Vadla Guruvaiah & others
....Respondents/Defendants

To
(R-13) Bottu Srinivas, S/o. Kistaiah, Aged 54 years, Occ: Business, R/o. H.No.6-3-804, Ameerpet,Hydera bad.
(R-15) Samboji Annapurna @ Thirumala Annapurna, W/o. Shiva Shankar, Aged 23 years, Occ: House wife, R/o. H.No.2-101, Tellapur Village, Ramachandra puram Mandal, Sanga Reddy District.
(R-22) Baindla Bhagyamma, W/o. Pentaiah, Aged 34 years, Occ: House wife, R/o. H.No.5-40, Madha pur Village, M. Thurkapally Mandal, Yadadri Bhuvanagiri District.

NOTICE

Please take notices that the above named petitioners/plaintiffs are filed the above I.A. and suit against you and others as proposed respondents/defendants No. 13, 15 and 22 for declaration and recovery of possession in respect of the lands in the Sy.No. 188/, admg Ac.0-26 ½ gts, Sy.No.188/ . admg Ac.0-15 gts. Sy.No.188/ /3, admg Ac.0-10 ½ gts, Sy.No.188/ /4 admg Ac.0-10 ½ gts and Sy.No.188/ /1 admg Ac.0-10½ gts total admg Ac.1-33 gts dry land situated at M. Thurkapally Village and Mandal, Yadadri Bhuvanagiri district and the above I.A. and suit is posted to 22-09-2023 for your appearance. Therefore you may appear in person or through an Advocate by 10-30 A.M. on 22-09-2023. In case of your absence on the said date and time before the said court, the matter will be deci ded in ex-parte.

// BY ORDERS OF THE HON'BLE COURT//
PAILLA LINGA REDDY
Advocate, Bhongir,
Cell: 98480 26024
Tel: (08685) 243400.
Place: Bhongir,
Date:14-09-2023.

IN THE COURT OF THE HON'BLE MACT CUM CHIEF JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
O.P.NO.2313 OF 2022

Between:
Chilukuri Yadagiri
...Petitioner
AND
Jarpula Srinu and others
...Respondents

To,
R1
R1.Jarpula Srinu S/o. Jarpula. RamaChand Age:major, Occ: Driver of Car bearing No.TS 07 UB 3292, R/o. H.No. 17-1-391/ 1B/8, Singareni Colony, Saida bad, Hyderabad

Whereas the above named petitioner filed the above O.P. for Compensation U/s,166 MV ACT against you and another and the matter is posted for appearance and counter,If any Hence you are hereby required to appear before this Hon'ble Court on **06-10-2023** at 10:30 A.M. either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits,by setting you exparte.

//**BY ORDER OF THE COURT**//
M/s.S.RAVI KUMAR
ADVOCATE
Bhavani Nilayam, IIIrd Floor, Flat no.302, Plot.No.01, H.No.17-1-382/N/1, Nagarjuna Colony, Opp.Focus Hospital, Champapet, Hyd-500079

IN THE COURT OF THE HON'BLE MACT CUM XI ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
O.P.NO.264 OF 2023

Between:
V.Bodi and another
.....Petitioner
AND
Janga Reddy Sama and others
.....Respondents

To,
R3
R3.Pochaiah M.S/o.M.Maisaiah Age:major, Occ:Driver of Tipper Lorry bearing No.AP11U2439 R/o.H.No.6-19, Torrur, Hayathnagar, Ranga Reddy-501511

Whereas the above named petitioner filed the above O.P. for Compensation U/s, 166 MV ACT against you and another and the matter is posted for appearance and counter, If any Hence you are hereby required to appear before this Hon'ble Court on **05-10-2023** at **10:30 A.M.** either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits,by setting you exparte.

//**BY ORDER OF THE COURT**//
M/s.S.RAVI KUMAR
ADVOCATE
Bhavani Nilayam, IIIrd Floor, Flat no.302, Plot.No.01, H.No.17-1-382/N/1, Nagarjuna Colony, Opp.Focus Hospital, Champapet, Hyd-500079

INTHECOURTOF THE HON'BLE IV ADDL. DISTRICT JUDGE AT SANGAREDDY
O. S. 53 of 2022

BETWEEN:-
Garela Venkatesh
...... Plaintiff
AND
Garela Gandaiah and others
......Defendants

NOTICE

To,
1. Smt. G. Saritha, W/o. G. Ravi, Aged about: 40yrs, Occ: Housewife R/o. Flat No. 206, Swarna Siri Sampada Apartments, Road No. 4, KPHB Colony, Kukatpally, Hyd-500072.
2.Smt. G. Samatha, W/o. G. Tata Krishna,Aged about: 37yrs, Occ: Housewife R/o. H. No. 1-5-39/9/C, Flat No. 201, Prasanna Sai Homes,Maruthi Nagar, Kothapet, Hyderabad-500060.
3. M. Ashok Vardhan, S/o. M. Venkaiah Choudary, Aged about: 38 yrs, Occ: Business, R/o. H.No. 6-3-903/A/8/1, Somajiguda, Hyd - 500082
.........Defendant No. 3 to5

Whereas, Plaintiff filed the above suitfor partition and separate possession against the Defendants, before the Hon'ble IV Addl. District Judge at Sangareddy, and the said suit is now stands posted on 21-09-2023 for your appearance.

Hence, you are hereby informed to appear before the Hon'ble IV Addl. District Judge at Sangareddy, on 21-09-2023 at 10.30 a.m ., either in person or though counsel, failing which, the matter will be decided ex-parte as per law.

//**BY COURT ORDER**//
S. MANIKYAM GOUD
(Advocate,Sangareddy)
Cell: 8328103456

IN THE COURT OF THE HON'BLE MACT CUM CHIEF JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
O.P.NO.251 OF 2023

Between:
Deshetty Sharath Chandra
...Petitioner
AND
K.V.TRADERS and others
...Respondents

To,
R1
R1.KV TRADERS C/o.Kavita Camakura Age:major, Occ: Owner of Auto Br.No.TS 07UK3915 R/o.H.No.7-2-74/4, Sai Prakash Nagar, Bairmalguda, Kharmanghat, Saroornagar, Ranga Reddy District

Whereas the above named petitioner filed the above O.P. for Compensation U/s,166 MV ACT against you and another and the matter is posted for appearance and counter,If any Hence you are hereby required to appear before this Hon'ble Court on **06-10-2023** at **10:30 A.M.** either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits,by setting you exparte.

//**BY ORDER OF THE COURT**//
M/s.S.RAVI KUMAR
ADVOCATE
Bhavani Nilayam, IIIrd Floor, Flat no.302, Plot.No.01, H.No.17-1-382/N/1, Nagarjuna Colony, Opp.Focus Hospital, Champapet, Hyd-500079

INTHE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE,CITY CIVIL COURTS AT : HYDERABAD
O.S.NO.2803 OF 2023

Between:
Canara Bank,TolichowkiBranch, Hyderabad ...Plaintiff
AND
Sri.K.Satish Goud and anther
...Defendants

To.
1.Sri.K.Satish Goud S/o.K.Anjan Goud, aged about 33 years, Occ: Police Constable, R/o.9-1-34/30/14/A, Bapu Nagar, Langer House, Golconda, Hyd-08, Cell:9963182562
2.Smt.K.Naheshwari W/o.K.Satish Goud, aged about 30 years, Occ:House wife, R/o.9-1-34/A, Bapu Nagar, Langer House, Golconda, Hyd-08, Cell:8096413683

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of **Rs.3.50.150/-** together whith costs and future interest you are hereby summoned to appear before the Hon'ble Court in person on the **27th September, 2023** at 10:30 A.M. In default of your appearance on the day aforenentioned the suit will be heard and determined in your absence

//**BY ORDER OF THE COURT**//
N.VENUGOPAL RAO
ADVOCATE
1-2-234/2/1, Plot No.2/P, Road No.4, S.R.C. Colony, Kothapet, Hyd

---

IN THE COURT OF THE HON'BLE IIND ADDL. JUNIOR CIVIL JUDGE AT: SANGAREDDY
O.S.No. 1392 OF 2021

BETWEEN:-
M/S VAIBHAVA CONSTRUCTIONS & DEVELOPERS, Represented by its proprietor. Sri Rejintala Vikram Kumar
...Plaintiff
AND
Sri. B.Darasing and others
...Defendants

To,
D1. Sri. B.Darasing S/o Dhanraj, aged about 48 years, Occ: Business R/o H.No. 12-4-98/C, Pragathi Nagar, Road No.5, Moosapet, Hyderabad.
D2. Sri. D.Thirupathi Rao S/o Dhandasi, aged about 52 years, Occ: Business, R/o H.No. 12-2-13, Moosapet, Hyd.
D3. Sri. B.Thirupathi Rao S/o Madanayya, aged 46 years, Occ: Business, R/o H.No. 12-2-24, Moosapet, Hyderabad.

NOTICE

Take notice that the above named Plaintiff filed the Suit for perpetual injunction in respect of the suit schedule property against you and others along with injunction petition vide in IA No.606 of 2021 on the file of Hon'ble IIND Addl. Junior Civil Judge At Sangareddy. The said case is posted to 26-09-2023 at 10-30 A.M for your appearance by parson or through an advocate, failing which the case will be decided in your absence on merits against you.

// **BY ORDER OF COURT** //
M.GIRIDHAR,
G.VISHNU VARDHAN,
Advocate-Sangareddy

INTHE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT : HYDERABAD
O.S.NO.2801 OF 2023

Between:
Cnara Bank, Tolichowki Branch, Hyderabad .....Plaintiff
AND
Sri.Tadikonda Joji and anthers
.....Defendants

To.
1.Sri.Tadi konda Joji S/o. T.Lurdhu Mariyanna, aged 53 years, Occ: Contractor, R/o.10-3-282/2/A/35, Zahara Masjid, Asif Nagar, Hyd-57 Cell: 9550825214
2.Sri.Tadikonda Sam Bharat S/o.T.Joji,aged about 29 years, Occ: Supervisor, R/o.10-3-282/2/A/35, Zahara Masjid, Asif Nagar, Hyd-57, Cell:8801130968

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of **Rs.8.05.131/-** together whith costs and future interest you are hereby summoned to appear before the Hon'ble Court in person on the **27th September, 2023** at 10:30 A.M. In default of your appearance on the day aforenentioned the suit will be heard and determined in your absence

//**BY ORDER OF THE COURT**//
N.VENUGOPAL RAO
ADVOCATE
1-2-234/2/1,Plot No.2/P, Road No.4, S.R.C. Colony, Kothapet, Hyd

---

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT NALGONDA
S.O.P.NO: 42 OF 2017

Between:
Ambati Muralidar & Another
...Petitioners/Petitioners.
AND
The Commissioner, Printing, Stationary & Stores purchases, (PTG Wing) Department, Chenchalguda, Hyderabad & Others.
...Respondents/Respondents.

To,
Ambati @ Chaya Smitha W/o Late Ambati Ram Venkateshwarlu, D/o. Chaya Ravindragiri R/o. H.No.15-7-155, Begum Bazar, Hyderabad.

NOTICE

You have been added as respondent No.5 in the above S.O.P. NO.42 of 2017 and inspite of summons you are not appearing before the Hon'ble Court. Therefore , the Hon'ble Court directed to publish the Court notice in Nava Telangana daily news paper of Nalgonda Edition. Take notice that the above case stands posted on 21-09-2023 for your appearance as per the Court order vide I.A.No.754 of 2023, in S.O.P.NO.42 of 2017, Dt. 16-08-2023 on the file of Senior Civil Judge, Nalgonda. You have to appear before the said Court on 21-09-2023 either in person or by advocate failing which the matter will be deceased expartee.The notice is published as per the orders of the Hon'ble Court on or before 21-09-2023 at 10:30 A.M. Hence this notice.

// BY ORDER OF THE COURT //
M.RAMACHANDRA RAO
Advocate,Nalgonda.
NALGONDA,
DATED: 14.09.2023.

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT : HYDERABAD
O.S.NO.4425 OF 2022

Between:
Cnara Bank,Tolichowki Branch, Hyderabad .....Plaintiff
AND
M/s.National EGG Traders
.....Defendants

To.
M/s.National EGG Traders,Represented by its sole Proprietor Ms.Musfira Sabin D/o.Mohd Abdul wajid,aged about 19 years, Occ:Business,R/o.H.No.18-7-425/73/4,Talabkatta, Charminar, Hyd-500002, Cell: 7799324632

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of **Rs.3.12.764/-** together whith costs and future interest you are hereby summoned to appear before the Hon'ble Court in person on the **16th october, 2023** at 10:30 A.M. In default of your appearance on the day aforenentioned the suit will be heard and determined in your absence

//**BY ORDER OF THE COURT**//
N.VENUGOPAL RAO
ADVOCATE
1-2-234/2/1, Plot No.2/P, Road No.4, S.R.C. Colony, Kothapet, Hyd

---

IN THE COURT OF THE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
O.S.NO.4014 OF 2023

Between:
Vanam Jagadishwar Rao & Another
.....Plaintiffs
AND
All Concerned & Another
.....Defendants

To,
All Concerned

Whereas the above named Plaintiffs has instituted the above case to declare the plaintiffs herein as ths legal heir of deceased **Sri.Vanam Yogesh** Any person having any right, claim, title or interest of any nature whatsoever may appear in this court in person or by a pleader duly instructed on **18-09-2023** at **10:30 A.M.** to answer tha claim Take notice that in default of the appearance on that day, the case will be heard and determined in absence

//**BY ORDER OF THE COURT**//
E.SREENIVAS RAO,
KARUNA SREE
KISHORE BALDWA
ADVOCATES
Flat NO.401, Karthik Residency H.No.2-1-232, Nallkunta, Hyd
Cell: 9810227941

IN THE COURT OF HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE - CUM - II ADDL. METROPOLITAN MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI
O.S NO.574 OF 2023

Between:
Smt. Alugula Venkata Rathna Kumari and others ...... Plaintiffs
AND
MRO and another ......Defendants

To,
All CONCERNED
(Defendant No. 2)

Take notice that plaintiffs have filed above suit O.S No. 574 of 2023 on the file of Hon'ble II Addl. Junior Civil Judge - Cum - II Addl. Metropolitan Magistrate, Medchal-Malkajgiri District, Malkajgiri seeking Decree of Declaration with respect to suit schedule property mentioned below and Hon'ble Court was pleased to permit plaintiffs to publish case summons through this newspaper against Defendant No.2 i.e., All Concerned. Take further notice that above case O.S No. 574 of 2023 is posted on 20th September, 2023 and the Hon'ble Court directed all concerned to appear in person or through advocate on said date at 10:30 a.m and if failed to do so will be said ex-parte and matter will be decided according to law and procedure.

SUIT SCHEDULE PROPERTY

"All that the residential Flat No. 206 on 2nd Floor of Narasimha Residency bearing H.No. 40-241/3/S-206, premises bearing New H.No. 40-241/3 (Old H.No. 40-71/24, 25, 26, 27) on Plot Nos. 24, 25, 26 & 27 consisting plinth area of 850 square feet (including all common areas) together with undivided share of land admeasuring 40 square yards out of 1196.0 square yards in Survey Nos. 361/1 & 361/2 part situated at Krishnaveni Nagar, Moula Ali, Malkajgiri the then Malkajgiri Municipality now under G.H.M.C, Malkajgiri Circle & Mandal the then Ranga Reddy District and now Medchal-Malkajgiri District" and bounded by:
North : open to sky
South : open to sky
East : Corridor
West : open to sky

//**BY ORDER OF COURT**//
SUDHAKAR RAO KULKARNI
RAJESH KULKARNI
RAKESH KULKARNI
ADVOCATES
H.No. 5-1-193, Jambagh, Hyderabad-95
Cell : 9959360401, 77991169010, 9885792197

మత్తు పదార్థాలతో దుష్ప్రభావం పై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-అంబర్‌పేట

ఒకసారి మత్తుపదార్ధ మహమ్మారి బారిన పడితే తిరిగి మాములు మనుషులు కాలేరని, వాటి ప్రభావానికి లోనుకావద్దని ప్రిన్సిపల్ పేరాల కృష్ణరావు అన్నారు. గురు వారం నారాయణగూడలో భవన్స్ న్యూసైన్స్ కళాశా లలో "అంటినార్కోటిక్స్ బ్యూరో' 'తెలంగాణ వారు అవ గాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కళాశాల ప్రిన్సి పల్ పేరాల కృష్ణరావు హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మత్తుపదార్ధ నిర్మూలన సైని కుడిలా పని చేయాలన్నారు. సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వలన జరిగే దుష్ప్రభావాలాను విద్యార్థులకు వివరిస్తూ విద్యార్థులందరూ ఉద్యమించి మత్తు పదార్థాల వినియోగ నిర్మూలనలో బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని, దురలవాట్లకు బానిసలు కావద్దని, తల్లిదండ్రుల కష్టానికి మంచి ఫలితాలను ఇవ్వాలని, బంగారు భవిషయత్తుకు బాట వేసుకోవాలన్నారు. నారాయణగూడ సీఐ చంద్రశేఖర్‌మాట్లాడుతూ విద్యర్థులే సమాజానికి వెన్నుముక అని, అందరూ మంచి ప్రవర్తనతో మెలిగి మత్తు పదార్ధ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో మానసిక నిపుణులు కుమారి, అస్మిత, కుమారి, శ్రీముఖి, కుమారి, లహరిలు ఈ అంశంపై అవగాహనా కలిగించారు.

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి



- ఎస్సీ వర్గీకరణకు బీజేపీదే నైతిక బాధ్యత
- గజ్జల రాజశేఖర్ మాదిగ

నవతెలంగాణ-ముషీరాబాద్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని, అది బీజేపీ నైతిక బాధ్యత వహించాలని ఎంఎస్‌పీ ఎమ్మార్పీఎస్ ముషీరాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి గజ్జల రాజశేఖర్ మాదిగ అన్నారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి బీజేపీ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేస్తూ ముషీరాబాద్ మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట మహాదీక్ష చేపట్టారు. ఈ దీక్షకు గజ్జల రాజశేఖర్ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను విస్మరించడం అంటే సామాజిక న్యాయాన్ని సమాధి చేయడమేనని, వర్గీకరణ చేయకపోతే బీజేపీ మాదిగల ప్రధాన ద్రోహిగా మిగిలిపోతుందని హెచ్చరించారు. 30 ఏళ్లుగా మాదిగల పోరా టానికి మద్దతు ఇచ్చి, మేనిఫెస్టోలో పెట్టుకొని, లేఖలు ఇచ్చి, తీర్మానాలు చేసి, అనేక వేదికల మీద మాట్లాడి మేం అధికారంలోకి వస్తే వందరోజుల్లో వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన బీజేపీ పదేళ్ల గడుస్తున్న పార్ల మెంటులో సంపూర్ణ మెజార్టీ ఉన్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు పెట్టకుండా నాన్చివేత ధోరణిని అవలంబించిందన్నారు. ఈపార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామం ఎదురుకొక తప్పదని హెచ్చరించారు. ఈ దీక్షలో ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ డివిజన్ నాయకులు చింతల కుమార్ మాదిగ, జంగిలి నాగ రాజు మాదిగ,గిద్దె ప్రసాద్ మాదిగ,పాపిడి రాజు మాదిగ, గంధమాల రమేష్ మాదిగ, బీజేపీ పార్టీ మహిళా నాయకురాలు సైదా నసీం భాను,కట్ట కవిత, సీనియర్ నాయకులు గిన్నారపు శ్యామ్ రావు మాదిగ, ఇల్లెందుల ఎల్లయ్య మాదిగ, అమ్ముగూడెం దశరథ్ మాదిగ, బుగ్గ రాజు మాదిగ, ఏనుగందుల పోచయ్య మాదిగ, గణేష్ మాదిగ,కల్లెడ రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాల వల్ల తలెత్తే సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు

- కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ పరిధిలో వర్షాల వల్ల కలిగే సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ తెలిపారు. గురువారం డివిజన్ పరిధిలో ఆర్టీసీ క్రాస్ రోడ్స్ నుండి అశోక్‌నగర్ వరకు రోడ్డుకు ఇరువైపులా విధుల్లోకి వెళ్ళేదారి మొదట్లో వర్షాల వల్ల వరద నీరు నిలి చిపోయి స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గురువారం జీహెచ్‌ఎంసీ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గీత అసిస్టెంట్ ఇంజనీర్ సలామ్‌లతో కలిసి కార్పొరేటర్ సమస్యత్మక ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షపు నీరు ఎక్కడ నిలిచిపోకుండా వుండేందుకు రోడ్డు మరమత్తులు చేయించి, కచ్చనలా మెన్ హెూల్స్ వద్ద డిసిల్టింగ్ పనులు జరించాలని అధికారులకు ఆదేశించారు. టీఆర్‌టి జవహర్ స్కూల్ వీధిలో మిగిలివున్న నూతన రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. స్టీల్ బ్రిడ్జి సూఎర్‌వైజర్‌గోపాల్‌తో మాట్లాడి బ్రిడ్జి కింద జరు గుతున్న రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు వినయ్‌కుమార్, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు ఎం.ఉమేష్, పి.నర్సింగ్‌రావు, సత్తిరెడ్డి, నర్సింహ, రహమత్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



- సామాజిక కార్యకర్త తలారి దినకరన్

నవతెలంగాణ-ముషీరాబాద్

లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సామాజిక కార్యకర్త తలారి దినకరన్ అన్నారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల వలన లోతట్టు ప్రాంతాలు రోడ్లు జలమయమవడంపై ప్రజలను అప్రమత్తం చేస్తూ గాంధీనగర్‌లోని తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తలారి దినకరన్ హాజరై మాట్లాడుతూ. లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని వర్షాకాల సమయంలో చిన్నపాటి వర్షానికి ఇండ్లు రోడ్లు పూర్తిస్థాయిలో జలమయం అవ్వడంతో ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతమన్నారు. రోడ్లపైన కరెంటు స్తంభాలు తీగలు మ్యాన్ హెూల్స్ మృత్తి శకటాల నోరులు తెచ్చుకొని ఉన్నాయని ద్విచక్ర వాహనదారులు బాటసారులు అప్రమత్తంగా ఉండాలని పిలుపు నిచ్చారు. రాబోయే వినాయక చవితిని పురస్కరించుకొని వినాయక మండపాలలో గణనాధుని ప్రతిష్ఠించేవారు, విగ్రహాలను తరలిస్తున్న సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరు పుకోవాలని కోరారు. లోతట్టు ప్రాంతాలను సందర్శించి తమ వంతుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

దళిత ముఖ్యమంత్రే మా ఏజెండా



- డాక్టర్ ఎం.వెంకటస్వామి

నవతెలంగాణ-హిమాయత్ నగర్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో దళిత ముఖ్యమంత్రే తమ ఏజెండాగా ముందుకెళ్తా మని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథావలె) జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ ఎం.వెంకటస్వామి అన్నారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎం.వెంకటస్వామి మాట్లాడుతూ తమ పార్టీ జాతీయ అధ్యక్షు లు, కేంద్ర సామాజిక న్యాయ శాఖ సహాయ మంత్రి రాందాస్ అథావలె పిలుపు మేరకు హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో అక్టోబర్ 3వ తేదీన ఉదయం 11 గంటలకు పార్టీ 67వ ఆవిర్భావ సభతో పాటు 50 వేల మందితో భారీ బహిరంగ సభను నిర్వహిం చనున్నట్లు ఆయన తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలోని 119 అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేయనున్నట్లు తెలిపారు.దళిత బహుజనులంతా ఏకమై రాబోవు ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్‌ను ఓడిస్తామని హెచ్చరిం చారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళుతున్న ఏకైక పార్టీ రిపబ్లికన్ పార్టీ అని అన్నారు. దళితుడిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేయడమే తమ పార్టీ ఏకైక లక్ష్యమన్నారు. అక్టోబర్ 3న నిర్వహించే భారీ బహిరంగ సభకు పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి రాందాస్ అథావలె పాల్గొంటారన్నా రు.ఈ బహి రంగ సభకు 33 జిల్లాల నుంచి కార్యకర్తలు, బడుగు బల హీన వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయ వంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్య క్షులు పసుల రవికుమార్, కార్యనిర్వాహక అధ్యక్షులు ఐరేణి శ్రవణ్ కుమార్, వెంకటరమణప్ప, సంయుక్త కార్యదర్శి రాసురి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు శివరాజ్, మహిళా విభాగం అధ్యక్షురాలు ఎస్.స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

నగరంలో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. గురువారం సాయంత్రం నగరంతోపాటు శివారుల్లోనూ భారీ వర్షం పడడంతో రోడ్లపైకి నీరు భారీగా చేరింది. దాంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జంట నగరం సికింద్రా బాద్ లోనూ పలు ప్రాంతాల్లో వాన పడింది, దీంతో లోతట్టు ప్రాంతాలు, రోడ్లు జలమయం అయ్యాయి. విద్యాసంస్థలు, ఆఫీసుల సమయం ముగిసే సమయంలో వర్షం కురవడంతో రోడ్లపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. మాదాపూర్, హైటెక్ సిటీ, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో, గచ్చిబౌలి, కొండాపూర్, హఫీజ్ పేట్, చందా నగర్, ఫిల్మ్ నగర్, పంజాగుట్ట, అమీర్‌పేట్, బేగంపేట్, ఎస్ఆర్ నగర్, మెహిదీపట్నం, మాసబ్ ట్యాంక్, నాంపల్లి, ఖైరతాబాద్, కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి, నిజాంపేట్, హిమాయత్‌నగర్, కోఠి, అబిడ్స్ తదితర ప్రాంతాల్లో వర్షం పడింది.

'నిరంకుశ నిజాంను తరిమికొట్టిన కమ్యూనిస్టులు

- తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని లూటీ చేసే ప్రయత్నాలు చేస్తున్న బీజేపీ
- సీపీఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

వేలాది మంది ప్రాణ త్యాగాలు చేసి నిరంకుశ నిజాంను తరిమికొట్టిన కమ్యూనిస్టుల తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని బీజేపీ లూటీ చేసే ప్రయత్నాలు చేస్తుందని సీపీఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలందరికి తెలిసిన కమ్యూనిస్టుల తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ దోచుకుని హైదరాబాద్ విమోచన దినోత్సవం నిర్వ హించడం దుర్మార్గమన్నారు.నిజాం వ్యతిరేక పోరాటానికి, హైదరాబాద్ విమోచనానికి బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లకు ఏమైనా సంబంధం ఉందా అని ఆయన ప్రశ్నించారు. కేవలం బీజేపీ తన స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని లాక్కునే ప్రయత్నాలు చేస్తే తెలంగాణ ప్రజలు తరిమి కొడతారని హెచ్చరించారు.హైదరాబాద్ రాష్ట్రాన్ని భారత్‌లో విలీనం చేయాలని కోరుతూ నిజాం 7వ మీర్ ఉస్మాన్ అలీఖాన్‌కు వ్యతిరేకంగా వ్యాసాలు రాసి రజాకార్ల చేతిలో బలైన ప్ర ముఖ ఉర్దూ జర్నలిస్ట్ షుబుల్లాఖాన్ ను స్మరించుకుంటూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 75 వసంతాల వజ్రోత్సవాలలో భాగంగా హైదరాబాద్, నారాయణగూడ వైఎంసిఏ చౌరస్తాలో సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం జరిగిన కార్యక్రమంలో డా. కె.నారాయణ, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యు లు వి.ఎస్.బోస్, ఈ.టి.నరసింహ, సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, బి.స్టాలిన్, రాష్ట్ర సమితి సభ్యులు బి.వెంకటేశం తదితరులు కలిసి షుబుల్లాఖాన్ చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు సీపీఐ సీనియర్ నాయకురాలు పి.ప్రేమ్ పావని, ఆర్.శంకర్ నాయక్, హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు నేర్లకంటి శ్రీకాంత్, కంపల్లి శ్రీనివాస్, నేతలు గ్యార నరేష్, సిహెచ్.శ్రీనివాస్, ఎస్.కె.లతీఫ్, మహమూద్, కళ్యాణ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తపాలా ఖాతాదారులు ఆన్ లైన్ సేవలు వినియోగించుకోవాలి

కార్వాన్ సాహు పోస్ట్ మాస్టర్ ఓంకార్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తపాలా ఖాతాదారులకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తున్నామని కార్వాన్ సాహు పోస్ట్ మాస్టర్ ఓంకార్ అన్నారు. గురువారం పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ లో ఖాతాదారులు ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ (ఐపిపిబి) ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. దీనివల్ల ఖాతా దారులకు సమయం ఆదా అవుతుందని, తమ ఇంటి వద్ద నుంచే పోస్టల్ సేవలు పొందవచ్చునని తెలిపారు. ప్రజలు పొదుపు ఖాతా, నెలవారీ పొదుపు, ఫిక్స్ డిపాజిట్, సుకన్య సమృద్ధి యోజన, టాటా ఏఐజీ పాలసీస్, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు తదితర సేవలను పొందవచ్చుని తెలిపారు. పోస్టల్ లైఫ్‌ఇన్సూరెన్స్ ద్వారా సురక్ష సువిధ, సుమంగళ్, యుగల్ సురక్ష, తదితర పాలసీలను అందిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ పోస్టల్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఖాతాదారులను కోరారు.

'నీతి, నిజాయితీకి మారుపేరు బూర్గుల

హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

నీతి, నిజాయితీకి మారుపేరు హైదరాబాద్ తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు అని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కొనియాడారు.బూర్గుల రామకృష్ణారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ బూర్గుల రామకృష్ణారావు 56వ వర్ధంతిని పురస్కరించుకుని లిబర్టీ వద్ద ఉన్న బూర్గుల రామకృష్ణారావు విగ్రహానికి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ వెంకటేశ్వరరావు తదితరులు కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ హైదరాబాద్ తొలి రాష్ట్ర ముఖ్య మంత్రిగా బూర్గుల రామకృష్ణారావు పని చేశారని, ఆయన అనేక ఉద్యమాలు నిర్వహించి, రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. నేడు ఉన్న రాజకీయాలలో నీతి, నిజాయితీ, నైతిక విలువలు మరిచి పదవి, అధికారం కోసం ఆశపడడం పెరిగిపోయిందన్నా రు. ఎన్నికల్లో పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు పెట్టి గెలవాలనుకోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదమన్నారు.ఆనాడు ఎంతో మంది ప్రజాస్వామ్యం కోసం పోరాటం చేశారని, అలాంటి ప్రజాస్వామ్య పరిరక్షణ నెలకొల్పాలంటే ఎన్నికల సంస్కరణ ముఖ్యమని పేర్కొన్నారు.ఎన్నికల్లో డబ్బు, కులానికి ప్రాధాన్యమివ్వకుండా, నీతి, నిజాయితీకి మారుపేరుగా ప్రజాస్వామ్య విలువలు కలిగిన బూర్గుల రామకృష్ణారావుకు నిజమైన నివాళులని బండారు దత్తాత్రేయ స్పష్టం చేశారు.

ప్రతిపక్షాలుండొద్దనే జగన్ కుట్ర

- అవినీతి లేదని సిమెన్స్ యాజమాన్యం చెపుతున్నా ఎందుకు పరిగణంలోకి తీసుకోలేదు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి పక్షాలు ఉండకూడదనే జగన్మోహన్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పీ.సాయిబాబా తెలిపారు. గురువారం అశోక్‌నగర్ జిల్లా కార్యాల యంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ప్రజల నుంచి తీవ్ర నిరసన జ్వా లలు ఎగిసిపడుతున్నా వాటిని పరిగణలోకి తీసుకోకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందన్నారు. స్కిన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ప్రధాన భాగస్వామ్యమైన సిమెన్స్ కంపెనీ యజమాన్యం సైతం ఎలాంటి అవినీతి జరగలేదని స్పష్టంగా చెబుతున్నా ఎందుకు పరిగణలోకి తీసుకోవడం లేదన్నారు. పోలీసులు ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడుపై అక్రమంగా కేసులు బనాయించడం దారుణమన్నారు. సీబీఐని అడ్డుపెట్టుకొని కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. చంద్రబాబాపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ప్రధాన కార్యదర్శి నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్ గౌడ్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పెద్దోజు రవీంద్రాచారి, ప్రశాంత్ యాదవ్, జోగింధర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

గోషామహల్ నియోజకవర్గంలో బస్తీబాట



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఆశిష్‌కుమార్ బస్తీబాట కార్యక్రమంలో భాగంగా గురువారం గోషామహల్ నియోజకవర్గ పరిధిలోని చూడి బజార్‌లో నిర్వహించిన బస్తీ బాట నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు ఆశిష్‌కుమార్‌యాదవ్ బస్తీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమ స్యల పై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్క రిస్తానని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆదేశాలతో గోషామహల్ నియోజకవర్గంలో బస్తీ బాట చేపట్టినట్లు, ఈ కార్యక్రమంలో బస్తీలోని మహిళలు యువకులు పాల్గొన్నారన్నారు

ఆ తెగలో తొలి మహిళా పైలట్

జయశ్రీ... నీలగిరిలోని బడుగ తెగకు చెందిన ఈమె మొన్నటి వరకు ఓ సాధారణ యువతి. కానీ ఇప్పుడు ఆమె పేరు దేశవ్యాప్తంగా వినిపిస్తుంది. తన తెగ నుంచి మొదటి మహిళా పైలట్‌గా చరిత్ర సృష్టించింది. ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఓ మంచి స్థాయికి ఎదిగిన వారిని మనం ఎంతో మందిని చూస్తూనే ఉన్నాం. అలాంటి వారి జాబితాలో చేరిన ఆమె విజయ గాథ నేటి మానవిలో...



తమిళనాడులోని నీలగిరి కొండల్లో పెద్దగా చదువుకోని గిరిజన గ్రామాలు పదుల సంఖ్యలో ఉన్నాయి. కానీ జయశ్రీ ఆ సంప్రదాయాన్ని బద్దలు కొట్టి పైలట్‌గా ఎదిగింది. ఆమె సొంతూరు నీలగిరి జిల్లా కొత్తగిరి సమీపంలోని కురుకుటి. ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, డిఫెన్స్ ట్రైనింగ్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు నిత్యం అక్కడి కొండల చుట్టూ తిరుగుతూ ఉంటాయి.

ఆ ఊరి జనం వాటిని చూసి మురిసిపోతూ ఉంటారు. కానీ వాటిని ఎక్కే అవకాశమే వారికి లేదు. ఆ విమానాలను చూస్తూ పెరిగిన జయశ్రీ ఎప్పటికైనా పైలట్ అవ్వాలని కలలు కనేది. అయితే అందుకోసం ఏం చదువుకోవాలో చెప్పేందుకు ఆ ఊరిలో ఎవరూ లేరు. దాంతో తన కలను కొంత కాలం పక్కన పెట్టేసింది. జయశ్రీ తండ్రి జె. మణి రిటైర్డ్ గ్రామ నిర్వాహకుడు, తల్లి మీనామణి సంగీత విద్వాంసురాలు. తల్లి దగ్గర డ్యాన్స్, సంగీతం నేర్చుకుంది.

ఊహించని మలుపు

పైలెట్ కావాలనే కోరిక బలంగా ఉంది. కానీ మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన ఆడపిల్ల కాబట్టి ఆ చదువుకు ధైర్యం చాలలేదు. కోయంబత్తూరులోని ఓ ప్రైవేట్ కాలేజీలో కంప్యూటర్ సైన్స్‌లో పీజీ చేసింది. జీవితంలో నిలదొక్కుకోవడానికి ఓ కంపెనీలో ఉద్యోగం సంపాదించింది. వ్యాపార విశ్లేషకురాలిగా మారింది. సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేసింది. మెషీన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్‌లో నైపుణ్యం సాధించింది. కానీ కోవిడ్‌తో ఆమె జీవితం ఊహించని మలుపు తిరిగింది. లాక్‌డౌన్ సమయంలో ఇంటి నుంచి పని ఇవ్వడంతో జయశ్రీ తిరిగి గ్రామానికి వచ్చింది. ఇంటి నుండి పని చేయడం మొదట బాగానే ఉన్నా నాలుగు గోడలకు పరిమితం కావడం ఆమెకు ఇష్టం లేదు. ఆ ఉద్యోగం చేయాలా వద్దా అనే ఆలోచనలో పడింది. మొదట కాస్త బయపడిన ధైర్యంగా ముందుకు నడిచింది. అప్పుడే పైలట్ కావాలనే తన ఆలోచనను తల్లిదండ్రులతో పంచుకుంది.

కఠినమైన శిక్షణను...

కూతురి కోరికను తల్లిదండ్రులు అంగీకరించడమే కాదు అన్ని విధాలుగా ప్రోత్సహించారు. ఇదే తన తొలి విజయంగా జయశ్రీ భావించింది. ఉద్యోగాన్ని వదులుకుని కూనూర్ సమీపంలోని వెల్లింగ్‌టన్ ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో టీచర్‌గా చేరింది. అక్కడ పనిచేసిన 6 నెలల్లో ఏవియేషన్ గురించి నేర్చుకుంది. తర్వాత దక్షిణాఫ్రికా ఉల్కాన్ ఏవియేషన్ ఇన్‌స్టిట్యూట్‌లో దరఖాస్తు చేసి ఆహ్వానం అందుకుంది. చేస్తున్న ఉద్యోగం మానేసి వేరే ఏదో చేస్తుందని తెలుసుకున్న కొంత మంది బంధువులు 'ఇంత ఖర్చుపెట్టి అమ్మాయిని విదేశాలకు పంపడం అవసరమా' అన్నారు. అయినా అవేమీ పట్టించుకోకుండా ఓ అడుగు ముందుకేసింది. జోహన్నెస్‌బర్గ్ విమానాశ్రమంలో కఠినమైన శిక్షణను విజయవంతంగా పూర్తి చేసింది. ప్రైవేట్ పైలట్ లైసెన్స్ కూడా పొందింది. బడుగర్ తెగలో ఈ ఘనత సాధించిన తొలి యువతిగా కీర్తి ఘడించింది. ఇటీవలె తన శిక్షణ పూర్తి చేసుకుని జయశ్రీ గ్రామానికి తిరిగి రావడంతో గ్రామస్తులు సంబరాలు చేసుకున్నారు.



సామాజిక సేవలోనూ...

పైలట్‌గా 70 గంటల పాటు ఆకాశంలో చక్కర్లు కొట్టింది. కమర్షియల్ పైలట్ లైసెన్స్ కోసం ఆమె పరీక్ష రాయాలి. అలాగే శిక్షణా కాలంలో 250 గంటల పాటు విమానం నడపాలి. అందుకు తాను సిద్ధమేనని గర్వంగా చెబుతోంది. అయితే బడుగ తెగ నుంచి ఇంతటి గొప్ప విజయం సాధించిన జయశ్రీ ఎంతో మంది అమ్మాయిలకు స్ఫూర్తిగా నిలుస్తుం దని చెప్పొచ్చు. ఒకవైపు తన కల నిజం చేసుకు నేందుకు కష్టపడుతూనే మరోవైపు సామాజిక సేవ కూడా చేస్తుంది. ఓ ట్రస్ట్‌లో వాలంటీర్‌గా చేరి తాను నివసించే కొండ గ్రామాలలోని పేద పిల్లలకు చదువు చెబుతోంది. తనకున్న సాంకేతిక పరిజ్ఞానంతో పిల్లలకు, కళాశాల విద్యార్థులకు కృత్రిమ మేధస్సు విద్యలో శిక్షణనిస్తుంది. ఐటీ ఉద్యోగం చేస్తున్న సమయంలోనే ఈ సేవా కార్యక్రమాల కోసం కొంత సమయం వెచ్చించేది. పైలట్‌గా చేరినా తన సేవా కార్యక్రమాలు మాత్రం ఆపను అంటుంది.


బరువు నియంత్రణకు...

టీనేజ్ అమ్మాయిల దృష్టంతా ఎప్పుడూ బరువు తగ్గడం మీదే వుంటుంది. దానికోసం ఎవరు ఏం చెప్పినా పాటిస్తూ వుంటారు. కొందరయితే భోజనం మానేయటం వంటివి చేస్తుంటారు. అయితే బరువు పెరగకుండా వుండాలనుకోవటం మంచిదే.. అదే సమయంలో శరీరానికి కావలసిన పోషకాలు సమృద్ధిగా అందేలా కూడా చూసుకోవాలి. లేదంటే శారీరక అనారోగ్యంతో పాటు, ముఖ కాంతి కూడా తగ్గిపోతుంది. అంటే సరైన ఆహారం తీసుకోకపోతే అందం మీద కూడా ఆ ప్రభావం పడుతుంది. కాబట్టి విటమిన్లు, ఖనిజాలు, లవణాలు, ప్రోటీన్లు ఇతర ఎంజైములు శరీరానికి చక్కగా అందేలా చూస్తే అందం, ఆరోగ్యం కూడా సొంతం అవుతాయి.

మరి అవన్నీ అందాలంటే ఏం చేయాలి అంటే... రోజూ ఓ గుప్పెడు మొలకెత్తిన గింజలు తినటమే. వీటినుంచి పుష్కలంగా లభించే మాంసకృత్తులు అత్యంత సురక్షితమయినవి. వీటిలో కొవ్వు శాతం తక్కువ, పీచు పదార్థం ఎక్కువ. కొలెస్ట్రాల్ అన్న మాటే ఉండదు. కాబట్టి బరువు పెరగకుండా ఉండాలన్నా, బరువు తగ్గాలన్నా రోజూ ఇవి తప్పక తీసుకోవాలి.

అంతే కాదు వీటిలో ఇంకా చాలా ప్రయోజనాలు దాగున్నాయి. ఈ గింజలకి ఇంత ప్రాధాన్యం ఎందుకూ అంటే మొలకెత్తే సమయంలో వీటిలో క్లోరోఫిల్ శాతం పెరుగుతుంది. ఇది రక్తహీనత తగ్గించటంలో సహాయపడుతుంది. అలాగే ఇవి మొలకెత్తే సమయం లో వీటిలో విటమిన్లు, పీచుపదార్థాల శాతం చాలా పెరుగుతుంది. పైగా సులువుగా జీర్ణం అవుతాయి, తిన్న ఆహారం జీర్ణం అయ్యేలా చేస్తాయి.

ఇంతకీ ఏవేవి తినాలి అంటే... గోధుమ, రాగి వంటి తృణ ధాన్యాలు, పెసలు, శెనగలు, బఠాణి, రాజ్మా, సోయా బీన్స్ వంటి చిక్కుడు జాతి గింజలు తినటం మంచిది. అలా అని ఎక్కువగా కూడా తినకూడదు. టీనేజర్లు అరకప్పు మొలకెత్తిన ధాన్యాలను తింటే సరిపోతుంది. అది బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్‌లలో ఎప్పుడయినా తినచ్చు. వీటిని నేరుగా తినటం, లేదా పొడి చేసుకుని సూపులో కలుపుకోవటం, జావగా చేసుకోవటం, లేదా రోటి పిండిలో, దోశల పిండిలో కలపటం వంటివి కూడా చేయవచ్చు. ఆరోగ్యం, అందం రెండింటిని కాపాడుకుంటూ బరువు తగ్గాలి అనుకుంటే ఈ మొలకెత్తిన గింజలు తినటం మొదలు పెట్టండి.





అందంగా మలుచుకోండి

అంతా బావుంది అనిపించినంతసేపూ కొత్తగా ఏమీ ఆలోచించలేం. లైఫ్‌లోనూ కొత్తగా ఏ మార్పూ రాదు. కానీ ఉన్న దాన్ని ఉన్నట్టు అంతా ఇష్టపడటం ఎంతో కాలం చేయలేం. ఏదో ఓ రోజున బోర్ అనిపిస్తుంది. ఇంకేదో కావాలనిపిస్తుంది. ఓ బ్రేక్, ఓ మార్పు కావాలని అనిపిస్తుంది. అదిగో అలా అనిపించింది అంటే అది లైఫ్‌లో సరికొత్త మార్పుకి శ్రీకారమే అని అంటున్నారు నిపుణులు. మరి అలా బ్రేక్ కావాలి, మార్పు కావాలి అనిపిస్తే అందుకు ఏం చేయాలంటే...

జీవితంలో కొత్తగా ఇంకేమన్నా మార్పులు జరిగితే బావుండును అనిపించగానే చాలా మంది.. ఏముంది ఇంతే, ఈ లైఫ్ ఇలా గడవాల్సిందే వంటి నైరాశ్యంలో పడిపోతారు ముందు. ఆ తర్వాత నెమ్మదిగా ఏం చేయొచ్చు అన్న విషయం కోసం ఆలోచిస్తారు. నిజానికి అందులో కొద్దిమంది మాత్రమే అనుకున్న దిశగా అడుగులు వేస్తారు. తాము కోరుకున్న మార్పుని తమ జీవితాల్లోకి ఆహ్వానిస్తారు. దాని నుంచి లభించే ఆనందాన్ని రుచి చూస్తారు. ఆ కొద్దిమందిలో మనం వున్నామా.. లేమా? అనేది మన ఆలోచనల మీద ఆధారపడి ఉంటుంది. అయితే ఆ లిస్ట్‌లో చేరాలంటే మనమేం చేయాలనేది నిపుణులు చెబుతున్నారు.

లైఫ్‌లో మార్పు కావాలని అనిపిస్తే ఆ మార్పు బయట ఎక్కడి నుంచో రాదు. అది మనలో రావాలని సూచిస్తున్నారు నిపుణులు. ముందుగా మన పరిధులు, పరిమితులు, పరిస్థితులు, వయసు వంటి వాటి గురించి ఆలోచించడం, భయపడటం, సందేహ పడటం మానేయాలి. వీటన్నిటినీ పక్కన పెట్టి ఏ మార్పు అయితే మీకు ఆనందాన్నిస్తుందని మీరు గాఢంగా నమ్ముతున్నారో ఆ మార్పు గురించి ఆలోచించండి. ఆ తర్వాత దానిని అమలు చేయడమెలాగో చూడండి. ప్రయత్నించండి. గట్టి సంకల్పం వుంటే ఏదీ అసాధ్యం కాదని గుర్తుంచుకోండి.

మీకు నచ్చిన ఓ కోర్స్ చేయడం, సగంలో ఆపేసిన హాబీని తిరిగి నేర్చుకోవడం, కొత్తగా ఓ హాబీని అలవర్చుకోవడం, ఈవినింగ్ కాలేజీలో చేరడం లేదా ఓ కొత్త భాషను నేర్చుకోవడం, సమాజసేవ, ఓ వ్యాపారం.. ఇలా ఏదైనా కావచ్చు. తప్పకుండా ఓ మంచి ప్రయత్నమే అవుతుంది. జీవితాన్ని ఇప్పటికంటే అందంగా మారుస్తుంది. నచ్చడం లేదంటూ పరిస్థితులను, జీవితాన్ని తిట్టుకుంటూ గడపటం, ఆ అసంతృప్తిని ఇంట్లో వారిపై చూపించడం, మనల్ని మనం బాధపెట్టుకోవడం కంటే జీవితాన్ని నచ్చినట్టు మార్చుకోవడం ఎంతో సులువు.

బీఆర్ఎస్ డైలమా

(మొదటిపేజి తరువాయి)

బంధమూ లేదని చెప్పేందుకే ఈ నోటీసులు ఇచ్చారనే చర్చ కూడా కొనసాగుతున్నది. అందువల్ల ఈ తతంగం 'నామ్ కే వాస్తే'గా ఉండాలన్నా, మున్ముందు మోడీ సర్కార్‌తో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలన్నా కచ్చితంగా బీఆర్ఎస్... భారత్‌కే జై కొట్టాల్సి ఉంటుందనే వాదనలు కూడా వినబడుతున్నాయి. ఇందుకు సంబంధించి గురువారం హైదరాబాద్‌లో నిర్వహించే బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో స్పష్టత వస్తుందా..? లేదా..? అన్నది చూడాలి.

జమిలితో అయోమయం

జమిలీ ఎన్నికలొస్తాయనే వార్తలు, ఊహాగానాలతో బీఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరవుతోంది. అసెంబ్లీ ఎన్నికల కోసం మూణ్నెల్ల ముందే తొందరపడి తొలి జాబితాను ప్రకటిం చటంతో బీఆర్ఎస్‌కు చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యేలు, సీనియర్లు ఇప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవైపు అసమ్మతి అదుపులోకి రాకపోగా.. మరోవైపు ఎన్నికల దాకా క్యాడర్‌ను, లీడర్లను 'జాగ్రత్తగా చూసుకోవాల్సి రావటం' తమకు తలకు మించిన భారంగా మారుతోందని వాపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జమిలీ ఎన్నికలకు కేంద్రం పచ్చజెండా ఊపితే... శాసనసభ ఎన్నికలు మరో రెండు మూడు నెలలు వాయిదా పడటం ఖాయం. అదే జరిగితే తొలి జాబితాలోని అభ్యర్థులకు ఐదారు నెలలపాటు 'పైసల' పాట్లు తప్పవు. ఇది తలుచుకుంటేనే భయంగా ఉందని బీఆర్ఎస్‌కు చెందిన ఓ సీనియర్ నేత ఆవేదన వ్యక్తం చేశారు. 'షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరిగితే ఓకే. అలాగాకుండా జమిలీ ఎన్నికలు వస్తే మాత్రం గెలుపు మాకు తలకు మించిన భారమవుతుంది. మేం ఎక్కువ కష్టపడాల్సి వస్తుంది. ఇది మా పార్టీకి ఇబ్బందికర పరిణామమే...' అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

కేంద్ర మంత్రి నెం.1 అవినీతి పరుడు



న్యూఢిల్లీ : రాజస్థాన్‌కు చెందిన సీనియర్ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజె విధేయుడు కైలాష్ మేఘ్వాల్ (89)ను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి బీజేపీ సస్పెండ్ చేసింది. కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ నెంబర్ 1 అవినీతిపరుడని ఆరోపిస్తూ ఆయన్ని కేంద్ర క్యాబినెట్ నుంచి తప్పించాలని డిమాండ్ చేయడమే కైలాష్ చేసిన నేరం. అంతకుముందు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సీపీ జోషీ ఇచ్చిన షోకాజ్ నోటీసుకు కైలాష్ సమాధానం ఇవ్వలేదు. అంతేకాక విలేకరుల సమావేశాన్ని ఏర్పాటుచేసి అర్జున్ రామ్‌ను కేంద్ర క్యాబినెట్ నుంచి తొలగించాలని ప్రధాని నరేంద్ర మోడీని డిమాండ్ చేశారు. కైలాష్ గతంలో రాజస్థాన్ శాసనసభ స్పీకర్‌గా పనిచేశారు. గత నెలలో అర్జున్ రామ్‌పై ఆయన తీవ్రమైన అవినీతి ఆరోపణలు చేశారు. రాష్ట్రంలోని చురా జిల్లాలో అధికారిగా పనిచేసినప్పుడు అర్జున్ కోట్లాది రూపాయలను ముడుపులుగా పుచ్చుకున్నాడని చెప్పారు.

రాజస్థాన్ శాసనసభకు డిసెంబర్‌లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కైలాష్, అర్జున్ మధ్య నెలకొన్న విభేదాలు బీజేపీని కలవరపరుస్తున్నాయి. పార్టీలో కింది స్థాయి నుంచి పై స్థాయి వరకూ అంతర్గత కుమ్ములాటలు జరుగుతున్నాయని కైలాష్ తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజెకు సన్నిహితంగా ఉండే నాయకులను లక్ష్యంగా చేసుకొని విమర్శల దాడి చేస్తున్నారని మండిపడ్డారు. తనను పార్టీ పట్టించుకోవడం లేదని, పరివర్తన్ యాత్రలో పాల్గొనేందుకు అనుమతించడం లేదని విమర్శించారు. అర్జున్ వ్యవహారంపై ఇప్పటికే ప్రధాని మోడీకి లేఖ రాశానని, ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయాల్సిందిగా ఎన్నికల కమిషన్‌ను కూడా కోరతానని చెప్పారు. రాబోయే శాసనసభ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని, బీజేపీ అభ్యర్థిని వేలాది ఓట్ల మెజారిటీతో ఓడిస్తానని తెలిపారు.

కాంగ్రెస్ కసరత్తు

(మొదటిపేజి తరువాయి)

సమావేశాలతోపాటు ఎన్నికల సమరంలో పార్టీకి, ప్రజలకు కమ్యూనికేషన్, మీడియా పాత్ర కీలకమని భావిస్తున్నది. అందుకే కమ్యూనికేషన్ అండ్ మీడియా కమిటీ చైర్మెన్‌గా సీనియర్ నేత కుసుమకుమార్‌ను నియమించింది. ఎన్నికల్లో పార్టీ ఇచ్చే హామీలు, బీఆర్ఎస్, బీజేపీని ఎదుర్కొని, వాటికి ధీటైన సమాధానం ఇచ్చేందుకు సోషల్ మీడియాను ప్రముఖంగా ఉపయోగించుకోవాలని భావిస్తోంది. రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు సోషల్ మీడియా బాధ్యులను నియమిస్తోంది. పార్టీ ఏదైనా ఒక ప్రకటన విడుదల చేసిన వెంటనే అది మారుమూల పల్లెలకు చేరేలా పక్కా ప్లాన్ చేస్తోంది. అధికార పార్టీ వైఫల్యాలను, బీజేపీ విద్వేషపూరిత వ్యాఖ్యలను ఎప్పటికప్పుడు ఎండగట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తుంది. తద్వారా ప్రజలకు మరింత దగ్గరై...ఓటర్లను ఆకర్షించేలా ప్రణాళికలు రచిస్తోంది. అందుకు గాంధీభవన్‌లో ఓ లైబ్రరీని సైతం ఏర్పాటు చేయబోతున్నది.

సభలను అడ్డుకునే సంస్కృతి ఇక్కడే : ఠాక్రే

ప్రతిపక్ష పార్టీల సభను అడ్డుకునే సంస్కృతిని తెలంగాణ రాష్ట్రంలో చూస్తున్నానని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే చెప్పారు. సీడబ్ల్యూసీ సమావేశాలు దేశానికి మంచి సంకేతం ఇస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటై విజయభేరి సభను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు.

నియోజకవర్గాల వారీగా చార్జిషీట్ విడుదల : సంపత్‌కుమార్

ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ చార్జిషీట్ విడుదల చేశామని చార్జిషీట్ కమిటీ చైర్మెన్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ తెలిపారు. త్వరలో నియోజకవర్గాల వారీగా విడుదల చేస్తామన్నారు. అందులో ఎమ్మెల్యేలు చేసిన అరాచకాలు, అమలు కానీ హామీలు ఉంటాయని తెలిపారు. ఈ తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ అసమర్థ పాలనను ప్రజల్లోకి తీసుకెళతామన్నారు. 'తిరగబడుదాం...తరిమికొడదాం' కార్యక్రమాన్ని పోస్టు కార్డు ద్వారా ప్రతి ఇంటికి చేరవేయాలని కోరారు.

విజయభేరికి విస్తృత ప్రచారం :కుసుమకుమార్, చామలకిరణ్‌కుమార్‌రెడ్డి

తుక్కుగూడ విజయభేరి సభను విజయవంతం చేసేందుకు విస్తృత ప్రచారం చేస్తున్నామని కమ్యూనికేషన్ అండ్ మీడియా కమిటీ చైర్మెన్ కుసుమకుమార్, పార్టీ ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. సభకు ముఖ్యనేతలతోపాటు 29 రాష్ట్రాలు, ఏడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఉన్న టీపీసీసీ, సీఎల్పీ నాయకులు వస్తున్నారని వివరించారు. ఏఐసీసీ మాదిరిగా గాంధీభవన్‌లో లైబ్రరీ,రీసెర్చ్ వింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

పది రోజుల్లో నివేదిక ఇస్తాం : ప్రేమ్‌సాగర్ రావు

కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి తీసుకురావడానికి అవసరమైన పక్కా వ్యూహాన్ని తయారు చేస్తున్నామని టీపీసీసీ స్ట్రాటజీ కమిటీ చైర్మెన్ ప్రేమ్‌సాగర్‌రావు వెల్లడించారు. ఆ నివేదికను పది రోజుల్లో అధిష్టానానికి అందజేస్తామన్నారు. తొమ్మిదిన్నరేండ్లలో బీఆర్ఎస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తప్పనిసరిగా హాజరుకండి

న్యూఢిల్లీ: ఈ నెల 18 నుంచి 22 వరకు జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాలకు హాజరు కావాలని బిజెపి, కాంగ్రెస్ తమ ఎంపీలకు విప్‌లు జారీ చేశాయి. ఎంపీలు పార్లమెంట్‌కు హాజరు కావాలని, పార్టీ వైఖరికి మద్దతు ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ విప్ జారీ చేసింది. ముఖ్యమైన బిల్లులపై చర్చించేందుకు, ప్రభుత్వ వైఖరికి మద్దతివ్వడానికి పార్లమెంట్‌కు హాజరు కావాలని బిజెపి తమ ఎంపీలను కోరింది. ఈ నెల 18 నుంచి ప్రారంభమయ్యే ఐదు రోజుల పార్లమెంట్ సమావేశాల్లో.. 75 ఏళ్ల పార్లమెంటు ప్రయాణం, విజయాలు, అనుభవాలు, జ్ఞాపకాలు, రాజ్యాంగ సభ నుంచి ఇప్పటి వరకు ప్రయాణంపై ప్రత్యేక చర్చను ప్రభుత్వం ప్రక్రియలో జాబితా చేసింది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన బిల్లును కూడా ప్రభుత్వం ప్రొసీడింగ్స్‌లో జాబితా చేసింది. గత వర్షాకాల సమావేశాల్లోనే ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు పాత భవనంలో కాకుండా కొత్త భవనంలో సభా కార్యక్రమాలు జరిగే అవకాశం ఉంది. లోక్‌సభకు జాబితా చేయబడిన ఇతర బిల్లులలో న్యాయవాదుల (సవరణ) బిల్లు, 2023 ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పీరియాడికల్స్ బిల్లు, 2023 ఉన్నాయి. ఈ బిల్లులన్నీ ఇప్పటికే రాజ్యసభ ఆమోదించింది. ఇవే కాకుండా.. 'పోస్టాఫీసు బిల్లు, 2023' కూడా లోక్‌సభ ప్రొసీడింగ్స్‌లో జాబితా చేయబడింది. ఈ బిల్లును ఆగస్టు 10న రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ జాబితా తాత్కాలికమైనదని.. మరిన్ని అంశాలను జోడించే అవకాశముందని సంబంధిత వర్గాలు తెలిపాయి. పాత పార్లమెంట్ భవనంలో ప్రత్యేక సమావేశాలు ప్రారంభం కానుండగా.. మరుసటి రోజు కొత్త భవనంలో సభా కార్యక్రమాలు జరిగే అవకాశం ఉంది. సెప్టెంబర్ 18న ప్రారంభమయ్యే ఐదు రోజుల పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు ముందుగా.. ప్రభుత్వం ఈ నెల 17న అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

సనాతన ధర్మాన్ని నాశనం చేస్తున్నారు

- ప్రతిపక్షాలపై మోడీ విమర్శలు..
- మండిపడిన కాంగ్రెస్



భోపాల్ : అహంకారపూరితమైన ప్రతిపక్ష కూటమి సనాతన ధర్మాన్ని నాశనం చేయాలని ప్రయత్నిస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ విమర్శించారు. స్వామి వివేకానంద, లోకమాన్య తిలక్ వంటి వారికి సనాతన ధర్మం స్ఫూర్తినిచ్చిందని గుర్తు చేశారు. మధ్యప్రదేశ్‌లోని బినాలో పారిశ్రామిక ప్రాజెక్టులను గురువారం ప్రారంభించిన అనంతరం జరిగిన కార్యక్రమంలో మోడీ ప్రసంగించారు. 'ఈ రోజు వారు బహిరంగంగా సనాతన ధర్మాన్ని లక్ష్యంగా చేసుకోవడం మొదలు పెట్టారు. రేపు మనపై దాడులు పెంచుతారు. దేశంలోని సనాతనవాదులు, దేశాన్ని ప్రేమించే వారు జాగరూకతతో వ్యవహరించాలి' అని ప్రజలను కోరారు. మధ్యప్రదేశ్‌లో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టులకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారని, అనేక రాష్ట్రాల వార్షిక బడ్జెట్ల కేటాయింపుల కంటే ఇది అధికమని ఆయన చెప్పారు. రాష్ట్రాన్ని గతంలో పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు అవినీతి, నేరాలు తప్ప సాధించిందేమీ లేదని విమర్శించారు. కాగా ప్రధాని వ్యాఖ్యలపై కాంగ్రెస్ మండిపడింది. ప్రతిపక్షాలను దూషించడానికి ప్రభుత్వ కార్యక్రమాన్ని వాడుకున్నారని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. జీఏ-ఎన్డీఏ (గౌతమ్ అదానీ ఎన్డీఏ)కు మోడీ నేతృత్వం వహిస్తున్నారని అందరికీ తెలిసిన విషయమేనని వ్యాఖ్యానించారు.


కవితకు మరోసారి ఈడీ నోటీసు

న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం కుంభకోణం కేసు మరోసారి చర్చనీయాంశమవుతోంది. గత కొద్ది రోజులుగా స్తబ్దతగా ఉన్న ఈ కేసు తెరపైకి వచ్చింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట కవితకు తాజాగా ఈడీ నోటీసు జారీ చేసింది. నేడు (శుక్రవారం) విచారణకు హాజరుకావాలంటూ నోటీసులో పేర్కొంది. కవితను అరెస్టు చేస్తారని గతంలోనే వార్తలొచ్చాయి. కానీ అలాంటిదేమీ రగలేదు. దీంతో ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. ఇది బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని ఆరోపణలకు తావిచ్చింది. ఇలాంటి తరుణంలో ఉన్నట్టుండి కవితకు నోటీసులు ఇవ్వడం మరోసారి చర్చకు దారి తీసింది.

సౌత్ గ్రూప్‌లో ఉన్నవాళ్లంతా అప్రూవర్లుగా మారిపోయారు. దీంతో ఈ కేసు మళ్లీ మొదటికొచ్చింది. ఇందులో భాగంగానే కవితకు ఈడీ మళ్లీ నోటీసులు ఇచ్చిందన్న చర్చ నడుస్తున్నది. తాజాగా మరోసారి ఈడీ నోటీసు ఇవ్వడంతో కవిత అరెస్టుపైనా ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి.

చంద్రబాబు బెయిల్ కేసు 20కి వాయిదా

- టీడీపీతో కలిసే పోటీ : స్పష్టతనిచ్చిన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్



అమరావతి : ఇరిగేషన్ ప్రాజెక్టుల సందర్శనకు వెళ్లేప్పుడు జరిగిన ఘటన నేపథ్యంలో అన్నమయ్య జిల్లా ముదివేడు పోలీసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ ఈ నెల 20కి వాయిదా పడింది. ఈ వ్యవహారంపై సమగ్ర వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది. ప్రతివాదులైన ముదివేడు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్, అన్నమయ్య జిల్లా ఎస్పీకి నోటీసులు జారీ చేస్తూ జస్టిస్ కె సురేష్‌రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ముదివేడు పోలీసులు తనపై కేసు (79/2023) నమోదుచేశారని, ఈ కేసులో బెయిల్ ఇవ్వాలని చంద్రబాబు పిటిషన్ దాఖలు చేశారు. ర్యాలీ నిర్వహించేందుకు పోలీసుల నుంచి ముందుగా అనుమతి తీసుకున్నామని, అంగళ్లు కూడలికి ర్యాలీ చేరుకోగానే అధికారపార్టీ వాళ్లు కాన్వాయిపై రాళ్లు వేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. వివరాలు సమర్పించేందుకు వారం రోజుల గడువు కావాలని పోలీసుల తరపున అదనపు పిపి దుష్యంత్ రెడ్డి కోరడంతో హైకోర్టు అనుమతినిచ్చింది.

నారాయణ కేసులు 25కు వాయిదా

రాజధాని అమరావతి ప్రాంతంలో అసైన్డ్ భూముల కొనుగోలు వ్యవహారంపై మాజీ మంత్రి పి నారాయణ, ఇతరులపై 2020లో సిఐడి నమోదు చేసిన కేసును సవాల్ చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ ఈ నెల 25కు వాయిదా పడింది. ఇదే తరహాలోని పిటిషన్లను కూడా ఈ వ్యాజ్యంతో జత చేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. పిటిషనర్లపై తొందరపాటు చర్యలు వద్దంటూ గతంలోని మధ్యంతర ఉత్తర్వులను మరోసారి పొడిగించింది. ఈ నెల 25న జరిగే విచారణలో ఇరుపక్షాలు వాదనలు వినిపించాలని ఉత్తర్వులు జారీ చేసింది.

చంద్రబాబుతో జనసేన నేత ములాఖాత్

రానున్న ఎన్నికల్లో టీడీపీతో కలిసే జనసేన పోటీ చేస్తుందని ఆ పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. 'స్కిల్ స్కామ్‌లో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడును బాలకృష్ణ, లోకేష్‌లతో కలిసి ఆయన గురువారం ములాఖత్ అయ్యారు. 40 నిమిషాల ములాఖాత్ అనంతరం బాలకృష్ణ, లోకేష్‌లతో కలిసి ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. 'గత ఎన్నికల్లో విధానాల పరంగా భిన్నమైన ఆలోచనలు ఉండటంతో విడిగా పోటీ చేశాం. మా నాన్న అస్థికలు కాశీలో కలపడానికి వెళ్లినప్పుడు ముంబైలో బాంబు దాడి జరిగింది. తరువాత పార్లమెంట్‌పై దాడి జరిగింది. దేశానికి బలమైన నాయకుడు కావాలనే ఆకాంక్షతో మోడీకి మద్దతు తెలిపాను. నాటి నుంచి నేటి వరకూ మోడీ పిలిస్తేనే వెళ్లాను' అని అన్నారు. చంద్రబాబు రిమాండ్ ముమ్మాటికీ రాజకీయ కక్షసాధింపే అని అన్నారు.

ఇంజనీర్ల పితామహుడు విశ్వేశ్వరయ్య

'మంచి పౌరుడిని నిర్మించడమే దేశ నిర్మాణానికి మార్గం. మెజారిటీ పౌరులు సమర్ధవంతంగా, మంచి స్వభావాన్ని కలిగి ఉండాలి మరియు సహేతుకమైన ఉన్నత కర్తవ్యాన్ని కలిగి ఉండాలి'
– దా.మోక్షగుండం విశ్వేశ్వరయ



- ఇంజనీర్లకు ఆదర్శప్రాయుడు
- నేడు ఇంజనీర్స్ డే
- భారతదేశంతో పాటు, శ్రీలంక, టాంజానియా (ఆఫ్రికా)లోనూ ఇంజనీర్స్ డే

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఏ దేశమైనా, ఏ పట్టణమైనా అభివృద్ధి చెందడంలో ఇంజనీర్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. మానవ జీవన శైలిని ఇంజనీర్లు సులభతరం చేశారు. ఇంజనీరింగ్‌లో కెరీర్ అనేది సైన్స్ సబ్జెక్టులతో (గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ) ఇంటర్మీడియట్ చదివే విద్యార్థుల కల. ఇంజనీర్లు కావడం ఇందులో సందేహం లేదు. ఇందులో భాగంగానే సివిల్ ఇంజనీర్ కావాల నుకునే వారిలో చాలా మంది ఉన్నారు. అయితే భారతదేశపు మొదటి సివిల్ ఇంజనీర్ డా.మోక్ష గుండం విశ్వేశ్వరయ్యను (ఎం.వీ) పిలుస్తారు. ఇంజనీర్ల పితామహుడుగా గుర్తింపు పొందిన ఆయన నేటికీ ఆదర్శప్రాయుడే. నేడు ఇంజనీర్స్ డే సందర్భంగా ప్రత్యేకంగా కథనం

డాక్టర్ ఎం. విశ్వేశ్వరయ్య 1860 సెప్టెంబర్ 15న మైసూరులోని కోలార్ జిల్లా, ముద్దనహళ్లిలో జన్మించారు. ఎం.వీ పుట్టిన రోజు సెప్టెంబర్ 15ను భారత ప్రభుత్వం 1868లో ఇంజనీర్స్ డేగా ప్రకటిం చిన విషయం తెలిసిందే. ఇంజనీరింగ్ రంగంలో ఎం.వీ (డ్యామ్‌లు, రిజర్వాయర్లు, జలవిద్యుత్ ప్రాజెక్టులు) చేసిన అద్భుతమైన పని కారణంగా, 1955, సెప్టెంబర్ 15న ఆయనకు భారతరత్న అవార్డు ప్రకటించారు. దాంతో ఈ రోజును జాతీయ ఇంజనీర్స్ దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటారు.

> హైదరాబాద్‌లో నిజాం నవాబు విజ్ఞప్తి మేరకు విశ్వేశ్వరయ్య డ్రయినేజీ, తాగునీటి సరఫరా వ్యవస్థలను డిజైన్ చేశారు. దాంతో వరదల నుంచి హైదరాబాద్‌కు దాదాపుగా విముక్తి లభించింది. అలాగే తిరుమల నుంచి తిరుపతి ఘాట్ రోడ్డు నిర్మాణానికి ప్లాన్ రూపకల్పనలో విశ్వేశ్వరయ్య కీలక పాత్ర పోషించారు.

12 ఏండ్లప్పుడే తండ్రి మరణం

ఎం.వీ తండ్రి శ్రీనివాస శాస్త్రి సంస్కృత పండితులు, ఆయుర్వేద వైద్యుడుకూడా. విశ్వేశ్వరయ్య తల్లి పేరు వెంకటలక్ష్మమ్మ. సాధారణ కుటుం బంలో జన్మించిన విశ్వేశ్వరయ్య 12 సంవత్సరాల వయస్సులో తండ్రి మరణిం చారు. క్లిష్ట పరిస్థితుల్లో కూడా తన పాఠశాల విద్యను పూర్తి చేశారు. ఆ తర్వాత, పూణేలోని కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నుండి సివిల్ ఇంజనీరింగ్‌లో పట్టా పొందారు.

ఉద్యోగం

పుణెలో ఇంజనీరింగు పూర్తయిన తరువాత ఎంవీ బొంబాయి ప్రజా పనుల శాఖలో అసిస్టెంట్ ఇంజి నీరుగా చేరారు. తరువాత, భారత నీటిపారుదల కమిష నులో చేరవలసినదిగా ఆహ్వా నం వచ్చింది. ఆయన దక్కను ప్రాంతంలో చక్కని నీటిపా రుదల వ్యవస్థను రూపొం దించాడు. నీటి ప్రవాహానికి తగినట్టుగా ఆనకట్టకు ఎటువంటి ప్రమాదం కలగకుండా నీటిని నిల్వచేయగలిగిన ఆటోమాటిక్ వరద గేట్ల వ్యవస్థను ఆయన రూపొందించారు. 1903లో మొదటిసారిగా దీనిని పుణె దగ్గరి ఖడక్‌వాస్లా వద్ద నెలకొల్పారు. వరద సమయంలో ఆనకట్ట భద్రతను దష్టిలో ఉంచుకుంటూనే అత్యధిక నీటి నిల్వ చేసే విధానం ఇది. దీని తరువాత గ్వాలియర్ వద్ద అల తిగ్రా వద్ద, మైసూరు వద్ద గల కష్ణరాజ సాగర్ ఆనకట్టలలోను దీనిని వాడారు. 1906-1907 మధ్య కాలంలో అతన్ని భారత ప్రభుత్వం యెమెన్ లోని ఆడెన్ కి పంపించి అక్కడి నీటి పారుదల వ్యవస్థనూ, మురికి కాలువల వ్యవస్థను రూపకల్పన చేయాలని కోరింది. ఆయన నిర్దేశించిన పథకం ప్రకారం అక్కడ మంచి ప్రాజెక్టు విజయవంతంగా పూర్తిచేశారు.

హైదరాబాద్ నగరాన్ని వరదల నుండి రక్షించడానికి ఒక వ్యవస్థను రూపొందించినపుడు, ఆయనకు గొప్ప పేరు వచ్చింది. విశాఖపట్నం రేవును సముద్రపు కోత నుంచి రక్షించే వ్యవస్థను రూపొందించడంలో కూడా ఆయన పాత్ర ఉంది. కావేరీ నది పై నిర్మించిన కష్ణరాజసాగర్ ఆనకట్ట ఆది నుంచి అంతం వరకు ఆయన పర్యవేక్షణలోనే జరిగింది. అప్పట్లో కష్ణరాజ సాగర్ ఆనకట్ట ఆసియా ఖండంలోనే అతిపెద్దది.

భారతదేశంతో పాటు, శ్రీలంక, ఆఫ్రికాలో సైతం వేడుకలు

మోక్షగుండం విశ్వేశ్వరయ్య తన జీవితకాలంలో బ్రిటీష్ ఇండియన్ ఎంపైర్ యొక్క నైట్ కమాండర్ అవార్డును, స్వాతంత్ర్యం తర్వాత దేశంలోని అత్యున్నతమైన భారతరత్నను పొందారు. ఇంజనీరింగ్‌లో పితామహుడైన ఎంవీ సివిల్ ఇంజనీర్‌గానే కాకుండా రాజకీయ నాయకుడుగా, మైసూర్ 19వ దివాన్‌గా కూడా పనిచేశారు. బాంబే పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేశారు. మైసూర్‌లోని కష్ణ రాజ సాగర్ డ్యామ్ అభివద్ధి, దక్కన్ పీఠభూమిలో నీటిపారుదల వ్యవస్థ, హైదరాబాద్‌కు వరద రక్షణ వ్యవస్థ వంటి సంక్లిష్టమైన పనులను ఆయన చేశారు. దీంతో పాటు సివిల్ ఇంజనీరింగ్ ప్రాజెక్టు కింద చాలా పనులు జరిగాయి. మైసూర్ దివాన్‌గా, అతను మైసూర్ సోప్ ఫ్యాక్టరీ, బెంగళూరు వ్యవ సాయ విశ్వవిద్యాలయం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్, మైసూర్ ఐరన్ అండ్ స్టీల్ వర్క్స్, ప్రభుత్వ ఇంజి నీరింగ్ కళాశాల, అనేక ఇతర పరిశ్రమలను స్థాపించారు. ఈ రోజు భారతదేశంతో పాటు, శ్రీలంక, టాంజానియా (ఆఫ్రికా)లో కూడా (సెప్టెంబర్ 15న) ఇంజనీర్స్ డే జరుపుకుంటారు. మన దేశంలోని ఇంజనీర్లను గౌరవించడం, దేశ నిర్మాణానికి సహకరించడం మనందరి బాధ్యత.

మనది ఇంజనీర్ల దేశం

అత్యధిక ఇంజనీర్లు ఉన్న ప్రపంచంలో భారతదేశం రెండో దేశం. అందుకే దీన్ని ఇంజనీర్ల దేశం అంటారు. భారతదేశ సమగ్రాభివద్ధిలో ఇంజి నీర్లకు ముఖ్యమైన పాత్ర ఉంది. భారతదేశానికి సివిల్ ఇంజనీరింగ్ చాలా ముఖ్యమైనది. సివిల్ ఇంజనీరిం గ్‌తో పాటు, ఐటీ పరిశ్రమలో భారతదేశం నెంబర్ వన్ దిశగా వేగంగా దూసుకుపోతోంది. ఇంజనీరింగ్ మెకానికల్, ఏరోనాటికల్, కెమికల్, కంప్యూటర్ మొదలైన ఇతర రూపాలు కూడా భారతదేశ అభివద్ధికి చాలా ముఖ్యమైనవి.

దేవాలయంగా ఆ స్థలం

ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా ఎం.వీ జన్మస్థలంలోని సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్మారక చిహ్నం దగ్గర పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని విశ్వేశ్వరయ్య నేషనల్ మెమోరియల్ ట్రస్ట్ నిర్వహిస్తోంది. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అవార్డులు, బిరుదులు, ఆయన వ్యక్తిగత వస్తువులను ప్రదర్శిస్తారు. స్థానికులు ఈ స్థలాన్ని దేవాలయంలా భావిస్తారు. ఇంజనీరింగ్ విద్యార్థులు ముందుకు సాగేవిధంగా చైతన్యం చేస్తారు. పరిశోధనలో వున్న యువ ఇంజనీర్లకు రివార్డ్స్ అందిస్తారు.

మోక్షగుండం విశ్వేశ్వరయ్య
భారత ఇంజనీరింగ్ రత్నం

- జిల్లా పరిషత్ ఏఈ ఎం.జగపతిబాబు

నవతెలంగాణ-కీసర



భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య భారతీయ ఇంజనీరింగ్ రంగానికి పితామహుడు అని జిల్లా పరిషత్ ఏఈ ఎం.జగపతిబాబు అన్నారు. ఇంజనీర్స్ డే సందర్భంగా నవతెలంగాణ పత్రికతో ఆయన మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వర య్య జయంతిని పురస్కరిం చుకుని ఇంజనీర్స్ డే జరుపుకోవడం చాలా సంతోషకరం అన్నారు. నేటి యువత, విద్యార్థులు మోక్షగుండం విశ్వేశ్వరయ్యను స్ఫూర్తిగా తీసుకుని బాగా చదువుకుని గొప్ప వ్యక్తులుగా రాణించాలన్నారు. విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా స్కిల్ డెవలప్మెంట్‌లో సైతం రాణించాలని కోరారు. కీసర, ఘట్కేసర్ మండ లాల్లో జిల్లా పరిషత్ నుంచి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిం దన్నారు. చేసిన పనులు పూర్తి అయ్యాక వాటిని చూస్తుంటే చాలా సంతోషం అనిపిస్తుందన్నారు. కష్టపడి పనిచేసిన అధికారులకు సమాజంలో ఎల్లపుడు గుర్తింపు ఉంటుందన్నారు.

దేశ ఖ్యాతిని నలుదిశలా చాటిచెప్పిన
గొప్ప ఇంజనీర్ విశ్వేశ్వరయ్య

నవతెలంగాణ-కీసర



ఇంజనీరింగ్ ప్రతిభతో అసాధారణ విజయం సాధించిన వారిలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఒకరని దమ్మాయిగూడ మున్సిపల్ డీఈ బి .చిరంజీవి అన్నారు. ఇంజనీర్స్ డే సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజి నీర్‌గా మన దేశ ఖ్యాతిని నలు దిశ లా చాటిన గొప్ప వ్యక్తి మోక్షగుండం విశ్వేశ్వ రయ్య అన్నారు. ఆయన మార్గదర్శ కత్వంలో నిర్మాణాలు నేటికీ అవి చెక్కుచె దరలేదంటే అతిశయోక్తి కాదన్నారు. ప్రతి ఒక్కరూ ఉపయోగించే యంత్రాలు, పరికరాలు నిర్మాణాలు, డిజిటల్ సిస్టంలో రూపొందించడంలో , ఆవిష్కరిం చడంలో ఇంజనీరింగ్ పాత్ర ఉంటుందన్నారు ఇంజనీర్ లేకుంటే ఏదీ లేదన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్



కేంద్రానికి ఎల్ఐసీ రూ.1831 కోట్ల డివిడెండ్

- మంత్రి సీతారామన్‌కు అందించిన సంస్థ

న్యూఢిల్లీ : దేశంలోనే దిగ్గజ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) కేంద్ర ప్రభుత్వానికి రూ.1831.09 కోట్ల డివిడెండ్‌ను ప్రకటించింది. ఈ మొత్తానికి విలువ చేసే చెక్కును గురువారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఎల్ఐసి ఉన్నతాధికారులు అందించారు. మంత్రిని కలిసిన వారిలో ఎల్ఐసీ మేనేజింగ్ డైరెక్టర్లు ఎం జగన్నాథ్, తబ్లేష్ పాండే, సత్‌పాల్ బానూ, ఆర్ దోరైస్వామీ, నార్తర్న్ జోన్ జీఎం జీపీఎస్ బజాజ్, ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి ఎంపి తంగారియా ఉన్నారు. కేంద్రానికి ఈ మొత్తం డివిడెండ్ అందించడానికి ఆగస్టు 22న ఎల్ఐసీ వార్షిక సాధారణ సమావేశంలో వాటాదారులు ఆమోదం తెలిపారని ఆ సంస్థ పేర్కొంది. 1956లో రూ.5 కోట్ల మూలధనంతో సంస్థ ప్రస్థానం మొదలయ్యిందని ఎల్ఐసీ గుర్తు చేసింది. 2023 మార్చి ముగింపు నాటికి రూ.45,50,571.73 కోట్ల ఆస్తులకు చేరిందని పేర్కొంది. గడిచిన రెండు దశాబ్దాలుగా అనేక ప్రయివేటు రంగ బీమా సంస్థలు వచ్చినప్పటికీ.. ఇప్పటికీ ఎల్ఐసీనే మార్కెట్ లీడర్‌గా ఉందని తెలిపింది.

ఎన్‌బీఎఫ్‌సీల్లో ఎల్ఐసీ హౌజింగ్ ఫైనాన్స్ టాప్

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తాజాగా బ్యాంకింగేతర విత్త సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల విభజనలో ఎల్ఐసీ సబ్సిడరీ సంస్థ ఎల్ఐసీ హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎల్ఐసీహెచ్ఎఫ్ఎల్) టాప్‌లో ఉంది. ఎగువ స్థాయి (అప్పర్ లేయర్) ఎన్‌బీఎఫ్‌సీలుగా 15 సంస్థలను ఆర్‌బీఐ గుర్తించింది. బడా ఎన్‌బిఎఫ్‌సిల జాబితాలో ఎల్ఐసీ హౌజింగ్ ఫైనాన్స్ అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో బజాజ్ ఫైనాన్స్, శ్రీరామ్ ఫైనాన్స్, టాటా సన్స్, ఎల్అండ్‌టీ ఫైనాన్స్ కంపెనీలున్నాయి. ఎన్‌బీఎఫ్‌సీలకు సంబంధించి 2021 అక్టోబర్ నాలుగు కేటగిరీలుగా, వివిధ దశల నియంత్రణ విధానాన్ని ఆర్‌బీఐ ప్రవేశపెట్టింది. ఆర్థిక వ్యవస్థలో రిస్కును తగ్గించడానికి.. వీటిపై అధికంగా నిఘా ఉంచడానికి ఈ విధానాన్ని అవలంబిస్తుంది. ఈ క్రమంలోనే అగ్రశ్రేణీ, అప్పర్ లేయర్, మిడిల్ లేయర్, బేస్ లేయర్ అని ఎన్‌బీఎఫ్‌సీలను విభజించింది.

తెలుగు యువకుడికి జేమ్స్ డైసన్ అవార్డు

నవతెలంగాణ - హైదరాబాద్

ప్రతిష్ఠాత్మక జేమ్స్ డైసన్ అవార్డు (ఇండియా)-2023ను తెలుగు యువకుడైన ప్రవీణ్‌కుమార్ గెలుచుకున్నారు. వినూత్న ఉత్పత్తుల తయారీ, పనితీరులో ఆయన చూపించిన ప్రతిభకు ఈ అవార్డు అందించినట్లు నిర్వహణ కమిటీ ప్రకటించింది. అవార్డు కింద రూ.5 లక్షల నగదును గెలుచుకున్నట్లు తెలిపింది. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి ప్రాంతానికి చెందిన ప్రవీణ్.. ఐఐటీ మద్రాస్ రీసెర్చ్ పార్క్ ఇంక్యుబేటర్ కేంద్రంగా మౌస్‌వేర్ అనే అంకుర సంస్థను నిర్వహిస్తున్నారు. సాంకేతికత, ఇతర డిజిటల్ పరికరాలు సైతం వాడలేని స్థితిలో ఉన్న దివ్యాంగుల కోసం ఈ సంస్థ ప్రత్యేక పరికరాలను రూపొందించింది. 'డెక్స్‌ట్రోవేర్ డివైజెస్' అని పిలిచే ఈ పరికరాలు తల కదలికల ద్వారా సెన్సర్లు సేకరించే సమాచారాన్ని స్వీకరించి అందుకు అనుగుణంగా పనిచేస్తాయి. తాను రూపొందించిన ఈ పరికరాలు దివ్యాంగులందరికీ చేరేలా చేయడాన్నే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రవీణ్ తెలిపారు. జేమ్స్ డైసన్ అవార్డు యజమాన్యం ప్రపంచవ్యాప్తంగా 28 దేశాల్లో పోటీలు నిర్వహిస్తోంది. దివ్యాంగుల సమస్యలకు ఇంజీనీరింగ్ ద్వారా సులువైన పరిష్కారాలు ఆవిష్కరించే యువతను ప్రోత్సహిస్తోంది. జేమ్స్ డైసన్ అవార్డుకు సంబంధించి భారత్ విజేతగా నిలిచి ప్రపంచస్థాయి పోటీలకు అర్హత సాధించారు. అంతర్జాతీయ పోటీల్లో టాప్-20 విజేతల జాబితాను అక్టోబరు 18న, ప్రపంచవిజేతను నవంబరు 15న ప్రకటిస్తారని ప్రవీణ్ తెలిపారు.

గూగుల్‌లో మళ్లీ తొలగింపులు

వాషింగ్టన్ : గూగుల్ మాతృసంస్థ అల్ఫాబెట్ మరోమారు ఉద్యోగుల తొలగింపునకు పాల్పడింది. ఆర్థిక మాంద్యం భయాలతో ఉద్వాసనలు కొనసాగుతున్నాయి. నియామకాల విభాగంలోని వందలాది మందిపై వేటు వేసింది. వీరిలో చాలా మంది గ్లోబల్ రిక్రూట్‌మెంట్ బృందం నుంచి ఉన్నారని రాయిటర్స్ వెల్లడించింది. కొత్తగా నియామకాలను కూడా తగ్గించినట్లు పేర్కొంది. ఉద్వాసనకు గురైన ఉద్యోగులకు ఈ-మెయిల్ ద్వారా సమాచారం ఇచ్చినట్లు తెలిపింది. అల్ఫాబెట్ ప్రస్తుత ఏడాదిలో ఇప్పటి వరకు దాదాపు 12 వేల మంది లేదా 6 శాతం మంది ఉద్యోగులను ఇంటికి పంపించింది.

కొత్త రేంజ్ రోవర్ వెలార్ విడుదల

- ధర రూ.94 లక్షలు

న్యూఢిల్లీ : జెఎల్ఆర్ ఇండియా మార్కెట్లోకి కొత్త రేంజ్ రోవర్ వెలార్‌ను విడుదల చేసింది. రెండు లీటర్ల ఇంజిన్ సామర్థ్యం కలిగిన దీని ప్రారంభ ధరను రూ.94.3 లక్షలుగా నిర్ణయించింది. రోవర్ వెలార్ ఆధునిక విలాసానికి ఒక విలక్షణమైన విధానాన్ని అందిస్తుందని జెఎల్ఆర్ ఇండియా ఎండీ రాజన్ అంబా తెలిపారు."న్యూ రేంజ్ రోవర్ వెలార్ అనేది మా వివేకం గల క్లయింట్‌ల అభిరుచులను తీర్చడం కోసం జాగ్రత్తగా రూపొందించబడింది. భారతదేశంలో విలాసవంతమైన ప్రయాణాల కోసం ప్రయాణాలను పెంచడానికి సిద్ధంగా ఉంది. ఆధునిక లగ్జరీపై మా దృష్టితో దాని తాజా సాంకేతికత, సరళమైన డిజైన్ సజావుగా కలిసిపోతుంది" అని రాజన్ పేర్కొన్నారు. ఈ వాహనం దేశంలోని 21 నగరాల్లోని తమ డీలర్‌షిప్‌ల వద్ద అందుబాటులో ఉంటుందన్నారు.

పెయింట్స్ వ్యాపారంలోకి ఆదిత్యా బిర్లా గ్రూపు

హైదరాబాద్ : ఆదిత్య బిర్లా గ్రూప్‌నకు చెందిన గ్రాసిమ్ ఇండస్ట్రీస్ కొత్తగా పెయింట్స్ వ్యాపారంలోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. 'బిర్లా ఓపస్' బ్రాండ్ పేరుతో వచ్చే మార్చి త్రైమాసికంలో మార్కెట్లోకి వస్తోన్నట్లు పేర్కొంది. అలంకరణ పెయింట్స్ విభాగంలో అధిక నాణ్యత ఉత్పత్తులను అందించనున్నామని ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మెన్ కుమార్ మంగళం బిర్లా తెలిపారు. పెయింట్స్ రంగంలోకి ప్రవేశం ఒక వ్యూహాత్మక పోర్ట్‌ఫోలియో ఎంపికగా నిలుస్తుందన్నారు. ఈ వ్యాపారాన్ని ప్రారంభించటానికి గ్రాసిమ్ గతంలో రూ.10,000 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించింది.

మాస్టర్ కార్డ్ ఇండియా బాస్‌గా ఎస్‌బీఐ మాజీ చైర్మెన్

న్యూఢిల్లీ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ చైర్మెన్ రజ్నీష్ కుమార్ ప్రముఖ చెల్లింపుల టెక్నాలజీ కంపెనీ మాస్టర్ కార్డ్ ఇండియా చైర్మెన్‌గా నియమితు లయ్యారు. నాలుగు దశాబ్దాల పాటు బ్యాంకింగ్ రంగంలో అనుభవం కలిగిన రజ్నీష్.. ఎస్‌బీఐలో మూడేండ్ల పాటు చైర్మెన్‌గా ఉన్నారు. ఎస్‌బీఐ మొబైల్ యాప్ యోనో రూపకల్పన, ఆదరణలో ఆయన కీలక పాత్ర పోషించారు.



భారత్‌లో బియ్యం ఉత్పత్తి తగ్గుదల

గతేడాదితో పోల్చితే దాదాపు 3 శాతం పడిపోవచ్చు : యూఎస్‌డీఏ అంచనా

న్యూఢిల్లీ: గతేడాదితో పోల్చితే భారత్‌లో బియ్యం ఉత్పత్తి తగ్గొచ్చని అమెరికా వ్యవసాయ శాఖ (యూఎస్‌డీఏ) అంచనా వేసింది. భారత్‌లో బియ్యం ఉత్పత్తి 2.94 శాతం పడిపోయి నాలుగు మిలియన్ మెట్రిక్ టన్నులు తగ్గవచ్చని వివరించింది. 2022-2023కి దిగుబడి 136 మిలియన్ మెట్రిక్ టన్నులు కాగా, 2023-2024 సెప్టెంబర్‌లో యూఎస్‌డీఏ అంచనా దిగుబడి 132 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉన్నది. ఆగస్టు దిగుబడి 134 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉన్నది. 2023-2024 దిగుబడిలో ఖరీఫ్, రబీ ఉత్పత్తి రెండూ ఉన్నాయి. అలాగే వేసవి నెలల్లో ఉత్పత్తి చేయబడిన బియ్యం కూడా ఉన్నాయని అంచనాపై ఒక వార్త సంస్థ తన నివేదికలో పేర్కొన్నది. యూఎస్‌డీఏ అంచనా ప్రకారం.. భారత్‌లో వరి పండించే ప్రాంతం 47.0 మిలియన్ హెక్టార్లు. ఇది గత నెల నుంచి మారలేదు. అలాగే, గత సంవత్సరంతో పోలిస్తే ఒక శాతం తగ్గటం గమనార్హం. దిగుబడి (కఠినమైన ప్రాతిపదికన) హెక్టారుకు 4.21 టన్నులకు చేరుతుందని అంచనా. 2023 నైరుతి రుతుపవనాలు ఎనిమిదేండ్లలో కనిష్ట స్థాయికి చేరుకోనున్నాయి. సెప్టెంబరు 1 నాటికి భారతదేశానికి, వర్షపాతం లోటు దీర్ఘకాలిక సగటు కంటే కనీసం 8 శాతం తక్కువగా ఉన్నదని నివేదిక పేర్కొన్నది. ఈ రుతుపవనాలలో చాలా వరకు వర్షపాతం అసమానంగా ఉన్నది. ఆగస్టు అత్యంత పొడి నెలలలో ఒకటిగా నమోదు కావటం గమనార్హం. "యూపీ, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాలతో కూడిన తూర్పున ఉన్న ఇండో గంగా మైదానం ఆందోళన కలిగించే ప్రాంతాలు" అని నివేదిక పేర్కొన్నది.



జీవో 112 ప్రకారమే పదోన్నతులు : హైకోర్టు

నవతెలంగాణ - హైదరాబాద్

ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ ఇంజనీర్లుగా (ఏఈ) 11 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసినవాళ్లకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా (డీఈఈ) ప్రమోషన్స్ కల్పించే జీవో 112ను హైకోర్టు సమర్థిస్తూ తీర్పు చెప్పింది. ఏఈఈల తరఫున ఎ.శ్రీనివాస్‌నాయక్ ఇతరులు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టేస్తూ.. జీవో 112కు చట్టబద్ధత ఉందని జస్టిస్ మాధవీదేవి ఇటీవల జడ్జిమెంట్ చెప్పారు.

2021 డిసెంబరు 31 నాటికి ఏఈలుగా 11 ఏళ్ల సర్వీస్ కంప్లీట్ చేసిన వాళ్లకు డీఈఈ ప్రమోషన్స్ కల్పించే జీవో చట్టబద్ధమే. 2018లో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన సర్వీస్ రూల్స్ జీవో 32ను జారీ చేసినప్పటికీ సమాన అవకాశాల కల్పన చేసేందుకు దానిని సవరిస్తూ జీవో 112 ఇచ్చింది. జీవో 32 ప్రకారం 6 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసినవాళ్లు ఏఈఈగా ప్రమోషన్ పొందొచ్చు. అక్కడ ఐదేండ్లు సర్వీస్ పూర్తి చేసినవాళ్లు డీఈఈలుగా పదోన్నతికి అర్హులు. దీని ప్రకారం 11 ఏండ్ల సర్వీస్ పూర్తి చేసిన వారికి న్యాయం చేయాలనే జీవో 112 వెలువడింది. ఇందులో ప్రభుత్వానికి వేరే ఉద్దేశం కనిపించడం లేదు. 1906 స్టేట్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్‌లోని 31 ప్రకారం నిబంధనలను సవరించే అధికారం రాష్ట్ర సర్కార్‌కు ఉంది. ప్రమోషన్స్‌లో 3 1 నిష్పతిలో ఏఈఈ,ఏఈలకు అవకాశం ఉన్నందున ఎవరికీ అన్యాయం జరగదు. ఏఈలకు డీఈఈలుగా పదోన్నతి కల్పించడానికి నిబంధన మినహాయించరాదని ఇంజినీర్ ఇన్ చీఫ్ ఇచ్చిన రిపోర్టు కేవలం సిఫార్సు మాత్రమే. కాబట్టి జీవో 112 చట్టబద్ధమే.. అని న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

రామంతపూర్ పెద్దచెరువు కలుషితం కానీయొద్దు

- హైకోర్టు

నవతెలంగాణ - హైదరాబాద్

హైదరాబాద్‌లోని రామంతపూర్ పెద్దచెరువు నీటి కాలుష్యం కాకుండా చర్యలు తీసుకోవాలని, చెరువు చుట్టూ కంచె వేయాలని జీహెచ్ఎంసీకి హైకోర్టు ఆదేశించింది. హైదరాబాద్‌లోని 562 చెరువులు ఉండేవని, ఆక్రమణలకు గురౌతున్నాయని, రామాంతపూర్‌లోని పెద్ద చెరువు 25 ఎకరాలను డంపింగ్ యార్డుగా మార్చకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కేఎల్ వ్యాస్ 2005లో రాసిన లేఖను హైకోర్టు పిల్‌గా పరిగణించి విచారణ చేపట్టింది.

నీటివనరుల పరిరక్షణతో భూగర్భ జలాలు పెరగడమే కాకుండా పర్యావరణాన్ని కాపాడవచ్చునని, జలచరాలను, పశుపక్ష్యాదులకు కూడా ఎంతో మేలు జరుగుతుందని హైకోర్టు చెప్పింది. చెరువుల రక్షణ చర్యలకు తమకు సంబంధం లేదని ఒక శాఖపై మరో శాఖ చెప్పడాన్ని తప్పుపట్టింది. రామాంతపూర్‌లోని పెద్ద చెరువు పరిరక్షణకు తీసుకున్న చర్యలు నివేదించాలని చీఫ్ జస్టిస్ అలోక్ అరధే, జస్టిస్ ఎన్వి శ్రవణ్ కుమార్‌ల డివిజన్ బెంచ్ ఆదేశించింది. జీహెచ్ఎంసీ లాయర్ వాదిస్తూ, పెద్దచెరువు నీటికాలుష్యం కాకుండా గతంలోని హైకోర్టు ఉత్తర్వుల్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. చెరువులో చెత్త వేయకుండా నోటీసు బోర్డులు పెట్టామన్నారు.

గతంలో కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు అమలు జరుగుతున్నాయని చెప్పారు. చెరువు ప్రస్తుత పరిస్థితిపై నివేదిక సమర్పించాలని ఆదేశించిన హైకోర్టు తదుపరి విచారణను అక్టోబరు 5వ తేదీకి వాయిదా వేసింది.

డిస్కంల అప్పులకు రాష్ట్ర ప్రభుత్వమే కారణం

మోటార్లకు మీటర్లు పెట్టాలని మేం చెప్పలేదు

- వ్యవసాయం మినహా అన్నింటికీ మీటర్లు ఉండాలనే చెప్పాం
- తీర్చే సామర్థ్యం లేదనే కొత్త అప్పులు ఇవ్వట్లేదు : కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్కే సింగ్ వెల్లడి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కంలు) అప్పులకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమని కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్కే సింగ్ స్పష్టంచేశారు. మోటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్రం ఎక్కడా చెప్పలేదనీ, వ్యవసాయ కనెక్షన్లు మినహా మిగిలిన అన్నింటికీ కరెంటు వినియోగంపై పక్కా లెక్క ఉండాలని మాత్రమే చెప్పామని వివరించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై దుష్ప్రచారం చేస్తున్నదని అన్నారు. గురువారం నాడిక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ విద్యుదీకరణ సంస్థ (ఆర్ఈసీ) ద్వారా తెలంగాణకు రూ.లక్ష 57 వేల కోట్లు మంజూరు చేసామనీ, వాటిలో రూ.19,700 కోట్లు మినహా మిగిలిన మొత్తాన్ని ఇప్పటికే రాష్ట్రానికి ఇచ్చుశామన్నారు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పీఎఫ్‌సీ) ద్వారా రూ.1 లక్షా 8 వేల కోట్లు మంజూరు కాగా, రూ. 91 వేల కోట్లు విడుదల చేశామని చెప్పారు. పై రెండు సంస్థల ద్వారా తెలంగాణ రాష్ట్రానికి విడుదల చేయాల్సిన నిధుల్లో సింహభాగం ఇప్పటికే ఇచ్చేశామన్నారు. కానీ కాళేశ్వరం, యాదాద్రి, సీతారామ ప్రాజెక్టుల విషయంలో తెలంగాణ ప్రభుత్వం వద్ద అప్పులను తిరిగి చెల్లించేందుకు అవసరమైన ఆర్థిక స్తోమత లేని కారణంగా ఆ రుణాలను నిలిపివేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చాలా విషయాల్లో అబద్దాలు చెబుతున్న కారణంగానే రుణాలను ఆపాల్సి వచ్చిందని కేంద్రమంత్రి ఆరోపించారు. కేంద్రంపై అబద్ద ప్రచారాలు చేస్తే తాము కూడా సరైన రీతిలోనే సమాధానం చెబుతామని హెచ్చరించారు. ప్రభుత్వ సంస్థల ప్రయివేటీకరణ విషయంలోనూ సీఎం కేసీఆర్ ఇలాగే దుష్ప్రచారం చేస్తున్నాడనీ, కేంద్ర ప్రభుత్వానికి అలాంటి ఆలోచనలు లేవన్నారు. ఎఫ్ఆర్‌బీఎమ్ పరిమితుల గురించి కేంద్ర ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంటుందనీ, అది తమ పరిధిలోని అంశం కాదని విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. రుణాలు చెల్లించే సామర్థ్యం ఆధారంగానే కొత్త రుణాలు ఇస్తారనీ, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ ఉండాలని సూచించారు. రాష్ట్రంలో డిస్కంల నష్టాలకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. విద్యుత్ పంపిణీలో లీకేజీలు మొదలు బిల్లుల వసూలు వరకు అన్ని అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు కారణంగానే నష్టాలు వస్తున్నాయని విశ్లేషించారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీలు ఇచ్చినప్పుడు ఆ సొమ్మును డిస్కంలకు వెంటనే ఇవ్వాలనీ, అలా జరక్కుంటే నష్టాల్లోకి పోవడం సహజమేనని అన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ కేటాయించబడిన విద్యుత్ సంస్థల నుంచి తెలంగాణ కరెంటు తీసుకున్నదనీ, ప్రారంభంలో దానికి సంబంధించిన బిల్లులు కూడా చెల్లించిందని చెప్పారు. ఆ తర్వాత సమస్యలు తలెత్తడంతో తెలంగాణ ప్రభుత్వం హైకోర్టుకు వెళ్లిందనీ, ప్రస్తుతం ఈ విషయం కోర్టు పరిధిలో ఉందన్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా విద్యుత్ రంగంలో సాధించిన పురోగతిని ఆయన వెల్లడించారు. ఇదే సమావేశంలో పాల్గొన్న మరో కేంద్ర మంత్రి జీ కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై పలు ఆరోపణలు, విమర్శలు చేశారు.

రాష్ట్రంలోని గ్రామాలు దేశానికి ఆదర్శం

- కేంద్రం సహకరిస్తే మరింత వేగంగా గ్రామాల అభివృద్ధి : మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
- రాష్ట్ర స్థాయి స్వచ్ఛ సర్వేక్షణ్-2023 అవార్డుల ప్రధానోత్సవం



నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాష్ట్రంలో గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి భారతదేశానికే ఆదర్శంగా నిలుస్తుందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని గ్రామీణాభివృద్ధి సంస్థలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్వచ్ఛ సర్వేక్షణ్-2023 అవార్డుల ప్రధానోత్సవానికి మంత్రి హాజరై మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ పంచాయతీరాజ్ శాఖలోని చట్టాల్లో సమూల మార్పులు చేసి గ్రామీణ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారన్నారు. రూ.35వేల కోట్లతో ఇంటింటికీ తాగునీరు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి కష్టాలు వర్ణనాతీతమని తెలిపారు. కేంద్రం పూర్తిగా సహకరిస్తే గ్రామీణ ప్రాంతాలు మరింత వేగంగా అభివృద్ధి జరుగుతాయని తెలిపారు. రాష్ట్రానికి నిధుల కేటాయింపుల్లో కేంద్రం పూర్తిగా పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో కూడా రాష్ట్రానికి అన్ని రంగాల్లో అవార్డు లభించడం గొప్ప విషయమని తెలిపారు. ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు పొందిన గ్రామాలకు వెంటనే రూ.10 లక్షల నిధులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అక్టోబర్ 2న కేంద్రం ప్రకటించే అవార్డుల్లో తెలంగాణ రాష్ట్రానికే అన్ని అవార్డులు వస్తాయని స్పష్టం చేశారు.రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం నేదున్నూర్ గ్రామం రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ గ్రామంగా ఎంపికైనందున జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ప్రభాకర్, గ్రామ సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి, సంబంధిత మండల ఎంపీడీఓలు, ఎంపీఓలను మంత్రి అభినందించారు. అనంతరం ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డును అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయత్ రాజ్ సంచాలకులు హన్మంతరావు, సెర్ప్ సీఈఓ గౌతమ్, ఎస్‌బీఎం డైరెక్టర్ సురేష్‌బాబు, సంబంధిత అధికారులు, గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, డీపీఓలు డీఆర్డీఓలు, తదితరులు పాల్గొన్నారు.

కవిత విషయంలో దాగుడుమూతలు ఆపండి

- కేంద్రానికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరిక

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం ఈడీని అడ్డం పెట్టుకొని ఎమ్మెల్సీ కే కవితకు మళ్ళీ నోటీసులు ఇవ్వడాన్ని రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం శాఖ మంత్రి శ్రీనివాసగౌడ్ ఖండించారు. దాగుడుమూతలు ఆపాలని హెచ్చరించారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వద్ద మీడియాతో మాట్లాడారు. సీబీఐ, ఈడీ, ఐటీ కేంద్రానికి చెప్రాసీ సంస్థలుగా పనిచేస్తున్నాయని వ్యాఖ్యానించారు. మహారాష్ట్రతో పాటు దేశవ్యాప్తంగా సీఎం కేసీఆర్‌కు మంచి స్పందన వస్తున్న నేపథ్యంలో బీజేపీకి కంటగింపుగా మారిందని విమర్శించారు. పెద్ద పెద్ద కుంభకోణాలు, అవినీతికి పాల్పడిన విజయ్‌మాల్యా తదితరుల్ని వదిలేసి, వందకోట్ల స్కాం పేరుతో మహిళా ఎమ్మెల్సీని వేధించడం అన్యాయం అన్నారు. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించేందుకు సిద్ధపడిన కేసీఆర్‌కు కేంద్రం దుందుడుకు చర్యలు ఒక లెక్కకాదని అన్నారు. కేసులకు భయపడి వెనక్కి తగ్గే చరిత్ర కేసీఆర్‌కు, ఆయన కుటుంబానికి లేదన్నారు. కేసీఆర్ దగ్గర మోడీ అమిత్‌షాల పప్పులు ఉడకవని వ్యాఖ్యానించారు. ఢిల్లీ సర్కారు పిలిచిన టెండర్లకు స్పందించి టెండర్లు వేస్తే, కవితకు లింకు పెట్టడం సరికాదన్నారు. అకారణంగా కవిత విషయంలో వేధింపులు మానకపోతే దేశం అగ్నిగుండం అవుతుందని హెచ్చరించారు. మహిళా బిల్లు పెట్టడానికి వెనక్కి వెళ్తున్న మోడీ ప్రభుత్వం వారిని వేధించడంలో ముందుందన్నారు. చట్ట సభల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వరా అని ప్రశ్నించారు. వచ్చే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో మహిళా బిల్లుపై చర్చించాలని డిమాండ్ చేశారు.

నేడు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం

- 'పార్లమెంటు' వ్యూహంపై ఎంపీలకు సీఎం కేసీఆర్ దిశానిర్దేశం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఈనెల 18 నుంచి జరగనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం శుక్రవారం ప్రగతిభవన్‌లో జరగనుంది. మధ్యాహ్నం 2 గంటలకు ఆ పార్టీ అధ్యక్షులు కే చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి బీఆర్ఎస్ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా పార్లమెంటులో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై సీఎం కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. ఇండియా పేరు భారత్‌గా మార్పు, జమిలి ఎన్నికలు, మహిళా బిల్లు వంటి కీలక బిల్లుల్ని పార్లమెంట్ ముందుకు వస్తున్నాయన్న వార్తల నేపథ్యంలో వాటిపై తమపార్టీ వైఖరిని ఆయన స్పష్టం చేస్తారు. రాష్ట్రానికి సంబంధించి కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న అంశాలను ఎంపీలకు వివరించి, ఏ అంశంపై ఎవరు ఎలా మాట్లాడాలో చెప్తారు. అదే సమయంలో ఇతర పార్టీలతో సమన్వయం, లాబీయింగ్‌పై కూడా దిశానిర్దేశం చేస్తారు. ఎన్నికలకు ముందు జరుగుతున్న ప్రత్యేక సమావేశాలు కావడంతో బీఆర్ఎస్ కేంద్ర ప్రభుత్వంతో ఆచితూచి వ్యవహరించనుంది.

బీహార్‌లో బోటు బోల్తా..



పాట్నా : బీహార్‌లోని ముజఫర్ పూర్ జిల్లా బాగ్మతి నదిలో గురువారం ఘోర ప్రమాదం జరిగింది. 30 మంది విద్యార్థులతో వెళ్తున్న బోటు నదిలో బోల్తాపడింది. ఈ ఘటనలో ఆరుగురు చిన్నారులుసహా 12 మంది గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. గైఘాట్‌లోని బెనియాబాద్ ఒపి ప్రాంతంలోని మధుపూర పట్టి ఘాట్ వద్ద బోటు బోల్తా పడినట్లు అధికారులు తెలిపారు. నదికి ఆవతల ఉన్న పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థులు బయల్దేరారని, బోటు బ్యాలెన్స్ కోల్పోవ డంతో బోల్తా పడిందని పేర్కొన్నారు. స్థానిక పోలీసులతోపాటు ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు ఘటనా స్థలంలో సహాయక చర్యలు ప్రారంభిం చాయి. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కు మార్ మీడియాతో మాట్లాడుతూ ఘటనా స్థలానికి జిల్లా సీనియర్ అధికారులను పంపించామని తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్ జరుగుతోందని, బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని చెప్పారు. 20 మందిని రక్షించామని, మిగిలిన వారి ఆచూకీ కోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నామని ఎన్‌డిఆర్ఎఫ్ అధికారి రణదీర్‌సింగ్ తెలిపారు.

ఆగని మృత్యుఘోష

లిబియా జల ప్రళయంలో 20 వేలకు చేరిన మృతుల సంఖ్య



డెర్నా : ఆఫ్రికా దేశమైన లిబియాలో తుఫాను, వరదలు భీభత్సం సృష్టించాయి. జల ప్రళయంలో వేలాది మంది మరణించారని అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య 20,000 చేరినట్టు అంచనా వేస్తున్నారు. డెర్నా వీధులన్నీ మృతదేహాలతో నిండిపోయాయి. తమ ఆప్తుల కోసం శవాల గుట్టల మధ్య కలియ తిరుగుతున్న దృశ్యాలతో ఆ ప్రాంతం హృదయవిదారకంగా మారింది. ఆదివారం రాత్రి లిబియా తీర ప్రాంతాన్ని తాకిన డేనియల్ తుఫాను కొన్నిగంటల వ్యవధిలోనే తీవ్ర రూపం దాల్చింది. దీంతో ఆకస్మిక వరదలతో రెండు డ్యాములు కొట్టుకుపోయాయి. తీరప్రాంతాలపై వరద నీరు పోటెత్తడంతో భవనాల్లో నిద్రిస్తున్నవారు నిద్రలోనే మధ్యధరా సముద్రంలోకి కొట్టుకుపోయారు. మరణించిన వారి సంఖ్య, తప్పిపోయిన వారి సంఖ్య వేలల్లోనే ఉండవచ్చని డేర్నా మేయర్ అబ్దుల్ మేనమ్ తెలిపారు. విపత్తు కారణంగా నగరంలో మరణాల సంఖ్య 18,000 నుంచి 20,000 మధ్య ఉండవచ్చని అంచనా వేస్తున్నట్టు వెల్లడించారు. తప్పిపోయిన వారి కోసం విస్తృతంగా గాలిస్తున్నామన్నారు. అయితే వాస్తవానికి, మృతదేహాలను వెలికితీసేందుకు తమకు ప్రత్యేక బృందాలు అత్యవసరమని అన్నారు. శిథిలాల కింద నీటిలో పెద్ద సంఖ్యలో మృతదేహాలు ఉన్నందున అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని భయపడుతున్నట్టు తెలిపారు.తన కుటుంబసభ్యులను 50 మందిని కోల్పోయానని హుసాది మీడియాకు వివరించారు. తన భార్య పిల్లలు, ఇతర బంధువుల కోసం పునరావాస కేంద్రాలు, ఆస్పత్రులు అన్నిచోట్ల వెతుకుతున్నాననీ, కానీ ఇప్పటివరకు వారి ఆచూకీ లభించలేదని కన్నీటి పర్యంతమయ్యారు. తనతోటి కార్మికులు, వారి కుటుంబసభ్యులు వరదకు సముద్రంలోకి కొట్టుకుపోయారని మరో వ్యక్తి మొహ్మద్ అదమ్ తెలిపారు. అర్ధరాత్రి సమయంలో ఒక్కసారిగా పెద్ద శబ్దంతో వరదనీరు ముంచెత్తిందని అన్నారు.

లిబియాకు సాయం అందించేందుకు పలు దేశాలు ముందుకొచ్చాయి. ఈజిప్ట్, టునీషియా, యూఏఈ, టర్కీ, ఖతార్ నుంచి సహాయక బృందాలు లిబియాకు చేరుకున్నాయి. రెండు ఫీల్డ్ ఆస్పత్రులను ఏర్పాటు చేసేందుకు అవసరమైన పరికరాలతో కూడిన ఓడను టర్కీ పంపింది. ఇటలీ మూడు విమానాల నిండా అత్యవసర సామగ్రి, సిబ్బందిని, రెండు నౌకలను పంపింది. డెర్నా ఓడరేవు శిథిలాలతో నిండిపోవడంతో అత్యవసరం కావచ్చని పేర్కొంది

మానవాళి ఉమ్మడి ప్రయోజనాలకు సద్దుబాటు ధోరణి తప్పదు !

- యుఎన్ చీఫ్ గుటెరస్ స్పష్టీకరణ
- వచ్చే వారం ప్రారంభం కానున్న జనరల్ అసెంబ్లీ సమావేశాలు

ఐక్యరాజ్య సమితి : ప్రతి ఒక్కరి ప్రయోజనాల దృష్ట్యా అంతర్జాతీయంగా రాజీ, సద్దుబాటు ధోరణి అవసరమని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెరస్ వ్యాఖ్యానించారు. వచ్చే వారం ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో బుధవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబరు 18 నుండి, న్యూయార్క్‌లో ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో ప్రపంచ నేతలు, ప్రతినిధులు సమావేశం కానున్నారు.

వరుసగా జరిగే ఉన్నత స్థాయి సమావేశాలు, కార్యక్రమాల్లో వారు పాల్గొంటారు. "ఈ సమయంలో ప్రపంచ నేతలకు నా విజ్ఞప్తి ఒక్కటే, ఉదాసీనంగా లేదా నిష్క్రియాపరంగా వుండాల్సిన సమయం కాదు, ఎవరికి వారు తమ తమ వైఖరులు కోసం పట్టుబట్టే సమయమూ కాదు, వాస్తవికమైన, ఆచరణాత్మకమైన పరిష్కార మార్గాల కోసం అందరూ కలిసి ఒక చోటకు రావాల్సిన సమయమిది. మరింత మెరుగైన రేపటి కోసం రాజీపడాల్సిన సమయమిది." అని ఆయన స్పష్టం చేశారు. "రాజకీయాలు అంటేనే రాజీ, దౌత్యం అంటేనే రాజీ, సమర్దవంతమైన నాయకత్వం అంటేనే రాజీ" అని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ స్థితిగతులను సమీక్షించేందుకు మాత్రమే కాదు, మానవాళి ఉమ్మడి ప్రయోజనాల కోసం కూడా వ్యవహరించేందుకు ప్రతి ఏటా నేతలందరూ సమావేశమయ్యే సమయమిదని అన్నారు. ప్రస్తుతం ప్రపంచానికి ఏం కావాలో అది చేపట్టాల్సి వుందని అన్నారు. మానవాళి అతిపెద్ద సవాళ్లను ఎదుర్కొంటున్న సమయంలో ప్రపంచ నేతలు సమావేశం కాబోతున్నారు. తమని ఈ సంక్షుభిత పరిస్థితుల నుండి బయటపడవేయాలని ప్రజలు నేతల వంక చూస్తున్నారు.

ఇలాంటి పరిస్థితుల్లో భౌగోళిక, రాజకీయ విభేదాలు తలెత్తితే అవి ప్రతిస్పందించే మన సామర్థ్యాన్ని దెబ్బతీస్తాయని అన్నారు. బహుళ ధృవ ప్రపంచం ఆవిర్భవిస్తోంది. బహుళ ధృవమనేది సమానతకు కారణం కావచ్చు, అలాగే ఉద్రికత్తలకు, విభజనలకు, అధ్వాన్న స్థితులకు కూడా హేతువు కావచ్చునని గుటెరస్ అన్నారు. ఎన్ని విభేదాలు వున్నా, ఎన్ని భిన్నమైన ప్రయోజనాలు వున్నా, ఎన్ని వేర్వేరు దార్శనికతలు వున్నా, భిన్నమైన సంస్కృతీ సాంప్రదాయాలు వున్నా ప్రపంచానికి సద్దుబాటు ధోరణి చాలా అవసరమని అన్నారు.

నవచిత్రం

జపాన్ డబ్బింగ్ షురూ


కార్తీ

హీరో కార్తీ ప్రస్తుతం 'జోకర్' ఫేమ్ రాజు మురుగన్ దర్శకత్వంలో నటిస్తున్న అవుట్ అండ్ అవుట్ అడ్వెంచరస్ థ్రిల్లర్ చిత్రం 'జపాన్'. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకి సంబంధించి డబ్బింగ్ పనులు ప్రారంభం అయ్యాయి. కార్తి తన పాత్రకు డబ్బింగ్ చెబుతున్న వీడియోని మేకర్స్ విడుదల చేశారు. ఈ వీడియో చాలా ఆసక్తికరంగా ఉంది. కార్తి డబ్బింగ్ చెబుతుంటారు. కానీ టేక్ ఎంతకీ ఓకే అవ్వదు. చివరికి టైటిల్ రోల్ జపాన్ గెటప్‌తో వచ్చి చెప్పడంతో ఓకే అవుతుంది. ఈ వీడియో యూనిక్ కాన్సెప్ట్‌తో రూపొందిస్తున్న ఈ చిత్రంలో కార్తి డిఫరెంట్ లుక్స్‌లో కనిపించబోతున్నారు.

కార్తీ సరసన అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా నటిస్తోంది. సునీల్ కీలక పాత్రలో కనిపించనున్న ఈ చిత్రంలో సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ తొలిసారిగా నటిస్తున్నారు. దీపావళి కానుకగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.


కళ్యాణ్‌రామ్, సంయుక్త

మాయే చేసే..

నందమూరి కళ్యాణ్ రామ్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ స్పై థ్రిల్లర్ 'డెవిల్'. 'ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్' అనేది ట్యాగ్ లైన్. అభిషేక్ నామా ఈ మూవీని డైరెక్ట్ చేస్తూ నిర్మిస్తున్నారు.

లేటెస్ట్‌గా ఈ సినిమా నుంచి 'మాయే చేసే..' అనే పాటను ఈనెల 19న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. ఐకాన్ మ్యూజిక్ నుంచి ఈ సినిమాలోని పాటలను రిలీజ్ చేస్తున్నారు. 'ఈ చిత్రంలోని పాటలు ప్రేక్షకులను మంత్ర ముగ్దులను చేస్తాయి. 'మాయే చేసే..' పాటను సింగర్ సిద్ శ్రీరామ్ పాడగా, హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతాన్ని అందించారు. సత్య ఆర్.వి పాటను రాశారు. ఇది ప్రారంభం మాత్రమే. ప్రేక్షకులకు ఈ మూవీ మంచి అనుభూతినిచ్చే మ్యూజికల్ జర్నీని ఇవ్వనుంది. రీసెంట్‌గా విడుదలైన టీజర్‌తో ఈ సినిమాపై అప్పటికే ఉన్న అంచనాలు మరింతగా పెరిగాయి. నవంబర్ 24న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు' అని చిత్ర యూనిట్ తెలిపింది.

క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్


నాని

కథానాయకుడు నాని లేటెస్ట్‌గా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'హాయ్ నాన్న'. ఈ చిత్రానికి సంబంధించిన మ్యూజికల్ ప్రమోషన్స్ గ్రాండ్‌గా ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా మేకర్స్ గురువారం ఈ సినిమాలోని మొదటి పాట 'సమయమా..'ను విడుదల చేసే తేదీని అనౌన్స్ చేశారు. ఈ పాట ఈనెల 16న విడుదల కానుంది. ఈ పాటను అనౌన్స్ చేస్తూ తెలిపే పోస్టర్‌లో నాని చిరునవ్వుతో ఆనందంగా కనిపిస్తున్నారు. నూతన దర్శకుడు శౌర్యువ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వైర ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందించారు. మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటిస్తుండగా, బేబీ కియారా ఖన్నా ఈ కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో కీలక పాత్రలో కనిపించనుంది. 'గ్లింప్స్ సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. గతంలోని నాని సినిమాల మాదిరిగానే 'హాయ్ నాన్న' చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌గా ఉంటుంది. డిసెంబర్ 21న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది' అని చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రానికి డీవోపీ: సాను జాన్ వర్గీస్.



'మ్యాడ్' చిత్రంలోని ఒక దృశ్యం

మింగిల్ కన్నా సింగిల్ బెటర్

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి రాబోతున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'మ్యాడ్'. సూర్యదేవర నాగ వంశీ సమర్పిస్తున్న ఈ సినిమాతో సూర్యదేవర హారిక నిర్మాతగా, కళ్యాణ్ శంకర్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పై సాయి సౌజన్య ఈ చిత్రానికి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ వినోదాత్మక చిత్రంలో నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, శ్రీ గౌరీ ప్రియా రెడ్డి, అనంతిక సనీల్‌కుమార్, గోపికా ఉద్యాన్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.

గురువారం ఈ సినిమా నుంచి 'ప్రౌడ్స్ బోలో ఐ యామ్ సింగిల్' అనే పాటను చిత్ర బృందం విడుదల చేసింది. జీవితంలో మింగిల్ కాకుండా.. సింగిల్‌గా సంతోషంగా, గర్వంగా ఎలా ఉండవచ్చో ప్రధాన పాత్రలకు వివరిస్తున్నట్టుగా ఈ పాట సాగింది. ఈ సాంగ్‌లోని మ్యూజిక్ ఎవరితోనైనా కాలు కదిపించేలా ఉంది. ఇక సాహిత్యం యువత మెచ్చేలా.. ముఖ్యంగా లింగభేదాలు లేకుండా ప్రతి ఒక్కరినీ అలరిస్తోంది. ఈ పాట ప్రేక్షకుల్లో, ముఖ్యంగా యువతలో సినిమా చూడాలనే ఆసక్తిని రెట్టింపు చేసేలా ఉంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి అని చిత్రయూనిట్ తెలిపింది.

ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, ఎడిటర్: నవీన్ నూలి, డీఓపీ: షామ్‌దత్ సైనుద్దీన్, దినేష్ కృష్ణన్ బి, ఆర్ట్: రామ్ అరసవిల్లి, అడిషనల్ స్క్రీన్ ప్లే: ప్రవీణ్ పట్టు, ప్రణయ్ రావు తక్కళ్లపల్లి, ఫైట్ మాస్టర్: కరుణాకర్.



ఆటలు

భారత్‌కు ఎదురుందా?

ఆసియా కప్ ఫైనల్లో టీమ్ ఇండియా ఇప్పటికే అడుగు పెట్టేసింది. సూపర్ 4 దశలో వరుసగా రెండు విజయాలు నమోదు చేసి టైటిల్ పోరుకు సిద్ధమైంది. తుది సమరం ముంగిట రోహిత్‌సేన.. చిన్ని రిహార్సల్ చేయనుంది. నేడు బంగ్లాదేశ్‌తో సూపర్4 పోరులో ఫామ్ అందుకోవాల్సిన, అవకాశం దక్కని ఆటగాళ్లను ప్రయోగించనుంది. గాయాల బెడద, వరుస ఓటముల నైరాశ్యంలో ఉన్న బంగ్లాదేశ్ నేడు బలమైన భారత్‌ను ఎదుర్కోగలదా?! చూడాలి.

- బంగ్లాదేశ్‌తో సూపర్ 4 ఢీ నేడు
- శ్రేయస్, అక్షర్ పటేల్‌పై ఫోకస్
- మధ్యాహ్నం 3 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..


భారత కెప్టెన్ రోహిత్ శర్మ

నవతెలంగాణ-కొలంబో

ఆసియా కప్ సూపర్4లో చివరి మ్యాచ్ భారత్, బంగ్లాదేశ్ పోరు. ఈ మ్యాచ్‌కు ఎటువంటి ప్రాధాన్యత లేదు. భారత్ ఫైనల్లోకి ప్రవేశించగా, బంగ్లాదేశ్ ఫైనల్ రేసులో లేదు. ఈ రెండు జట్ల ముఖాముఖి ఫలితం టోర్నీలో ఎటువంటి ప్రభావం చూపించలేదు. అయినా, 20 రోజుల్లోనే ప్రపంచ కప్ మహా సంగ్రామం షురూ కానుండటంతో.. ఇరు జట్లు ఈ అవకాశాన్ని వదులుకునేందుకు ఇష్టపడటం లేదు. కీలక ఆటగాళ్లు దూరమైన వేళ కుర్రాళ్లకు అవకాశం ఇవ్వాలని బంగ్లాదేశ్ భావిస్తుండగా.. ఇప్పటివరకు ఫామ్ చాటుకుని సత్తా చాటని ఆటగాళ్లకు అవకాశం కల్పించేందుకు టీమ్ ఇండియా రెడీ అవుతుంది. నామమాత్రపు భారత్, బంగ్లాదేశ్ సూపర్ 4 పోరు నేడు. కొలంబోలో ఈ మ్యాచ్‌కు సైతం వరుణుడు ఆటంకం కలిగించే ప్రమాదం మెండుగానే ఉంది.

ఆ ఇద్దరిపైనే ఫోకస్

ప్రపంచ కప్ ముంగిట టీమ్ ఇండియా మెరుగ్గా కనిపిస్తుంది. ఇన్నాండ్లూ లేవనెత్తిన సమస్యలు, ప్రశ్నలకు సమాధానం లభించింది. బ్యాటింగ్ లైనప్‌లో ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ సహా విరాట్ కోహ్లి, కెఎల్ రాహుల్‌లు ఫామ్‌లోకి వచ్చారు. ఇషాన్ కిషన్ మిడిల్ ఆర్డర్‌లో కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు. దీంతో బ్యాటింగ్ విభాగం కుదురుకున్నట్టే. గాయాల నుంచి కోలుకుని వచ్చిన కెఎల్ రాహుల్, పేస్ దళపతి జస్‌ప్రీత్ బుమ్రా మ్యాచ్ ఫిట్‌నెస్‌తో పాటు సూపర్ ఫామ్ చాటుకున్నారు. పాకిస్థాన్‌తో గ్రూప్ దశ మ్యాచ్‌లో ఆడి విఫలమైన శ్రేయస్ అయ్యర్.. సూపర్4లో వరుస మ్యాచులకు దూరమయ్యాడు. బ్యాటింగ్ లైనప్‌లో శ్రేయస్ అయ్యర్ ఫిట్‌నెస్‌తో పాటు ఫామ్ నిరూపించుకోవాల్సి ఉంది. గురువారం జరిగిన ఆప్షనల్ ప్రాక్టీస్ సెషన్లో బ్యాటింగ్ సాధన చేసిన శ్రేయస్ అయ్యర్ ఫిట్‌నెస్ సాధించినట్టే కనిపించాడు. ఒకవేళ శ్రేయస్ అయ్యర్ తుది జట్టు ఎంపికకు అందుబాటులో ఉంటే.. ఇషాన్ కిషన్, కెఎల్ రాహుల్‌లలో ఎవరు బెంచ్‌కు పరిమితం అవుతారనేది ఆసక్తికరంగా మారింది. ఇక స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ సైతం కీలక ప్రశ్నలకు బదులు ఇవ్వాల్సి ఉంది. స్పిన్ పిచ్‌లపై శ్రీలంక మాయగాళ్లు పది వికెట్లు కూల్చగా.. కుల్దీప్, జడేజా ఆరు వికెట్లు పడగొట్టారు. ఐదు ఓవర్లు వేసినా అక్షర్ పటేల్ ఒక్క వికెట్ పడగొట్టలేదు. పైగా పరుగుల నియంత్రణ సైతం పాటించలేదు. దీంతో తుది జట్టులో అక్షర్ పటేల్ పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లెఫ్టార్మ్ స్పిన్నర్‌గా రవీంద్ర జడేజా జట్టులో ఉండగా.. మరో లెఫ్టార్మ్ స్పిన్నర్ అక్షర్ పటేల్ ఎందుకనే ప్రశ్నలు వస్తున్నాయి. ప్రపంచకప్ జట్టులోకి అక్షర్ పటేల్ స్థానంలో రవిచంద్రన్ అశ్విన్‌ను తీసుకుంటే బాగుంటుందని దిగ్గజ స్పిన్నర్ అనిల్ కుంబ్లే సైతం అభిప్రాయం వ్యక్తపరిచాడు. ఈ పరిస్థితుల్లో సత్తా చాటి, విమర్శలకు అక్షర్ పటేల్ సమాధానం ఇవ్వాలి. ఇక పేస్ దళపతి జస్‌ప్రీత్ బుమ్రాకు నేడు విశ్రాంతి లభించే అవకాశం ఉంది. బుమ్రా స్థానంలో మహ్మద్ షమి తుది జట్టులోకి రానున్నాడు. మహ్మద్ సిరాజ్‌తో కలిసి షమి పేస్ బాధ్యతలు పంచుకోనున్నాడు. చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ మరోసారి భారత్‌కు కీలకం కానున్నాడు.


శ్రేయస్ అయ్యర్

ఆసియా కప్‌లో బంగ్లాదేశ్

వరుస కష్టాలు చవిచూస్తుంది. టోర్నీకి ముందే ఎబాడట్, తమీమ్ ఇక్బాల్ టోర్నీకి ముందే దూరం కాగా.. లిటన్ దాస్ తొలి రౌండ్ పోటీలకు దూరంగా ఉన్నాడు. నజ్ముల్, ముష్ఫికర్ ఇప్పుడు అందుబాటులో లేరు. దీంతో బంగ్లాదేశ్ పూర్తిగా కుర్ర క్రికెటర్లకు అవకాశం ఇవ్వనుంది. ఆ జట్టు ఓపెనర్ మహ్మద్ నయిం నిలకడగా అవకాశాలు దక్కినా.. ఆసియా కప్‌లో నాలుగు మ్యాచుల్లో 16, 28, 20, 21 పరుగులు చేశాడు. భారత్‌తో మ్యాచ్‌లో అతడిపై వేటు వేసే అవకాశం ఉంది. కెప్టెన్ షకిబ్ అల్ హసన్, మెహిది హసన్ మిరాజ్‌లు స్పిన్ మ్యాజిక్‌తో భారత్‌కు సవాల్ విసరాలని చూస్తున్నారు. వరుస ఓటములతో కుంగిన బంగ్లాదేశ్ నేడు భారత్‌కు గట్టి పోటీ ఇవ్వటం కష్టమే!.

పిచ్, వాతావరణం

కొలంబో పిచ్‌పై ఆరు రోజుల్లో నాలుగు మ్యాచులు జరిగాయి. భారత్, బంగ్లాదేశ్ మ్యాచ్‌కు పిచ్ మందగించనుంది. స్పిన్నర్లకు అనుకూలించే పిచ్‌పై స్వల్ప స్కోర్లకు అవకాశం కనిపిస్తుంది. ఇక ఈ మ్యాచ్‌కు సైతం వర్షం ముప్పు ఉంది. మ్యాచ్ సమయంలో తేలికపాటి చిరుజల్లులతో కూడిన వర్షం


బంగ్లా కెప్టెన్ షకిబ్ అల్ హసన్

కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

తుది జట్లు (అంచనా)

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్/ఇషాన్ కిషన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమి.

ఆసియాకు దక్షిణ కొరియా

- హౌంగ్జౌ పోటీలకు 191 మంది అథ్లెట్లు


దక్షిణ కొరియా ఫుట్‌బాల్ జట్టు (ఫైల్)

బీజింగ్ : దక్షిణ కొరియా మూడేండ్ల స్పోర్ట్స్ ఐసోలేషన్‌కు తెరదించింది!. కరోనా మహమ్మారి కారణంగా గత మూడేండ్లుగా అంతర్జాతీయ సరిహద్దులను కనీవినీ ఎరుగని రీతిలో కట్టుదిట్టం చేసిన దక్షిణ కొరియా.. 2020 టోక్యో ఒలింపిక్స్, 2022 బీజింగ్ వింటర్ ఒలింపిక్స్‌కు దూరంగా నిలిచింది. ప్రస్తుతం కరోనా మహమ్మారి పరిస్థితులు సద్దుమణగటంతో దక్షిణ కొరియా తమ క్రీడాకారులను అంతర్జాతీయ పోటీలకు అనుమతిస్తోంది. అందులో భాగంగా, 191 మంది అథ్లెట్ల బృందం 2023 ఆసియా క్రీడల్లో పోటీపడనుంది. ఈ మేరకు ఆసియా క్రీడల నిర్వహణ కమిటీ వెల్లడించింది. అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, బాక్సింగ్ సహా వెయిట్‌లిఫ్టింగ్‌లో దక్షిణ కొరియా అథ్లెట్లు మెడల్ రేసులో నిలువనున్నారు. సుదీర్ఘ విరామం అనంతరం ఈ ఏడాది జూన్‌లో క్యూబా వేదికగా జరిగిన వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో దక్షిణ కొరియా వెయిట్ లిఫ్టర్లు పోటీపడినా ఆశించిన ప్రదర్శన చేయలేదు. 2018 జకర్తా ఆసియా క్రీడల్లో దక్షిణ కొరియా వెయిట్ లిఫ్టర్లు ఏకంగా ఎనిమిది పసిడి పతకాలు కొల్లగొట్టారు. దీంతో తాజా ఆసియా క్రీడల్లోనూ దక్షిణ కొరియా వెయిట్ లిఫ్టింగ్ సహా పలు క్రీడాంశాల్లో పతకాలు ఆశిస్తోంది. మినీ ఒలింపిక్స్‌గా పరిగణించే ఆసియా క్రీడల్లో ఈ సారి రికార్డు స్థాయిలో అథ్లెట్లు పోటీపడుతున్నారు. ఒలింపిక్స్‌ను తలదన్నె రీతిలో 12,200 మంది క్రీడాకారులు హౌంగ్జౌ ఆసియా క్రీడల్లో పోటీపడనున్నట్టు నిర్వాహకులు వెల్లడించారు. సెప్టెంబర్ 23న ఆరంభం కానున్న ఆసియా క్రీడలు.. అక్టోబర్ 8న ముగియనున్నాయి. ఆరంభ వేడుకలకు నాలుగు రోజుల ముందే షురూ కానున్న ఫుట్‌బాల్ పోటీల్లో దక్షిణ కొరియా పోటీపడనుంది. సెప్టెంబర్ 19న తైవాన్‌తో జరిగే మెన్స్ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో దక్షిణ కొరియా జట్టు తలపడనుంది.

ట్రెసా, గాయత్రి జోడీ పరాజయం

- హాంగ్‌కాంగ్ ఓపెన్ బ్యాడ్మింటన్



న్యూఢిల్లీ : హాంగ్‌కాంగ్ ఓపెన్‌లో భారత బ్యాడ్మింటన్ క్రీడాకారులకు చుక్కెదురైంది. టైటిల్ లక్ష్యంగా బరిలోకి దిగిన భారత షట్లర్ల పోరాటానికి క్వార్టర్‌ఫైనల్లో తెరపడింది. మహిళల డబుల్స్‌లో యువ జోడీ ట్రెసా జాలి, పుల్లెల గాయత్రి జంట పోరాడి ఓడింది. ఏడో సీడ్ ఇండోనేషియా జంట అప్రియాని, ఫదియ సిల్వలు 21-18, 21-14తో వరుస గేముల్లో భారత షట్లర్లపై విజయం సాధించారు. 36 నిమిషాల్లోనే ముగిసిన క్వార్టర్‌ఫైనల్లో ట్రెసా, గాయత్రిలు నిరాశపరిచారు. ఏడో సీడ్ ఇండోనేషియా షట్లర్లకు తగిన పోటీ ఇవ్వటంలో విఫలమయ్యారు. మహిళల డబుల్స్‌లోనే మరో జోడీ తనీశ క్రాస్టో, అశ్విని పొన్నప్పలు సైతం క్వార్టర్‌ఫైనల్లోనే నిష్క్రమించారు. అన్‌సీడెడ్ భారత జోడీ 18-21, 7-21తో జపాన్ షట్లర్లు నగహర్, మయుల చేతిలో పరాజయం పాలయ్యారు. అశ్విని, క్రాస్టోలు 38 నిమిషాల మ్యాచ్‌లో రెండు గేముల్లోనూ తేలిపోయారు. ట్రెసా, గాయత్రి సహా అశ్విని, క్రాస్టో జంట పరాజయంతో హాంగ్‌కాంగ్ ఓపెన్‌లో భారత షట్లర్ల పోరాటానికి తెరపడింది.